విషయసూచిక

విషయములు. పుటలు.

1. పీఠిక – – – – – – – [illegible]
2. గ్రంథావతారిక – – – – – – 1
3. షష్ఠ్యంతములు – – – – – – 9
4. ద్వారకాపురవర్ణనము – – – – – 10
5. శ్రీకృష్ణుండు సత్యభామసౌధమున కేగుట – – – 15
6. నారదాగమనము – – – – – 18
7. నారదుని పక్షపాతము – – – – – 21
8. చంద్రభానుఁడు వేటకేగుట – – – – 23
9. చంద్రభానునికడకు సిద్ధుఁడు వచ్చుట – – – 34
10. కావేరీవర్ణనము – – – – – 41
11. శ్రీరంగపురవర్ణనము – – – – – 42
12. భరద్వాజాశ్రమవర్ణనము – – – – 44
13. మదనసైన్యము భరద్వాజుని గదియుట – – – 46
14. జలకేళీవర్ణనము – – – – – 80
15. కుముదిన్యాదులు మన్మథపూజఁ గావించుట – – 83
16. కుముదినీవిరహవర్ణనము – – – – 84
17. సంధ్యాకాలవర్ణనము – – – – – 86
18. వెన్నెలవచనము – – – – – 89
19. మన్మథాద్యుపాలంభనము – – – – 91
20 తరళిక చంద్రభానుకడ కేగుట – – – – 94
21. చంద్రభానుని పరితాపము – – – – 95
22. తరళిక చంద్రభానునకుఁ గంకణమిచ్చుట – – – 97
23 వర్షకాలవర్ణనము – – – – – 104
24. తిరుమలయాత్రావర్ణనము – – – – 106
25. సాయంకాలవర్ణనము – – – – 113
26. కుముదిని లక్ష్మీమందిరమునకు వచ్చుట – – – 114
27. విజయలోలుఁడు పద్మినితో భాషించుట – – 115
28. ద్వారవతికిఁ జంద్రభానుఁడు రాయసుని బంపుట – – 118
29. కృష్ణుఁడు చంద్రభానున కెదురు చనుట – – – 119
30. వైవాహికయత్నము – – – – – 121

రామరాజు వధింపఁబడెను. పిమ్మట తిరుమలరాయలు సదాశివదేవరాయని ముఖ్యమంత్రిగ నుండి క్రీ. ౧౫౭౦-వ సంవత్సర ప్రాంతమందు సదాశివదేవ రాయలు మరణింపఁగాఁ దానే రాజ్యము నాక్రమించుకొని రాజయ్యెను. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరములోఁ దిరుమలరాయని ద్వితీయపుత్రుఁడు రాజయినట్లు శాసనములవలనఁ గనఁబడుచున్నది. కావునఁ దిరుమలరాయలు మూఁడునాల్గుసంవత్స రములకంటె నెక్కుడుకాలము రాజ్యము చేసినట్లగపడదు. తాళికోటయుద్ధా నంతరము తురుష్కులు కర్ణాటరాజధాని యగు విజయనగరమును ధ్వంసము చేసిన యానగరమును బాసి పోవుటచేఁ దిరుమలరాయలు, అనంతపుర మండ లములోని పెనుగొండను దన రాజధానిగాఁ జేసికొనియెను. తిరుమలరాయనకు రఘునాథరాయలు, శ్రీరంగరాయలు, రామరాయలు, వేంకటపతిరాయలు నని నలుగురు కొడుకు లుండిరి. రఘునాథరాయలును రామరాయలును రాజ్యము చేసినట్లు కనఁబడదు. తిరుమలరాయల పిదప శ్రీరంగరాయలును నాతని తరువాత వేంకటపతిరాయలును రాజు లయిరి. శ్రీరంగరాయల రాజ్య కాలములో విజాపురపు తురుష్క-రాజులు పెనుగొండ నాక్రమించుకొనుటచేఁ జిత్తూరుజిల్లాలోని చంద్రగిరి కర్ణాటరాజ్యరాజధాని యయ్యెను. వేంకటపతిరా యలు రాజ్యమునకు వచ్చినప్పటి కనదియే రాజధానిగా నుండెను గాని,

> "చెలఁగు వేలూరు నగరాధరాధానిగాఁగ, వీరవేంకటపతిరాయవిభుఁడు ...
> ధరణిఁ బాలించె ధర్మశాస్త్రానఁ దెలఁగి"

అను రామరాజీయ పద్యమును బట్టి యాతనికాలములో రాజధాని యుత్తరా ర్కాటు మండలములోని వేలూరునకు మార్పఁబడినట్లు కనఁబడుచున్నది. ఈ హేతువుచేతనే యూపట్టణమునకు రాయవేలూ రను పేరు వచ్చినది.

వసుచరిత్రకాలమునకును జంద్రభానుచరిత్రకాలమునకు నంతర మెంత గలదో చూతము. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరమునకుఁ బూర్వమే తిరుమలరాయల రాజ్యకాలము ముగిసినందున నాతని కంకితము చేయఁబడిన వసుచరిత్రము క్రీ. శ. ౧౫౭౨-౭౩-వ సంవత్సరప్రాంతమందుఁ బుట్టియుండవలెనియు దీనిపిదప నించు మించుగా ముప్పదిసంవత్సరములకుఁ జంద్రభానుచరిత్రము పుట్టియుండుననియు నూహించుట సమంజసముగాఁ దోఁచుచున్నది.

వసుచరిత్రములోని కృతిపతి వంశావతారవర్ణన పద్యములంబట్టి తిరుమల దేవరాయల రాజ్యకాలమందు శ్రీరంగరాయలు యువరాజుగ నుండె ననియు,

రామరాయలు శ్రీరంగపట్టణరాజ్యమును వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యమును పాలించుచుండిరని రసికులకుఁ గాన్పించుచున్నది. మఱియును శ్రుతిరంజని యను గీతగోవింద వ్యాఖ్యలో—

"జయతి తిరుమలేంద్ర స్తస్య విఖ్యాతకీర్తిః
సమదరినృపమౌళిన్యస్తమణిరాజితాంఘ్రిః
సుగుణ నుతచతుష్క న్యస్తరాజ్యాతిభారః
కృతిబుధవరవిద్యాగోష్ఠిరన్యార్పితశ్రీః"

అనియున్నది. ఈపద్యముల నాధారము చేసికొని శ్రీరంగరాయలు రాజైన పిమ్మటఁ గూడఁ దిరుమలరాయలు కొంతకాలము జీవించియున్నాఁ డనియు వసుచరిత్రము క్రీ. ౧౫౭౮-వ సంవత్సరము తరువాతనే పుట్టిన దనియుఁ గొందఱు ఊహించుచున్నారు. కాని, యది యుక్తము కాదు. శ్రుతిరంజనీపద్యభావము తిరుమలరాయలు రాజుగా నుండియే రాజకార్యములఁ గొన్నిటిని కొడుకులచేఁ జేయించి తాను విద్యాగోష్ఠియం దెక్కువకాలము వినియోగపఱుచు చుండెనని కాని రాజ్యమును వదలుకొన్నాఁ డని కాదు. "సమదరినృప మౌళిన్యస్తమణిరాజితాంఘ్రిః" అను విశేషణ మీయూహను బోధించుచున్నది. తిరుమలరాయలు రాజ్యము వదలుకొన్నమాటయే నిజమైనయెడల నారాజ్యము కొడుకులకే గాని [illegible] సంక్రమింపదు. వసుచరిత్రపద్యము లీయర్థమునే స్పష్టపఱచుచున్నవి. తిరుమలరాయుల కాలములో శ్రీరంగరాయలు యువరాజుగను రామరాయలు శ్రీరంగపట్టణరాజ్యాధికారిగను వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యాధికారిగ నుండిరని యున్నది. వారు రాజ్యకార్యములను తిరుమలరాయల యాజ్ఞానుసారముగనే నడపుచుండిరని నిర్ణయింపవలసి యున్నది. యువరాజు రాజగునా? కాబట్టి తిరుమలరాయలు క్రీ ౧౫౭౮-వ సంవత్సరమునకు ముందే చనిపోయినాఁ డనియు వసుచరిత్ర మంతకుఁ బూర్వమే పుట్టిన దనియు సిద్ధాంతీకరింపవచ్చును.

వేంకటపతిరాయుల యాస్థానమం దనేకులు పండితులుఁ గవులు నుండిరి. తిరుమల తాతాచార్యులు, కందాళ అప్పలాచార్యులు నను వైష్ణవాచార్యులు వేంకటపతిరాయుల మతగురువులుగా నుండిరి, సుప్రసిద్ధుఁడగు నప్పయదీక్షితులు గూడ నీకాలపువాఁడే. ఈయన వేలూరు సామంతుడైన చినబొమ్మనాయఁకుని యాస్థాన విద్వాంసుఁడుగా నుండి రాజులచేతఁ గూడ గౌరవింపఁబడుచుండెను

ఈయన కువలయానంద మను నలంకారగ్రంథమును వేంకటపతిరాయల నియోగముచేత రచియించిన ట్లాగ్రంథమునందలి

"అముం కువలయానంద మకరో దప్పయదీక్షితః
నియోగా ద్వేంకటపతే ర్నిరుపాధికృపానిధేః"

అను శ్లోకమువలనఁ దెలియుచున్నది. తెనాలి రామకృష్ణకవి, చిన్ననారనకవి, మట్ల అనంతభూపాలకవియు నీకాలమువారే.

కృతివిషయము :—శ్రీకృష్ణునకు సత్యభామయందు దుదయించిన చంద్రభానుఁడు సత్మబాసాలసీనుండగు కుముదిని యను కన్యకను వివాహమైనకథ యిందు వర్ణింపఁబడినది. ఈకథను మాఘ మే ప్రమాణమం దున్నదో. జటప్రోలు సంస్థానాధిపతి యగు శ్రీసురభిమాధవరాయ లను కవిరాజు చంద్రికాపరిణయ మను నొక ప్రబంధరాజమును రచియించెను. దానికిని చంద్రభాను చరిత్రమునకును బోలికలు విశేషముగా నుండుటచే మాధవరాయల గ్రంథమును జూచి మల్లన కవియో మల్లనకవి గ్రంథముఁ జూచి మాధవరాయలో వర్ణించి [illegible] నుపకమానవు కృతినామములఁ జంద్రపదము రెంటను గలదు. చంద్రికా పరిణయము నందలి నాయకుఁడు సుచంద్రుడు. చంద్రభాను చరిత్రము నందలి నాయకుఁడు చంద్రభానుఁడు. అందలినాయిక చంద్రిక, యిందలినాయిక కుముదిని. చంద్రిక పూర్వజన్మమునఁ జిత్రలేఖ యను నచ్చర; సనందుఁ డను మునివరు తపంబునకు భంగము కలుగఁ జేయఁగా దపోవిఘ్న మొనరించిన శాపమున నాయమ మానుష లోకంబున జనించినది. కుముదిని పూర్వజన్మమునఁ జంద్రకళ యను నచ్చర; భరద్వాజముని తపోభంగమునకై దేవేంద్రుఁడగు సురరాజు నానతిని దపోంతరాయం బాపాదించి శపింపఁబడి మర్త్య లోకమునఁ జనియించినది. చిత్రలేఖకు శతసహస్రవర్షంబులు మాత్రమే మనుష్య జన్మమును బిదప దేవత్వమును ముని నిర్ణయించెను. చంద్రకళ కట్లు మానుష్య జన్మమోక్ష మనుగ్రహింపఁబడలేదు, కావుననే కుముదినికి సింహళేశ్వ సుత రాజు తుంబురు నంపి దివ్యగానము నేర్పించుటయే గాక స్వర్గవాస వనితల కగు పారిజాత తరుప్రసూన నిలయ మగు సత్యభామకుఁ గోడలుగా ఘటియించెను. చంద్రభాను చరిత్రములోని నాయకుఁ డొకపరి మృగయావినోదంబు సలుపుచున్న తఱి తుంబురుని స్నేహితుఁడు సిద్ధుఁ డొకఁ డేతెంచి మార్గమధ్యమం దున్న చంద్రభానునికిఁ దుంబురునియుఁ గుముదినియు వృత్తాంతముల వర్ణించి పోయెను; చంద్రికాపరిణయ నాయకునకు శాండిల్యుఁడను ముని దేశమ్మునఁ దమిస్రాసుర

విఘూర్ణమ్మున కేగుమార్గమునఁ గుముదుఁ డను శాపోపహతగంధర్వుఁడు చంద్రికాపహాపాతిశయమును వర్ణించుటయే కాక తాను వసుచరిత్రముం జదివిన వాఁడుం బోలెఁ దనతో రాజును జంద్రికకడకుఁ దోడ్కొనిపోయి నాయికానాయకులకుఁ బరస్పరానురాగము సంఘటించెను. చంద్రభానుఁడు లోకసామాన్యముగ విద్యార్థివేషమునఁ దుంబురుపరిచర్య సేయుచు నొకనాఁడు కార్యవశమున సేతెంచిన నాయికం జూచి మదనపరతంత్రుఁడై తుద కామె పాణి గ్రహించెను. సుచంద్రుఁ డట్లుగాక యకారణబాంధవుం డగు నాముని వాక్యములు వినినంతనె కామపరవశుఁడై యెక్కడనో యున్న నాయికం జూడ వేడుకపడి వానివిమానమ్మున నాయికోద్యానముం జేరి తుదకుఁ దద్దర్శన లాభము ననుభవించెను.

చంద్రికాపరిణయమునందలి నాయికతండ్రి నైషధీయచరితముం జదివిన వాఁడుంబోలెఁ దనకూఁతుపుసనంబు సుచంద్రలగ్న మయ్యె నని యెఱింగియు నాటికి స్వయంవరము చాటించెను. స్వయంవరకాలమునఁ జంద్రికకు భూపాలురప్రతాపాటోపాదికమును వర్ణింపఁ బార్వతిని నియోగించెను. పార్వతియు నైషధీయభారతిం బోలె భువనేశ్వరమంత్రమును సుచంద్రున కుపదేశించి యంతర్హితయయ్యె. చంద్రభానుచరిత్రములోని నాయికానాయకులు రుక్మిణీస్వయంవరము నెఱిఁగినవారు గనుక మాయవలన నేమి యేవిధముననైన నేమి సర్వావస్థలను వారినే యనుకరించిరి. రుక్మబాహుండును దనతనయను శిశుపాలుని తనయునకే యొసంగ నిశ్చయించి వియ్యమును రావించి యతనికి ద్వితీయపరాభవమును గూడ సంఘటించెను. చంద్రభానుఁడు కాదంబరీరసాస్వాదనపరవశునట్లులు తనకు సాత్యకితనూభవు నొకని దోడుచేసికొని యడవిలో మృగయావ్యాపారమునఁ జంద్రాపీడుఁడువలెఁ దాను గానవిద్యాభ్యాసమిషంబున స్వజనులఁ బాసి దుర్వాసశ్శాపగ్రస్తుఁడై యాతండు కిన్నరమిథునముం బట్టఁబోయి యేకాకియై గానపరవశయగు మహాశ్వేతం గాంచి తద్ద్వారమునఁ గాదంబరీలాభము నందినయట్లులు వనమయూరములం బట్టఁబోయి శాపవశమున నేకాకియై గానాచార్యుం దుంబురుం గని తన్నికటమున విద్యనభ్యసించుచుఁ గుముద్వతీలాభముం బొందెను. కాదంబరిలోని పుండరీకునట్లు నిందు విజయలోలుఁడు శాపతాపితుఁడై యొకవత్సర మెట్లో చరించి తుద కనుహూపకాంతాసమాగమమును బ్రధాననాయకునితో సమముగ నందెను.

ఇట్లీ రెండుగ్రంథములకు భిన్నభిన్నగ్రంథానుకరణములును సాధర్మ్య

వైధర్మ్యంబులును గలవు. కేవలసాధర్మ్యములనే యాలోచించిన చో నీయిరువురు కవులలో నొకరి నొకరు తప్పక యనుకరించి రని స్ఫురింపకతీరదు. ఇరువురిలో నెవ్వరు ప్రాచీనులో వారినర్వాచీను లనుకరించి రనుట సమంజసము గదా! మల్లన పూర్వుఁ డనియు మాధవరాయఁ డర్వాచీనుఁ డనియు మా యభిప్రాయము.

ఎలకూచి బాలసరస్వతి తాను రచించిన యాంధ్రశబ్దచింతామణి భాష్యములోఁ దనవంశావతారము నీక్రిందిరీతి నిచ్చియున్నాఁడు:—

౧. తిప్పన, ౨. వల్లభసోమయాజి, ౩. తిప్పన, ౪. భైరవార్యుఁడు, ౫. తిరుమలార్యుఁడు (రామయ), ౬. భైరవుఁడు, ౭. కృష్ణకవి, ౮. బాలసరస్వతి. వీరిలో నైదవపురుషుఁ డగుతిరుమలార్యుఁడు "అళియరామావనీంద్ర దత్తయుత విల్లిముఖ్యసద్గ్రామవిభుఁ" డని వర్ణింపఁబడియెను. ఈతిరుమలార్యుఁడు ౧౫౬౪ సంవత్సర ప్రాంతమున నున్నను నతనినునుమని కొడుకగు బాలసరస్వతి మఱి యిరువదిసంవత్సరముల పిదప, ననఁగా ౧౬౦౪ ప్రాంతమునందుండి యుండవలె యును. ఈబాలసరస్వతిచే మల్లభూపాలీయమును గృతిఁగొన్న పెద్దమల్లభూపాలుఁడు నాకాలమందే యుండునుగదా. చంద్రికాపరిణయకర్త యగు మాధవరాయఁ డీమల్లభూపాలుని కొడు కని కొందఱును మనిమనుఁ డని కొందఱును జెప్పుదురు. కొడు కనుకొన్న నాతనికాలము క్రీ. ౧౬౪౪ సంవత్సరప్రాంత మగును. కావున నితఁడు తరిగొప్పుల మల్లనకంటె నర్వాచీనుఁడే.

గ్రంథములపోలికలు.

చంద్రభానుచరిత్రము—ద్వితీయాశ్వాసము.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁ దేటిగమిపేరజడలతో గంధవహుఁడుఁ
జెలువంపు మైకప్పుజిగిసురమా వింతవగ జగబిరుదుతో మృగధరుండుఁ
జొక్కంపుఁ దుదిఱెక్క సోఁకుపుప్పొడిరేక పసపుఁ బావడలతోఁ బక్షికులముఁ
దొగరువన్నియమావిచిగురుమొత్తంబుక్రొంబగలుపంజులతోడ మాధవుండుఁ
బ్రకటగతి వచ్చి యుహామహామికల మాక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరునిమీఁద సెల విచ్చి పనుపుటయును. 131

ఉ. చొక్కపుఁబుప్పొడింజొంపములసొంపున ప్రాఁకులు విఱ్ఱవీఁగ నల్
దిక్కులసాలితావి నెలదేఁటులపాటల నీటుసూపెఁ బ
ల్పక్కులకాకలీకలకలధ్వని మీఱెఁ జకోరి కోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

కం. కనుఁగవ మోడ్చి నిదిధ్యా
సనతత్పరుఁ డగుచు మస్తచంద్రసుధాసే
చనమునఁ దను దా నెఱుఁగని
మునిఁ గనుఁగొని యేము దాము ముం దని కడఁకన్. 133

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకిరణసంఘము వేరి బలుచివ్వ గడలఁ జిమ్మి
మధుఁడు శాఖాన్యోన్యమర్శననిష్పతజ్జాలకావళి పేరిఱాలు ఱువ్వి
పవనుండు పేటెంబువాఱి గంధాయాతభృంగనిధ్యానంబు పేరఁ బిలిచి
శుకపికాదులు గరుత్ప్రకటధ్వనుల పేర వివిధవాద్యంబుల రవళిఁ జూపి
కేశవపదాబ్జచింతారసాశయాంత
రాళగతమానిహృదయశుండాల మవశ
మగుట వెలి దార్పఁగాలేక హత్తి యిట్టు
లమితనిజశక్తిమీఱఁ బోరాడుసప్పుడు. 134

చంద్రికాపరిణయము—ద్వితీయాశ్వాసము.

సీ. అరిరాజచిత్తభీకరశరకాండప్రచండిమ మను రాజమండలంబుఁ
గ్రొందళంబులఁ జాలఁ గూర్చుక హరివితానములతో చైత్రసేనావిభుండుఁ
గన్నుల నెఱమంట గ్రక్కుచుఁ గలరుతుల్ బెరయ నానావనప్రియబలంబుఁ
గనకరజోరేఖ గనుపట్టు వరగంధపటిమరాజిలు మహాబలకులంబుఁ
దోలుదోలుత దీప్రవిస్ఫూర్తి దొడరి నడువఁ
జిలుకమేల్పక్కిపై నెక్కి యలరువింటి
దంట యమ్మానిగదిసె దుర్దాంతశౌరి
కాళి యాత్మైకబిరుదపద్యములు చదువ. 76

ఉ. అప్పుడు రణోత్సుకుం డగుసితాంబుజనాయకు కంటెసన్నఁ గీ
రపటలి చల్లగాడ్పు తోనరాయఁడు కోయిలపౌజుఁ జైత్రుఁ డ
చ్చపుఁదెలితెక్కపుల్గు లనిసల్పఁగఁ జాలుదు నేనె నేనె యం
చపరిమితాగ్రహస్ఫురణ నమ్మునిఁ జుట్టిరి సత్వరంబుగన్. 77

సీ. శైత్యసత్కారకుంతచటులధారారేఖ శమియించె నాటించెఁ జలువమిన్న
తళుకుతళ్కున వేగ జళిపించి మానిక్రొంజళిపుఁగత్తిని మానిసఖి శనునిభి
కడఁ జంచరీకసంఘము ద్రోయు ఘనవాలికంబులుదుటిమెఱుఁగు గడసుగాడ్పు
కటువజోగ్నికి తూళి గ్రమ్మఁ బెండ్లాడినాఁడు పోఁగు పమని గప్పు సూర్యుఁడు చ
యిట్టు లాగిట్టు లంకెలఁ జుట్టు మిట్టి, గట్టిన మిట్టినిసు నురుచెంగలించ
నాటి జనవారి నొప్పించి దర్యశీలు, నాఁడు నిస్సిఁగిని నుగొంటు నిసువఁగి.

చంద్రభానుచరిత్రము—ద్వితీయాశ్వాసము 168 పద్యము.

సీ. అరయ ప్రసన్నకుంభాహుతిస్ఫోటనమై బూనిఁగూడె సుమహస్తపోఁడి మల్లెఁ
జల్లించు సూనమరస్తాపితబిజస్రై ధూళిగూడె సమీరుహారి దల్లెఁ
గిలిలించు నెలపఁగూర్చిన చిలిపంటలు లీలఁగూడె హిమాంశునేస్ప మల్లెఁ
గనుఁగొన నవమిని గాచిన వెన్నెలై చెల్లఁగూడె వసంతుచాల్వ మెల్ల
సకట చక్రిత్రిప్రవాన యుగముఁ జేసరి
పలిచె నలునంకలకుఁ బట్టి బాహు లెల్ల
విశ్వభూనాథ నిను వరి పోల్చుచుంగి
మన్మథులకైన వానిఁ బెనుబ్బ నళిమె.

చంద్రికాపరిణయము—ద్వితీయాశ్వాసము 114 పద్యము.

సీ. తనక్రొంజళిమ్ముఱమన్నన చెట్లుపాలుగాఁ జనియె సూనశ్రీలు నెనసి పథువు
తనతనూగరిమ మొంతయు ధూళిపాలుగా సరిగె పవంకుము సనమగాడ్పు
తనమహఃస్ఫూర్తి తోర్మెనె యగ్నిపాలుగాఁ బలిచె వెల్వాఁగొల్ల పశ్చిమాద్రి
తనపాత్రవృత్తి తోడ్తనె మింటిపాలుగా సడఁగెఁ గొమ్మలఁ బికావ్యభ్రగాళి
తనపురారాతిభీకరోదగ్రవిగ్ర, హస్ఫురణ భూతిపాలుగా నతనుఁ డేగెఁ
జాపశతజాతములు వనస్థలిని వైచి, యమ్మహోపమాని కోపాప్తి నడరునపుడు.

చంద్రభానుచరిత్రము—ద్వితీయాశ్వాసము.

సీ. జాఠరశిఖిశిఖాజాతధూమంబులచాడ్పున నల్లనిచాఱ లెసఁగఁ
క్రోధద్రుమాగ్రసంరూఢపల్లవముల చెలువున నిక్కిన చెవులు దనర
సకలమృగానీకశాసనోద్ధతవేత్రవల్లికచందాన వాల ముమర
నాస్యగహ్వరరసనాహీంద్రవిషకాతాచ్ఛటలునాఁ గఱకుమీసలు సడంక
నావులించుచు గబ్బున కడరుసీఁగ
మూఁకఁ గమియుచు సెలవులు నాకికొనుచు

ఘూరిఫేకంఘ ఘోంకృతు లొప్పఁగాఁ గొన్ని
పొదల సమచక్కి బెబ్బులి గడిసె నొకటి. 39

కం. ఆపులి నిజతురగదిశ, వాపరత న్నిగుడ దాని ఘనహయమరుషా
చాపలతం దూపు ఘుమా, చాపలతం దొడిగి శౌరియంఘ నృపుఁ డడిచెన్. 40

చంద్రికాపరిణయము - ద్వితీయాశ్వాసము.

సీ. అఖిలజంతునిభీషణాంహస్కమైఁ బోలె నచివిస్తృతంబైన యాస్య కుహర
నాశేభములఁ జీర్ణపఱ్ఱి సిబ్బిస్రపఁ బోలె నలిగసనఖరసంతతి వెలుఁగ [పర
స్వహస్త్రిగహింసావిహారముఁ గాంచు రపుఁ బోలెఁ దానపై నెగయు వాలదండము
నిగుడుకోపాంకురనికరంబగుటఁ బోలె సితకేసరములు కెంజిగిఁ జెలర్ప
పక్షసంస్ఫురా శతకోటివాదు గెలువ
వస్తలపుగన్నుఁగవ భానునానిఁ దేర
ఘటఘటార్భటి ఘనకోటిపటిమఁ దెగడ
నొక్కసింగంబు వడిఁ బొదనుండి వెడలె. 27

కం. వెలలి జమ్ముతూ గొరవ, కలనన్ లంఘించు నృపతిఁ గన్గొని నిజని
స్తులచంద్రహాసధారం, బలబ్రేవ్వఁగ నేసె సమ్మతంబుగ నంతన్. 28

ఇట్టిపోలిక లనేకములు గలవు గాని గ్రంథవిస్తరభీతి నిట నుదాహరింప లేదు. ఇట్టులీయుభయగ్రంథములకు సాదృశ్యమున్నను వైసదృశ్యము గూడఁ జాలఁ గలదు. మల్లన తఱచుగా వర్ణనములందు మనుచరిత్రము ననుకరించి మృదులమృదులము లగుపదముల నేర్చి కూర్చువాఁడు. మాధవరాయఁ డన్ననో మనుచరిత్రానుకరణుఁడై శ్లేషాద్యలంకారముల గుప్పించుటకై కొంచెము క్లిష్టపదప్రయోగము గావించువాఁడు. మల్లనకవి యు శ్లేష నతిమాత్రముగ నుపయోగించెను. పదకాఠిన్యమున కంతగా సహించువాఁడు కాఁడు. మాధవ రాయలు పదలాలిత్యము నాలోచింపక శ్లేషాద్యలంకారగరిమకే ప్రాధాన్య మిచ్చువాఁడు. మల్లనకుఁ గథాభాగమధికముగా నుండుటయుఁ గార్యవశమునఁ గొంచెము కొంచెము గా వర్ణనలఁ బెంచుటయు నభిమతము. మాధవరాయని గ్రంథమునందుఁ గథాభాగ మత్యల్పమైనను వర్ణనలచే గ్రంథము పెంచఁబడినది. ఈయిరువురుకవులు నసాధారణపాండిత్యప్రకర్ష గలవారు. శాస్త్రమర్యాదలఁ జక్కఁగ నెఱింగినవా రనుటకు వారిప్రయోగములే ప్రమాణము. ఇతరగ్రంథ ములందుఁ గానరాని సంస్కృతపదములు వీరిగ్రంథములం దగపడును. మల్లన తఱచుగాఁ గర్ణాటాదీతరదేశ్యపదములను బ్రయోగింపనలవాటుపడినవాఁడు.

మాధవరాయలట్లొప్పినట్లు కానరాదు. రెండుప్రబంధములం గొని తారతమ్యవిచారము చేయుట కష్టము. ప్రస్తుతచంద్రభానుచరిత్రమునకు వత్తము.

కథావిమర్శనము.

చంద్రభానుచరిత్రమునఁ గథానిర్మాణము విచిత్రముగ నున్నది. ఈకవి క్రొత్తమార్గముం ద్రొక్కినాఁడు. ప్రప్రథమమున శుక్తిశ్రీవైభవాసూయచే సత్యభామకుఁ జంద్రభానూదయమును వర్ణించినాఁడు. పిదప నారదాగమనమున సంగీతాభ్యాసమును కథాబీజమును నాటెను. కలహాశనముని కుముదనీలాభమునకు మార్గదర్శకుఁ డయ్యెను. అడవిలో వేఁటాడుచున్న చంద్రభానునకుం దుంబురుని చెలికాఁ డౌతసిద్ధుఁడు కుముదినీజన్మప్రకారంబును నామెకుఁ దుంబురుఁడు గానవిద్య నేర్పుటయుఁ దెలిపి కుముదిని యందుఁ జంద్రభానుని మనం బొకింత లగ్నమగునటులు వర్ణించి యంతర్హితుండయ్యె. చంద్రభాను చెలికాఁ డగువిజయలోలుని తోఁ గూడ వనమార్గమునం బోవుచు నొకచో బలి నిద్రించుచుండ నొకజింకజంట వారిమెయి నొక నిద్రాభంగవ్యాకులమునన్ వారు హరిణపోతమ్ముల వెదకించిరి. ఈపనికి కోపించి దుర్వాసోముని వీరిరువురకు వియోగముగలుగ శపించెను. పిదపఁ గాలమపని నొకయుద్ధసాధనసన్నద్ధమగు రథ మీయదుకుమారులకు గోచరమగుడు నీరథికమగు నాతేయవారథిగమించిరి. ఇంతలో నెక్కడనుండియో యకాండ జలదాగమంబుంబోలి యొక్కరక్కసుం డరుదేరఁ జంద్రభానుఁడు ఘోరముగఁ బోరి వాని నుక్కడించెను. ఈయుద్ధవర్ణనము చదువుట కెంతయు మనోహరముగా నున్నయది. కూలిన యాదానవుండు శాపవిముక్తుఁడై కుముదనీలాభప్రధానసాధనం బగు మాయ నాయిరువురుబాలకుల కిచ్చి యదృశ్యుం డనియె. పిదప శాపవశంబున వియుక్తుండైన విజయలోలుఁడు తిరుపతికిని జంద్రభానుఁడు కుండినమునకు నేగిరి. చంద్రభానుని చరిత్ర మింకఁ బై నంతవిశేషములు కలది గాదు. విజయలోలునికథ ముఖ్యమైనది. విజయలోలుని పాత్రము శేషశైలవర్ణనమునకును గడపట గుముదినీవేషముందాల్చి ఫలమును సులభము సేయుటకునే కల్పింపఁబడినది. తిరుమలయం దాతనికిఁ గూడ ఫల ప్రాప్త్యాశ యుదయించినది. కాని తుద కాతని ఫలప్రాప్తి ప్రధానము కానందునఁ గవి దాని నంతగా వర్ణింపక చంద్రభానుని వలె విజయలోలుఁ డనువిందుని కూఁతు వివాహమయ్యె నని తేల్చివేసినాఁడు. ఇది కొంతవిరసముగ నగపడుచున్నది కాని యిట్లు తేల్చివేయుట యుచితమే రామాయణమున రామపట్టాభిషేకము వట్లు విభీషణుని లేక సుగ్రీవుని పట్టాభిషేకములు వర్ణింపఁబడియెనా.

ఇందు గ్రంథాదిని నారదవృత్తాంతము వర్ణింపఁబడినది. ఇదియే ప్రబంధ మెల్లఁ గల్పించుట కనువుపడినది. కలహాశనుఁడు రుక్మిణీసత్యాకుమారులకుఁ గయ్యము పెంప నూహించి చంద్రభాను ననాదరించెను. దానిచే నాతఁడు నారదునిపైఁ గినిసి తుంబురునివలన విద్యనేర్చి రా నుద్యుక్తుఁడై యట కేగి గానవిద్యతోపాటు కుముదినింగూడ సంగ్రహించుకొని వచ్చెను. తుదకుఁ దా నభ్యసించివచ్చిన గానవిద్య హరికిని బ్రద్యుమ్నునకును వినిపించి మెప్పునందెను. గానవిద్యయే కుముదినీప్రాప్తిహేతు వగుటచే దానినే బీజస్థానమం దనువు పఱిచెను. విజయలోలుని పాత్ర మంతసార్థకముగ లేదు; మాయాకుముదినీ రూపముం దాల్చి వాస్తవకుముదినిం జంద్రభానునితోఁ బంపుట కుపకరించినది. అసురయుద్ధమున గదచోదనమున కనువుపడినది. కాని శేషశైలవిశేషములఁ దెల్పి తన్నుఁ దా సార్థకపఱిచికొన్నది. వనములో నసురుఁడు యుద్ధమును గుముదినీలాభమునకు సాధన మగుశాంబరీవిద్యనేర్చుటకై కల్పింపఁబడినది. యుద్ధము లేనిచో మహాకావ్యలక్షణానురోధ మని కల్పించిన నుండవచ్చును. విజయలోలునికోఱిక తీర్చుటకుమాత్రమే యనువిందునికూఁతురు కల్పింపఁ బడినది. ఇంకను దరళికాదిపాత్రములు యథోచితకార్యసాధనమునకై యౌచితి నాలోచించి కల్పింపఁబడినవి.

అందందుఁ గొన్ని నెరసు లగపడుచున్నయవి. రసలోలుపుల కవి పాటింపఁదగనివి. ఈయుత్తమగ్రంథ మెల్లర కవశ్యాదరణీయ మని నొడువుట యే శివము.

కట్టి సాంబమూర్తిశాస్త్రి.

చంద్రభానుచరిత్రము.

ప్రథమాశ్వాసము.

— గ్రంథావతారిక. —

శ్రీలీలావిభవాప్తి కాశ్రితజనుల్ చింతింపఁగాఁ జేయుచుం
జాలభ్యంబగు నిజాగమనసంజాతస్మృతిం బొల్చుభ
స్త్రాలిం గోర్కు లొసంగి ప్రోచుటకు దత్తాత్రేయదివ్యాకృతిన్
శ్రీలాలిత్యము గన్ననిత్యకరుణాసింధున్ హరిం గొల్చెదన్.

తోషమ్ముఁ దనరూపు నోఁప నేరనిస్వాంతాంతరమనీష [1]గప్పుకరణి
జగదంబ గాన భూజనుల కవ్యయసౌఖ్యవిభవంబు లిమ్మని వేఁడుకరణి
బలిబంధవేళ సంధిలు[2]ననంతాచంక్రమణభారవిశ్రాంతి మడఁపుకరణి
నవ్యాబ్జములు నూని యమ్మృతకరప్రకాశోన్నతాబ్జములు గైకొన్నకరణి
నభినవదుకూలచేలాంకితాంకపాళి
నంబుజోదరుపదపల్లవంబు లుంచి
యొలయు సంతోషమున నరిం గలిగి చెలువ
నిరతమైశ్వర్యములు మాకుఁ జేయుఁగాత. 2

కమలదళాక్షుభక్తుల కగాధభవాబ్ధి యింతె బంటి యు
ప్రమముఁ గటిస్థలంబునఁ గరం బిడి గాముఁడె సర్వదైవతో
త్తముఁ డని చాటుచుండెడి విధంబున దక్షిణపాణి నెత్తి ని
త్యమును బ్రతాపముద్ర నలరాగు సమీరకుమారుఁ గొల్చెదన్. 3

పరమప్రౌఢి నశేషవర్ణరచనాపారీణుఁ డై భర్తృహ
త్సరణిం డాయుదు నేన యేవ యనునోజన్ వర్ణసంధానభా

---

*పరిషత్పుస్తకభాండాగారములోని 14 సంఖ్య గల తాళపత్ర పుస్తకము.
చ-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందలి 12-7-8 సంఖ్యగల పుస్తకము. (తాళ)
ట-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందలి 14-4-4 సంఖ్యగలపుస్తకము. (తాళ)
ఇది మొదలు 15 పద్యములకడ ... క-ప్రతిలో ... లు విఱిగిపోయినవి.

1. చ-గట్టుకరణి, 2. చ-ననంతాధ్వసంక్రమణ ... కట్టుకరణి, 3. చ-చేయుఁగాత.

స్వైరవృత్తి స్సమమూర్తులై యొరయు నాసంగీతసాహిత్యబం
ధురవక్షోజము లూను తల్లిని భజింతుం [1]దత్ప్రసాదాప్తికిన్. 4

సీ. శారదోన్మేషంబు జగతి నందించియుఁ బరమ[2]నారదమైత్రిఁ బరఁగుసుకృతి
నుపన్యస్తైక ధన్యస్ఫూర్తి యొనరియు ననుపమప్రజ్ఞాకృతిఁ గాంచినభవ్యచరితు
ననుపమాశాంతత నలరారియు నళిననేత్రుఁ బోషించిన నిర్మలాత్మ
ఘనశబ్దవిస్ఫూర్తిఁ దనరియు హంసనమాగమశ్రీఁ గాంచు ఘనఘనశీలు
మఱియు నగణితసుమనస్సమాజమునకు
నక్షరామృతధారారసార్పణమున
నామెతల నిచ్చలు నొనర్చు నలఘుమహిమ
నెఱపినవిచిత్రసత్కళానిధులఁ దలఁతు. 5

గీ. ఏమహాత్ములుముద్దుగునిలఁద్రిమూర్తు,లట్లగుటకైయొతిలింగభాషాహ్వయమున
యార్థమొనరించియలరించిరట్టిశబ్ద,శాసనునిదిక్కమఖశంభుదాసుఁదలఁతు. 6

చ. సరసవిశుద్ధవర్ణగుణసంపదయు న్సుచి[3]వృత్తి భావభా
స్వరగరిమంబుఁ బూనని యసారపుమిన్కుఁ గరళ్ల సాహితీ
శరనిధిగర్భశోభన[4]కళావిముఖు ల్పచరింప వాని నె
ల్లరుఁ జెవిఁబెట్ట రింతయు నలంకృతినైభవధన్యతానిధుల్. 7

వ. అనియిష్టదేవతాపదాంభోజపూజనంబును సుకవినభాసభాజనంబును గుకవిజ
నోద్వేజనంబునుం గావించి విరించిగురుకరాంబుజలసంచాలితామందమందరమ
థ్యమానదుగ్ధాంభోనిధానసంజాయమాన నవీనతర సుధారసమధురతాబం
ధురనవరసభావానుబంధంబును జతురజనశ్లాఘనీయచంద్రభానుచరిత్ర[5]విచి
త్రానల్పచమత్కారయానిబంధంబును నగు[6]నొక్కప్రబంధంబు నిర్మింపంబూ
నుసమయంబున. 8

ఉ. కావ్యము సత్కవిప్రకరకర్ణసుధా[7]పరిపూరణక్రియా
భవ్యముగా నొనర్చుట తపఃఫలముగ్గిఁ దలంప నట్టిన
త్కావ్య[8]ము నిష్టదైవతవతంసున కిచ్చి కృతార్థుఁడైన యా
యవ్యయభాగ్యరాశిఁ గొనియాడఁ దరంబె జగత్త్రయంబునన్. 9

---

1. చ-దత్ప్రసాదాప్తికిన్. 2. ట-సోదరమైత్రి. 3. చ-వృత్త. 4. చ-దశా. 5. చ-త్రై
చిత్రికథానల్ప. 6. చ-నొక్కమహోప్రబంధ. 7. చ-రస. 8. చ-మాభీష్టదైవ.

మ. అని యూహించి మదిష్టదైవతము భక్తాభీప్సితార్థోపపా
దనకారుణ్యకటాక్షశాలియు రమా[1]ధారాధరాగ్రగ
ణ్యనవోన్మేషపవిత్రమూర్తియును దత్తాత్రేయుఁడే కాన నా
ఘను సత్కృతినాథుఁజేయఁగ సమోఘప్రీతితో నున్నెడన్. 10

సీ. ద్విజరాజకార్శ్యము ల్దీర్చు నీవిభుకీర్తి ద్విజరాజకార్శ్యము ల్దీర్చు టరుదె
యాజిభవస్ఫూర్తి నడరు నీనృపుశౌర్య మాజిభవస్ఫూర్తి నడరు టరుదె
యతిసురభిఖ్యాతి నలరునీఘనునీగి యతిసురభిఖ్యాతి నలరు టరుదె
చంద్రగోత్ర[2]శ్రీఁ బొసంగు నీపతికల్మి చంద్రగోత్ర[3]శ్రీఁ బొసంగు టరుదె
యనుచు బుధు లెన్న వెలయు రాజాధిరాజ,రాజపరమేశసకలకర్ణాటకాంధ్ర
రాజధౌరేయతిరుమలరాయతనయ,చంద్రుఁడగు వేంకటపతిక్షితీంద్రమణికి.

గీ. అనుపమకార్యకర్తయును నగ్రజుఁడు న్మహనీయసత్కళా
ఖనియు నఖండకీర్తికళికాసురభీకృతసర్వదిఙ్ముఖుం
డును నగుదత్తనార్యుఁడు నను న్వినయాన్వితుఁ బార్శ్వవర్తిఁ గ
న్గొని పలికె న్సుధారసనిగుంభనజృంభితవాక్యవైఖరిన్. 12

మ. గురువిద్వచ్చరణారవిందభజనాంకూరన్మహోదారధీ
గరిమ న్నీ వొనరింపఁబూనుకృతికిం గైవల్యలక్ష్మీమనో
హరు సత్కృత్యులదైవతోత్తముని దత్తాత్రేయయోగీశ్వరు
న్వరుఁ గావింపఁ దలంచి తెన్నఁ దరమే వత్సా భవద్భాగ్యముల్. 13

క. ఈపరమయుల్ని మఘుని,ర్వ్యాపణ[4]మనఘాస్మదీయవంశగురుతప
స్యా[5]పారంబున నీమది, దీపించె న్బళి కులప్రదీపక యనినన్. 14

ఉ. సంతసమంది యేను బితృసన్నిభుఁడు న్హితదేశికుండు న
త్యాంతశుభప్రదుండు నయి రంజిలుదత్తనమంత్రివాక్య మ
త్యంతవినీతిఁ గైకొని కృతార్థుఁడనై బహుపుణ్యగణ్యత
ల్గాంతు నటంచుఁ గౌతుక[6]విలాసవిభాసితమానసంబునన్. 15

క. శ్రీమద్దత్తాత్రేయమహాముని ముద్రావిభూషితాత్మీయకృతి
శ్రీముఖభూషణముగ మహాత్మ్యమిగుణస్తుతి యొనర్తు సమధికభక్తిన్. 16

---

1. క-ధారాధరాగ్రగణ్యనవోన్మేష. 2-3. చ-శ్రీలొసంగు. 4. చ-ఘన మస్మదీయ. 5. చ-స్థూ ప్రాకంబున. 6. చ-వికాస.

సీ. కోరి కన్నులనొత్తికొనుఁ బలితాభోగి యెదనుంచు సకలకళేశ్వరుండు
శిరమునఁ దాల్చు భాషితదేవి యుడుగెడుఁబాయంగనీఁడు కల్పకగురుండు
పూను నుత్కటమైత్రి బుధకుంజరముముఖంబుననుంచుఁ జాంబునత్పుంగవుండు
కంఠభూషణముగాఁ గావించు సర్వజ్ఞుఁ డెంకి మెచ్చుదించు శేషాంశజాతుఁ
డెట్టియక్షురవిఖ్యాతినెసనెనో యఖండయశుఁ డయు మూరురాయరగండబిరుద
వీరతిరుమలరాయప్రసూతచంద్రచంద్రసుతుండగు వేంకటక్ష్మాధవుని కీర్తి. 17

మ. క్షితి మత్తార్తు సహాయుపై న్యునిగృహాచ్ఛిద్రంబువాసి న్నచూ
హూతతారుం గికురించి వేంకటపతిక్ష్మాధీశ్వరుం జెందఁ ద
ద్గతరేణుల్ తదధిష్ఠితాంబువులుఁ దద్గంధానిలంబుం దదం
చితభూజంబులు గాంచి యుండుదురు పిశ్లేషార్తి వారిస్ఫురన్. 18

సీ. సర్వతోముఖవృత్తిఁ బర్వెనౌర్వమహాగ్నియుదుటల్ల సింధుదేశోద్భటంబు
దీర్ఘకాలస్ఫూర్తి దీపించువిలయాగ్నిబెడిదమెల్లను సమూలతెలకంబు
భీమరోషోద్వృత్తిఁ బెనుపొందుఫాలాగ్నిపంపెల్లను విదేహభీషణంబు
బహుసత్త్వభీకరప్రౌఢఁ బొల్చుదవాగ్నితేజ మెల్లను విమర్దితవనాయు
వహహా యవి సింధుశకవిదేహకవనాయు, లాదిగాఁగలనిఖిలదేశాళినెల్ల
రాయిడించునె తిరుమలరాయవేంక, టావనీంద్రభుజప్రతాపాగ్నికరణి. 19

మ. రమణీయాత్మకిరప్రరూఢవసుధారాలాభనందద్బుధో
త్తమనిత్యాన్నవితీర్ణి సర్వసుమనోదన్యంబు వారింప భూ
రమణీధేనుగ జేశ్వరాత్మజబహుశ్రీలిచ్చు శ్రీవేంకటే
శమహీవల్లభుసాటియే పిథుఁడుఁ దజ్జన్మక్రియాకర్తయున్. 20

సీ. మిథ్యాభిమానసమ్మిళితుల వివరణకలితోత్తరంగులఁగా నొనర్చుఁ
గలనైన ధర్మకౌశలము నేమటునివారలకు హేమాద్రిమార్గంబుఁ దెలుపు
నతినయజల్పాభిరతుల వీక్షించి చింతామణి హస్తగతంబు సేయుఁ
బ్రబలతంత్రవిచారపారీణులగువారి దొరసి ప్రాభాకరసరణిఁ జూపుఁ
దత్తదధికారులకు నిట్ల[1]తదుపయోగ, గతులఁగఱపెనుగురువై యఖండసమర
విజయవేంకటపతిరాయ భుజకృపాణ, మఖిలదర్శనాద్భుతకీర్తినతిశయిల్లు. 21

ఉ. ధీరవతంస వేంకటపతిప్రుటితారిసితాతపత్రముల్
భూరిజవంబునం దిరుగుఁ బోరులఁ దజ్జయలక్ష్మికిం దిగం

1 చ-తదుపయోగ్య

భూరుహనేత్ర లెత్తుతెలిముత్తెపుటారతిపళ్లెరంబులై
చారుతదీయహేమకలశంబులు దీపము[1]లై వెలుంగఁగన్. 22

ఉ. వేంకటభూవరుం జెనకువీరులు తూఱఁగనైన గంటతోఁ
బంకరుహప్రతిబింబము విభాసిలు నాజి నసృగ్గరంబులన్
సంకులవృత్తిఁ దద్వరణసంభ్రమసంభ్రమదాదితేయనా
టకవతీపదాంబుజహారచ్యుతనూపురరాజమ్రోయఁగన్. 23

క. ఆవేంకటపతినృపతి ద, యాపీఠాగౌరవమున నతిశాశ్వతల
క్ష్మీవైభవంబుఁ గాంచిన, నావంశం బభినుతింతు నపనుధుర్యోక్తిన్. 24

శా. శ్రీవిద్యావిభవాస్పదం బయిన యార్వేలాన్వవాయంబునం
బావిత్ర్యాభినుతస్వతంత్రకపిసన్మౌనీంద్రగోత్రుల్ ధరా
దేవోత్తంసులు మించి రందు బెడఁగొందెన్ భూజనశ్రేణి సం
భావింపం దరిగొప్పులాంకుఁ డగు శ్రీమల్లప్రధానుం డిలన్. 25

చ. విముఖతఁ బూను మిత్రునెడ వే ఘనులం గని డాఁగు శుద్ధప
క్షమున వసుచ్ఛటల్ విడువఁజాలఁడు సారెఁ బ్రకాశితాంశుఁడై
తమి వెలయించుఁ గాని తనుదానమునం గడుఁ గుందు నేగతిం
గుముదహితుండు సాటి తరిగొప్పుల మల్లనమంత్రి కీగులన్. 26

[2]క. ఆతరిగొప్పుల మల్లను, ధీతిలకుఁడు గాంచె నరసధీనిధి నతిఖ
ద్యోతద్యుతి నతులితవి, ఖ్యాతతతి నతిసుకృతి నాగమాంబికయందున్. 27

సీ. తననిశాతకృపాణి యును బాణియును బతిశ్లాఘాధురానిరాసము ఘటింపఁ
దనకరుణాసారమును సారమును నరిశాసనస్మయవివాసనము చలుపఁ
దనసద్గుణనికాయమును గాయమును సుధాకిరణవిస్ఫురణ ధిక్కృతి యొనర్పఁ
దనమనీషాభోగమును భోగమును సుధాంధఃప్రధానావధూననము దెలుపఁ
దనప్రభావంబు భావంబు ధర ననంత
ధృతిసమాసాదనంబునఁ దేజరిల్ల
వఱలు నాశ్రితబాంధవావనపరుండు
మంత్రిమాత్రుండె నరసయామాత్యవరుఁడు. 28

చ. చతురాస్యాననపాళిక న్నెలఁగు నంచత్పాండుపద్మాసన
స్థితి దీపించు వినిర్మలాంబరరుచిశ్రీ మించు హంసాళి న

1. చ.దీపియ. 2. ఇదిమొదలు "యాదవాగ్రజు" నను పద్యములవఱకు ట-ప్రతిలోలేదు.

ప్రతిమానోన్నతిఁ [1]దోలియాడుఁ దిలకింప న్యుద్ధవర్ణాధిదే
వత గాదే నరసప్రభూసమణిదివ్యశ్రీమూర్తి యశ్రాంతముఁ. 29

చ. నరసామాన్యచరిత్రుఁ డౌ ధర బుధానందప్రదానూనదా
నరసామాన్యయశోవిశోభితదిగంతుం డైన గంగప్పకి
న్నరసామాత్యభిరామశుద్ధతన [2]గాంధర్వాంగ సంస్తుత్యుఁ డౌ
నరసామాత్యవరుం డనంతసదచింత్యానందుఁ డౌంతయున్. 30

గీ. వెలయు నాతని సేవేగి విభుని భర్త
దేవతా జననికురుంబ తిప్పమాంబ
బహుమహాభోగముల నుంచి భర్తతోడ
వంపు లొనరించినధరిత్రి నరహరిఁ దగిన

సీ. సకలసన్నుతిచర్య సద్గురుపరిచర్య పావనాయుష్యవిధ్యపదసపర్య
యన్నదానఖ్యాతి యనఘసౌగంధ్యనీతి యనూనత్యాగ్యజనతాతిశయవినీతి
బంధురతానురక్తి పరమధర్మాసక్తి నిత్యనూతనశ్రీయుక్తి విష్ణుభక్తి
యాత్రితలోకపూర్తి యలఘుశీలస్ఫూర్తి బహుళసతీముఖవర్తి భవ్యకీర్తి
యార్తసంరక్షణంబును నతులభాగ్య, లక్షణంబును గారుణ్యవీక్షణంబు
సహజసిద్ధంబు లీపుణ్యచరిత కని నుతింపఁ బొగడొందు నరసయతిప్పమాంబ.

చ. గురుపరిభూతి లేనిసతి గోత్రధరస్థితి లేనియుర్వి సో
దరపరిపాలనావిముఖధామవిహారము లేనికల్మిబి
త్తరి యని బాంధవాశ్రితవిధానము సన్నుతి సేయఁ బొల్చు నా
నరసయతిప్పమాంబ భువనస్తవనీయగుణావలంబ యై. 33

శా. అత్రిప్రాభవుఁ డౌనృసింహుఁ డనసూయాత్యంతసంస్తుత్యచా
రిత్రశ్రీసిధి తిప్పమాంబవలనం బ్రీతిన్ బుధానీకని
త్యత్రాణైకధురీణు నప్పవిభు నేత్రానందపూర్ణోదు ద
త్తాత్రేయాహ్వయు మల్లికార్జునుసి నార్యాసక్తుఁ గాంచె న్మహిన్. 34

శా. తారారాజి గణించుఁ జులకఁగా గళాధామాంశుమాద్యత్సుధా
పారావారతరంగరేఖలఁ దృణప్రాయంబుగా నెన్నుఁ దా
నౌరా యప్పయమంత్రిశేఖరుని సంఖ్యావత్తవముద్రామహో
ధారంధరవ్యనిరూఢనిర్మలయశోధారాపరీవాహముల్. 35

1. చ-దోఁపనాడు. 2. క-గాంధర్వాళి. 3. చ-భర.

చ. అనవరతాన్నదాననిధి యానరసప్రభునప్పనార్యునీ
డనఁ దగునే సుతా[1]పరిణయంబున వేల్పుల కొకరుణాఁడు భో
జన మతిశీతలం బిడినసాగరరాజుఁ బదింట నైదిటన్
ఘనరుచి దక్కనోకొకనిగ్రాస మొసంగుతుషారభానుఁడున్. 36

సీ. తనదిక్కుకుఁ జేరుమిత్రునకుఁ దేజము మించఁ దగుసర్వమంగళోత్పాదకుండు
ఘనుల నానాదిగాగతులఁ గైకొని పూర్ణజీవనం బొసఁగులక్ష్మీగురుండు
పరధర్మమున గోత్రవర్గంబుఁ [2]దగుతావు లెనయించి నిలిపినపృథునమాఖ్యుఁ
డాశ్రితద్విజనాయకావనుం డై తదిష్టైకసంపదఁ గూర్పులోకబంధుఁ
డరయఁగఁ బ్రధానమాత్రుఁడే యఖిలవినుత
మాధ్వదర్శనధౌరేయమాననీయుఁడు
పరమహరిగురుచరణాబ్జభజనపరుఁడు
మంత్రినరసయ్యయప్పనామాత్యవరుఁడు. 37

చ. తదనుజరత్నమై వెలయు దత్తనమంత్రి మహోవిపక్షదు
ర్మదబలమర్మదారణధురంధరసంగరచాతురీవిశా
రదుఁ డగువేంకటక్షితిపురందరునప్రతిమానరాజ్యసం
పదలు [3]ఫలింప నాఁగ లిఖుభవ్యగతిశ్రితపారిజాతమై. 38

సీ. వర్ణంబులనె కాదు వరవృత్తితాస్ఫూర్తి సన్నుతోభయవంశజనులయందుఁ
బత్రంబులనె కాదు పంక్తిశోభ సదాప్రదీయమానాన్నభుగ్ద్విజులయందు
వాచికోక్తినె కాదు సూచితార్థబహుత్వ మతులసత్కవిబుధాశ్రితులయందు
లిఖనక్రియనె కాదు లీలానుభావనం బానతారాతిప్రధానులందుఁ
బొరయఁదిర్మలరాయేంద్రభూరిపుణ్య, గాఢియగువేంకటోర్వీశుప్రాయసములు
ప్రాయుచాతుర్యమున నిజస్వామిహితవి, ధానసురమంత్రి నరసయదత్తమంత్రి.

మ. అరుదార న్వరపత్రవృత్త యయి దత్తాత్రేయసంస్పర్శనా
క్షరయోగోన్నతిఁ గన్న లేఖిని మహాగర్వాంధసామ్రాజ్యసం
హరణం బున్నతరాజ్యసంభృతియు ద్వీపాంతర్నృపాకర్షణ
స్ఫురణంబున్ బహుదేశవస్తుభరణంబుం గాంచు నంచద్గతిన్. 40

సీ. యాదవాగ్రజనిపటాటోప మెల్ల [4]గారీవసుసుగ్రీవభావమెల్లఁ
గుముదాప్తమండలక్రమణచిహ్నం బెల్ల నుడుపరంపర నుండునునికి యెల్ల

---

1. క-పరిచయంబున. 2. చ-తేనతావులెనయించినిలిపినఘనసమాఖ్యు. 3 క-భరింప. 4. చ-గారీవిభు.

సిరిఁ గన్నతండ్రి డీయుండుతాన చెల్లఁ బలుకుతాలుపొప్పుత్రియుఁ జెలయు గోనుట యెల్ల
శేషపన్నగమును నేమ్రపవైఖరి యెల్లఁ జదలుప్రమానిక డించిచాయ యెల్ల
నగి తెగడి మీఱి కేరి త్రుణం బొనర్చి, యమేఁచి గారించి నాగించి యుపరు నేవి
వేకనిధికీర్తి యతఁడొప్పు [1]వెంకటేంద్రు దత్తసామ్రాజ్యవిభవుండు దత్తమంత్రి.

మ. ఘనగోత్రోద్ధరణం బనం గన్నసుకవిగ్రామప్రదానైకసా
ధనసద్భావధురంధరత్వము మహాపరోద్ధతారిప్రథా
ననిరాసోద్భటపాటవంబు నిరవారిందగ దత్తనాగ్యంబు శ్రీఁ
దనరు న్వేంకట[2]రాయదక్షిణభుజాదండావిశేషస్థితిన్. 42

క. ఆదత్తమంత్రి యనుజుఁడు, శ్రీదత్తాత్రేయయోగిశేఖరసేవా
మోదితుఁడ సుధారసధా, మోదితుఁడ స్వధర్మమునిమశోద్ధారకుఁడన్. 43

[3]సీ. వరగంధచర్చిక ల్వాగ్విస్తగమచర్చికలు సూరిహృగయభాగములఁ గూర్చుఁ
గర్పూరమయపీఠికవనాశుపదధాటికలు రసజ్ఞసుహృన్ముఖములఁ జేర్చు
నతిచిత్రనేత్రముల్ యను కానిచిత్రము ల్మాన్యసత్కవిజనాత్మలఘటించు
మహితసువర్ణము ల్మధురసందర్భవర్ణములు ప్రాజ్ఞమహాశయముల నించు
గండభేరుండబిరుదవిఖ్యాతమతికి
రాయసము మల్లనికిఁ గవిరాయనికిని
మహిని గవిమానులును మంత్రిమాత్రులును స
మానమే యన వెలసినమానఘనుఁడ. 44

ఉ. నా కుపకర్త నాకుఁ జెలి నాకు సహాయుఁడు నాకుఁ బ్రోవ పిల
న్నాకు బహుప్రకారుం డని మనంబున వేంకటరాట్సభాజనా
నీకము సంస్తరింప మహనీయగుణోన్నతిఁ గన్న యుత్తమ
శ్లోకుఁడ మల్లనాహ్వయుఁడ సుప్రతు మత్కృతినాథు నెన్నదన్. 45

* సీ. నిజగర్భగతజగన్నిచయ మాయయులీల నంతర్ముఖాపాంగుఁ జైనవాని
నలినజాండావృత్తి నాభివీథికి నేర్పుగీతి నటుసరంబుఁ ద్రిప్పువాని
శ్రుతులా త్మయందు నిల్పుటఁ దెల్పు తెఱఁగున ననిరుద్ధని న్వసుఁ జైనవానిఁ
దనపూనినధరిత్రికి నలోలత ఘటించుపగిది [4]జటిలవృత్తిఁ బరఁగువాని
బ్రాహ్మణనస్వీయదామోదరత్వ మెఱుఁగఁ
జేయుగతి యోగ[5]పట్టికఁ జెలఁగువాని

1. ట-వేంకటాద్రి. 2. చ-ట-రాజ. 3. ఈసీసము ట-లో లేదు. * ఈ సీసము మొదలు, "ఏతాదృశ" యను షష్ఠ్యంతపద్యమువఱకు ట-లో లేదు. 4. చ-నిశ్చల. 5. చ. పట్టియ.

యోగముద్రికనూచితాచ్యుతచరిత్రుఁ
డైనవాని దత్తాత్రేయమౌనిఁ గొలుతు. 46

మ. యతిలీలాయితదత్తచిత్తుఁ డగుపద్మాక్షుండు విశ్వావన
స్థితికిన్ రాజు నొనర్చి యాత్మభుజహేతిన్ సర్వసౌభాగ్యయో
గ్యత లెల్లం గరుణించు నాఁగఁ గృతవీర్యక్ష్మాపసూతి న్నిరా
హతచక్రేశ్వరవృత్తి గా మనుచుదత్తాత్రేయుఁ గీర్తించెదన్. 47

మ. కమలాకాంతున కెంతసత్కృపయొ లోకశ్రేణిపై బ్రహ్మశ
క్రమహేశాదుల నమ్మ కీజగము యోగక్షేమముం గాంచునె
య్యమునం దానె చరించు నెల్లెడల దత్తాత్రేయయోగీంద్రవే
షమునన్ దీనులఁ బ్రోచుచున్ ఖలులయుగ్రాపాయంబు వారించుచున్. 48

సీ. ఈముని మునిశ్రేష్ఠ నెనయునక్షసరంబు పద్మాక్షవిస్ఫూర్తిఁ బరిఢవిల్లె
నీయతి యతిపుణ్యధృతిఁ గాంచుకుండిక తీర్థపదఖ్యాతిఁ దేజరిల్లె
నీయమి యమితసత్కృపఁ గన్న యజినంబు నీలవర్ణనిరూఢి నివ్వటిల్లె
నీశమి శమితాఘవృత్తి నూనినదండ మురుశరానంతవైఖరిఁ దనర్చెఁ
దనపరికరంబు లెల్ల నిట్లనుపమాచ్యు
తప్రభావంబు లైమించఁ దా ధరిత్రి
నగుడె యోగీశ్వరేశ్వరుం డగుట యనఁగఁ
బొలుచుధన్యు దత్తాత్రేయుఁ బొగడఁ దరమె. 49

మ. అను వొప్పం బరమాచలాత్మఘటితోద్యత్కుండలిస్ఫూర్తిచే
ఘనపంకాబ్ధి మథించి నిత్యతరయోగశ్రీనితాంతోపగూ
హనరోమాంచసమంచితాంగుఁ డగుదత్తాత్రేయనారాయణుం
డనవద్యామృతసారము న్విబుధలోకాధీనముం జేయఁడే. 50

— షష్ఠ్యంతములు. —

క. ఏతాదృశబహుచరితున, కాతారకనిత్యనిజశుభాచరితునకున్
శ్రితనయాధూతనయా, [1]పాతనయాపితభవర్షిపరిచరితునకున్. 51

క. అస్మత్కులదేవత కన,ఘస్మరఘస్మరవిరించిఘటితచటుశ్లా
ఘాస్మేరున కస్మయపర, మస్మృతి[2]గోచరునకును నమత్ఖచరునకున్. 52

1. చ-పాతనయాభితభవర్షి ; ట-పాతనయాపీతవర్షి, 2. చ-రోచనునకును

[1]క. సద్యోజితతాపత్రయ, సద్యోజిత[2]భద్రమనసనాతురుద్యనకున్
ద్యోతితవిద్యోచిత, హృద్యోదితబోధితార్యహితచర్యునకున్. 53

క. మాహేశ్వరపురికృపావసతి కి, నీహానుల్లోకస్తుతికి సత్కాలనిర్ధారణాభసం
దోహదనరసోహాంకగ, దోహదగుణశీలగరిమకు ధృతసంస్తుతికిన్. 54

క. తత్త్వాదృశవిత్తాఢ్యుకు, కృత్త్వాదృశరాగరోగకృతిచిత్తనుహో
దాత్తమతిధ్యేయునకును, దత్తాత్రేయునకు నాశ్రితవిధేయునకున్. 55

వ. [3]అంకితంబుగా నాయొనర్పంబూనిన చంద్రభానుచరిత్రం బను మహాప్రబంధం
బునకుం బ్రారంభం బెట్టిదనిన. 56

—: ద్వారకాపురవర్ణనము :—

మ. సిరికిం బట్టయి యొప్పు ద్వారవతి యత్క్షీణాభ్రరాగోజ్జ్వల
ద్వరణాధిష్ఠితసౌధకేసరికరద్వంద్వప్రభిన్నాభ్రసిం
ధురనిర్యన్నవమౌక్తికచ్ఛలసుమస్తోమంబులం జేతనో
త్కరము ల్వారెకు సాఁచి విష్ణుపద ముద్యల్లీలం బూజించుచున్. 57

మ. పరిఖావారిధి కూఁతు రైనసిరి కబ్జాతంపుటింటొక్కఁ డ
న్వారియు న్నొప్పు నొకప్పు డొంచు మది వానిం జాల నిందించి సు
స్థిరతం బన్నిన నంతతో న్నిషిత మౌ చెందమ్మిచందమ్మునం
బరఁగుం బంగరుకోట వీటఁ బయికొమ్మల్ జేసు లై తొంచుచున్. 58

క. ప్రోల న్మత్కఫుఁగొమ్మల, చాలింపగు నమ్మృగపూరసంగతపరిఖా
వాలయుతకర్పూరాహిత, సాలంబున జెడనిన గాలు జనియించె ననన్. 59

మ. వరణేంద్రోపలకాంతిశర్వరి నిజస్వర్ణంబు లెల్లం బయో
ధరముల్ ప్రముచ్చిలి మారుతేశ్వరుఁ జనం దక్షిణవారాశి గో
పురకేతుచ్ఛలన స్మహోర్మినికరంబుల్ సాఁచి వేయుఁ గళ
త్కరకాదంతములై భజించు నవి యుద్యన్నీరదాఖ్యాసమున్. 60

క. నరవరమణిహర్మ్యవిభా, కరబంధురకనకవరణ్యకావజాగ్ర
త్పరిధియుతమధ్యతలమై, పరిఖాపుష్కరము తేటపను నప్పేటన్. 61

ఉ. ఆపురి నిండువెన్నెలల నగ్రవిధూపలసంభవాంబుభా
రాపటలచ్ఛలామరతరంగిణి ఖేయమయోద్ధిఁ గూడరాఁ

1. ఈపద్యమును దీనిక్రిందిపద్యమును ట-లో లేవు. 2. చ-మనసభ్ర. 3. ట-సమర్పితంబుగా.

ప్రాపుగ గచ్చునిచ్చెనలు వన్నినకై వడి గోపురావళుల్
కైవ్రువహించె మెట్టుపలకల్పలె వాకిళు లుల్లసిల్లఁగన్. 62

ఉ. సారెకుసారెకున్ గవనసంచుల నప్పుర సొచ్చి యేగువాఁ
డై రజనీకళత్రుఁడు తదగ్రతలస్థితరత్నవర్గముం
జేరి మెయిన్ సికాగుటతు చెక్కొనఁబోలును గాక యున్నచోఁ
బేరినవెన్నవంటిశశిబింబమున న్నల[1]కందు దోఁచునే. 63

చ. కురుఁజులు సారె లచ్ఛమణికుట్టిమభాగము లింద్ర మధ్యగో
పురము పణంబుగా నిడినభూరిసువర్ణము[2]గాఁ జతుర్దిశా
సరసిజనేత్ర లర్థిఁ జవుసారెల నాడఁగ నుత్కటాక్షసం
చరణము మీఱఁ బూన్పగడసాల యనం జవువీథి చెల్వగున్. 64

చ. అలుగక దంపతు ల్గదిసి యర్థపతిశ్వసు పెక్కుమూర్తు లై
యలరఁగఁ జూచి యాత్మవిశిఖావళు లొక్కెడ జైత్రకార్ముకం
బు లొకకడ స్మరుఁడు వెఱవ్రాఁసి కలంగుచుఁ జాఱవైచె నా
నలరులు నిక్షుదండములు నప్పురవీథుల నొప్పు నెప్పుడున్. 65

ఉ. తోరణగండ్లవెంట వెలజోటులు వీనులయొప్పుఁ జూచునో
య్యారపుఁజూపు లింపెసఁగు హర్మ్యపతాకలు రాయిడింప బృం
దారకదీర్ఘికాంబుజవనంబులు పంపిన దూతలు సెప్పఁగాఁ
గోరి పురాబ్జగేహకడకుం బఱతెంచునళివ్రజం బనన్. 66

మ. రయగచ్ఛత్కమలాప్తఘోటకఖురాగ్రక్షుణ్ణకేళీహిర
ణ్మయసౌధాగ్రగళత్పరాగములు గప్పట్టుం బురీనీరజా
లయ యత్యున్నతసంపద న్సురపురిలక్ష్మిం దుటారించి తా
జయముం గాంచిన మెచ్చి బ్రహ్మ కనకస్నానంబు గావించె నాన్. 67

చ. తళతళ మించు మాడువులఁ దాచినవజ్రపుఁజెక్కడంపుఁగీ
ల్గలజలయంత్రహేమమయకాండము లింద్రునివీటఁ బొల్చు, మే
డలు సురసౌధము ల్గెలిచి ధాకగ నచ్చట గెల్పుఁగంబము
ల్నిలిపినరీతిఁ బై కెగయు నీరు యశోవిభవంబుఁ జూపఁగన్. 68

చ. చక్కనిమింట నేగునెఱచందురుజింక నవేందుకాంతపుం
జక్కటిఁ[4] దోఁచు రత్నమయసౌధములందుఁ గిరీటిపచ్చఱా

1. చ - ట - కప్పు. 2. ఇక్కడనుండి "దానముగల్గి" యను పద్యమువఱకు క-లో లేదు.
3. బూనఁగడసాలె 4. ట-నున్న

మొక్కలడాలు పేరసమొత్తము నిచ్చలుఁ జొచ్చి మేత్రకై
ద్రోసుచు నటంచుఁ బందచోరుఁ దోలెఁ బురేందిర నాఁగ రాకలన్. 69

ఉ. ఆనిసవేడ్క సారసవనౌఘవివర్ధనకృత్కరాగ్రస
దానితనిర్మలామృతము నాకుల కిచ్చుచు నాత్మవల్లభుం
డై సకళాధినాయకుని యట్ల సెలంగుఁ బునర్ద్విజాళి రా
జానుమతంబు ధర్మ మనుసర్గము నొందగఁ బుసం దెలుపుచున్. 70

చ. పురినరపాలసౌదములభూరిభుజాభుజగాసిధారచే
నరిధరణీధవుల్ నిహతులై తనబింబముఁ దూఱిపోవఁగాఁ
దొరఁగినరక్తధారలఁ దోఁగి సరోగుహిణీమనోహరం
బరుణత పూని కాదె చరమాంబుధిఁ గ్రుంకెడు మాటిమాటికిన్. 71

చ. వెలయుఁ గిరాటకోటి గృహవీథుల మేటికిరీటిపచ్చరా
ముళిగలకంబముల్ శుభరమారమణీయసయోగహంబునం
బొలుపుగ నిర్జరంభ లన బోదెలఁ గట్టినరత్నగుచ్ఛముల్
గెలలుగ నగ్రసంఘటితకేతనముల్ చిగురాకు లై తగన్. 72

చ. అలవికి మీఱఁ బండ పురిహాళికవర్యులు వైచి కొల్చుతి
ప్పలతుదధాన్యము లెం లనఁ బర్వవిభావసుహేతిఁ జిట్లి క్రే
వలఁ జెదరు న్వసుంధర నవగ్రహదోషహతాత్వగాముమ్ముం
దెలుపఁగఁ జాలి సారె నలుదిక్కుల రాలునుడుప్రజం బనన్. 73

చ. తెలియక యావిమానములఁ దెచ్చి యమానము లంచు నెల్లగుం
బలుకుదు రింతెకా కవి సమానములై మహిమీఁద నెచ్చట
న్నలఁగుట గాన మంచు నిజనేమిరవార్భటిఁ జాటిచెప్పుచు
న్వలదభిజాతకేతుభుజవల్లరు లెత్తుఁ బురీశతాంగముల్. 74

ఉ. ఆనగరంబుకోట యిడునప్పుడు లోపలఁ జిక్కి పోవఁగా
లేనిఘనౌఘము ల్కరటిలీలఁ జరింపఁగఁబోలుఁ గాని చో
దానముగల్గి పుష్కరము దాల్చి ఘనాఘనతావిజృంభణం
బూని ప్రభిన్నపద్మకసముజ్జ్వలభావమున న్వసించునే. 75

ఉ. ఆశుగతాగ్రహం బెనయు నమ్మలుఁ దెమ్మెరలున్ స్వవేగపీ
తాశుగతాగ్రహంబు లయి హత్తి నిజోభయపార్శ్వవర్తితా

కౌశలిఁ జామరగ్రహణకర్మములూన జనాత్మ లగ్నభతా
వేశమునం దముం బొగడ వీటిహారుల్ నెఱపు [1]న్సుధారలన్. 76

చ. అరుణుఁడు సైంహికేయునకు నల్కి మణీమయఖేటకాకృతిం
గరములు వాల నుగ్రతరఖడ్గమిషంబునఁ బట్టి తెచ్చి యా
సరసిజబంధుశాత్రవుని సారెకు నప్పురిమేటిజోదు ల
య్యరువురఁ బంతమొప్పఁ గలయింతురు దాడకుఁ [2]బూంచి సాములన్. 77

సీ. ఒకప్రొద్దుబిగిగూడియుండుచక్రము లెంతయొకవంకఁ బొగడొందుశకులి యెంత
యొకవేళఁ గాంతిచే నొప్పువిద్రుమ మెంత యొకమూలఁ దగుకుందనికర మెంత
యొకపూఁటసివసించునుడుసమూహం బెంత యొకచాయ దీపించుముకుర మెంత
యొకతఱి [*]సిరిగూడ నొదవిసుధ యెంత యొక[†]పక్ష మడఁగుచంద్రకళ యెంత
గరిమ వీరల గుబ్బలు కన్ను లధర
ములు రదంబులు నఖములుఁ దళుకుఁజెక్కు
లలఁతినగవులు [3]మొగములుఁ దలఁచు నెడల
ననఁగ వెలయుదు రచటిపణ్యాబ్జముఖులు. 78

సీ. లలితప్రవాళజాలపయోనిధానముల్ ధారిణీమృగమదద్రవరచనలు
నవ్యపతంగమండలనభస్థలములు రోదసీసురభి[4]ధూపోదయములు
సంవలచ్ఛపలాళిజలదసందోహంబు లలఘుపురాబ్జగేహాకచములు
చలదుదగ్రపలాశజాలతమిస్రముల్ హరిదీశనేత్రాసితాంశుకములు
కలితసుమధూళిసుమధూళి[5]వలయమలయ
నికటఘటమానపవమాననికరసుకర
చలితఘనసారఘనసారసహితమహిమఁ
దనరు నవ్వీట వాసనావనులు వనులు. 79

సీ. తావులు లేకున్నఁ దతరత్నశృంగచయంబులో లేమావు లరయు టెట్లు
మ్రోఁతలు లేకున్న ముగ్ధేందుకాంతమార్గములలో సెలయేళ్లు గనుట యెట్లు
చలువలు లేకున్న శాతమన్యవమణిస్థలులలోఁ గొలఁకులఁ దెలియు టెట్లు
మలయుట ల్లేకున్న మరకతోన్నతశిలాప్రతతిలో ననఁటు లేర్పఱుచు టెట్లు
జనము లన గొజ్జఁగుల[6]జాజి చఱులదుమికి
దొనలఁ గ్రేళ్లుబ్బి కోనలఁదూఁటి జంత్ర

---

1. క-చ-సువాలమున్ 2. ట-జూచి *క-గిరిగూడ. †క-ట-యూళీన 3. చ-ట-మోము
లు 4. ధూపోదయ 5. ట-వలయవలయ. 6 చ-జాఁది, ట-జూది.

ముల నిగిడి తుంపురుల్ చల్లు ఘనాఘనసీటఁ
దనరువలిగొండ లనఁ గేళిధరము లచట. 80

ఉ. పచ్చని రాజనంపుమడిఁబజ్జ బలాకలు పట్టి యుండఁగా
నచ్చపుఁజెందొవ ల్వెలయు నాపురలక్ష్మికి భూతధాత్రి దా
నచ్చలపేరిహాస్తముల నంచులముత్తెము లుంచి యిత్తుగ్రాం
బచ్చలపళ్లెరంబు నెసుముగ దగు నారతిదీపాళి యనన్. 81

సీ. తనపయోరాశిత్వ స్ఫూర్తి తథ్యంబుగ గావింప గిరిశోపవీతానగరిమఁ బూని
తనగంధవహాయాప్తి తథ్యంబు గావింప బలసయోనప్రౌఢి నలవరించి
తనజగత్ప్రాణతతి తథ్యంబు గావింప జనుల కామోదంబు ననుసరించి
తనవృషద్వాహాఖ్య తథ్యంబు గావింపఁ జలువ లంత తనర సంతరించి
తనమరున్నామకంబు తథ్యం బొనర్ప, ననుము సాయక [1] సాయకాత్యంత కాంతి
విగ్రహులమీఁద నవపుష్పవృష్టి గురిసి, యప్పురంబున మలఁగు [2]సాంద్రానిలంబు.

క. ఆనగర మేలు [3]దానవ,మానవతిసుచక్రరంగ నందనునిశితం
గానతిరోధానవిధా,మానితతరవారి శౌరి మహిమోన్నతిఁ దై. 83

క. ఆవనమాలికిఁ బట్టపు,దేవేరులు గలరు సుదవతీమణు లెనమం
డ్రావెలఁదులలో మెఱుఁగుం,దీవెలవలెఁ దనరు రుక్మిణీసత్యలకున్. 84

గీ. శౌరి మిక్కిలి చనవిచ్చి నంతరించు,నవతు లందఱు లోఁగి యిచ్చక మొనర్తు
రందు రుక్మిణి గనియె ముకుందమకరుణఁ, జెఱకువిలుకాని సురలు జేజేలువెట్ట. 85

ఉ. [4]ఇక్కరణి న్ముజ్జగంబు నుతియింపఁగ బంధులు గారవింపఁగాఁ
జక్కనిముద్దులాని నెఱజాణని టెక్కు మెఱుంగుఁబచ్చెజా
పక్కెర తేజి నెక్కు[5]నవపంచశరుం గని భోజకన్య య
మ్మక్కువ మునంగఁ జాలు విభవాతిశయంబున విఱ్ఱ[6]వీఁగుచున్ 86

ఉ. ఆచెలిఁ జూచిచూచి కడుపారఁగ ముద్దులపట్టిఁ గానఁగా
నోఁచనియింతిజన్మము గనుంగొన [7]రత్తె యటంచు సత్యభా
మాచపలాయతాక్షి పలుమాఱును దాఁ దను దూఱుకొంచుఁ జిం
తాచలచిత్తయై యదవద న్మదిఁ గుందుచు[8]నుండ నత్తఱిన్. 87

1. (సంగరా), 2 ట-మందానిలుండు. 3. క-దుర్మదమానవతీ. 4. చ-ఇక్కరణిం జగంబు 5. ట-నజభవ్యతరు చ-రతిభవ్యతరు. 6. చ-ట-దీఁగఁగన్, 7. ట-జింత 8. చ-నుండునయ్యెడన్.

—* శ్రీకృష్ణుఁడు సత్యభామసౌధమున కేగుట. *—

క. ఒకనాఁడు నందకులనందనుఁ డా సత్యావధూటిధామంబున నా
హ్నికకృత్యంబులు దీర్చి ప్రియకలంకామోదహాసపాంభోరుహుఁ డై. 88

సీ. ఒకకొంత యొరఁగినసికమీఁది ముడిపువ్వుబొత్తులఁ దొరయఁ దాయెత్తులఁ జుట్టి
పన్నీటిచినుకులఁ బదనైననికరంపుఁగస్తూరి వరతిలకంబుఁ దీర్చి
గంబూర మించి కదంబంబు చేసినపలుచనికుంకుమకలప మలఁది
చెక్కుటద్దములపైఁ జికిలివెన్నెలసోన లొలికెడుకట్టాణిమొంట్లు దాల్చి
మెఱుఁగుఁజంద్రిక[1]గోణము చెఱఁగు డాలు
వలిపె[2]వలెవాటుదుప్పటివలికిఁ గ్రమ్మ
మినుకురవకెంపుఁబావలు మెట్టి గొబ్బ
యతివకై దండ యొసఁగ నొయ్యార మెసఁగ. 89

చ. పవడపుటిల్వెఁగంబములపై నెలకొన్నపసిండిబోదెలం
జివురుచు కెంపుడాల్మదనచేతులఁ దార్చినవేల్పురాచతా
నవరనికేలుఁదామరలచాయలు సోరణగండ్ల ధూపపుం
బొవలుగ మించు కేళిగృహముం బ్రమదంబున డాసి యచ్చటన్. 90

చ. అలఁతిగ నంటినం బొలుచునారజపున్ జగజంతరీరొదల్
గులుకుమెఱుంగుఁగెంపుతటిగోళ్లనమర్చిననాగవాసపుం
గొలుకులజాళువాగొలుసుగోళ్లఁ దగుల్కొని వ్రేలుపచ్చతా
చిలుకలతూఁగుమంచమున శ్రీమణుండు వసించు నత్తటిన్. 91

చ. చికిలికిరీటిపచ్చరపుచెక్కడపుంబని కీలుఁజల్కతో
రక మగుపైఁడియాకుపదరంబున నుంచినపండుటాకులి
చ్చకపుటొయారము ల్వెలయ సత్య కరంబునఁ బూని వేడ్కనొ
క్కొకమడు పొయ్యి నిచ్చుచు మృదూక్తుల నిట్లనియె న్మురారికిన్. 92

సీ. పినపినయపరంజిబిరుదులయుడుపంబు గట్టఁ బాండ్యక్షమాకాంతతనయ
కళకలపచ్చకంకణముల కాళాంజి దాల్పఁ గోసలమహీధవకుమారి
చకచక మించువజ్రంపుటీనెలకుంచె వీవఁ గర్ణాటభూవిభుతనూజ
తళతళ వెలుఁగు రేవెలుఁగుటానుసుగిండి పూన మాళవధరాజానిపుత్రి

1. ట-గోణము. 2. చ-దుప్పటివలెవాటు.

యఖిల వైభవము [illegible] నాకు, [illegible] సుకి [illegible] న [1] పలయుఁ దెలుపు
విన్నవింపఁగ [illegible] వి గల [illegible] ఫుము మనుజనాథ.

క. అని పలికి [illegible] సిగ్గు దొలంకఁ బెనుఁ గనుం [illegible] సత్యా
వనితతలఁ బెంకిగి [illegible] నను [illegible] తి కిగుణెం [illegible]

క. జలజాతాక్షికి నంతట, [illegible] మాసలెం [illegible] నెలిసు [illegible]
వెలు పసఁగె [illegible] యున్న [illegible] వలనుయ్యెన్.

క. నవలావణ్యాకర ముగు, నవలా [illegible] ము బలిసె నడ జనెనన్యెన్
లవలీపల్లవలీలల, నవలీల [illegible] లవణా [illegible] చెన్. 96

ఉ. నిద్దఫునన్న నెన్నడుము నింగి నరస్ఫుటవృత్తిఁ బూని [illegible]
[2] [illegible] పైకొనందొణఁగె నిర్మలలోచనవారిజాతముల్
గద్దఱిచన్నుజక్కవ మొగంబులఁ గప్పు దొలంకసాగె న
మ్ముద్దియ చంద్రభాను సనమోహనసంపద [illegible] దాల్పఁగన్. 97

గీ. అంతరస్థితరాజహంసాళ్య [illegible] నహింప
[3] నార పద్మిని [illegible] రంగ [illegible] గర్భ [illegible] మయ్యె.

గీ. చంద్రభానూదయము సమాసన్నమైనఁ
బ్రాచిఁ గనుపట్టు కాంతివైభవ మనంగఁ
జంద్రభానూదయము సమాసన్న [5] మైనఁ
బడఁతి మొగమునఁ గనుపట్టెఁ [illegible] 99

[6] శా. లోకప్రస్తుతచంద్రభానుక [illegible] కాత్మ [illegible]
గైకప్రౌఢిమఁ జంద్రభానుకమనీయాలోకసంపన్న యౌ
నాకళ్యాణికి సత్యకు న్నరియె నిర్వ్యాజకచంద్రప్రభా
సాకల్యంబును బూనలే కెనఁగునాశోర్వాణిత [illegible] న్వేణియున్. 100

మ. ఒకనాఁ డంతట యాదవేంద్రుహృదయం బుబ్బంగ సౌభాగ్యసూ
చకనిర్వక్రగతిన్ శుభగ్రహము లుచ్చస్థంబులై భానుఁ డెం
తకుఁ బోకుండెడునమ్ముహూర్తమున నాతిన్ వంగి గాంచె న్సుతు
న్సకురూగు న్సురలోకదుందుభిరవస్ఫూర్తుల్ విజృంభింపఁగన్. 101

మ. కమలాధీశ్వరుఁ డంత గర్గముని యుక్తప్రక్రియన్ జాతక
ర్మము గావింపఁగ నాత్మసూతి కఖిలప్రహ్లాదకాంక్షిణధా

1. చ-స్వామికిపుడు. 2. చ-ట-తగినది 3. చ-ట-గైకొనం 4. ట-ఔరవదపద్మిపిరసుకాంత
రంగ, చ-ఔరవుదపద్మిసి. 5. చ-ట-మగుట 6 ఈపద్యము ట-లో లేదు.

ముముకల్మిం దగఁ జంద్రభానుశుభనామం బుంచె ధాత్రీసురో
త్తమమిత్రప్రియబంధువర్గహృదయోత్సాహంబు దీపింపఁగన్. 102

కం. తలయంటి జలకమార్చి,కలకంఠీమణులు నుదుటఁ గాటుక నిడి పొ
త్తులలోన నుంచి కూరిమి,చెలఁగఁగ నానాఁటఁ బ్రోదిసేయుచుఁ బెనుపన్.

ఉ. భూరమణాత్మజుండు నునుఁబొత్తులోఁ దలయెత్తి యాడుచున్
బోరగిలంగ నేర్చెఁ బువ్వుఁబోణులు జోలలువాడ వీనులం
జేరుప నేర్చె నెన్నొసలి చెక్కడపుంబనిరావిరేక చే
సారెఁ దెమల్ప నేర్చెఁ గనుసన్నల నవ్వఁగ నేర్చె నల్లనన్. 104

[1]చ. పొలఁతులు మోవి గుల్కి కనుబొమ్మల నిక్కలు దోఁపఁ జూత్కృతుల్
చలిపి యుదల్చిన న్నగు నెలం జెయిసన్నలఁ బిల్చుఁ దొట్లపైఁ
గొలఁదిగ వ్రేలురత్నమయగుచ్ఛముఁ దప్పక చూచు నక్కునం
గలపులిగోరు లాల దొలఁక న్వదనంబున నుంచు నెంతయున్. 105

శా. కేలం బట్టినకెంపుటాగొలుసులం గించిచ్చలోరోజదో
ర్మాలచ్ఛాయలు కుందనంపురవగుంపు న్నింప బాలు న్వచో
లాలిత్యంబున నిద్రపొమ్మనుచుఁ దొట్లం బెట్టి జోకొట్టుచున్
లాలోలాలి యటంచు నూఁపుదురు జోలల్పాడి లీలావతుల్. 106

[2]మ. అలసత్ప్రోదితుఁ డొయ్యనొయ్యఁ గమనీయావ్యాజవాగ్వైఖరుల్
చిలుక న్నేర్చె ధరాప్రసాధనములై చెన్నొందుపాదాంకని
ర్మలలీలం దగఁ జంద్రభానుఁడు చరింప న్నేర్చె సద్వర్ణితో
జ్జ్వలవృత్తిం గళలెల్ల నేర్చె విధుసంజ్ఞాతుండు సౌమ్యస్థితిన్. 107

శా. నానాఁటం బురిమెక్క నంగముల నందం బై యురఃపీఠి వి
ప్పానెం జేతులఁ గండెముల్ దిరిగె లో నూహించె శృంగారలీ
లానందంబుల మానసంబు నడ నొయ్యారంబు దీపించెఁ గ
న్గోనల్ వింతలు పూనె రాసుతునకు న్నానాఁగుఁ బ్రాయంబునన్. 108

మ. కులుకుం జంద్రికపూరుమాలుకొనచుంగు ల్దూల బంగారుచి
ల్కలగోణాముచెఱంగు మించుకటిసేలాదుప్పటిం గట్టి పొం

1. 2. టం-లోశేవు. 3. చ-ట గోశ

గళమునవ్రజపుఁగీలు చేసరవణిం గన్పట్టి నారా
ఘులలోఁ దాళము పూని యాంకొమగుఁ డాప్తుల్వేఁడి నామ్రిమ్మరన్.

¹చ. ఉడిగపువారు చేసగతులూనుచుఁ బజ్జలఁ జేరి పాద పీ
వడియలిరాగసాంగదలెస్సావిమి యనఁగ జతసయాన్క యంచుఁ నా
బడిఁ బలుమారులు నెచ్చరికి పలుకఁ నుఁ గులుక సు రా హు బుమా [illegible]
త్తడి దుమికించు నుం జను సతంబు వఁదూవు హా బూళి గొల్వఁగన్. 110

క. తనసూర్మినఖుండు సాత్యకి,తనయుం డగుసంజయాలోఁ బెనఁగఁగాఁడి జగ
ద్వినుతుఁ డతఁడట్లు మాధవు. నెసనీనమకగాంతు² గిది సంపొందుచున్ తన్.

సీ. సర్వతోముఖమార్గసంచారియగు వాఁడు తేస ప్రజల్ దనియించఁదలఁచు వాఁడు
భూదారవిఖ్యాతి భూషితుండగు వాఁడు హితుపయిక్క ఆహస్తై యెనఁగు వాఁడు
బలిగర్వసర్వస్వభంజనుండగు వాఁడు పూని దప్పని యూఁతఁబొల్చువాఁడు
ధర్మాభివర్ధనతత్పరుండగు వాఁడు పరుపీడసిగు లేటఁబలుపు వాఁడు
వినుతసర్వజ్ఞతాస్ఫూర్తి నెలయు వాఁడు, హాఁదువాళింప నేర్పరియైన వాఁడు
దనుజలోకాభియాతి సంతతవిభూతి,నవని యేలును మొకనాఁడుహార్షుమున.

మ. పలుమారులు స్వముఖా యటంచుఁ బలుదట్టి లూనివేత్రోచు ద
త్తలరాజన్యుల నెల్లఁ గంచుకులు వక్కాణింప సంత్రాజిత్
లలనాభర్త జగాహజారసున జాళ్వాసింహా⁴పీఠంబునన్
గొలువుండెం గురు⁵పాండవప్రభులు కిరకుగాన్వలై యుండఁగన్. 113

—✱ నారదాగమనము. ✱—

సీ. స్వర్గాపవర్గము ల్పవదరించినబిరుదము నాఁగ మహతి యంసమునఁ దనగ
నమితతపోనిధానముఁ గాచుభుజగనాయకుఁడు నా యోగపట్టిక యొనంగఁ
దనుకాంతి వెడఁదహస్తమున వ్రాలినని నానేత నా స్ఫటికకుండిక వెలంగ
గంజవిభ్రాంతిఁ జెంగట డాయు తేంట్లు నా వలకేలనలినాక్షవలయ మమర
నారదుఁడు గానఁ బెనఁగొన్న నవ్యచంచ,లాలతలకైన యా జటాకలాప మొనఁగ
నపుడు దివినుండి యుట్టిపడ్డట్లు వచ్చె,దివిజసంయమి హరిసభాభవనమునకు.

క. ఈరీతి నరుగుదెంచిన,నారదునకు నెదురుగాఁగ నడతెంచి నమ
స్కార మొనరించి యుచితా,చారంబుల నతిథిపూజ సలుపుచు నంతన్.

---

1. ట-లో నీపద్యములేదు. 2. చ-కరణి 3. చ-వర్తన. 4. చ-పీఠంబునన్ 5. చ. పాండ
కాధిపులు. ట-పాండవాదికులు.

గీ. స్వర్ణమయపీఠమున మునీశ్వరునినునిచి, యతనియనుమతిఁ దానునర్హాసనమును
నధివసించి కృతాంజలి యై మురారి, ప్రబలజలధరధీ[1]రవాక్పటిమఁ బలికె.

సీ. మానిమార్తాండనీమహితపాదనిషేవ మామకపంకసమ్మర్ద మడఁచె
యతిశక్ర నీదుకళ్యాణధామప్రసంగతి సుధర్మావాప్తిఁ గలిపె నాకు
వ్రతిలోకచంద్ర నీరాక మదీక్షణోత్పలముల కామోదములు ఘటించె
మునిసార్వభౌమ నీఘనహస్తలాలనం బసమదానసమృద్ధి నొసఁగె నాకుఁ
బారికాంక్షిహర్యక్ష నీభాసమాన, గుణసమున్నతి యున్నతకుంభినీశ
గర్వనిర్వాపణధురీణుఁగా నొనర్చె, [2]నన్ను భవదీయవైభవం బెన్నఁదరమె.

క. అన విని నారదుఁ డిట్లను, వనజోదర నీవు [3]నరుని వైఖరి నీచొ
ప్పున నన్ను వినుతిసేయం, జనునే నినుఁ బొగడఁ గమలసంభవువశమే. 118

గీ. అఖిలసంయమివరులు బ్రహ్మాదిసురులు, ప్రస్తుతింపఁగ వసుమతీభార ముడుప
యాదవాన్వయమునఁ బుట్టినట్టినీవు, మతిఁదలంచిన నారమాపతివి గావె. 119

[4]మ. స్తనపానం బొనరించుచో శిశువునోజం బూతనాక్షీరజీ
వనకీలాలవిషంబు లొక్కమొగి గుర్వాకరస్థితి న్నీవు గ్రో
లిన నేకార్థవిబోధకంబు లయి పొల్చెం గాదె తత్క్షీరజీ
వనకీలాలవిషంబు లన్పదము లవ్యాజప్రభావోదయా. 120

మ. సురలోకేంద్రనియుక్తకల్పజలదస్తోమంబు లొక్కుమ్మడిం
గురియన్ ధేనులఁ బ్రోవ నెత్తునపు డాగోవర్ధనోద్యద్ధరా
ధర మింపొందదె నీభుజార్గళమునన్ ధారాధరప్రక్రియన్
[5]హరి నీవెప్పుడు నాదివర్ణము గురుఖ్యాతిం గటాక్షించుటన్. 121

ఉ. క్రుంగిన కాళియోరగము [6]కూఁకటివేరు భుజార్గళంబు లు
త్తుంగతరప్రకాండములు తోరపునవ్వులు పూలు నర్తనా
సంగచలచ్ఛిరోజములు షట్పదపంక్తులుగా సురద్రుమ
ల్లంగమలాక్ష కోరినఫలంబు లొసంగవె [7]యొట్టివారికిన్. 122

[8]క. ఏపట్టునఁ గువలయపీ, డాపహృతి యొనర్తు ననుచు యదువంశమునన్
దీపించియుఁ గువలయపీ, డాపహృతి యొనర్పఁ జెల్లునయ్య మురారీ 123

---

1. క-ట-వాక్పటిమ. 2. ట-నన్ను. 3. నరుని వైఖరియను టలెస్స. 4. ఇదియు దీనిక్రిందిపద్యమును-టలో లేవు. 5. క. హరినీ వెప్పుడునాదివర్ణగురువిఖ్యాతిన్ 6. క. కొమ్మలునీడు. 7. చ. ట. తల్చినయాలికిన్ 8. ట-లో నీపద్యములేదు.

క. అని విన్నవించి యతఁడు, జనార్దనా యిన్వ యనుసవసవగా నే
ర్చినపాటి యొక్క గీతము, వినిపించెద నంచుఁ [1]వీణెఁ జెలంగన్. 124

క. సరిగమపధనిసమాఖ్య, స్వరసందర్భంబు మఱియు సారెలసుమాదం
గరమిడి గమకము లేర్పడ, మురియుచు నొకకొన్నిగీతములు పలికింపన్.

సీ. ఒకలేమ యతనికి నుద్ది లేదని యుద్భ్వాసగము నామకము పొందుకడకుసాఁచె
నోయు మాఁదు గాదన్న గెలువఁగ లించెచ్చనాఁబావడలచుకియుఁతిబయలొసంగె
నువిద యొక్క తె మెచ్చి యొసఁగు నెనాఁడుపుసుంబెత్తి వంచనేరికవసించెఁ
బరులవిద్యలు బరాబరిసేయు తెలుఁగు నా సుదతియొక్కతెమోదన్సురిగవిసరె
నిట్లు కొలువునసున్నపూర్ణేందుముఖులు, నమహితాశ్చర్యశరవశస్వాంత లైరి
హరియుఁ గన్నుల చవులుగా నాలకించ, నాతపోధనుమహాతిరవామృతంబు.

శా. ఔరా మీటు బళీరె కంపిత మహో యాందోళితస్ఫూర్తి సెబా
సారె మూర్ఛన బాపురే శ్రుతులు మే లుల్లాసితప్రౌఢి మ
జ్ఞారే లీనము చాఁగు రే స్ఫురితముల్ శాబాసు ధింలంచు స
న్యారూఢప్రమదోన్నతి స్మితహరుం డాలించి వర్ణించుచున్. 127

గీ. హృద్యతరతద్విపంచికావాద్యవిద్య, [2]నభ్యసింప మనఃకుతూహలము పూని
తనదుచెంగట [3]నలరునై దర్భికమూర్తి, సుతుని సత్యా[4]తనూభవుఁ జూపి పలికె.

క. ఓవాచంయమి కొన్నాళ్లివిక్కడ నధివసించి యీబాలకులం
దావకశిష్యులుగా దయఁ, బ్రోవు మన న్మునిసరోజననున నగవోలురకన్.

శా. అంగీకార మొనర్చి [5]మౌనివరహర్యక్షుండు వారిర్వురన్
సంగీతాభ్యసనైకతత్పరులఁ జెంతం జేరఁగాఁ బిల్చి త
న్మాంగళ్యాచరణం బొనర్చి కవవీణ ల్గూర్చి కౌతూహలం
భంగప్రౌఢ నుపక్రమించె శుభదప్రఖ్యాతలగ్నంబునన్. 130

సీ. సప్తస్వరములమూర్ఛనలు తప్పకయుండ గుఱుతుపట్టుటకునై కొన్నినాళ్లు
సూళాదితాళము ల్పొసఁగియ నలంకారగుంఫనం [6]బొనఁగూర్పఁ గొన్నినాళ్లు
పాల్గ్గేయకారవిరచితగీతంబులు [7]గుక్కపట్టుటకునై కొన్నినాళ్లు
గౌళనాటవరాళిశామముఖ్యరాగము లొక్కడలేక పలికింపఁ గొన్నినాళ్లు

---

1. చ. ట. వీణియచెలఁగన్. 2. చ. ట. అభ్యసింపఁగుతూహలముత్కఁబూని. 3. చ. ట. నడరు. 4. చ.ట. తనూజుని 5. చ. ట. యామునికులాధ్యక్షుండు 6. ట. బొనరింప. 7. చ-ట-గొంకులేకపఠింపఁగొన్నినాళ్లు.

వన్నియప్రబంధములుమీటఁ గొన్నినాళ్లఁ
[1]గోరి గాయంబు లొదవింపఁ గొన్నినాళ్లఁ
గాఁగ వారల కాజగరాగతపసి
నిరుపమవిపంచికాప్రౌఢి నేర్పి[2]యపుడు. 131

శా. ఆలేఖవ్రతి మున్ను రుక్మిణికి సత్యాతన్వికిం బూలకై
కైలాటంబులు దా నొనర్చుట మొదల్గా నెక్కుడౌ జాతర
జ్వాలాశాంతి యొనర్పకున్కి మిగుల న్సంతప్తుఁడై యప్పుడ
బ్బాలుర్ దత్సుతు లాట నెమ్మనమున న్భావించి సోత్కంఠుఁడై. 132

ఉ. ఆహరిసూను లిద్దఱు మహామతిమంతులు గాన సంతతో
త్సాహముతోడ నొండొరులచందము మెచ్చక వల్లకీకళా
దోహలులై చెలంగఁ గని తోడనె వారికి వాదువెట్టఁగా
నూహ యొనర్చి యందు మఱి యొక్కనిఁ గైకొని వీణనేర్పుచున్. 133

—— నారదుని పక్షపాతము. ——

గీ. ఆకిటుకు గూటిపడఁ గయ్యాళితపసి, యెంతప్రియములు సెప్పిన నియ్యకొనక
చంద్రభానుని పేరన్న సైఁప కట్లు, పక్షపాతంబు మీఱ నుపేక్ష సేసె. 134

సీ. సారెలు బెళకినఁ జక్కఁజేయు మటన్న నిదెవత్తు నిలుమని నదికి నేగుఁ
దంత్రు లూఁదినయవి తగఁ గట్టి యిమ్మన్న జపవేళ యనుచు నిశ్చలతనొందు
శ్రుతు లెల్లఁ దగ్గినచోఁ గూర్చి యిమ్మన్న దేవపూజావిధి దీర్చెద నను
నాలాపరక్తికి మేళవింపు మటన్న ధ్యానవేళ యొకింత తాళు మనును
మఱియు నేమాట యడిగిన మమత లేక, చెంగిచెంగి చరించు నాచేష్ట లెల్ల
మానివరుపక్షపాతంబు గా నెఱింగి, చంద్రభానుఁ డసూయావిచారుఁడగుచు.

క. ఒకనాఁ డామునిసాగర, సికతాస్థలి నొంటి జపము సేయఁగఁ ద
దుకతుకఁ దాళఁగ లే కచ్చ, టికి సత్యాత్మజుఁడు చని నొడివెను

శా. అయ్యా నీవు లతాంతసాయకునిపట్టై వల్లకీవాద్యముల్
నెయ్యంబుం బ్రమదంబు నేరుపడ [3]నిర్ణిద్రస్థితిం దెల్పిన
న్నయ్యాటంబుల నిద్రవుచ్చితి రహస్యం బేమియుం దెల్పలే
దయ్యా యేనపకారినే తెలుపరాదా నాకు నాచందముల్. 137

1 ఈచరణము క.లో లేదు. 2. చ. ట. నేర్పి నేర్పి. 3. చ. ట. నిర్ణిద్రుండవై తెల్పి.

సీ. ఎచటఁ బిన్నట నైన నెప్పుడేనియు భక్తి సేయనే నన్నింత సేయనేల
యేయెడ నీ వాసతిచ్చినదాస్యంబు సేయనే నన్నింత సేయనేల
[1]నిత్యకృత్యంబుగా నీపాదసంసేవ సేయనే నన్నింత సేయనేల
కలనైన నీమూర్తిఁ గనఁగోన్న పనియంబు సేయనే నన్నింత సేయనేల
భావసంకల్పయత్నము లీనవశంబు, సేయనే నీవు నన్నింత సేయనేల
సవతిబిడ్డల కిల్లు మత్సరమునఁ బెంచి, యిపుడు పెనుసగింప నింత సేసితివి గాక.
క. అని యిట్లు పలుకుపలుకుకు, లిన్ని తిసయత్నంబు నిసుఫలించె ననుచు న
మ్మునియలరి రిత్తబోమయుండి, గొని యప్పుడు తెచ్చికొలుకోపముతోడన్.
మ. తను నమ్మెల్ల నను నిట్లు పల్కుటకు సత్యానందనా నీవు ము
న్నుగ నీపేణియ మాటి యుంక్రశూతులసంధుల్గాడ్చి యూశుద్ధనా
శగేదంబు లెఱంగి యూసకలమేధాప్రాప్తము [2]చేర్చి యుం
టగదా పెక్కులు పల్కనేల బళిరే నీశిష్యతల్ చేకుఱన్. 140
[3]మ. మరుఁ డంతేనియుఁ దెల్పినం దెలియు నీమార్గంబు నీకంట మా
సరవిన్ నేర్చినసమ్మగట్టుకొని యూసాయంప్రభాతంబు ని
ష్ఠారయుం గూడును మాని తెల్పినను నీదుర్బుద్ధి యిట్లయ్యె నెం
తురె మానేరమి గాఁగ నిట్టి వకటా ధూర్తస్వభావంబునన్. 141
క. తగ వెఱుఁగ లేక యిటువలెఁ, దెగువరవై పలుక నీకె తీరెనొ కుసుమా
శుగునకును నీకు నిపుడే, జగడంబులు సేయఁగా నిచట నిల్చితినే. 142
సీ. చెల్లఁబో నీచేతివల్లకీరత్నదండము దాల్ప యోగదండంబె మాకు
[4]నయ్యయో నీచేతియసమవిపంచికగవిసెన ల్కాషాయకములె మాకు
నకట నీచేతియలపరివాదినీతంత్రీలతలు జన్నిదములె మాకుఁ
గటకటా నీచేతికచ్ఛపీణియకాయ సలిలపూరితకమండలువె మాకు
[5]గావు రే నీకు విద్య నేర్పంగవలసి, పడినపాటెల్ల నుగ్రతపంబె మాకు
హరి నిన్ను నిట్టిదుష్టాత్ముఁ డౌట, నెఱుఁగలేనైతి విడువు మిదే డగోడవ.
నలినాత్ముఁడు నేర్పము, గానమ్మని ప్రియము చెప్పఁగా [6]బాలుఁడుగా
పోనిమ్మని యే నిందుకుఁ, బూనినఫల మబ్బెఁ జాలుఁ బోపొమ్మనినన్. 144

1. చ. లో నీచరణముఁ సొల్లవదిగా నున్నది. ట-లో నీచరణమునకు మాఱు 'పోరామి చెడకుండ గారాముతో భక్తిసేయనే నన్నింత సేయనేల' అని కలదు. 2. చ. చూచి యుం. 3. క-లో నీపద్యము లేదు. 4. ట. నయ్యారో. 5. చ-తంత్రిక ల్పలుజన్ని దములె 6. ట. పొలకొంటక.

ఉ. ఆయదురాజసూనుఁ డెరుఁగాడఁగ నులుఁగుచు విన్నఁబాటుతో
నాయెడ నుండఁగా నళికి యల్లన నైజనివాససీమకుక్
డాయఁగ వచ్చి యాత్మనికటస్థితుఁ బ్రాణసఖాగ్రగణ్యు నై
నేయతనూజుఁ గాంచి మది నిండినవెవ్వగతోడ నిట్లనుక్ 145

ఉ. లోకమునందు నోవిజయలోల కటా యిటువంటిదిట్టప
ల్గాకి[1]మునీశ్వరు న్వెదకికంటిమె యే నిపు డేగి గానము
న్నా కొకయింత తెల్పు మనిన [2]న్ముని జేసినపక్షపాతముం
గాక పొకాలు మంచుఁ గలఁకం బలికెం బనిలేనిపాటకుక్. 146

మ. అరయ న్నీణెకుఁ దానె బ్రహ్మకొడుకే హంకారము ల్గాక తుం
బురు విశ్వావసు శంబళాశ్వతరు లుద్భూతప్రభావోన్నతు
ల్పరికింపం దనుఁ బోలలేరె యిఁక నేలా యీవితాజోలి యే
వెరనై నం గని కాంతు నిందొకరిచే వీణాప్రవీణత్వముక్. 147

క. అని సాత్యకితనయుఁడుఁ దానును దుంబురువలన నఖిలనుతవీణావా
దనవిద్య నభ్యసింపం,జనుటకు మార్గంబు[3]వెదకుసమయమునందుక్. 148

సీ. కాసారతప్తోర్మికాసారపరిఖిన్నసారసం బున్నాళసారసంబు
భానవజ్వలనోగ్రభానవజ్వలనార్తకువలయం బామ్లానకువలయంబు
ఘనసారసౌరభఘనసారరతవల్లవీజనం బుద్భ్రాంతవీజనంబు
వారణాసైరిభావారణక్షుభితనీరాశయం బలసనీరాశయంబు
పాటలలతాంతమంజరీపాటలంబు,దారుణధరాపరాగసదారుణంబు
ధూమలలితాటవీవహ్నిధూమలం బుద్దగ్రతపనాతపము మించె నాతపంబు.

[4]చ. పుడమి మహోగ్రతాపమునఁ బొక్కఁగఁ బాదము లూఁది త్రొక్కఁగా
జడియుచు భానుఁ డేగ దివసంబులు దీర్ఘము లయ్యె నర్థితో
నడరె మరీచికాచయము లయ్యెనునార్తిసహింపలేక వే
యడుగులకు న్మడుంగు లెనయక్ దినలక్ష్మి యొనర్చెనో యనక్. 150

[5]క. బీరెండల జలజంతులు, దారిన యాదోవరుండు తపాతపాచే ని
ట్టూరుపు పుచ్చెనన సెగం,బేరినప్రత్యగ్దిశాసమీరము విసరెక్. 151

1. ట. తపస్విము న్వెదకి. 2. క. ట. న్మునిచేసిన. 3. చ. ట. నరయు 4. ౕ. ట-లో నీపద్యములు లేవు.

క. మిటమిటనికటకికియెండం, [1]బటపటనటఁ బగిలి పాయవడిన పెదుపులం
బుటమెగయుచు ను ద్రియము, ల్పిటిలినగతి నాఁడ [3]గాల్పులోకూలంబుల్. 152

[2]చ. అనలుఁడు లేదు లినప్రమద న్మొనప్రభం గడగూడి యుండి వే
గ నతఁడు దాగుటాగుముఖంబులఁ వేఁడినిచూపు భీతిచేఁ
గనలుచు ధూమధాముమిషఁ గ్రమ్మెను ద్వాదశంగఁ గానకుం
జనియె నవం దనర్చెఁ దిసంధిల దావహుతాశకీలముల్. 153

చ. సవిత్ప్రమయూఖము ల్చితెలసందులఁ దూఱుట గప్పి దేహనం
భవ మగునట్టిడప్పి యడఁపక ధగఁ గ్గలనుహోనదీనదాం
బువు నెడఁగ్రోలియుం దనివిఁబొందక భానుఁడు ధారిణీతలం
బవిలిచి భోగవత్యుదక మానఁ గరంబులు సాఁచెనో యనన్. 154

[4]మ. తరణిగ్రాహహుతాశహేతి ఫణిపుగ్రాశ్రాకారార్చిఁ గాంతారదు
స్తరనై శ్వానరకీలఁ దప్తవథికశ్వాసాగ్నినర్కాంశువి
స్ఫురణం గ్రూగతపంబు సైఁచి యచలాంభోజాక్షు నాశ్వావిస్పృ
త్వరధూళీపరిపాటి విష్ణుపదవదక్షం బొందె నందంబుగన్. 155

చ. వికచముఖాబ్జము ల్వ్యగులఁ దేఁటులు దూఱఁగ నూర్మికాంచిహం
సకవితతు ల్దొలంగ రవిబారి నజీవనలై తరంగణీ
ముకురకపోల లెల్లెడ నముద్గతతాపము సెందఁ గ్రమ్మఁను
గ్మకణికలో యనంగఁ జెలమ ల్దగు నధ్వగకల్పితంబులై. 156

మ. ఘనతాపంబున జంతువు ల్వ్యగులు మేఘశ్రేణి లే కెందునుం
జనునే వీనిమహార్తి యంచు విధి తత్సామగ్రిఁ గల్పించె నాఁ
దనరుక్ దావమునం బొగ ల్వ్యజనబృందవ్యాప్తి వాసాలముల్
మనుజాంగంబుల ఘర్మతోయము లినాశ్మశ్రేణికల్ దేజముల్. 157

శా. ఆవర్తానిలముల్ పరిభ్రమణవిద్యాప్రౌఢి సన్మార్గమ
ధ్యావాసంబులు గాంచుట ల్దెలిసి యీర్ష్యావ్యాప్తి న్నుపరోవ్వరువం
శావిఖ్యాతవిచిత్రభవ్యవనముం దావిద్య సాధింపఁగా
నావేశించినరీతి మందపవమానాంకూరముల్ ద్రిమ్మరున్. 158

1. చ. పటపటమని 2. ట-లో లేదు. 3. చ. జతగూడి. 4. 154, 155, 156, 157, 159, 160 పద్యములు ట-లో లేవు. 5. చ. గాకేమిటన్.

క. ధారాగారప్రతిమా,కారార్పితయంత్రవారికణములు దనరెం
జేరెండ నచేతనులన్,శరీరములను జెమటజడి గురియుచుండాన్. 159

సీ. అత్తికాల సెగ సోఁకి చుఱుకనఁగాఁ జెల్లబడి క్రోవ నడిచిరి పథికు లెల్ల
బలుదప్పిచే నాలుకలు వెల్వడఁగఁజాఁచి దగదొట్టి పడియుండె మృగములెల్లఁ
బావలలోఁ దలఁ దూర్చి యొదిఁగి సారెకు శీకరములుచిఁదెడుసింధురమ్ములెల్లఁ
దరుకోటరములలో సురిఁగి కన్నులమోడ్చి తలనిక్కి రవిఁజూచెఁబులుఁగులెల్ల
నుష్ణరము లేచు కెంధూళిచప్పరములఁ
బాటలవిభావిభాసితాంబరము మెఱయ
బరిదిబలు గాడ్పు వేఁడినిట్టూర్పు లొలయ
శాంతలై యుండి రప్పుడు దిక్కాంత లెల్ల. 160

క. కర్పూరదంతిపం డోడిని నందిట నేలకిచద్ది వశాళి పైఁ
చక్కనకానుగాకు వలచే జలకుండిక వీజనంబు వే
రొక్కకరంబునంగుఁ బదయుగ్మమునం బిగివాల్లు గల్గి న
ట్టుల సధ్వగు ల్వడల్ ప్రతిమ్మరి రట్టికడిందిదొండలన్. 161

చ. పరఁటులపేరిపెన్నడియుపట్టుల సిరసు లుంచి యచ్చటం
దరుణుల పేరిదీమములు దార్చి తదీక్షణరాజిపేరిపే
రురులు ఘటించి పాంథమృగయూథము లోపఱుపం దలంచి క్రొ
వ్వొరివిలుబోయ తావుకొను వేటపొలంబు లగుం బ్రపావళుల్. 162

చ. ఇరుగడఁ జిమ్ముధూమతుపయిం దొలఁకం బువునీరు పచ్చక
ర్పూరమును మేళవించి మెయిఁ బూసి చందన్యజనానిలచ్ఛటల్
నెరయఁగఁ గేళికృత్రిమధునీతటులం గలవట్టివేరుచ
ప్పరములఁ బవ్వళించి నరపాలురు నిద్దురఁ జెంది రయ్యెడన్. 163

శా. ఆవేళ న్మృగవైరినందనుఁడు శైత్యాకాంక్ష నంభోధివే
లావిస్తీర్ణలవంగికాలవలికైలామాధవీకాయమా
నావాసాంగణసైకతస్థలములం దాలోలకల్లోలడో
లావిశ్రాంతమరుత్కిశోరజనితోల్లాసాప్తి నుండె న్రహిన్. 164

మ. వ్రణతాథవ్యవిదార దారకనకారజ్యత్సరీవార వా
రణసంరక్షవశార శారధరధైర్యప్రౌఢిమాధార ధా

కాలవిన్యాసనసార సారసముహృద్రమార్యావిజ్ఞ వ...కాంచిత కా
గణశోభాన్విత కవిహార హారహారిధృతిభారిజగన్నాయక ప్రాభవా. 165

క. దహనగుణసంగాయుతచిద్గృహారాజ సాంఖ్యసమేత జగాయనసరుచా
రహిత యజరహితయతిజనుగహితల్ప యనల్పభూతిలాబహిరసీమా. 166

పృథ్వి. సదాశయ సదాశయాంబుజసహాసంస్ఫురతుండికా
మదచ్యుతిమదచ్యుతక్రమణసుప్రసన్నాత్మకా
పదానతిపదానతత్పర యశోరబోధనార్థకా
ముదాత్తసముదాత్తసత్త్వగుణ ముక్తికన్యాభికా. 167

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్ర చరణారవిందవందనసమాసాదిత
సర్వసకలవిద్యాసోదాత్త దత్తినామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతం బైన
చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందు బ్రథమాశ్వాసము.



శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమాహురనగరోన్నత, భూమీధరశిఖరనిలయ భూరిసుగుణ ల
క్ష్మీమహనీయాభ్యుదయ సు,ధామధురకథాభిధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున. (2)

సీ. చిలుకంపహాదికిఁ దార్చిన నెమ్మిపురిజల్లి చేనెక్కుడినచేగ సెలసువిల్లు
గట్టిగా దట్టిగాఁ గట్టినపులితోలుఁ గుడివంక దోఁపినకుఱుచపిడెముఁ
[1]బేరెదఁ జేర్చినపికిలిస్రావులచేరుఁ గుడిసంది గురిగింజకట్టుదండ
జుంజుఱుసికమీఁదఁ జుట్టినతలముళ్లు దట్టిలోపల నెఱపెట్టుచుట్ట
కోరమీసలుమిడిగ్రుడ్లుగునుకునడుపు, బెదరుఁజూపులుఁగఱిమేనఁగదురుకంపు
పలుదయోరచ్చులునుగల్గివచ్చెనెఱుకుపాళెగాఁడొక్కఁడాచంద్రభానుకడకు.

గీ. వచ్చి సాష్టాంగ మొనరించి తెచ్చినట్టి, కానికలు మ్రోలసిల్పి దాఁగలుగనిలిచి
సారెనవి యెల్ల వేర్వేఱఁ బేరుగ్రుచ్చి, ఘనఘటాఘుర్ఘరధ్వానగరిమఁ బలికె.

సీ. ఈవచ్చిబదనిక లేపాటి సూపినఁ దెఱుముసింగంబైన వెఱచిపోవు
నీవీలిగఱికోల లేపాటి కాఁజిన గడమ్ములైనను జాఁపకట్టుగాలు
నీపాఁపతలకెంపు లేపాటి గన్నను గబ్బిబెబ్బులిదైనఁ గళవళించు
నీపెద్దవిల్లుమ్రోఁత లేపాటి విన్నను రొప్పుకోలంబైనఁ దప్పుసుఱుకు
దేవ యీతీరువానిలో నేవిపేరుఁ,గ్రుచ్చినను జాలుఁజనుఁగలగుండువడుచు
గండభేరుండవాహరిగవయశరభ, ఖడ్గములు నాఁగఁ గలుగుమెకంబు లెల్ల.

శా. సామీ దేవరపేరు సెప్పికొని యీసంద్రంపుఁ బెన్గోనలో
గీముల్ గైకొని చుట్టపక్కములతోఁ గీడెన్నఁడు న్లేక మా
భూమిం గల్గినవేఁటతోడఁ గడుపుల్బ్రాఁతింతు మింతేనియుం
బూమెల్మామదిలో నెఱుంగక దినంబుల్ ద్రోఁతు మిచ్చాగతిన్. 6

క. దేవరకు వేఁట వేడుక, గావలసిన నిపుడ రమ్ము కానలఁ దఱచై
పోవంకఁ జూచినను దగఁ, బోవఁగలే కాడనాడఁ బోరలు మెకంబుల్. 7

---

1. ట, పిరిదండఁజేర్చిన.

[1]ఉ. ఏమని చెప్పవచ్చు జగతీశ్వర యీశ్వరుఁడే యెఱుంగు న
య్యామనిఁ బంటచేల [2]డిగి హావళిసేయు మహామహీజముల్
భీమనిశాతదంష్ట్రికల బిట్టగలించుచు నేకలంబులా
హా మనవచ్చునే యవి మహారభటిన్ పెలకొట్టి రొప్పఁగన్ 8

క. మిలమిలనిగోళ్లఁ జలుపులు, గులగులలుగఁ గొట్టునచటిక్రొవ్వులు గవిం
బొలవోలయ నెఱిఁగి యెలుఁగులు, పులిపులియన్న పులకనిసిపులివులిసేయున్.

ఉ. త్రెళ్లవు వాఁడిఁదౌఁ గేసరిఁ దీఱవు చిల్కు లకారికోలలుఁ
ద్రొల్లవు బల్లకోలల నుఱుంగవు మేటికటారివోటులం
జెల్లవు చిప్పకత్తుల నశింపవు వ్రేఁకపు బాఁకుబాఁకులన్
భల్లము లచ్చటన్ హృదయభల్లము లై తగు భిల్లకోటికిన్. 10

[3]క. తెలిసి మది నంటుసక్కఁగఁ, గలిగి మనసు దిరిగి యెమయుగవిసినఁదే
ల్లెలిమి నేనేమని చెప్పుదు, నెల్లెడ యాగాలిచాలు నెల్లను యుండున్.

గీ. చేత డేగఁబట్టి పులకట్టు గైకొని, ప్రొద్దుపోక పొలము నోర్మొనేసి [2]
దినము వలసినన్ని తేవచ్చుఁ బులుఁగుల, వాసి తెలుపుచుఁ జెప్ప వశము నాకు.

సీ. మోటుదప్పకయుండ మూఁకనిల్పినఁ జాలుఁ బలుతీవియ లెయ్యగు లున్నఁగలవు
తెరువులఁ గుక్కల నిరవుకొల్పినఁ జాలు నెఱిలె యీదంబులై నిలువఁగలవు
చెంతల దీము లుంచినఁ జాలు సుడిగాలి సెగయుచున్ మెలఁగ తెర త్రెంచఁగలవు
మొనసి మాఱుమ్ము లొడ్డినఁ జాలు నేలమాపు లెపోనీరులై మలయఁగ
చో పిడినఁ జాలుఁ గారగ్గిసోఁకినసలి, మీగులున్ యత్ర లె నసులఁ బులుంచఁగ
నీవు వచ్చినఁ జాలు ధాత్రీవరేంద్ర, వేట తనుదాన వేడ్కఁ గాంచఁగలవు

—చంద్రభానుఁడు వేటకేగుట—

క. అన వాని నరిదిరి మొనఁగుల, ననిపి గృహంబునకు వచ్చి హరికి మృగయా
నురక్తిఁ దెలిపి యాతని, యనుమతిఁ బ్రియసఖునిఁ గూడి యధికోత్కం

సీ. సవరని, కెంబట్టుచల్లడంబు ధరించి గట్టిగాఁ [4]బైసూపుదట్టి గట్టి
సరిగెక్రొంబనికందుసాలెయుంగియఁ బూని చలువచెంగావిపచ్చడము గప్పి
జిలిబిలిజల్లుపచ్చలక్రొంగులు వహించి కమ్మఁగస్తురిఁ దిలకమ్ము దీర్చి
కుడిచేతఁ బవడంపుఁబిడివంకి సవరించి యెడమఁ గెంపులతాళి యలవరించి

1. ఈపద్యము ట-లో లేదు. 2. చ-బడియాపడి 3. ఇది ట-లో లేదు 4. క-బైసకపుదట్టి.

జెళుకుడాల్ బాళువా వాలిత పేరోజంబుఁ
దళుకువన్నెకుళాయి యాందల నమర్చ
వేత్రధరహూంకృతు లెలర్ప విజయశంఖ
వితతులు సెలంగ సదనంబు వెడలుటయును. 15

[1]సీ. అడుగంటఁ ద్రొక్కి నయహిత ప్రతాపకీలముల నాఁ బసిఁడిలాళ్ళములు మెఱయ
జవభీతనిజమృగసంరక్షణకుఁ బొద నొందిన శశి యన నందె సెలఁగ
మహనీయగళదేవమణిపార్శ్వఘటితముక్తావళి యన గవ్వదండ దనర
ఘనతార్క్ష్యతాదష్టకపిశాహినిర్మోకఖండంబు లన ఫేనకణికలొలుకఁ
బట్టుపల్లంబుఁ గేడెంబుఁ బట్టియంబుఁ, దరకనంబును సింగిణి సిరిమితఱటు
జిగిదొలఁకు లేవ పాలాసి మొగనరియును, బూని సాహిణి యొకక త్తలానిఁ దెచ్చె.

గీ. తెచ్చినఁ దదీయముఖసముత్థితనితాంత, భద్రసూచకహేషకుఁ బ్రమద మంది
ఫణిహరతురంగసుతుఁడు సాహిణులు సారె, [2]ధీరయనిసంస్తరింపఁగఁ దేజినెక్కె.

క. అపు డెత్తిననవబర్హాతపత్ర మవతంసబింబితంబుగ నత్మా
ధిపతనయుఁడు బాల్యాకల్పపరిస్ఫురితాత్మగురువిలాసముఁ దాల్చెన్. 18

గీ. త్రోపుత్రోపాడియతనికుర్వీపతనయు, లెలమిఁ గత్తులతోఁ జేతులెత్తి మ్రొక్కఁ
బసిఁడిపరుఁజులు కోటీరపటలిఁ బొల్చెఁ, దత్ప్రతాపంబు శిరములఁ దాల్చి రనఁగ,

గీ. సకలసేనలు గొల్వ నాచంద్రభానుఁ, డిట్లు వేటకుఁ జనుదేర నెఱిఁగి పురము
నలుగడలనంత వెడలిరి నల్ల ప్రజలు, గాఢమృగయామహోత్సాహకలకలమున.

చ. వలలు నురుల్ సిడుల్ పిసులు వంకరదుడ్డులు పందిపోట్లు దీ
ములు గొరక త్రైరల్ జగురుమోకులు బోనులుఁ గాలియుర్లుఁ [3]బోఁ
గులు మిడివిండ్లు [4]బండగులుఁ గొమ్ములుఁ బాదులు వల్లెత్రాళ్లుఁ జ
వ్వలతడికెల్ ధరించి యిరువంకలఁ జేరిరి కొంద ఱుద్ధతిన్. 21

గీ. కొమ్ముటురులుఁ గాలిగుండులు చిలువమోర, లఱుతగవ్వదండ లలఁతిగంట
లమర సారెఁ బెదవు లల్లార్చి గుఱగుఱ, మనుచు వేఁటయిజ్జు లరుగుదెంచె.

చ. వెనుక రుమాలు లంసముల వ్రేలెడుకొంచెపుఁ జల్లిచిక్కము
ల్పనుపయి కావిబొట్లుఁ బదిలంబుగఁ గట్టినదట్లు రొండ్లఁ జే

1. ఈ సీసము మొదలు "కొమ్ముటురు" లను పద్యమునఱకు ట-లో లేవు. 2. న-ధీరయనుచు ను సరింపఁగ 3. చ-బొంగులు 4. చ-బండములు

స్ఫురితరసిక్షు[1]బింబములును [illegible] గ్గలుకేక [illegible]
గుములను రాజుద్రుమాల సెలగోలలు [illegible] వచ్చి రుబ్బున[illegible]. 23

ఉ. జంతర పుట్టచండు సెలగాగ[illegible] గములు [illegible] దిట్ట చిం
బోతు తుపాకి [illegible] సు[illegible] [illegible] తలారి మారి వం
గాతి లక్కోరిల యున[illegible] [illegible] గేల[illegible] [illegible] యా
త్తాత్తతశృంఖలాఘులసులాస్ఫటి మించగ వచ్చి యుద్ధస[illegible]. 24

సీ. బోటునూటలుగాపు[illegible]దర్పసింగంబు[illegible] దమ్మనై సనుగు[illegible]గ్రుమ్మఁగలము
వట్టినాటలు గాపు [illegible]కూటికి[illegible]యు [illegible]గునైనను బట్టినిలుపఁగలము
[illegible]నాటలు గాపు[illegible] [illegible] [illegible] [illegible]డువఁగలము
రిత్తమాటలుగావు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]డపఁగలము
వదరుమాటలుగావు జేవరపోలాన, గలుగు[illegible]గులనన్నింటఁబిలువఁగలము
చిత్తగింపుము మమ్ము [illegible]వింప్లుఁ, బలుకగ[illegible] [illegible]యాన[illegible]గొలువ.

క. రయ[illegible]టహాసటహా[illegible] [illegible] [illegible] [illegible]
భయదార్భటి దెసల[illegible]వం, బయు[illegible] [illegible] యేగి చంద్రభానుం [illegible]. 26

సీ. ప్రబలగంభో[illegible] వేశ భద్రభేదిమృగేశ మస్పృణ కేసరమంజుమంజరితము
కుపితో[3]గ్రచిత్రాంగఘోషభీత[illegible]రంగ[illegible]చారుకుము[illegible]గపంజరితము
ఘునఘనాఘనలీలగాఢ[illegible] [illegible]క్రోల[illegible] ఘరనిలా[illegible]లకుంజరితము
దంష్ట్రిదంష్ట్రా[illegible]గదళితపృష్ఠభాగ[illegible] చిత్ర[illegible] [illegible]
చటులతు[illegible]ంబు[illegible]ప్రభంజనజవవికీర్ణ[4]శాల్మలి[illegible]సంజ[illegible]
[5]చక్రవలితపరీణాహసంజరితము, నైన[illegible] స్థితటారణ్య మచట[illegible] [illegible]. 27

క. కాంచి యులయటవిఁ బొచ్చిన, చెంచులు మునుగలుగ నచటు సే[illegible]
బొంచి వెలివెడలుకడ లూహించి మృగాఘముల నిగ్రహించుక[illegible]. 28

గీ. దుష్టమృగచయంబుఁ దూలించి వనసీమ, నాత్మవశము సేయునాట[illegible]
చుట్టుతోరణంబు గట్టినచందానఁ, బ్రమద మొగవఁ బ్రోపువారి [illegible]. 29

క. తమగజముల నచ్చటిసింగము లారడిపెట్టు ననుచుఁ గలుషించి [illegible]
సముదయము వసముఁ జుట్టిన, క్రమమునఁ దెర లడరె లుబ్ధకనిబద్ధము[illegible]. 30

1. గుండులు. 2. చ-గ, ఎదుర్కొ. 3. క. [illegible] 4. క. శాల్మలి[illegible] గ. [illegible]
వరిణాహ.

గీ. నలుగడల నెత్తుకత్తెర్లాటివలలు సెలఁగ, నవుడుపటువటహార్భటి నడరి చుక్క-
వెండిచీఁలు రాలఁ జైనుండ కిలకు, జాసినసరంధ్రగగనఖండమ్ము లనఁగ 31

గీ. వనవరాహంబు లెదురుగాఁ వని తలంచి, యాదికిటిపతిఁ బట్టుటకై కడంగి
తెగువ లెల్లెడఁ బలువుగఁ దీర్చిరనఁగ, రిష్వవేఁటరు లోదముల్ ద్రవ్విరపుడు.

వ. అత్తఱిఁ గండలతండంబులై పండి రాలినచింతపండు మెసపినకతంబున మెండుకొనుకండ్రక్రొవ్వులు దండిపేరెండలఁ గరంగి పఱియఁ బడియపట్లకు వచ్చి యచ్చటనీరు గానక ఘుర్ఘురధ్వానంబులు గర్జితంబులును నెత్తురులోలుకత్తరంపుఁజూపులు పిడుగులును నాస్యగళత్ఫేనఖండంబులు కరకలును గాఁ గఱకునెఱిమెఱుంగు దోరయునురవడి ధరియింపలేక ధరణీవివరంబుఁ జొరఁబూను ఘనంబులగు ఘనాఘనంబులకరణి ఖనిత్రక్రూరపోత్రకోటికల వీచికలు ఎడినవంపుపెల్లు లెగనెత్తి యుల్లన నూరుచిలుపచిలుపకలఁకనీట నాలుకలు తడుపు[1]సూకరనికరంబులకు నానాసదేశంబులగు నెడ నలుదిక్కులఁజాట్టువలలు గట్ట నియమించియు మఱియు, దట్టంబుగాఁ బుట్టిన పొట్టచిచ్చు మట్టుపెట్టుటకునై పుట్టలకుఁ జేరి దట్టంబు లగుఖరనఖర ధట్టంబుల నట్టిట్టు [illegible]ను లేఁటు తెఱంగున నిభంగపుఁ బూతా[illegible]రభీషణాభుజంగంబులఁ దివి [illegible]ంధుచ్ఛత్రాకావిభక్తంబులగు తదీయభక్తంబులు బుగ్గలకు నగ్గలం [illegible]నవి బుసకొట్టుచు నుసుఱుకొనునన్నుఁ గన్నుఁగానక నిజనిలయా [illegible]యంబుల నిదురింపుతఱి సునాసురఁ దిగుడు సురకిసంపలిపరువులఁ దటుపు[illegible] నెరగలిసెగలు దిగదిగనఁ దగులగగనముగోకిరణములనిగనిగలు వెనుదగుల గఫుల నెలువడుబెడిదంపుటిరుల గుంపులన మొల్లంబులై వెళ్లఁబొఱు భల్లూకతల్లజంబులు క్రిళ్లుఱుకు దెసల వసులొడ్డనియమించియు, మఱియు నుజ్జృంభితగండప్రదేశనివేశంబులును నుదాగదంతపిశంకటంబులు నునుతగపాద ప్రకాండంబులు నున్నతవంశ దండంబులుం దనర దవదహన దందహ్యమానతాపంబులు [illegible]గవ్వలేక పర్జన్యదేవతను నాక్రోశించు నగీశంబు లనఁ బ్రచండంబు లగునెండల మొండాన బెండువడి తుండంబు లెత్తి ఘోషించుచు నీరాశ నీరాశయంబులకుం గ్రమ్ము[2]కొమ్ముటేనుఁగు పసువులు మొదలుపదవుల నోదంబులు ద్రవ్వ నియమించియు, సకలమృగపాళిణవా

1. న-నేకచరానీకంబులకు. 2. కొమ్మేనుఁగని యన్ని ప్రతులలోను.

తూలంబులం గ్రోలం దివురు విషమువిషవిస్ఫుటస్ఫుటావంతింబు లన వాలం
బులు మూలం నఖాగ్రనిగర్వో త్తరంగంబు లగుకురంగంబులపైం బొంగుసదాంటి
నడింగడపి మొదల వెడలునుసుగునొప్పు కుక్కుకలబంటి గ్రోలి యుఱిగొని
గిరిదగులం దరలకయుండి నులునాడు పేరాకట నేకటంబనుచుం బ్రబలత
మతమోగుణగేళూవిమిశ్రిత గంగసకరిగ పీఠగసంబులచందంబున ముగుబొం
కులయోఱిచి కటిచి పంచు ద్దాలసంఘాతంబులసి కేతంబులం గ్రూరమ్ము
లగు మూఱమ్ము లునుప నియమించియు మత్తియుం గాగుపోతు కణంతి మ
నుబోతు దుప్పి మొదలగు మృగంబులనుం దెగువ లగునిరవులం దస్త్రదుచిత
సాధనంబులు నవరింపంబడియు, గాలి పగికించి యెగువడిమ్కానకు నడచి
యక్క. డక్కడ మూంగు గలపొదలనాయున్న భోటగుల నెదురుపాటు గా
కుండ నిలిపి పార్శ్వంబుల జాగిలంబులతో డినాగురనుల నునిచి పటువాధ
కాల దివాద్యంబులు చెవిపించియుం మాపాకి మొదలగు నగ్నియంత్రంబులు
ముట్టించియుం గోపుడునెట్టించి తాను సగుపట్ల నుచితక్రియులు నాకోట
శస్త్రసాధనస్ధ్యానంబు కెఱయా గుబు గుడెగూడి సంచరించు నునుండ నట్టి
డమోదం. 33

శా. త్రిస్త్రైణంబు పతద్విలీముఖము స్మృత్యక్షిష్ట మత్యాహిత
గ్రస్తగేహము శోకమానవశశ వ్యాక్రంద స్మృగేంద్రంబు వి
ప్రస్తద్వీపి పలాయమానకరి నిస్వద్యావిహావి ద్వేషి పృ
థ్విస్తక్రోత్పృక ముద్భ్రమద్గవయమై యకాన సుమూర్ఛిల్లంగన్. 34

[1]సీ. జాగిలాలవసించినరిపణ ల్పడలించి పట్టెడ ల్డయమండి గట్టువారుం
జాంటునం గమంగొని మోటు తప్పకనిల్పి తెగనిండంగా విండ్లు దిగుసువారుం
వదలించి బిరుదున నెదురేగి పందిపో ట్లుగ్గుటంబులచాయ నొగ్గువారుం
దెరలకు డాయ నిబ్బరపుబొబ్బల వేటుపట్టిచి రోదములకుం దలుమువారు
[2]నగుచు నానావిధమృగప్రహారఘోర
నన్నహానసావధాను లై శబరభర్త

1. ఇదియును దీని తరువాయిపద్యమును క-లో లేవు. 2. చ-నగుచు నానావిధమృగవ్యవ్యాసను
లగుచు, విపినతల మెల్లం దామమై వెల్లివిరిసి మొకనిసాక్కని జేరు నొహటించి,
యూరుపర్యాకమయు క్రుద్ధై మెరసి రవుడు

లధిప మము< జూడు మనుచు మహోమృగవ్య
విపినతటి మెల్ల< దామ యై వెలసి రపుడు. 35

సీ. పక్కన< జొర<బోతి పాలచేరులు పట్టి బలిమిమై< జదికిల< బడ<గ<దిగుచు
దిగుచుచో< గ్రక్కున<దిరిగి కొమ్ములు<జిమ్మ< దోల<గియల్లంతనె నిలిచివదరు
వదరి పోవ<గనీక వచ్చి యడ్డము చేరి కెరలి [1]యల్లంతనె తెరువు గట్టు<
గట్టి యన్నియు మూ<లె గట్టి రొప్పకము న్నెక దుపులో<జొర<బడి చెదర<ద్రోలు<
ద్రోలి గుబ్బున వెనుకొని తోక<గ<గఱచు<గఱచి వెనుద్రొక్కి పెడతలగంటి సేయు<
జేసి యిటు లేకలంబుల<జిక్కు వఱచు, శబరులారౌరయన<గొన్ని జాగిలములు. 3

గీ. దట్టికొంగు మెడకు< జుట్టి మెల్లన పొద, చాటుబడిన తెచ్చి శబరు<డొక<డు
బయలు రొప్పపంది పై< గాటు మరిగిన, వే<టకుక్క నంటపిడిచి పోడిచె. 37

క. వడి నెక్క< డేకలము వెం, బడి< జను డో వెనుక< గవిసి పై< బడినపులిం
బెడమురలి కెరలి తనమొల, పిడియమ్మున< గడుపు చించి పెళపెళ నార్చెన్. 3

[2]సీ. జాతరశిఖిశిఖాజాతధూమంబులచాడ్పున నల్లనిచాలు లెసగ<
గ్రోధద్రుమాగ్రసంరూఢపల్లవముల చెలువున నికిరున చెవులు దనర
సకలమృగానీకశాసనోద్ధత వేత్రవల్లికచందాన వాల మమర
గాన్యగహ్వరరసనాప్తీంద్రవిమలతాచ్ఛటలు నా< గఱకుమీసలు వడంక
బొవులించుచు< గబ్బునక డరునీ<గ, మూ<క<గమియుచు సెలవులు నాకికొనుచు
ఘోరభీకరభాంకృతు ల్పొదల<గొన్ని, పొదలనడుచకిరు బెబ్బులిగది సెనొకటి.

గీ. పులి నిజతురగదిద్య, తాపరత న్నిగుడ దానిఘనపరుషరుషా
చాపలతం దూపు భుజా, చాపలతం దోడిగి శౌరిసంభవు< [4]డడిచెన్. 40

క. కాలమ్మున నొక<డు సరి, తూ<లమ్మున ఖడ్గి నేసి [3]కో యని యార్చెన్
నాలమ్మున నొకచమరీ, వాల మ్మఱ< జేసి యొక<డు వడి< బొగడొందెన్. 41

గీ. కడిమి< గదియుకుక్క< బడ<గొట్టి యొకకిటి, మోటు వెట్టి రొప్ప నోటినురువు
సెలవులందు< బొలిచె< దళుకు దంష్ట్రికలకు, సరవి నిడ్డబిరుదుజల్లు లన<గ.

గీ. ఒక<డు పొదలుతూఱి యుఱికెడుకుందేటి<, గూడనేయ బల్లకోల దనరె
గలిమినుండి కృశత<గడకేగె నిది యని, యలుక<దఱుము చంద్రకళ యనంగ.

క. హరిసుతు< డొకహరిణము పై, హరి నడ్డమునూ<కి యేయ నాశుగ మధిక
త్వర< బఱవ<జేసె దాని<, జరమాంగకమై నిజాఖ్య [5]సఫలత< బొందన్. 44

1. చ-యంతంతనె, 2. దీని< తో గ్రింది 4 పద్యములు ట-లో లేవు. 3. చ-నొక<డు. 4. చ-నే
సెన్ 5. చ-సఫలముగా<గన్.

5

[1]గీ. గాలివంక గాలు గని యీరములు చేరి, తారిలోఁ గలెల్ల మూఁగుకొనుచుఁ
గాలు ద్రవ్వియు నికిఁ గనికొమ్ముటుడుములఁ, గఱచితిగి చెఁగొన్ని మొలసడములు. 45

గీ. యముఁ గదనిడ్డలో సాళ్వప్రవిధమునఁ, జేసఁదగుచోఁ జిగానికిఁ జెమటప్రాంత
[illegible] ముష్టి [illegible] 46

గీ. [illegible]ట్టిగుట్టలు గుట్టుగా [2]ముట్టిముట్టి, గట్టుపట్టులు [illegible]
యిట్టునట్టును రెట్టలఁ [illegible], [illegible] గుండదిరి నపుడు [illegible] దిట్టగుడు. 47

గీ. ఇట్లు తాము నిగ్రహించిన మెకముల, నెల్లఁ దచ్చి యెదుట నిడినఁ జూచి
చంద్రభానుఁ డపుడు చాల మెచ్చి పుళిందవరుల కొసఁగ నుచితవస్తుసమితి. 48

క. అట్టియెడఁ గఱకు[3]మేనులఁ, బుట్టి[illegible] బోయలు వేటల్
మట్టుపఱచి యాచెంతల, పొట్టము లగు[illegible] జేరిపోనలెడు వేస్కన్. 49

సీ. కొందఱు మునుమున్ను గూలిన మెకములఁ గాల్చి నికర్పింపఁ గడఁగి రపుడు
కొందఱు మనుబిళ్లఁ గోసి కుప్పలువైచి పాలు దప్పకయుండఁ బంచి రపుడు
కొందఱు బలునల్లికొయ్య నింగలములు గప్పించి కఱకుట్లు గాల్చి రపుడు
కొందఱు తేఁకుటాకుల దొప్పగమిలోనఁ బసగలనంజాడు త్రైనపి రపుడు.
విపినతలమున నీరీతి వేఁటకాండ్రు
సముచితోత్సాహములు మించ శౌరిసుతుఁడు
కీవిఁ బురినుండి పోనపుట్టికలరా ని
జాప్తపరిజన ముతుఁ డంబ యారగింప. 50

చ. చలువలు చిందుకందునలఁ జంద్రశిలోపలసాంద్ర[1]వేదికా-
జలజలఁ జాలుగా సెలఁగి జాలునొ[illegible]నలోనఁ శా
టలపటుకోరకోదరపిటంకనటత్పవమానకందళుల్
చెలఁగెడునొక్క పూవుఁబొదఁ జేరి సుఖంబున నుండె నయ్యెడన్. 51

—చంద్రభానునికడకు సిద్ధుఁడువచ్చుట.—

సీ. ముడివీడుకుఱుచ కెంజడలతో నిచ్చిందుకఱపట్టుకుచ్చలిగంతతోడ
వలచేతిజలకమండలువుతోఁ బేరెద నిట్టలం బగుయోగపట్టెతోడఁ
బెఱచేతిబెత్తముమురువుతోఁ గళమునఁ దాల్చినసింగినాదంబుతోడ
[4]మూలికె ల్గలకకపాలతో నందిటఁ గదియు కేదారకంకణముతోడ

1. ఇదియుఁ గ్రిందిపద్యమును క-లో లేవు. 2. చ-ముట్టిముట్టి 3. చ-ట-సీమల[illegible] 4. క-మాలికల్.

భసితచర్చికతో నిమ్మపంటిచాయ,దొరయునెమ్మేనితోడ సిద్ధుం డొకండు
మిగులవేడుకఁ జెట్టున దిగినయట్లు,వచ్చె గొబ్బున నయ్యదువర్యుకడకు. 52

గీ. వచ్చుటయుఁగాంచి యెదురేగి తెచ్చి యొక్క-
సితకరోపలసీమ నాసీనుఁ జేసి
యర్ఘ్యపాద్యాదిసత్క్రియ లాచరించి
యతిలలితవాక్యముల నేమ మరసి పలికె. 53

సీ. తఱిమినారలు నిరంతరతమఃపటలంబు మస్తసంద్రప్రభామర్శనమున
యడఁచినారలుమహోదగ్రరజోరాశి విజ్ఞానధారాభివృష్టికతన
నాఁగినారలు సముద్యద్వాయువలనంబు లీలమైఁ గుండలి మేలుకొలిపి
తొలఁచినారలు తనూమిళితపంకచయంబు లనితరసాధ్యామృతౌఘమహిమ
గణుతికెక్కు తపస్స్ఫూర్తిఁ గాంచినార,లనఘతరశీలహంసు లీ రగుటఁజేసి
యట్టిమిముబోంట్ల వినుతిసేయంగఁ దరమె,భవునికైనను బద్మసంభవునికైన.

క. భూచక్రభరణమదకృత,నీచతచేఁ జాల నెఱిఁగొనినమాదృశులకా
వాచంయమి మీరు కృపం,జూచినఁ గా కేల కలుగు శుభవైభవముల్.

[1]గీ. అనిన మందస్మితము కనుంగొనలఁ దొలఁక,సర్వసర్వంసహాభారసహనదక్ష
బాహుశాలికి నాసత్యభామసుతున,కనిరె యతి మత్తకేసరిస్వనము మీఱ.

సీ. ప్రతిమానసాంభోజసతతవికాసశీలనవిచక్షణుఁ డెన్న నినుఁడు గాఁడె
యభ్యుపగతోత్తమోహంక్రియావిదారణసమర్థుం డెన్న రాజు గాఁడె
జటిలాపదహిగర్వసర్వస్వవిదళనధుర్యుఁ డెన్నఁగ నరేంద్రుండు గాఁడె
శమిరాజనిర్వ్యాజసౌఖ్యవాసవిధాయకుం డెన్న నచలేశ్వరుండు గాఁడె
యఖిలయతిమానసోత్తరాశావలంబ,ముఖ్యుఁ డెంచిన సార్వభౌముండుగాఁడె
కాన మముబోంట్ల నీవును గారవింప,వలయు ననవిని యదువంశవల్లభుండు.

సీ. సంయమిమీకటాక్షమున నెచ్చోటతిసౌమ్యమై రమ్యమై గమ్య మయ్యె
హాని నీసంస్థానమహిమ నెచ్చోట సద్దైన్యమై మాన్యమై ధన్య మయ్యె
యతి నీపదాబ్జసంగతుల నెచ్చోటు సత్సేవ్యమై దివ్యమై భవ్య మయ్యె
ప్రతి నీమనఃప్రసన్నతల నెచ్చోటు వరేణ్యమై పుణ్యమై గణ్య మయ్యె

---

౧. ఈ పద్యము మొదలు “బాహువానోణపుఁజెలంగు” అనువఱకు క-లో లేదు.

జటిలశేఖర నీకృపాసక్తి నెచటు,పాత్రమై చిత్రమై యశుదాత్రి యయ్యె
నట్టినెలవులఁ గలవింత లానతిచ్చి,నన్నుఁ గృతార్థుని గాఁ జేయు మన నతండు.

ఉ. భూవర సర్వపుణ్యపురము ల్దిలకించుచుఁ గుండినంబునం
దేవలరూపి నారదుని గెల్చినగద్దెఱుఁ దుంబురుం గళా
కోవిదుఁ గాంచి యందు నొకకొన్నిదినంబులు నిల్చి రంగిగా
శ్రీవిభుఁ గొల్వఁ బోవుచు సుధీజనసేవిత నిన్నుఁ గాంచితిన్. 59

చ. అన విని యానఁ డద్భుతమునంది మునీంద్ర సుధాశనాధనా
ధుని నెమ్మి మెచ్చుగాణ యగు తుంబురుఁ డెట్టులఁ గుండినంబునం
దనిశము నుండెఁ గేమితి విహానతిఁ బల్కుము సావధానత
న్వినుము మని పల్కె సంయమి సవినయ వైరిచనాచమత్కృతిన్. 60

మ. కలఁ డున్నిద్రజయప్రతాపసటిమ వ్యగ్రాగ్రహార్యవాహినీ
త్కలికాభంగతరంగసంఘసముదంచత్పూర్వపారాశి
ర్దళితద్వేషిశిరస్సరోజవిలసత్సముద్రస్వర్ధునీ
ర్వలనస్నానహరుండు రుక్మబాహుండను కుభృత్స్పష్టనవ్యాహవుం డిలన్. 61

క. అతనికి సుతుఁడును సుతయును,వితతయశుఁ డాసు వీరసేనవిభుఁడుం గుముదినీ
సతియును గల రామసోముఁడు,శతమఖముఖనుతనిజభుజాబలుఁ డనఘా.

సీ. పుష్కరప్రౌఢిమ పోలఁతికేలన కాదు పెనుకుచద్వంద్వమునఁ గలిగియుండు
సజ్జవిభ్రమము తన్వంగిగ్రీవన కాదు కలికినెమ్మొగమునఁ గలిగియుండు
విషధరప్రఖ్యాతి వెలఁదివేణిన కాదు మెలఁత లేయూఁగునఁ గలిగియుండుఁ
జక్రవిలాసంబు సతిగుబ్బలన కాదు ఘనజఘనంబునఁ గలిగియుండు
నలప్రవాళప్రభావంబు చెలియపాదములన కా దధరంబునఁ గలిగియుండు
ననుచు వినుతింపఁదనరు నయ్యధిపుపుత్త్రి,దివ్యవనితావతారైకభవ్య గాన.

క. ఆరాజబింబవదన క,వారితసంగీతవైభవము నేర్ప సుధాం
ధోరాజు పనిచె వీణా,సారస్యధురంధరాగ్రసరుఁ దుంబురునిన్. 64

గీ. అనిన విని మహాత్మ యారుక్మబాహుభూ,కాంతమణికి నట్టి కన్య యయ్యె
నమరకాంత యిది మహాద్భుతం బెఱిఁగింప,వే యటన్న సంయమీంద్రుఁ డనియె.

వదరువత్రువహారివాణంబు గలమేటిబండికం ట్లీయూరిపారిబంట్లు
లిబ్బిరాచూలి నేలినచాన మొదలైనవడఁతుక లేయూరివడుపుఁ గొప్ప

లెడకాఁపురము వానికడియసుగంధమ్మి తేనియ యేయూరి తేటచెలమ
జేజేలకోరికల్ చేఁపెడిసిచ్ఛయామణిగిడ్డి యేయూరిమందపసర
[1]మిచ్ఛమానిక మేయూరిరచ్ఛత్రాయి
పెట్టెలుఁగుబ్రమాఁకు లేయూరిపెరటిచెట్లు
లట్టిసుర[2]పురి యేలుచునమరపతి మ
హోన్నతైశ్వర్యధుర్యుఁడై యొక్క-నాఁడు. 66

చ. సిరులఁ దనర్చుదివ్యసభఁ జేరఁగవచ్చి పరాకు జియ్య యొ
చ్చరిక యహో యటంచు సరసధ్వనితో నిరువంకలన్ బరా
బరు లొనరించుచుం బసిఁడిబ్రద్దలవారలు దెల్ప వేలుపుల్
దొర లిరుగేలుఖడ్గములతో మకుటంబుల నుంచి [3]కొల్వఁగన్. 67

గీ. వచ్చి మించులు వెదచల్లునిచ్ఛమాని
కములగద్దియఁ గూర్చుండి యమరగురుఁడు
కవియుఁ బార్శ్వద్వయంబునఁ గదిసి బహున
యస్థితులు దెల్ప నాలించునవసరమున. 68

సీ. సేనాని చిత్రవాజివిహారములఁ జేరె వలమానహేతియై వహ్ని వచ్చెఁ
జండాంశుతనయుఁ డుద్దండవైఖరి డాసె ఘనతమస్స్ఫూర్తి డగ్గఱెఁ బలాశి
వాహినీశ్వరులతో వరుణుండు సనుదెంచె బహువాసనలగంధవహుఁడుగదిసెఁ
జెంద మహారాజసేవ్యుఁడై ధనపతి గౌరీశుఁ డేతెంచెఁ గళదొలంక
వెండియును దక్కిన యశేషవిబుధవసులు, నిర్నిమేషప్రభావసందీప్తు లగుచు
సరుగుదెంచిరి సకలలోకాధిరాజ్య,రమ్యవిభవాభిరాము సుత్రాముఁ గొలువ.

సీ. బహులక్షణానురూపప్రభావంబులఁ గనుపట్టుసుకవివాక్యములచేత
నరిదరకరమహీమాధాయకంబులై తనరెడుగురునిమంత్రములచేత
శాస్త్రాధికరణచర్చాభీతవిమతమై కొఱలునూతనబుధగోష్ఠిచేత
శ్రుతహితవర్ణవిస్ఫురణమాధురిఁ జాల సొగయువిద్యాధరస్తుతులచేత
సుబుసుపోవఁ బురందరుఁ డూర్వశీశ
శిప్రభాహారిణీఘృతాచీతిలోత్త
మాప్రధానాప్సరోవధూమణులు గొలువ
నొనరి యొడ్డోలగంబయి యుండునపుడు. 70

1. ట-ఇచ్ఛమానిక. 2. ట-పురవేఁలుచు 3. ప్రొక్కఁగన్.

గీ. చారుఁ డాకేఁగు వేగ సముఖమ్మునకు వచ్చి,నమ్రుఁ డగుచు నాననమునఁ గేలు
దోయి చేర్చి రయుఁ డాయుంగఁ జని నిక్క,మిన్నవించె నేము విబుధపతికి.

క. ఆమాట కులికిపడి దే,వేమిరా యనుచు తెలియ నడిగి యుంచుకొనడి నె
మ్మోము మఱి వంచి నశంకము,గా మునిదానిఁ బిల్వ నమ్ముగ ముగనుఁ గొనియెన్.

క. కనుఁగొనఁ దత్కార్యము తన,మనమున నూహించి నిబిడమంత్రి సుధాంధో
వనితామణు లుపేఁగ నీ,యనుతాపముఁ బొందనేల యమరాధీశా. 73

సీ. బతిమాలఁ జేయరే ప్రతిసృష్టి గల్పించి యడరువిశ్వామిత్రుసంతవానిఁ
బనిబందఁ జేయరే పరమేష్ఠి సిద్ధచే నతకరించిన కశ్యపసంతవానిఁ
జాలుమాలింపరే పంచేంద్రియోద్వృత్తి నడఁచిన కౌండిన్యసంతవానిఁ
గబ్బి కార్తిపటుపరే గాఢతపోబాధఁ దగుమందకర్ణిజనంతువాని
నితఁ డనఁగ నెంత యెంతటిదియు తుల్యకస
పేరువిత్తులు గాంచె మాలిపులను గూన
లీవెలందులలో నొక్కరుఁ యిగు నఁబోఁడి
ననుపు మనమాస్త్రిగోఁ గూర్చి యునిమహేంద్ర. 74

చ. మఱచితె నీవు తొల్లి పురమర్దనుచిచ్చుకంటివెచ్చఁ జెం
పఱిన మరుం దపఃయాగసుధామృతనూతనవర్షధారఁ బ్ర
మ్మఱి మొలపించి మామకసమంచితమంత్రబలం ప్రాప్తి సాంగుఁడౌ
పరఁగఁగఁ జేసి పానిజనపంచన తుంచుట యెల్ల వాసవా. 75

క. అనుగురుని వాక్యములు విని,యనిమిషపతి యనుప నేత్రహస్తుఁ డాకేఁగు నే
చని యఖిలంబును దెలుపఁగ,వనధిసూతాతనయుఁ దధికనైఖరితోడన్. 76

సీ. వలెవాటు వైచినవలిపెదుప్పటి పసపంటి బంగరుద్రాఁతి నలకరింప
నౌరగుఁజంద్రికయొంటిపొరగుడ్డ కెంబట్టు చెంగులుకినలయశ్రీల నేలఁ
జేరెడ నందంద నూరుఘుర్మకణాలి హారముక్తికముల నసదుసేయఁ
దనువున రవసందిదండగొమొత్తులతఁబుల్ కస్తూరిరేకులఁ బ్రస్తరింప
జాళువాగోణపుఁ జెఱఁగు నేలఁ జీరఁ,దలిరుసమ్మిళిగెలు మెట్టి లలన యోర్తు
చేరి కైదండ యీన్విద్రఁ దేరుకన్నుఁ,గవ వలరుబంతి గొత్తుచుఁ గంతుఁ బంత. 77

గీ. చావడికి వచ్చి యొనపరితీవి మెఱయఁ,గొలువుసింగారమై వెంటఁ గొలిచి చైత్ర
కాబ్జమందానిలప్రముఖాప్తు లరుగు దేరఁ [1]జనుదేరులక్ష్మికుమారుఁ జూచి. 78

1 క-దనుదేర.

ఉ. కట్టికవారు సారె సముఖా యన వామపదంబు కెంపురా
మట్టిక నిల్పి గద్దెపయి [1]మార్పడ వేత్రకజాను సనూఁది యా
పట్టపువేల్పు గొంతమురిపంబున నించుక లేచి కెంతుఁ జే
పట్టిటు రమ్మటంచుఁ దనపార్శ్వమున న్వసియింపఁ జేయుచున్. 79

చ. పరమకుతూహలంబు పడరం బల్కు సుఖస్థితి నీదిశాంతపా
లురు నితరామరుల్ కడుపలోపలిచల్ల దొలంకకుండ ని
ర్భరులయి దండి దాడి యనుపల్కు లెఱుంగక నీడఁబట్టుచున్
దొరలయి యుండు టెల్ల హరిదోర్బలశక్తిని గాదె మన్మథా. 80

చ. అతనికిఁ బట్టి పీవగుట నాపద లీసురరాజ్యవైభవ
స్థితి కితరంబు లేమి చునుదెంచిన నన్నియు మాన్ప విక్రమా
ప్రతిహత నీకునుం బడినభారము గావున రూపవిభ్రమాం
చితసురచంచలాక్షులు భజింపఁగ నేగి కవేరజాతటిన్. 81

మ. వ్రతసంపత్తిఁ దపంబు సల్పెడు భరద్వాజాఖ్యమౌని న్భవ
చ్ఛితభల్లంబులపాలు సేసి లలనాశృంగారలీలాకళా
న్వితుఁ గావించి మదీయచిత్తజనితోద్వేగంబు మాయింపు మో
యతులప్రాభవ దేవకార్యఘటనాయత్తప్రయత్నంబునన్. 82

[2]క. విను మింక నేమనినఁ బ్రియంబొనరించుట దోఁచు శక్తియుక్తుల నీయో
పినరీతిం బాటులుపడి,యనిమిష రాజ్యంబు నిలుపుమయ్య మనోజా. 83

గీ. అనుచు ననునయించి యగభేది రంభాది,దివిజవనజముఖులదిక్కు చూచి
వనితలార యిందు మునినాథువలపింపఁ,బడఁతి యొకతె యేఁగుపడుఁడటన్న.

క. వారలలో నతిలలితా,కారద్యుతిసాంద్రచంద్రకళ యనుసతి జం
భారాతియెదుట నిలిచి[3]యు,దారస్మితమాధురీసుధారస మెసఁగన్. 85

చ. పలుకుల కేమి దేవ బలభంజన నీకృప పెంపున న్మహో
జ్జ్వలగతిఁ [4]జేరఁబోయి యలసన్నుతిశాలి మహర్షిధూర్జటిన్
సలలితనిష్కళంకరుచిసంపదఁ గైకొని ముజ్జగంబు "లీ
యలికులవేణి చంద్రకళ యహా" నని మెచ్చ ఘటింతుఁ బంతముల్. 86

---

1. చ-మార్కొన జానుప్రనూఁది యంతనా. 2. ట-లోనిది లేదు. 3. ట-దారస్మిత మధురమాధుసుధారసమెసఁగన్. 4. చ-మమ్ముఁ గ్రోవనలసన్మతి.

గీ. సభ నహంకారములు వలదు జనదు కాక, విబుధసభ్యభరద్వాజవిభ్రమంబుఁ
గోరి యిప్పుడె విటపాళిఁ గూర్చుకున్న, ననువిలాసిని యనుచు నెన్నంగవలదు.

సీ. చవిగాని మనసైన దా సావిఁ గెంజిగురులు నా తేఁటి నాగని మోవిఁ గ్రోలఁ జొల్లు
సరవి నుండునెకదా సైకతస్థలముల[1] నానితంబము తోయ నా ననుఁ జొల్లు
తానమాడునెకదా తేటనదుల సొమ్ము నాకస్త్రుఁ బునుఁటల నానఁ జొల్లు
కలసియుండునెకదా వలపుఁ బూఁగీవెల మ స్తనూసంగతి మరగఁ జొల్లు
ముట్టునేకద మొట్టతమ్ములు సుదీయ, చగుణసవాహానమునేయు మరగఁ జొల్లు
పలుపలుకు లాడనేల మాకొ ప్రీతి నేఁడు, చిత్తగింపు మటన్న శశివదనుండు.

గీ. మలినజలజాళి మీరి నీలలితకరసమృద్ధి సలర నే గడుసుగా నిన్నుఁ
గాంచినఁ గరంగవే చంద్రకళ శరీర, భ్రమల పెంపించు పుంతభాగంబు నీకు.

క. అని యనిమిషపతి తను దయఁ, గని తన చేఁ బసిండితట్టఁ గప్పురబాగా
లునుదొడపులొసఁగి యాసతిఁ,[2] బసిదినఁ దత్తాంబూలభారపనుఁడై మగుడున్.

ఉ. గ్రక్కున లేచి గద్దియ డిగన్ దివిజేంద్రగుఁడు తోసి డిగ్గి పీ
రక్కున జేర్చి నాలుగయువజ్జలు వంటన తోసి దెంచి నీ
వొక్కెడ వుండ మేము సుఖముండుదుమా యిప్పుడు నేఁడు గ్రోవ్రునీ
దిక్కయి పంచబాణ యని గీవన లిచ్చిన సంతసంబునన్. 91

గీ. అమరనాథునివీడ్కొనియాల తాంగి, నగుచుఁ జెలుగాఁగ నెగడిగంటినిముదితలుదిత
ధృతులయి భజింపఁ బచ్చని తేజినెక్కి, నెదలెఁగలకంతకంత కౌతూహలులు మొరయ

సీ నిగనిగ మను గొప్పనిడుదగొలుసులంటారు పొస్కటద్దముల పైఁ దగు వాలఁ
జెమటచేఁ గరఁగి ఘనసారకదంబము చాయ యగచట్టలో నుండి పరిమళింపఁ
బలుకుఁగప్రవుఁదావి వలుచుపిడెము కెంపు తేనె కెమ్మోవి పై నీనె చూపఁ
బరిజనంబులు వీచుసురటి తెమ్మెరల బంగరుప్రాఁతకుళ్ళాయి కళలు గదలఁ
జడిచెమట జిల్లుపావడఁ దుడిచికొనుచుఁ, గిరుదు వాళ్ళిని ఘోనిచ్చ గెరలనీక
సంతరించుచు తన వాజినము తెలంగి, యెక్కి యాడుచుఁ జని మెనాచక్కనయ్య.

మ. విరిసెం బువ్వులు తేఁటిజోఁటిగమి యుచ్చైస్స్వర నందంద గా
ద్ధరసెం దావులు చిల్వచెల్వ సడుమ ఱ్ఱాడంగ పోవెన్నలల్

1. క-మన్నితంబము. 2. చ-బసిచెఁడదతా

గురిసెం గోరికతోఁ జకోరమహిళల్ గ్రుక్కిళ్లు ద్రింగన్ ధను
ర్ధరుఁడై పంచశరుండు భూతలముఁ జేరన్ దిక్కులం దోకరాటన్. 94

చ. తొలఁకులఁ దేలి పుష్పములఁ దూలి మరందముఁ గ్రోలి కన్నెతీ
వలపయి సోలి క్రొన్ననల వ్రాలి హిమంబుల నేలి వాసనల్
గలయఁగఁ జేయఁ జాలి చలిగాలి తగ న్వారిచూలిమీఁదటం
బొలసె మరుద్రథానికటభూరుహకేళిఁ జలాళిపాళియై. 95

ఉ. క్రేవఁ గవేరకన్య లహరీవిహరద్బహుసారసారసా
రావపిశేషమాన్య నళినాజరథాంగకరాజరాజిరా
జీవకుటీరధన్యఁ బరిశీలితవారిభరాజరాజిరా
జీవకిశోరసైన్యఁ గని చిత్తజుఁ బల్కు వసంతుఁ డయ్యెడన్. 96

— కావేరీవర్ణనము. —

మ. సుడిమోదమ్ములఁ దమ్మిపూబొదలు నాచున్బగ్గము ల్పూంచి స
ల్గడ నారంగపుదీము లుంచి దురితౌఘప్రౌఢ సారంగముల్
పడఁ దోడ్తోఁ దెరలెత్తి ప్రమోయఁ దోఁణగెం బైపై శరప్రౌఢి చొ
ప్పడ నీసహ్యధరాధరప్రభవశుంభద్వాహినిం గంటివే. 97

చ. ఘనలహరీనినాదములు గర్జితము ల్సవి భీతిఁబొంది పైఁ
జనుకలహంసమండలముజాడ గనుంగొను మంగజాత యీ
యనుపమపుణ్యసింధుమణి యచ్ఛజలంబుల మున్గి ధన్యులౌ
మనుజులఘోరపాతకసమాజము వెల్వడురీతిఁ దెల్పెడున్. 98

మ. తెర సంధించి ప్రఫుల్లహల్లకశిఖాదీపచ్ఛట ల్నించి లోఁ
గర మర్థిన్ జలమానుషీప్రతిమలం గైసేసి యీసింధుసుం
దరి గంగావతరప్రసంగతకథానాట్యంబు సూప న్సురల్
సరవిన్ వైచునొసంగులో యనఁగ నంచల్ ప్రాలెడిం జూచితే. 99

సీ. కవులకు జీవనక్రమమొసంగినయట్టియీసరస్వతి నుతియింపఁదరమె
వరరాజహంసాళి భంగంబు నొందించునీవాహినీలీల లెన్నఁదరమె
యనిమిషవ్రతతికి నమృతంబు లొనఁగూర్చు నీసింధుమాళ్లినూహింపఁదరమె
కాదంబపితతి నుత్కలికలఁ దేలించు నీప్రవాహినిమహత్త్వ మెన్నఁదరమె

నూనసాయకతా మెంత నుదులఁబడిన, పాటనేయంగఁ దగునెయసహ్యగోత్ర
జాత తానన్యనదుల నీసహ్యగోత్ర, జాతకుననంతభువన విఖ్యాత కరయ.

గీ. తన విగాహించిహానులై నజనులకొసఁగి, శంఖచక్రకళతంబులసహ్యతనయ
పంతరించినగతిఁ బొల్చు నరసశరగ, నుంగొను నిరి న్గాబ్జగర్భాగశాల. 101

చ. కలమవనాళి పండి యొరఁగంబడి యున్నల నీరడల్పుటన్
గలయఁగ వంకలైన మడికట్టల నీటలసందు దూఱఁగాఁ
జెలువు వహించె నల్లెడలఁ జిత్రము ఫగావిలుకాఁడు వ్రేళ్లనుం
గొలుచుగఁ బండినట్లు కనుఁగొంటిరె యీతటినీతటంబులన్. 102

శా. సారె న్నారికెళంపుబొండలను లీల్త్నాఁ ద్రెళ్లి యో ప్రీలుటన్
నీ శ్రేత్రై తోరఁగ స్వ్వపర్ణపటలీ నిర్యన్నవస్త్రాలము
క్తారాజి న్నవబున్నదాని నిలిసెం గాంతారకాంతారకాం
తారంబు ల్తిలకింపు మయ్య గతికాంతా గమ్యదేశంబులన్. 103

మ. ఫలభారానతనారికేళ వనరంభాపూగభూజావళీ
కలమారామచయంబుచే నతతరంగత్తుంగభంగాంబుని
ర్గలవాతంబులచేఁ దటస్థలకుఁ బ్రేమన్భక్తియు న్మైత్రియుం
గలుగంజేసి తనర్చునీతటిని వర్ణింపఁగా శక్యమే. 104

సీ. సరసరాజీవాజిచలరాజిగానినాద భేదములు సంమోద మొసఁగ
నమసమాలీనాళినుమధూళిసాళికారామసీమములు సంభ్రమముఁగూర్ప
నరవరాళీకేళివరబాలికాళీవిహార తీరములు నైయత్యమున ముంపఁ
దటతటాకానీకపటుసైకతాకరమంజుమంజగులు సమ్మదము దన్ప
నతతతతభంగసంగసంచారివారి, కరటికరటిగాబ్జశబ్దసంఘాతభీత
నకలకలహంసహానసత్ప్రచారసార, యమునాతటినీవాతపోతంబు లందగింప. 105

క. శ్రీరంగభర్తగ ఋషాపటి, పేటకను నున్నపాఁ పదె పదియశుభా
గారంబుఁ జూడు మణిరుచి, ప్రాకారంబుల నకృతచిత్రములు గలదానిన్. 106

—* శ్రీరంగపురవర్ణనము. *—

సీ. ప్రాతరాశుగమిళత్ప్రబలగోపురగవాక్షధ్వను లబ్ధలక్ష్యశంఖస్వనములు
రవిరథ్యఖురహతప్రాసాదనాదముల్ మధ్యాహ్నఘంటానమఃక్వణములు

హర్మ్యతటీకులాయావిశత్కలరవపతత్పార్భటులు సాంధ్యపటహారుతులుఁ
జంద్రద్రుతాబ్జాశ్మసౌధాంబునినదంబు లార్ధరాత్రికతమ్మతారవములుఁ
గలసి శ్రీరంగధామమంగళమహోత్సవాచరణవైభవంబుల నతిశయిల్లఁ
బౌరసంఘాతమతిలోకభావనాసమంచితాశ్చర్యగరిమ నాలించు నిచట. 107

లయగ్రాహి.

కాంచిరి వెసైబిరుదుపించెము లనంగ బరు లించుకచలింపవసనాంచలపతాకల్
మించమణిఘంటలురహించఁగటిచక్రములునంచలనమానఁగనుమించుటలుగుల్దీ
పించఁగుచఖేటకములుంచిబొమసింగిణులునించిజయమీవ్రగననంచలరథంబుల్
పంచెమునుమున్నసురసంచయమునన్నెఱిసిరంచనడనిందునతులించువిలుకాఁడా. 108

శా. వీరల్ తెర్థికవైష్ణవు ల్గనుఁ పూవిల్కాఁడ సద్భక్తిఁ గా
వేరిం దాన మొనర్చి రంగవిభు సేవింపం దమిం గాంచి యు
న్నా రున్మస్తకయుక్తరాజ్జు లయి "భో నాగేంద్రశాయి స్నమ
స్తే రంగేశ" యటంచు దేహళుల నెంతే నిక్క వీక్షించుచున్. 109

[1]ఉ. ముప్పిరి గొన్న వేడుకఁ దముం జనము ల్గన మోక్షచింత లోఁ
దప్పక చేతికందుచిటితాళపుత్రమోఁతలఁ బాయ కెప్పుడుం
జప్పటులన్ బుధోత్తములు సందడి సేయుచు మూఁక గూడ రం
గప్పను బాడుచుం జనుమహాత్ములఁ జూడుము సూనసాయకా. 110

చ. మడవ ల్మార్చుచుఁ దీర్చుచు న్లతలకుం బాదు ల్దగంజేసి యం
దెడ తాచోటుల నంట్లు నిల్పుచును సీరెత్తించుచుం గ్రొవ్విరుల్
దోడిమ ల్విచ్చి సరాలు గట్టుచును నెందుం దార లై పాటులం
బడుధన్యాత్ములఁ గంటివే మదన యీమాల్యార్పనాధీశులన్. 111

[2]శా. [illegible]నాదములు కువ్విల్లూరుచు న్మండప
స్థానంబుల్ [illegible] యును నచ్చోఁ గేళిక ల్సల్పున
య్యేణీనేత్రలఁ జుట్టువారుకొని కంటే కాంచుచున్నారు గ్రా
మీణుల్ నిశ్చలలోచనాబ్జులయి లక్ష్మీగర్భముక్తామణీ. 112

[3]మ. మునుముందాన మొనర్చి పుండ్రములు శ్రీముద్రాంకము ల్పూని నూ
ననికుంజావృతసైకతస్థలుల గంటల్ మ్రోయఁగాఁ గేశవా

1. ఇదియు దీని క్రిందిపద్యమును క-లో లేవు. 2. ఇది ట-లో లేదు. 3. ఇదియు దీనిక్రింది రెండు పద్యములును క-లో లేవు.

ర్చనముల్ చల్పి స్వపార్శ్వవర్తులకుఁ దీర్థం బిచ్చి సేవార్థమై
చనువారిం గనుఁగొంటివే మదన సాష్టాఙ్గాద్యసమానీశులన్. 113

ఉ. త్రోవనె దృష్టి నిల్పి తడిదోవతి మూఁపునఁ దాల్చి స్తోత్రపా
ఠావళి తాస్యులై శయచయంబులఁ జెంబులఁ బూని యేగునీ
కేవలపుణ్యమూర్తుల నకించనవృత్తుల రంగనాథస
ప్తావరణప్రదక్షిణపరాయణులం గనుఁగొంటె మన్మథా. 114

సీ. అగ్రహారముల మాన్యక్షేత్రములఁ బండుగరిసెలకోలు చవకాండ్రు నింప
సతతంబుఁ బైరుపచ్చలుఁ దోఁటదొడ్డులుఁ గావలు లరసి రక్షణ మొనర్పఁ
గీలార్లు పెరుఁగునుం బాలు మందలనుండి వడి జేపుమాపుఁగావడులఁ దేరఁ
బై వెచ్చమునకుఁ దప్పక యాశపాతికల్ ప్రియశిష్యతతి సమర్పించి యొసఁగ
విప్రసంతర్పణంబె నిత్యవ్రతంబుగాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁ గడపి గేహ
దేవతార్చన మఱవక భావశుద్ధిఁ దనరునచటిగృహస్థులఁ గను మనంగ. 115

సీ. అక్కున వనమాలికాగతభృంగమో శ్రీవత్సమో విభజింపరాదు
జఘనసీమ సువర్ణశాటీద్యుతియొ నాభినలినపరాగమో తెలియరాదు
పదమున దేవతాపగవీచియో నఖరేందుమరీచియో యెఱుఁగరాదు
తనువున నర్చనాదత్తసూనంబులో పాఁపమేపొరలో యేర్పఱుపరాదు
కాంచితె మనోజ కించిదాకుంచితాంఘ్రియుగ మిలారమలోత్తుఁగాన్ త్రిగిల్లి
కటినొకకరంబు సాఁచి యొక్కటి తలాడ, నమరఁ బవళించియున్న రంగప్పనిపుడు.

క. ఈరీతిఁ జెలువు మెఱసిన, శ్రీరంగాధిపునినగరి చెంత మధురసా
సారససారసమున్నత, సారససారసరుతుల్ దిశాతతిఁ గప్పెన్. 117

—* భరద్వాజాశ్రమవర్ణనము. *—

క. అదె కనుఁగొంటివె మదనా, మదనాగకిశోరవదన శార్ఙ్గఝంగదన్వా
రదనాళకమలసదనా, సదనాహతవారిశరణి శశివుప 118

సీ. దరసమ్మదళసముద్గతనాళసితకంజగణములు పుండరీకంబు లనఁగ
నురుమీనమస్తకంధోత్థితానర్ఘరానికాయంబులు ప్రకీర్ణకంబులనఁగ
రయశాలిమారుతప్రచలత్తరంగజాలము లుత్పతద్బహులహారు లనఁగ
నంబుపూరాంతరబింబితజలకదంబంబు ఘనాఘనఘుం బనఁగ
సముదితవిరాజహంసచక్రములు చేరి, సతతము భజింపఁ దీర్థరాజప్రసిద్ధి
నెఱపుని చంద్రపుష్కరిణీసరోవరంబు వినుతింప శక్యమే బ్రహ్మకైన. 119

క. నుతిఁగనుసీసరసియుదూ,రతరక్షితిఁ జూచితే భరద్వాజమహా
యతిభవనం బతిభువనం,బతినవనంబునకుఁ బాత్ర మై కనుపట్టెన్. 120

సీ. కలికాలవిప్రసంగతపలాశశ్రేణిఁ బటుశిలీముఖములపాలు సేసి
నిర్గళన్మధుమదోన్నిద్రపున్నాగాళి ధీరాశుగశ్రేణిఁ దెరలఁ జేసి
నిశితకంటకశరాన్వితమన్మథస్ఫూర్తి నమితమహాజిహ్మగముల నలమి
చటులశాఖాగదానాంద్రశారికదళంబులఁ బత్రముఖసమాకలనఁ ద్రుంచి
చతురగుణయుక్తధర్మసంసక్తిఁబొదలి,బహుమహాహవసన్నాహభరితమగుచుఁ
గనుము చెలికాఁడ మునితపోవన మొనర్ప,వలసినిలిచినగతిఁదపోవనముదనరె.

చ. అలయుజుఁ డాకసంబునకు నాదరు వేమియు లేమిఁ బ్రాపుగా
నిలిపినకప్పగంబములనీటుల నధ్వరధూమము ల్దగు
న్మలినపదుండు మానులసమక్షమునన్ శుచి యాట నాతనిం
బొలయుక పాసి పోయెడుత మోగుణపుంజము బోలె నిచ్చలున్. 122

సీ. పుండరీకముల పెంపునఁ బొల్చుసారంగ మూహింపఁగా నిది యోగ్య మనఁగ
నలరుపంచాననైకాప్తినాగశ్రేణి యరసికాంచిన నిది యర్హ మనఁగ
సకులానుబంధసంధానంబుఁ గను చక్రి దర్శింప నిది యుచితం బనంగఁ
బరఁగుఁ గౌశికయుక్తిఁ జిరజీవివర్గంబు తలఁచిచూచిన నిది తగు ననంగ
విషమసాయక యిచ్చటివిబుధవర్య,లలఘుతరశబ్దశక్తి నాత్మార్థగతవి
రోధములుమాన్చిమనుపనారూఢమైత్రి,యావహిల్లుటచిత్ర మేయహరహంబు.

గీ. హ్రాదినీసక్తులై కరకాభిరాము,లై యనంతపదాధీను లై నితాంత
వారితాహంకృతులు నై నవారలిచటి,మునులు ద పోసిచూచినఘనులుగారె.

చ. కళికలు చాలఁ జాలుకొనఁగాఁ దగుపాళెలఁ జాలుకీలకాం
చలములు నిండ ముత్తియపుజల్లుల మొల్లమినూపఁ బూగముల్
చెలఁగెడుఁ గంటె శంబరవిజేతృకశాసనసుస్థితాత్ము లై
యలరెడుమానిరాజులమహాతపవారణరాజులో యనన్. 125

సీ. శ్యామలు సౌరభ్యశాలిమధూళిచేఁ బైర్థికావళికిఁ బాద్యము లొసంగఁ
గొమ్మలు పాకానుగుణఫలప్రతతిచే సభ్యాగతులకు నాహార మిడఁగ
లతకూన లనిలలోలప్రవాళములచే వైదేశికులకు వీవనలు విసర
మహిళలు కుసుమకోమలదళశ్రేణిచేఁ బాంథసంతతికిఁ దల్పములమర్చ

ఘనరసాశయపద్మినుల్ కలితభృంగ, ఘోషభాషల నతిథులకుశల మడుగ
నంగసంభవనిర్భరు లగుచు నిచటఁ, దపము సలిపెడుతాపసోత్తములఁ గంటె.

సీ. అజిరతోరణములకై యుంచితినిజుమీ యతివ నీవీచిగు ళ్లలమఁబోకు
మగ్రవేద్యర్చనకై యుంచితినిజుమీ యబల నీ వీమొగ్గ లంటఁబోకు
మబ్జనాభసపర్యకై యుంచితినిజుమీ కొమ్మ నీ వీవిరు లోయఁబోకు
మతిథిసంతర్పణకై యుంచితినిజుమీ తరుణి నీ వీపండ్లు దడవఁబోకు
మనుచు నొండొరుఁ బలుకుచు నలసగతులఁ
గౌను లసియాడఁ గుచములు గదలఁ గురులు
చెదరఁ బనఁటులు మూఁపునఁ జేర్చి లతల
కర్థి నీరార్చుమునికన్యకలఁ గంటె. 127

వ. మఱియు నీవనంబు నీవనంబుపోవర్ధితశంబరంబై శంబరప్రవాహంబులీల విహారమాణహంసంబై హంసబింబంబులాగున వశీకృతగోప్రచారంబై గోప్రచారంబుంబోలె నవలంబితవృషంబై వృషపట్టనంబుకైవడిఁ బూర్ణసుమనోజాతియై సుమనోజాతిచందంబునఁ బవిత్రితగోత్రంబై గోత్రధరుకారుణ్యంబుకైవ దేవదత్తామృతంబై యమృతాకరంబుతీరున ననంతసముద్భూతోత్కలికంబై యుత్కలికలు సుమధూళిపరంపరలఁ గురియ సుమధూళిపరంపరలు కదళికల నెరయఁ గదళికలు విపులస్థలసారసవనంబుల మొరయ విపులస్థలసారసవనంబులు శిఖికలాపంబుల మురియ శిఖికలాపంబులు మరున్నికరంబుల నొరయ మరున్నికరంబులు పున్నాగవర్గంబులఁ బొరయఁ బున్నాగవర్గంబులు కుసుమభారంబుల విరియ సిరి మెనంగెఁ గనుంగొను మనుంగుఁజెలీ! యన ననవిలుకాఁడు తత్తపోవనంబు సొత్తెంచి. 128

—* మదనసైన్యము భరద్వాజునిగదియుట. *—

సీ. సహకారసహకారసాంద్రలతావృతాభోగయాగగృహాళి పొసఁగుచోటఁ
గరకాంతకరకాంతరరసార్ద్రభూమిభూవకానిమానితతరు ల్మలయుచోట
ఘనసారఘనసారకలితానిలాకులాళిందకుందరసంబు చిందుచోట
వనజాతవనజాతవలితాపగానుగానేకకోకధ్వను ల్నెరయుచోటఁ
గేళికాళాలికాయితోత్తాలసాల, పాలికాశాలికాసారపద్మసద్మ
ఘూలికామాలికామదోత్తుంగభృంగ, బాలికాడోలికారతు ల్పరఁగుచోట.

గీ. తొగరువన్నె గుజ్జుచిగురుమామిడినీడఁ, జేరి కేలఁ బూలకోరికోల
మెఱయఁద్రిప్పుకొనుచుఁ బెఱ[1] కేలఁదియ్యవి,ల్లూఁతగాఁగ నిలిచియుండుటయును.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁదేఁటిగమి వీరజడలతో గంధవహుఁడు
చెలువంపు మైకప్పుఁగి సురమాం వింతవగఁగబిరుదుతో మృగధరుండుఁ
జొకరంపుఁదుదిఱెక్కసోఁకుపుప్పొడిరేకపసుపుఁబావడలతోఁ బక్షి[2]కులముఁ
దొగరువన్నియమావిచిగురుమొత్తంబుక్రొంబగలుపంజులతోడమాధవుండుఁ
ప్రకటగతి వచ్చి యహమహమికల మంక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరుని మీఁద సెలవిచ్చి పనుపుటయును. 131

ఉ. చొక్కపుఁబువ్వుజొంపములసొంపున భ్రమ్మఁకులు విఱ్ఱవీఁగె నల్
దిక్కుల సావి త్రావి నెలదేఁటులపాటల నీటునూపెఁ బ
ల్పక్కుల కాకలీకలకలధ్వని మీఱెఁ జకోరికోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

క. కనుఁగవ మోడ్చి నిదిధ్యా, సనతత్పరుఁ డగుచు మస్తచంద్రసుధాసే
చనమునఁదనుఁదానెఱుఁగని, మునిఁ గనుఁగొని యేముదాముముందనికడఁకన్.

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకిరణసంఘము పేరిబలుచివ్వగడలఁ జిమ్మి
మధుఁడు శాఖాన్యోన్యమర్శననిష్పతజ్జాలకావళిపేరి జాలఱువ్వి
పవనుండు పేఱెంబువాఱి గంధాయాత భృంగనిధ్వానంబు పేరఁ బిలిచి
శుకపికాదులు గరుత్ప్రకటధ్వనులపేర వివిధవాద్యంబుల రవళిఁ జూపి
కేశవపదాబ్జచింతారసాశయాంత, రాళగతమానిహృదయశుండాల మవశ
మగుట నెలిఁ దార్పఁగా లేక హత్తియిట్టు,లమితనిజశక్తి మీఱఁ బోరాడునపుడు.

సీ. తమ్ముఁబైకొనుకన్నె దమ్ముల శ్రుతులవతంసాళి రుతి పేరఁ దఱచు దూఱఁ
గరకంజరమపెఁ గంకణము లంతర్మణి స్వనముల పేర నెచ్చరికఁ దెలుప
ఘనతర స్తనభారమున కుల్కి లేఁగౌను మొలనూలిరొద పేర మొఱలు పెట్ట
నడుగుఁదామరలకు హంసకంబులు చిఱుగంటమ్రోఁతల పేర గతులు దెల్ప
నడఁతి చంద్రకళాభిధానాప్సరోళ, లామ లావణ్యవైభవాలంక్రియాభి
రామ మన్మథునియుగ్రసీమ నిల్చి, చిత్తగింపుము నన్నని సెలవుఁ బూని.

1. చ-చేత. 2. చ-గములు-ట-బఱలు.

క. మానికడ కేగె నతఁడును, మానస మానంగబలసమాగతివలనన్
ధ్యానంబు వదలఁ గాంచెన్, నానాదిక్కులను దక్షిణంబున నదియున్.

గీ. చెలులు సేవింప రత్నకాంచికలు మెఱయ, నల్లనల్లన[1]నతని డాయంగనేగి
గరువమునునీటునుచిపంబుఁగలికితనము, నారజంబును మెఱయఁదదగ్రసరణి.

సీ. తరులతొయ్యన నిక్కికిరులఁ దునెపమున బాహుమూలద్యుతుల్బయలువఱచి
ముంజేతిచిలుకకు ముద్దిచ్చు నెపమునఁ దావి కెంజిగురాకుమోవి నూపి
చెమటలార్పమలంచి చెఱఁగూను నెపమునవిత్తిగుబ్బచనుదోయిమెఱుఁగుఁబుచ్చి
యలులు మోమునఁ జేరమలఁ గెడు నెపమునసునువాలుఁగొప్పగన్గొనఁగఁజేసి
కినుక నుడిగంపుఁజెలి నల్గి కను నెపమున
గొనబు నెలవంకబొమల జంకెనలు దెల్పి
యనుఁగుబోటులతోఁ గూడి యామృగాక్షి
సముచితవిలాసముల డాయుసమయమునను. 138

శా. కేలంబంగరుగచ్చుకోల లమరన్ గీర్వాణబాలామణుల్
శ్రీలీలావతిపట్టికట్టికలవారింబోలి తజ్జైత్రవి
ద్యాలాలిత్యము లుగ్గడించి మృదులాలాపంబులం బాడుచుం
గోలాటంబులు వైచి రాయతి తముం గన్గొంగ గటాక్షింపఁగన్. 139

క. మలఁచి వలమూఁపుపైఁ గ్రొ,ల్కాలిపిన పాదంబుమీఁదఁ గొమరగులికుచం
బలఘూన్నాళాంభోరుహ, తలకర్ణికఁ దెగడనొకతె తాండవమాడెన్. 140

2గీ. పాంథమృగయుకుఁ జనుమరుపజ్జఁ ద్రిప్పు
భద్రమయదండబర్హాతపత్ర మనఁగ
మెఱుఁగుమెయిదీఁగ వలగొనఁ దుఱుము బాదలఁ
దెఱవయొక్కతె బిఱబిఱఁదిరుపుగట్టె. 141

గీ. తముఁ గలసి యష్టభూతు లింతకును గొనరు
వేల్పు లని తెల్పుగతి బొట్రవేల నెనయఁ
దర్జనిఁ జెఱంగుఁ లించి తక్కఁ వ్రేళ్లు
మించి నిక్కంగ దేశినటించె నొకతె. 142

1. క-మాని. 2. ఇదియుఁ గ్రిందిగీతమును ట-లే

మ. ఉరుభోగోన్నతి మీరు తాళినులు సొంపూనన్ శిలాను ల్రహిం
గరఁగ న్నిర్వృటపాప్తి నిశ్చలతఁ ప ల్లాఘానురాగాంకుర
స్ఫురణం బొందంగ హంసరాజిగతిఁ బొ ప్పు ల్దప్పఁగా నొక్కనుం
దరి గీతంబులు పాడె నాత్మహృదయోత్సాహానుకూలంబుగన్. 143

చ. అరుదుగఁ జంద్రరేఖ యతి నప్పుడె కన్గొనినట్టు లందియల్
మొరయఁగ మేను సోలఁ గుచము ల్పొదల న్నెఱివేణి జాఱఁగా
పరభసవృత్తి నేగి రయొకసంపఁగిక్రొవ్విరి మొగ్గ సిగ్గునం
గరకమలంబు సాఁచి కయికానుక గాఁగ నొసంగి యుత్తతిన్. 144

గీ. ప్రసవబాణుని నీయింటి బంటుగాఁగ, నిలువఁ జేసెద ననుచు నందియముదీఱ
నానయిడి చాల నమ్మింపఁబూనినట్టు, లమ్మునీంద్రుని పాదంబులంటిమ్రొక్కె.

ఉ. మందసమీరలోలలతమాడ్కి నొకింత వడంకు నూనుచున్
ముందఱ కేగి యాజటిలముఖ్యుని డాయఁగఁ గొంకి దండమున్
డింకువడంగఁ జేయుచు వడిం బురికొల్పఁగ బుజ్జగించుచూ
టిం దరహస్పురతుంచతటీఘటితాంజలి యై నయంబునన్. 146

సీ. తొడుకుబాబారాతుజడదాల్పువాడనిపూ వేలతాంగులపుట్టినిల్లు
జేజేలకఱవు మాన్చినవదాన్యునిగన్న వనధి యె లేమలజననసీమ
మున్నీటనిల్లటంబువసించు దొరయూగుకాండ మేకాంతలఁగన్నకడుపు
వెన్నుపొకిటితమ్మినున్న వేలుపుమానసం బె వెలందులజన్మభూమి
నలువతలకొరగల మేటినెలవు మొదలు, [1]గాఁగలపదంబులేనీలకచలయునుకు
లట్టియచ్చరకులమునఁ బుట్టినట్టి, దాన ననుఁ జంద్రకళయండ్రు మానివర్య.

సీ. కమనీయతరగానగాంధర్వలాస్యతాండవకలారూఢిఁ బ్రౌఢ నగుదాన
సకలసౌఖ్యముల కాస్పదమైన దివినేలు బలభేదినవిధంబు కొలువుచెలువు
చిత్రరేఖా ఘృతాచీ ధాన్యమాలినీ రంభాదిసతులు నాప్రాణసఖులు
శ్రీరంగనాయకు సేవింప నిటకు నిచ్చలు రాకపోకలు నలువుచుందు
నిన్ను సేవింపవచ్చితి నేఁడు దివ్య
మానివర తావకాలోకమహిమవలన
నలఘుసాత్త్వికభావంబు గలిగె నాకుఁ
దలఁపెటిఁగి నన్నుఁ గరుణింపవలయు ననుడు. 148

1. చ-గాఁగనచలంబు.

క. కదలక మెదలక పైపైఁ,బొదలెడు గాంభీర్యధైర్యములతో యతి య
మ్మదవతిఁ దదనుచరుల న,య్యదనం గైకొనక యచలుఁడై యుండుటయున్.

సీ. చవిమెఱుంగవుగాక యవుదలచంద్రామృతంబుతొయ్యలియధరంబుసరియె
విన నెఱుంగవుగాక విశదనాదానుభావంబు పైఁదలిమణితంబుసరియె
తగ వెఱుంగవుగాక యగణితాసననిబంధము లింతిసురతబంధములసరియె
తలఁ పెఱుంగవుగాక దహరోద్గతారవిందమ్ము భామినివదనమ్ముసరియె
కానఁ దనుయోగమునకు సమాన మగునె
కానఁ దనుయోగమునఁ జెందఁగలసుఖంబు
మదనుమత మింత తలపోసి మాని యింక
మదనుమత మాత్మ వదలక మనఁగదయ్య. 150

ఉ. తేరకుఁ దేరఁగా భవదదృష్టవశంబున నేఁడు చెంతకుం
జేరిన మమ్ము గారవముసేయ నెఱుంగవుగాక యాత్మలో
నారసిచూడు మేమిఫల మందుట కుంకువలై తనర్చునో
ధారిణిఁ జేయుజన్నములు తాపసవృత్తులు వీరకృత్యముల్. 151

సీ. ఏడాకులనఁటుల నెనయుక్రమము గల్గ బూది నెమ్మెయినిండఁ బూయనేల
వైణవమౌక్తికవ్రాతమ్ము గలుగంగఁ బటికంపుఁబేరుఁ జేపట్టనేల
పూచినగురివెందపాదరుటింపులు గల్గఁ గాఱుగుఙ్గిసెల దూఁచనేల
మృగనాభికాగశ్వస్మృగనాభి కలుగంగ బిల్లవేలిమిబొట్టు వెట్టనేల
[1]జడనుబూని కటా సదసద్వివేక,చాతురి మనోజ్ఞమునఁ బూనవైతిగాక
తెలియనేర్చిన నీకానఁగలిగినవియె,యరసినుఖియింపఁగారాదె సరసులకును.

మ. అనుధావద్వరహంసమండలము మాయానంబు దాస్యావలం
బనసోత్కంఠవనప్రియప్రకరము ల్మాపాట లింతేల మా
యనుఁగుంబ ల్కనుభాషమాణశుక మాహాయిట్టిమాబోంట్లకా
తనరీతౌరుచిధార క్రబమె భరద్వాజా నినుం బైకొనన్. 153

క. కిలికించితలీలాగతిఁ, దిలకింపవు మృదుమదీయదేహాసక్తిం
బులకింపవు లేనగవులఁ, జిలికింప వి దేమి ఱాఁతఁ జేసిరె నిన్నున్. 154

క. అని చంద్రరేఖ యీగతి,మునిపతిఁ గొసర స్వసంతముఖ్యులు గడిమిన్
మొనసి తమతమకతమకం,బునఁ గదియుచు మరున కిదియెపో సంద నినన్.

1. చ-టి-జడత

ఉ. కాయజుఁ డల్లిపూబొమిడికం బిడి గేదఁగితేకుబాఁకుదా
రా యమరించి కల్వలజరాపయి లేఁజిగురాకుచొక్కపుం
జాయల జాళువాకమరు చాల బిగించి ద్విజాళి ప్రోల జే
జే యన మందగంధవహశీతకరాదులు సందడింపఁగన్. 156

ఉ. తెక్కలతేజి నెక్కి ననతేకుమిటారపువంకి సూటిగాఁ
జెక్కి బళీ యనం దరటుసేసి ఘడాఘుడి రెండువీథులం
జక్కఁగ నూఁకినం జెమట జాఱ నొకించుక వన్నె సోఁకినం
ద్రొక్కినచోట్లు ద్రొక్కనిమరుం గని పల్మఱు మస్తరించుదున్. 157

ఉ. తోడన నూఁకి మల్లెననతూపులఁ గూడఁగ నేసి మర్మముల్
గాఁడఁగ మొల్లపూగొఱకలం జఱుకంటఁగ నొంచి తమ్మిపై
న్గేడెము చాఁటుచేసి తొవనేజముకొద్దికిఁ గ్రుమ్మి దికుఱ్ఱ ల
ల్లాడఁగ జాజిపూసబళ మంది ఘనధ్వని మీఱ నార్చుచున్. 158

ఉ. పూవిలుకాఁడు కీరహయము న్మని నంటఁగఁ దోలి నిల్పి తాఁ
బావడ లూఁది త్రొక్కి పరిపాటిగ ముందఱ సాఁగి నిక్కి ముం
జేవడిఁ జూఁపి యాఘునునిచిత్తము లక్ష్యము చేసి వైచె గా
త్రావళి నిర్గళన్మధుపరంపర నెత్తురు వోలెఁ గ్రమ్మఁగన్. 159

క. మారుం డంతటఁబోకస,దారుణగతి మించుమావితలిరాకుఁగఱా
చూరిఁ గొని నఱికి పచ్చని,వారువముం డిగ్గి కదియ వచ్చి కడంకన్. 160

క. పేరెంబువాఱి హల్లక,కోరకకుంతంబుఁ గేలఁ గొని భీమణహుం
కారంబు మీఱ నదలిచి,క్రూరత నమ్మానిమది చుఱుకుఱనఁ బొడువన్.

గీ. అంబరాంచలభాగదృశ్యంబు లగుచుఁ
దనరుతత్కాంతపృథుపయోధరము లపుడు
లలితనవచంచలాలోకములఁ బెనంగి
పొదలి యూహాంసుఘనతమస్స్ఫురణ మడఁప. 162

సీ. అడరి జాలైనఘర్మాంబుపూరంబుచే వదలఁజాలనిధృతి వదలిపోయె
దట్టంబుగాఁ బర్వనిట్టూర్పుగాడ్పుచే నెడల నేరనిశీల మెగసిపోయెఁ
బెనఁగొని యుందంద యొనయుకంపంబుచేఁ జనలేనిమార్ధ్యంబుజాఱిపోయె
వడిఁ బట్టు లేక వెల్వడుపులకాళిచే విడువ నోఁపనిలజ్జ [1]విడిచిపోయె

---

1 చ-ట-వీటిపోయె.

నకట యంతటిలోనె యొండొకటి మిీఁదఁ
దత్తఱము మోహమును దిట్టతనము గాఁగ
నఖిలవర్ణానులు వెఱగంద నరుగుదెంచి
ధరణితలనాథ మునిఁ గఱకఁటి యొనర్చె. 163

క. అతనుశరవర్షధారా,హతి నిట్లు మహోజడాశయం బపిసిన నా
యతి యతులబోధనేతు,ప్రతినవయత్నమున నిల్పి పటువిస్మయుఁడై. 164

మ. తనవిజ్ఞాననిరీక్షణస్ఫురణ నత్యంతంబు నూహించి త
ద్వనితాసన్నిధిదోషరోషభరనృత్యద్భ్రూయుగాభీలుఁడై
ముని[1]కన్గోయి మిడుంగుఱు ల్గురియ సంభూతశ్రమాంభోనిగుం
భనగర్జాయుతహుంక్రియార్భటి జనింపం గంపమానోష్ఠుఁడై. 165

ఉ. త్రాస మొకింత లేక నవిధంబునఁ గారులు పల్కెదేల యో
సోసి మదాంధురాల తలపోసి భవ[2]న్నుతజాతిగర్వరే
ఖాసముదగ్రవై భవవికారము లిష్ట యడంతు నంచుఁ బే
రీసువడి న్శపించె నల యింతి నరాంగన యై జనింపఁగన్. 166

క. ఈకరణి నమ్మహర్షివి, భాకరు నెటిమినుకుల న్నవబంధుర కాంతి
శ్రీకామనీయకవిశో, న్యాకృతి యై చంద్రరేఖ యడలుచుఁజనియెన్. 167

సీ. అరయ ననగ్నికుండాహుతిస్తోమమై బూదిఁ గూడె సుమాస్త్రిపోఁడిమెల్లఁ
జర్చింప నూషరస్థాపితబీజ మై ధూళిఁ గూడె సమీరుహోళ్ళ యెల్లఁ
జింతింప వఱదఁ గూర్చినచింతపండయి నీటఁగూడె హిమాంశునేర్పులెల్లఁ
గనుఁగొన నడవినిగాచినవెన్నెలై చెట్లఁగూడె వసంతుచెల్వమెల్ల
నకట చట్రాతిపై వాన యగుచుఁజెదరెఁ బఱచెనలువంకలకుఁబక్షిబలములెల్ల
విశ్వభూనాథ విను పదివేలమంది, మన్మథులకైనవానిదెమల్పవశమె, 168

క. ఆవేళ వాలుఁ బోవం, గావైచి లతాంతశరుఁడు కట్టా మునుము
న్నీవిధ మరయక [3]యిట్టులు, రావచ్చునె మనసుకావరంబుననుచున్. 169

క. వెనువెనుకకుఁ జని యొకపూ, చినసంపెఁగకొమ్మ రెండుచేతుల నవలం
బనముగ నొనరిచి పదముల, నెనయించినదృష్టి మస్త మెత్తక తనలోన్,

1. క-కన్గోన. 2. చ-భవత్సురజాతి 3. చ-ట-నావున్.

క. సమదగతినిగిడిచిన వ్యర్థములై శతధాసహస్రధా నానాళీ
కములెల్లఁ జనియెను దళి, తములై చెట్టాయి వానితలఁపు కటకటా. 171

సీ. [1]వెలవెలఁ బాఱెడువేళఁ బెన్గట్లు క్రేవలఁ బట్టికుందెడువాని నమ్మి
వనములపాలయి మునుపున్నదశముల వదలి జాతికిఁ బాయువాని నమ్మి
తనరాకపోకలు గననీక మాయమై వడఁకుచు వర్తించువాని నమ్మి
కొమ్మలలోఁ డాఁగి కొదికి లావులు డాఁచి వంచినతల లూఁచువానినమ్మి
కటకటా దేవసభలోనఁ గండక్రొవ్వ
మాటలాడితిఁ గాని యీపాటివారె
యాప్తులనియెంచలేనైతి [2]నపజయంబు
పాల్పడితి నంచుఁ జనియె నాభావభవుఁడు. 172

క. ఆచంద్రరేఖయును ద్వా, దాచంయమిశాప మెనసి వసుధ నవసుధా
రోచి యగురుక్మబాహు, త్మోచక్రేశ్వరునకుం గుమారిక యయ్యెన్. 173

శా. ఆవృత్తాంత మశేషము న్విబుధలోకాధీశుఁ డేతద్వయ
స్యావాక్యంబుల నాలకించి సురకార్యాపన్న కావేలుపుం
బూవుంబోణికి ధాత్రి నామరపురీభోగోన్నతు ల్గల్గఁ జే
తోవీథిం గరుణించి పంచె శుభగీతు ల్నేర్పఁగాఁ దుంబురున్. 174

శా. ఆగంధర్వుఁడు వచ్చి నాఁ టగోలె నత్యానందసంయుక్తుఁడై
రాగప్రౌఢిమ మీఱఁ గీతములు నేర్ప న్వేడ్క నేనమ్మహా
భాగుం గన్గొన నేగి యిప్పు డతఁ డంపన్నహ్యాకన్యాతటీ
భాగావాసుని రంగనాయకుని సంప్రార్థింపఁగా నేగెదన్. 175

క. అని పలికి విజయలోలువ, చనముల నాచంద్రభానుచర్య నకలమున్
విని ముని సమ్మదయుతుఁడై, పనివినియెం బిదప సత్యభామాసుతుఁడున్.

మ. సకలత్మాతల[3]పుణ్యగణ్యపురవీథాదత్తుఁ డైనట్టిమా
నికులోత్తంసము వాగ్విలాసములు వింటే నెచ్చెలీ యెందు ని
ట్టికృతార్థుం గనుఁగొంటిమే యితనిసాటిం బల్కనిద్ధాత్రిలో
నొకసిద్ధుండును లేఁడు పో యనుచు నత్యుత్కంఠితస్వాంతుఁడై. 177

---

1. ట-వెలవెలఁబాఱుచు వేగబెన్గట్టుక్రేవంబడి. 2. చ-ట-నపయశంబు. 3. ట-చక్ర పుణ్యపుర.

క. చెలికాని కేలునం గేల్, నిలిపి కొలిచి వచ్చుజనుల నిలునిలుఁ డనుచుం
బలుమాఱు మానిచర్యలు, పలుకుచు వేత్రోత్కరపువ్వుఁబందిలి కరిగెన్.

శా. గాంభీర్యాంబుధిరాజ రాజధరవాక్ప్రాణేశపత్రిప్రభా
శుంభత్కీర్తిసమాజ మాజనకచక్షుశ్శైఖరీవంచితా
హంభావామరభూజ భూజననికాయస్వాంతభృంగావళీ
సంభావ్యాంఘ్రిపయోజ యోజకవిధానంప్రీణితారణ్యకా. 179

క. అక్షీణయోగశిక్షా,దక్ష జగత్త్రితయసాక్షితాదీక్షిత దు
ర్లక్షచిదక్షవ్యూదక్షు,దక్షపణక్షమధురాపద క్షాంతినిధీ. 180

తరళము. స్థిరధిరాజసదనరాజసఖముఖీజనాతిభా
స్వరశిరోజనవసరోజసరసమాజసంతతా
చరితపూజ సవితృతేజ జపితృయాజకచ్ఛటా
సురధరాజ శుచిధరాజశుభనభాజనోన్నతా. 181

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయ యోగీంద్రచంద్రచరణారవింద వందన సమాసాది
తసరసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతంబైన
చంద్రభానుచరిత్రంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

చంద్రభాను చరిత్రము.

——∞∞——

తృతీయాశ్వాసము.

క. శ్రీదత్తాత్రేయ సదా, మోదితసకలాదితేయ మునిగేయ చిదా
స్వాదాప్రమేయ యనసూ, యాదేవీశుక్తిమౌక్తికానఘకాయా. 1

వ. అవధరింపు మానసమయంబున. 2

గీ. అచట హితుఁ జూచి హరిసుతుం డనియె మనల
కిచట మ్రొక్కంగఁ జన దేవుఁ డెదురువచ్చె
మునివచనభంగి రెం డౌకవనియ గాఁగఁ
[1]దెలిపెఁ గుండినమునకుఁ బోవలయు మనకు. 3

క. మనవీరసేనునకుఁ గుం, డినమునఁ దుంబురుఁడు వీణ నేర్పెడునఁట యా
తనియనుజ యొకతె కుముదిని, యనఁ గలదఁట కార్యసిద్ధి యగు మన కచటన్

[2]ఉ. కావునఁ బంచసాయకుఁడు గంజభవాత్మజుచేతఁ గానవి
ద్యావిదుఁ డై ప్రసిద్ధిఁ గనుసంతకు మున్నుగ నేగి గేయలీ
లావిధు లెల్లఁ జాలఁ బదిలంబుగ నేరిచి యొట్టులైన నే
నావనజాక్షిఁ దెచ్చెద సఖా యట కీవును సంభ్రమంబునన్. 5

క. నా వెంటనె రమ్మిఁక మన, మీవిధము పురంబుఁ జేర నేగి హరికి స
త్యావనితకు నెఱిఁగించినఁ, [3]బోఁ నఁగనీ రిదియు వెడలిపోఁ దఱి యనినన్ 6

చ. అతఁడును నట్లకాక యన నప్పుడ వా రసహాయశూరులై
ప్రతిదివసప్రయాణములఁ బట్టనపక్కణదుర్గదుర్గమా
యతతటినీవనీగిరు లనంతము లొక్కట దాఁటి పోయి రు
ద్ధతగతి వంత నిచ్చటఁ దదాప్తచమూనివహంబు లెంతయున్. 7

చ. క్రమమున నెల్లెడ న్వెదకి కానక క్రమ్మఱిపోయి యయ్యదూ
త్తమునకు విన్నవించుటయుఁ దత్ప్రమదాసుతబాంధవాప్తవ
ర్గము లడలొంది భావిశుభకార్యము నారదుచే నెఱింగి హ్రా
త్ప్రమదముఁ గాంచె నిచ్చట నృపాలకుమారవతంసు లొక్కెడన్. 8

---

1. వ - దెలిసి.   2. ట-లో లేదు.   3. చ - బోవఁగనీ రిపుడ వెడలిపోవుద మనినన్.

క. కని రలదుర్వాసుతపో, వనము న్నుతతోజ్జ్వలత్సవనముం బుణ్యా
వనము న్సంయమిపదపా, వనమున్ జనదుస్థితియానిః సాధ్యావనమున్. 9

క. కనుఁగొని యానందము నె, మ్మనమునఁ దళుకొత్త ధగద్ధగితమంచులసత్పు ల్
వ్వనమధ్యము దఱియఁగఁజని, కనుఁగవలకు మోద[1]ముడునొసంగునొక పోటన్.

ఉ. మార్గాయాసము వో నికుంజపటలీమధ్యంబు సొత్తెంచి యం
తర్గేహంబునయందువోలె సుఖనిద్రం జెంది యుల్లోలసం
సర్గాసర్గళభానుజానిలసదాసంస్పృష్టరంభావనీ
వర్గోత్తాలపలాశవీజనముహుర్వ్యాఘూర్ణత్సుస్తంబుగన్. 11

ఉ. ఆయెడ నాశ్రమైణయుగ మచ్చట నచ్చట లేఁతపచ్చికల్
మేయుచు సారె నొండొకటి మేనులు మూర్కొను చుద్భయంబునన్
డాయఁగ వచ్చి యాధరణినాథుల [2]మానిజనభ్రమంబునన్
రాయిడిఁ జేసెఁ దైఁ బడి చిరంతనతాదృశవాసనారతిన్. 12

చ. అలయిక నిద్రవోవుతఱి నాగతి సారెకు రాయిడించినన్
దెలిసి తటాన మేలుకని దిగ్గన లేచి యదూద్వహా ల్దముం
గలఁగుచుఁ జూచి చెంగునను గంతులు వేయుచుఁ బోవునట్టి జిం
కల బెదరించి జోడు దలఁగం గలగుండువడంగఁ దోలినన్. 13

చ. మిగుల భయార్తి నొండొకటి మించఁగ రెండును రెండుదిక్కులై
తగ బుసకొట్టుచుం బొదలు దాఁటుచుఁ గ్రమ్మఱ చూచు చుప్పరం
బెగయుచు గాలిఁ దీవ చలియించినయట్లనఁ దొలంగిపోవు చున్
దిగులున వచ్చి యమ్మునిపతిం గని యుల్కుచుఁ జెంత నిల్చినన్. 14

శా. ఆదుర్వాసుఁడు వానిఁ జూచి యవు డత్యంతాపదాపాంగవీ
క్షాధామంబులు దిగ్విటంకములు నుల్కాజాలము న్నింప ను
ద్యాదాలంఘనజాంఘికాగ్రహముతో నాఁగా మదీయాశ్రమో
లాదాంపత్యముఁ బాపె నెవ్వఁ డని యుల్కెన్ ధ్యానసంసక్తుఁడై. 15

క. యదునాథనందనులఁ గా, మది నెఱిఁగి కటంబు లదర మూసి కటకటా
తుదమొద లెఱుఁగకమదమునఁ, జెదరినమదినింత సేయఁ జెల్లునె యనుచున్.

సీ. ఎఱుఁగరే దేవతాధీశుసంపద లెల్లఁ గడలిలోఁ గలిపినగబ్బితనము
మఱచిరే సత్యభామాముఁరారుల బండి[3]గొడ్డులఁ జేసినగొడ్డుతనము

1. చ - మొసఁగఁగా. 2. చ - మానిభ్రమంబునన్వడిన్. 3. చ - గోలచేసినయట్టి.

తలఁపరే యరవింసభామునిల్లాలి ధాత్రికిఁ గూల ద్రొబ్బినదిట్టతనము
చూడరే రోఁకటిచూలికై సాంబుతోఁ దమునెల్లఁ దిట్టినదంటతనము
పెక్కులేమిటి కరయరే భీషణాక్షి, వీక్షణాత్యుగ్రరూక్షాశుశుక్షణిక్ష
ణోక్షిప్తజ్వాలికలలోకమొక్కమొగిన, భస్మముగఁ జేయఁజాలినబంటుతనము.

క. అని శమలోపహోయన ముని, యనిశము లోనడరురోష మగ్గల మగుచుం
గనికరము మాఁపఁ జఱచుఱఁ, గని కరమున శాపజలముఁ గైకొనునంతన్.

సీ. బహుకాలసాధ్యతపస్స్వ మేటికి మంటిపాలు సేసెద వని పలికె నత్రి
యాదవాన్వయులఁట యన్న యీతెగువ నీకనుచితం బనెఁ గర్దమాత్మజాత
సాంజలియై యుపాధ్యాయ యీయొకతప్పు సైరింపు మనియె శిష్యవ్రజంబు
అంతకు నెంత నీ వటువలెఁ గోపింప నది లక్ష్యమా యని రన్యమునులు
మఱియుఁ దలకొకమాటగా మౌనినాథ, తాళుమన నడ్డసేయక తపసి నిజమృ
గంబు లెట్లట్ల వారును గన దొఱంగి, కలఁగ నిమ్మని శాపోదకంబు విడిచె.

క. అట్టిమహారభసపుఁదఱిఁ, జెట్టుస డిగినట్టు లగ్రసీమ మొలచిన
ట్లుట్టిపడినట్టు [1]మౌనుల, కట్టెపుట న్వ్యాసమౌని గనుఁగొనరయ్యెన్. 20

సీ. సత్యవతీమానసము నొందుహంసేంద్రు ముకుళనిజనిమదకెంజడలవాని
భరతరాజాన్వయోద్ధరణుఁ దైపాయను సౌమ్యు విరివస్త్రిపూసలసరమువాని
వాసిష్ఠవంశాప్తి వఱలుముక్తాగ్రణి పలుచనినిడుయోగపట్టెవాని
నలఘుభారతకళాకలితుఁ దౌపస్ఫూర్తిఁ జిఱుత [2]పప్పళివన్నె చేలవాని
బ్రాక్తనవచోవిభాగవైభవధురీణుఁ, గేల మున్నీటిక్రొన్నీటిగిండివాని
నాపరాశరపుత్త్రు నుదగ్రకోప, కాద్రతరనేత్రుఁ గాంచి దుర్వాసుఁడపుడు.

క. సవసవవినయముఁ బల్కుచు, నసనతగతిఁ దోడితెచ్చి యాతిథ్యంబుల్
సవరించిన నమ్మునిపతి, యవి గైకొన కనియె భీషణార్భటి మెఱయన్. 22

ఉ. బాలురు పుట్టుభోగులు నృపాలతనూభవు లెండకాఁకిచేఁ
దూలినవారు సిద్ధ్రతమిఁ దోఁగెడువా రొకతప్పు సేసినం
జాళక యేల కానరమున న్నపియించితి వోయి యిట్టినీ
కేల మునిత్వ మేల జప మేల జటాభర మేల నేమముల్. 23

[3]సీ. మునుమున్న యపకీర్తిజనియించినటియించునామీఁద భ్రూయుగం బౌడసుదుట
ముంగలదురితసమూహంబులుదయించునామీఁదఁ బులకంబులంకురించుఁ

---

1. చ - తపసుల. 2. చ - పుప్పాడి. 3. ట - లోఁలేదు.

దోలుదొర్లి నఖిలవిద్యలును నేర్చె జాలు నాని యోగ ఘోరాంగము పసరు మేన
మొదటనే తపము సమూలంబుగఁ జలియించు నామీఁదఁ జెనఁటి బిట్టనం సాగుఁ
గాన నూటికి శపియింప మానితటికిఁ, గీరునే యోయిమానిసి దిండితిటిబిసి
విసపుఁజెట్టున కూడలు [1]విడిచినట్లు, జడలుజనియించి చెటిచె నస్తమున నీకు.

చ. ముని నని పేరువెట్టికొని ముక్కునఁ గోపముఁ బొల్చి యాగిరీన్
జనుల శపింప దీస నొకసన్నుతి గల్గునె మన్నమాత్రులే
వనజభవాత్మనందనులు వారలు వారలఁ జూడుకున్న న
ద్దనుజవిభేదిఁ జూడవలదా ఖల దారుణ ధూర్తవర్తనా. 25

[2]క. అని యనితరసహ్యాంబై, గనగన మనుమూర్తిఁ గోపకిళ క్రాలుకొనన్
ముని మునిసి యత్రితనయుం, గని కనికర ముడిగి పలికె కటకటఁ బడినన్.

క. రోషారుణాక్షిపీక్షా, భీషణవదనంబుతోడఁ బెదవు లదర నా
దోషాకరానుజుఁడు కటు, భాషణముల వ్యాసుఁ జూచి పలికెను గలఁకన్.

ఉ. వంచన నావనంబునకు వచ్చి వధించి దయావిహీనుడై
పెంచిన యేణశాబముల బిట్టవలించినఁ జూచి నేను గో
పించి యథోచితంబుగ శపించితి నిందుల కీవు వచ్చి గ
ద్దించఁగ నేమికారణము దెల్పఁగదోయి భవత్ప్రతాపముల్. 28

[3]క. వాకిలి దెఱచినఁ జాలున్, సాకిరి బలికెద నటంచుఁ జనుదెంచి కడుం
జీకాకువడఁగ నాడిన, నీకు న్వెఱచెదనె తెలియనేర్తు నాస్తున్. 29

చ. నను మునిమాత్రు నాడుగతి నాటఁగ నాసిన ... నీకు ..
ననునయభాషణంబులఁ బ్రియంబులు పల్కఁగనే యహర్నిశం
జనితనితాంతభీషణవిశాలసశానగిఁ ...ణంబులం
గినుక నడంతుఁ గాక వెసఁగి[4]... మం చొగిన్. 30

స్రగ్ధర. క్రుద్ధుండై బల్విడిం బల్కుచు సమ్రుడు దృగ్భాంకురితాహంక్రియాసం
బద్ధద్వేషంబుతోడం బ్రళయశిఖిగతి న్మండుదుర్వాసు వ్యాసుం
డిద్ధామర్షంబుతో బిట్టగసి పలికె వారిద్దఱుం దాళలేక
త్యోద్ధత్యం బొప్ప నన్యోన్యము శపనవిధాయత్తులై యుండ నంతన్. 31

---

1. చ - వీఁగినట్లు. 2 ట - లోఁబద్యమునకుమాఱు "అనిన" అనుమాటమాత్రముగలదు.
3. ట - లో దీనితో నైదుపద్యములకు "అయిద్దఱుం బెద్దప్రొద్దువిడిం బిఱులివియక పోరునెడ నబ్బాలకద్వయంబు" అనువచనముమాత్రము గలదు. 4. చ-వెడకర్ధలు.

క. విఱిగె ధర జరిగె నుడుతతు, లొఱగె నభం బరిగె వార్ధు లూటాడె గిరుల్
వెఱచె జగ మఱచె దిశ ల, త్తఱి వారలరోషగద్గదధ్వానములన్. 32

ఉ. గ్రక్కున లేచి యంపసెలగల్ దగు పెన్పొదులూని సింగిణీ
లెక్కిడి చేత నాలుగయి దేర్చినతూపులు సంతరించి సల్
ప్రక్కలఁ జూచుచుం గలకలం బుదయించినత్రోవ నిల్చి యా
దిక్కునఁ బౌఱుసంయములు దెల్ప నశేషము నాలకించుచున్. 33

మ. చని యగ్రాసని వారు గాంచిరి జటాసంఛన్న [1]సర్వాంగులన్
జనితేర్ష్యావశులన్ మిథశ్శపనదిత్సాప్రస్ఖలద్వాక్యులం
గనదాలోకవికీర్ణపావకుల హుంకారోర్జితాన్యోన్యత
ర్జనులన్ భ్రూకుటిభీకరాకృతులఁ బారాశర్యదుర్వాసులన్. 34

[2]క. కాంచి ప్రదక్షిణవిధు ల, త్యంచితగతి నాచరించి సాష్టాంగము ల
ర్పించి యలమునుల వారు ను, తించిరి గంభీరభారతీగుంభనలన్. 35

సీ. శౌరిపాదాబ్జసంసక్తాయ ముక్తాయ సోమచూడారత్నసోదరాయ
సకలపురాణప్రశంసాయ హంసాయ బలభేదిగర్వవిభంజనాయ
సత్యవతీగర్భజాతాయ పూతాయ కర్దమజానందకందలాయ
శ్రీవసిష్ఠకులప్రసిద్ధాయ శుద్ధాయ శాంభవతేజోంశసంభవాయ
నతిరమర్త్యనుతాయసుప్రతిహితాయ, నతిరవార్యనవార్యమద్యుతియుతాయ
నతి రతివివిక్తతనయాయ తతనయాయ, నతి రశేషవిశేషమత్యతిశయాయ.

క. అని యిరువురుఁ బొగడిన నం, దనసూయసుతుండు శాంతుఁడై నిజశాపో
త్తిని శాతశూలకృతశా, తనుల యదూద్వహులఁ జూచి దయతోఁ బలికెన్.

ఉ. మీ రొకరేఁడు జో డెడసి మీఁదటఁ గుండిన[3]పట్టనేందిరా
గారములోన నొండొకని గన్గొని వాంఛితవైభవంబు చే
కూరిన నింపుసొం పెసఁగ గోపవధూపతితోడఁ గూడి మీ
ద్వారవతీపురంబునకు వత్తురుగాని తలంక నేటికిన్. 38

క. అని పలికిన దుర్వాసో, మునిచేఁ బనివిని దయాసమున్నతు వ్యాసుం
గని పునరవనతి సలిపిన, ననుపమవాత్సల్యగరిమ నతఁ డిట్లనియెన్. 39

---

1. క - దివ్యాంగులన్. 2. ట - లో దీనితోఁ బై మూఁడుపద్యములకు మాఱు "చూచి ప్రదక్షిణనమస్కారంబు లర్పించి యున్నం జూచి యనసూయాసుతుండు దయార్ద్రచిత్తుండై" యను వచనముగలదు. 3. చ - పట్టనామరా.

చ. అభిమతకన్యకాపరిణయైకకుతూహలశాలు లై మహా
విభవవిశాలురై సుతుఁడు విశ్వధరావలయంబు మెచ్చ నో
శుభమతులార యంచుఁ దముఁ జూచి యనుగ్రహ మాచరింప వా
రభినవధైర్యధుర్యహృదయాంబుజులై చనుచు న్వనంబునన్. 40

[1]సీ. వసతిదుర్లభము వైనఁ గనకపోదుమొ యంచుఁ దనుపరిస్పందనములు గనుచు
గెడవాయఁ దెరువున నెడసిపోదుమొ యంచు ననోన్యహస్తము లలమికొనుచు
ఘనఝిల్లికార్భటి వినకపోదుమొ యంచు సారె మిథోవాక్యసరణి వినుచు
మదగజాదినిరీక్ష మఱపువచ్చునొ యంచు నితరేతరవిమర్శ మీయకొనుచుఁ
దఱచు వంకల ననుచు మాధవులఁ బెనచు
జమళిమల్లియ లునుచు వాసనలఁ గొనుచుఁ
బొలయుగాడ్పుల నినుచు చల్వలనె మనుచుఁ
గలయఁ దేఁటులఁ బెనుచు మార్గములఁ జనుచు. 41

క. ఈఱములు గుబురుకొను నెడఁ, దాఱుచు వారేగు తెరువు దప్పి చెమట మై
నేఱులుగఁ గాకి దూఱని, కాఱడవిని బోవుచో నొకానొకచోటన్. 42

ఉ. అధ్వగదత్తతిలాక్షతగ్రహణసంకులమూషికారాజికూజితములు
శ్లథవప్రపాషాణసంధిజాతవటావనీరుహాలోలఝిల్లీరవములు
లూతాఘటితతంతుజాతాభివృతదారుగోపానసీ[2]సటద్ఘుణరుతములు
ప్రశిథిలప్రాసాదభాగగేహాన్యోన్యనీడభ్రమత్పత్త్రినిస్వనములు
జీంద్రుమునిమ్రోఁకఁ జెదరినచిత్తరువులఁ, బడినగోడలనొరగుకంబములఁ బట్టు
వదలుగాఱలతోఁ గానవచ్చె బహుళి, వాలయం బైనశూన్యశివాలయంబు.

మ. ఘనహాళిం బెనఁగొన్నబల్లిపరరేఖాచంద్రుఁ డంగంబుఁ జెం
దినజీర్ణోరగకంచుకచ్ఛటలు తాదృగ్భూషలం బొంద చిం
దునుసుల్ భూతిరజంబు నై తనరు రుద్రుం డట్టిశూన్యాలయం
బునఁ గాఁపుండియుఁ గాంచుఁ బ్రాక్తనమహాభోగంబు లెల్లప్పుడున్. 44

గీ. ఆమిషభ్రాంతిచేఁ జించినట్టిజీర్ణ, చిత్రపటఖండములు పైనిఁ జెదరి రాలఁ
దాల్చి తగు నందు మూషికతతి గణాధి, పతికుధాలంకృతానేకపము లనంగ.

సీ. అన్యోన్యనాదకుప్యత్సింహహుంకృతి హోరనురొదఁ దలయేరు వొడమ
భుజగభీమాలయభూమిఁ బేర్కొనిన పిచ్ఛిలవిషంబున నోరు చేఁదుదాల్పఁ

1. ట - లో లేదు. 2. చ - నవద్ఘుణారుతములు.

జటులఝంఝాప్రభంజనమహోద్ధతిఁ గ్రమ్ముసురమంటఁగనుఁదమ్మిచుఱుకుఁ బూన
సమదవాహారివిషాణఘట్టనభీతి నిగుడునన్నున మేనుసగము గాఁగ
నహహాచ్ఛత్రాతివంటివాఁడగుటనచట, శంభుఁడొకయించుకేనియుశంక లేక
నిలిచెఁ గాక మఱెవ్వరుఁ దలఁచిరేని, తోలు నెమ్ములుఁ గనుపట్టఁ దూలరెట్లు.

చ. మును గజవైరి యం చడుగుముట్టఁగ వప్రము ద్రొబ్బి తో గజా
ననజనకత్వ మెంచియొ వనద్విరదమ్ములు దుమ్ముఁ గర్ణచా
లనములఁ ద్రోఁచి హస్తసలిలంబున దాఁచి ఘటించుఁ బద్మినీ
ఘనరసయోగసంతతవికస్వరపుష్కరము ల్తదీశుపైన్. 47

¹సీ. చీలలు చెదరి బచ్చెన చిట్లి వానలఁ గూలుకొమ్మలతోడి గోపురములు
పొరుగూరిప్రజపాడుపాలము మేఁపుచు రేలమందలాఁగినభోగమంటపములు
నుసిపట్టి పడి నుగ్గునూఁచంబులై బండికండ్లు దక్కఁగ నేలఁ గలియుతేరు
లెడలేక తఱచు వ్రేలెడు జబ్బటీంచే గబ్బులు వెదచల్లు గర్భగృహము
లోరఁగలుఁజాలువడితావలూడిప్రాఁచి, బూరటిలినీరుగననీకపూరిమొలచు
బావులును గల్గునచట భూపాలసుతులు, చేరియొకచోట నలఁతవసించునంత.

క. భీషణతరహయహేషా, ఘోషము వినవచ్చుటయును గుఱఁగట వార
న్వేషించి కాంచి రస్త్రవి, శేషోజ్జ్వల మైనయొక్క చిత్రరథంబున్. 49

ఉ. కాంచి తదగ్రధీరతురగస్ఫురణంబుఁ దదీయలోహచ
క్రాంచలపాటవంబును దదస్త్రసమృద్ధియుఁ దత్పతాకికా
భ్యంచితకాంతియు న్నయనపర్వముగాఁ జెలికాని సూతుఁ గా
వించి ముకుందనందనుఁడు వేడుకఁ దద్రథ మెక్కి తోలఁగన్. 50

సీ. వంకరకొంకరవలుదకోఱలు మించుసెలవులపొలకీఁగ లలమియూఁగఁ
బెలుచ బీఱనరాలు పెనఁగొన్నముచ్వంకబరునుగుత్తుకఁ బ్రేవుసరులు వ్రేల
నీచవోయినయట్టియూఁచపిఱుందుపైఁ గఱకుతోల్డట్టి పెన్మఱికి వలవ
నిఱుకటంబుగఁ గ్రుంగియొఱగువోయినగూడమూఁపుపైగదమిన్నుముట్టివెలుఁగఁ
గోఱమీసల గిజగానిగూఁడువోని, నోర మానిసితలలు లేనారికెడపుఁ
బొండ్లములవలెఁ బీల్చుచు భువనభయద, కాయుఁడొకరక్కసుఁడువారిఁగదియవచ్చె.

²మహాస్రగ్ధర. కఠినోగ్రగ్రంధిసృక్వగ్రధితపిశితదుర్గంధసంబంధశశ్వ
చ్ఛరనాసాదేశవాసిశ్వసనవిసరసంచారఘోరాననాయః

1. ట - లోనిదియు దీని క్రిందిదియు లేవు. 2. ట - లో లేదు.

వితరత్ప్రన్యస్తదంష్ట్రాపృథుసమధనభవత్స్ఫోసంతానకుల్యా
లురనార్ద్రోన్నిద్రజిహ్వాలుఠనభయదఘల్లుధ్వనిన్ రాజుఁ బట్టెన్. 52

ఉ. ఓరి వరాక నేఁడు మది నోడక మానుక కాననాంతముం
జేరుట యెట్లు చేరి పయిచేటు గణింపక కండక్రొవ్వనం
దే రిది యెక్కుటెట్లు విధి ద్రిప్పక రాఁ బొలుకై కపంగునా
బారికి నగ్గమైతి విడె [1]బల్విడి ద్రుంగెద నీక్షణంబునన్. 53

క. ఎచటికి సరిగెద వని రా, త్రిచరుం డాభీలశూలగేళిఁ [2]జదలఁ ద్రి
ప్పుచుఁ జటులహుంక్రియార్భటి, నచలము లూటాడ నతిరయంబున నైవన్.

[3]స్రగ్విణి. గాఢసక్తంచరగ్రామభస్మీకృతి, ప్రౌఢరుద్రేక్షణప్రాయశృంగత్రయా
లీఢఘంటారవాభీకరాశాంతకృ, ద్గూఢగర్జాప్రజాగుంతుదధ్వాన మై 55

శా. ఆశూలం బసు దేరఁ గ్రూరతరబాహాగర్వదుర్వారుఁ డై
యాశాభూధరకూటకోటి వడి నూటాడంగ బిట్టార్చి ధా
త్రీశోత్తంసము విల్లువంచి గోనయం బెక్కించి చే మించి నా
నాశాతాశుగము ల్నిగుడ్చ నది సాంద్రజ్వాలికాభీల మై. 56

భుజంగప్రయాతము. కరాళాశుగౌఘంబుఁ గైకోక పైపై
నరాళాకృతి న్నా మహాబాహువీచీ
మరాళచ్ఛటాస్ఫూర్తిమద్వజ్రహేతి
త్వరాలక్ష్మిఁ దచ్చాపదండంబుఁ ద్రుంచెన్. 57

గీ. త్రుంచుటయు నఖర్వదుర్వారకోపుఁ డై, యసుర శక్తి వైవ హరిసుతుండు
దానిఁ బటుకృతాంతదంష్ట్రానితాంతశి, ఖాంతకాంతకుంతహతి నడంచె. 58

క. తనశక్తి యిట్లు వడనం, తన భక్తివిహీనవ కసుర తత్సమరమునం
దనుశయముఁ దొఱఁగి క్రమ్మఱ, ననుశయమునలీలనొకమహాగదగొనుచున్.

[4]మత్తకోకిల. రాజరాజయకాంక్ష న న్నెదుర [5]న్నరుం డితఁ డెంత యా
రాజరాజసఖుండు నోపఁ డరాతిఘాతిధృతాసిధా
రాజరాజిన కస్త్రదస్త్రపరంపరల్ జత జంభవీ
రాజరాజముఖామరావళి నైన నే [6]నలయింపుదున్. 60

మాలిని. అని యనితరధార్యాహార్యశౌర్యాస్పదం బై
కనకన మని నిప్పు ల్గ్రక్కనుద్యద్గదం గ్రొ

1. చ - ట - బట్టిమెసంగెద. 2. చ - ట - జెదరఁ. 3. ట-లోలేదు. 4. ట-లో నీక్రింది నాలుగుపద్యములు లేవు. 5. చ - తరన్నరుఁడెంతయా. 6. జాలింపంచెదన్.

క్కసఁ గనలుచు రోషాయత్తచిత్తంబుతోఁ బ్రాఁ
డని నవియతభాస్వం జూచు రాచూలి వైచెన్. ౮౧

ఉ. వైచిన నమ్మహాగద యుపాంత్యగమైం దను దాఁకు వచ్చినం
జూచి నృపాలుఁ డొంసిలి శౌర్యత నొప్పఁ బరిఘంబు సాఁచి రెం
డై చటులాకృతిం బడ రయంబునఁ ద్రుంచిన నన్నిశాచరుం
డేచినకిన్కతో నాతనిహృదయంబుం జెకలించి యార్చుచున్. ౮౨

క. బిరబిరనఁ గేలఁ ద్రిప్పుచు, దురదుర నేతేర ధరణిభూర్త్యహుఁ డతనిం
బరిమార్పఁగఁ దా నొంపొక, లెస్సవృష ననియనముచు నెదృథసంభ్రమునఁ జెచ్చెన్.

వ. ఆసమయంబునఁ బగఱపాగ రిగుర నెగుచుతఱి సబలంబు లగునసిఖేటంబు
లును పరిష్కృతహాటకంబు లగుఖేటకంబులును మురువినమున నెనకమొసఁగుచి
లువపిలుకలఁ గలకల నగుతిళితళనిబిలుకుములుకులును నవక్రుచిక్రమా
క్రాంతదిశాచక్రంబు లగుచక్రంబులును బరరాజసమాజంబు నాజిం బరా
జయంబు నొందించు తేజంబులు గలనేజంబులును నిజకమణజనితవిస్ఫుటస్ఫు
లింగసంఘసంస్పృష్టవియత్తలంబు లగునత్తలంబులు మొదలగునానాయుధం
బులు గల్గ నాయోధనంబులం బ్రలిప్తరదరదం బగునరదంబు నలుపి నిరు
పమప్రభాప్రభాతభానుండగుచంద్రభానుం డాతతకేతనాకంపఘంటాఘుం
ఘుణాత్కారంబులును రంగత్తురంగగళకలితకింకిణీక్రేంకారంబులును సధజ్య
కోదండశింజినీటంకారంబులును సైంధవలోలనాలోలవిజయలోలహుంకా
రంబులునుం గలసి యుద్వేగకలకలంబుఁ జిలుక నలుక నమిద్ధరయంబున
నెదురుపడి కదిసినఁ జుట్టుముట్టి రట్టడయై మట్టుమీఱి నెట్టుకొనిన దిట్టతనం
బునఁ బుట్టు నట్టహాసంబున ధరాధరఘట్టంబులు బిట్టవియ నొక్కట నా
రక్కసుం డుక్కుమిగిలి గ్రక్కున నక్కుమారశిరోమణి కిరీటపాటనత్వరా
పరాయణంబుగా గ్రుత్తాలసాలం బ్రాభీలగతి గిరగిరం ద్రిప్పి వైచె వైచిన
నుఱక రాజు దాని నఱికె నఱికినం బిఱికిగొనక యయ్యసుర కుప్పించి
యెగసి నుగతనంబున సారథిపేరురంబున బోరన ధారాళరక్తంబులు గురియఁ
నురియఁగొని పఱియలువడ నడిచినప్పు డప్పుడమితేఁడు కడువడిం దాఁటి
కడలుకొను కడిమిం బాపమునిడిముడిఁ దడంబడక గడిసేరు నసురనిషద
యొడలు నుడివడఁ దాఁచివడ నలుగడలు గడగడగడ వడంక జడిగొని
తెడలువెడందవాలికడిందియంపఱ నింప నన్నిలింపారి తలంపాటిఁ కంపో

( ) ఈగ్రంథము చ - లో మాత్రమున్నది.

మానమానసుం డై దరిసి మురిసియు) వివిధసవిధకుధరకూటస్ఫాటంబులు నిరాఘాటపాటవంబున నుత్పాటించి మించినక్రొవ్వున నవ్వీరవరేణ్యు నెడ ఱువ్వ నవ్వుచు నార్చి కార్చిచ్చుపగిదిఁ జేర్చి వికటకటతటనికటదంష్ట్రాపుటం బులు గిటకిట గీఁటుచుఁ గుటిలగతి నుఱుమంతౌలంబు ఘోఁక నేకజాంఘికత లంఘించి మించిన గాంచి యుస్సుంచు వెలుంగుకొలముదొర మెచ్చి యిచ్చం బొగడునయ్యెడన గగనతలంబుననుండి యుగిడి రథచక్రంబు లిసుములకొలఁది దిగఁబడ నొగలిమీఁదికి దుమికి కిఱు కనకుండ సూతు నాతతకరచపేటా స్ఫోటంబువెల్లునఁ ద్రెళ్లి మూర్ఛిల్లంజేసి యుబ్బి బొబ్బ లిడునబ్బలియుని జూచి యద్దానవరిపుసూనుండు నిజనిశితకరకరవాలధార నురంబు చుఱుకు చుఱు కన నఱకినఁ బిఱికితనంబున వెఱచఱచి పిఱుతిరిగి యుఱికి పఱచు టయుఁ దానును వాని వెంట నంటి బంటుతనంబునఁ బృగుతరరథావతరణం బొనర్చి యఖండకోదండపాండిత్యంబునఁ దెఱచు మెఱుంగులు గిఱికొన మిఱుమిఱు మెఱయు నుఱిది గోఱక లురవడిం గెరలి సరిపెణంబఱపి సఱుము చుఁ దఱిమినఁ దెఱపి గనలేక నాకిప్వేషి కాలికొలందికి నరిగియుఁ దిరిగి మరలం బిరుదుమెఱసి తరుపరంపరల మాటుగొని సమీపశిలాశకలంబు లదవదం బనంబుల నందికొని యనుపమానగతిఁ జిట్టుచిట్టున వైచుచు రా చూలిం గదిసిన నతండు ఖేటంబు చాటుగా వెనుకనడ నదరి తేరెక్కనెడ నెక్కుడుజవంబున నక్కఱకుఁబోలసుఁదిండి గండుమీఱటి దుముందెఱుంగక తదీయస్యందనంబు క్రిందికి మోరత్రోపునఁ జొరంబాఱి మాలెచాఁవు గల మాఁపుల నెత్తి నేలఁ గూలంబడ నెట్టిన నట్టులు వీడి పుట్టచెండు మెండున మిక్కుటంబుగఁ బుటంబులెగయ నిజేచ్ఛం జనుహయంబులు తోడివడం బో వుట చూచి రాచవారు రథికప్రమేయులు గాన ఔగ్గలి చనుయుగ్యంబులఁ బట్టి యరదంబు మెఱపు మెఱసినచందంబున సందంబునూప మరల్చి యే పున ననహ్యారంహాసింహనాదంబుగఁ గోదండంబు సారించి పేరెంచి యాపిశి తాశి నాశీవిషసమాననానానూనబాణసంతానంబుల మానంబు దూలించి కీలాలజాలంబులఁ దేలించిన నించుకవడి బెడఁకువడి యడలున నిడుమకొను బడలిక నొకయనోకహంబునీడ నొఱంగి వెఱఁగుపడి పరికించుతఱి నెడమీక పౌడమి రథచోదకుం డొదటఁ గ్రుద్ధుండై బిట్టువైరంబునఁ బ్రేంఖత్కంఖాణ బాణపుంఖసంఘాతసంజాతజ్యాతలధూళికాపాళియు నవభ్రభ్రమణవిభ్రమ కృత్ప్రభవత్తలాతలశకలితలుఠదయోమయనేమిఘుర్ఘురనిర్ఘోషంబును దక్కనొండె

వ్వీయుఁ గనవినఁబడకుండఁ బండిత్రోలినంత నంతకాకారుండై పంతంబుమె
ఱయ సంతమసవతీచరప్రవరుండును గరాళకరాలష్ఠీతకంకాళుండై హుంక
రించి యహంకారంబున నీవెందుఁ బోయెద వని యుదుటునం బొదలుమదం
బున హత్తి మొత్తుటయుఁ గత్తలానులుం బెగ్గిలి స్రుగ్గిన పోఁగవాగియలు
సారథి నిజభుజాయుగంబునఁ గుదియంబట్టి బిట్టెత్తినం దత్తరంబున నుత్తేజ
కాశ్వరాజీముఖరనూపురపుంశ్చరణాఖరఖురశిఖరంబు లంబరంబున బయలు
ద్రావఁక జోకఁ బిఱిందిపదంబులస కొంతదూరంబు తేరీడ్చికొని తమకంబున౯
దుముకుగమకంబున వియచ్చరు లచ్చెరువడి చూడ నమ్మహీమండలాఖండ
లుండును నయ్యంతదురంతసాహసబాహాసాహాయ్యంబు నూహించి యహో
యని సంతసించి పొంగి యతండు నిండుమనంబున ఘోటకబృందంబుకం
ఠంబులు ప్రోదిగ నప్పటప్పటి కప్పళించుచుఁ జెవులు నివిరి మొగంబులు
దుడిచిన భూరిఘూత్కారభూషితతాలువుల డిండీరఖండంబులు తండతం
డంబులుగ వడఁ గఱకఱఁ గళ్లెంబులు కొఱుకుచు జోడనల నపేలంబుగా
మగుడుటయుఁ దోడన వెంబడిం బఱచి యురుతరశక్తి నన్నక్తంచరుండు
పిఱిందికి వచ్చి భుజార్గళంబున నిగుడ నిరుసుకొన దివియంబట్టి జంగయిడి
క్రుంగి కుతికిలంబడి సాఁగనీక కూఁకలిడ నారాకొమారుండు పెడమరలఁ
దిరిగి యత్యాగ్రహంబునఁ బ్రత్యాలీఢపాదుండై వింట నొండొంట
మంట లుమియుకుఱుగంటుములుకు లెదురు చిమ్మినకైవడిఁ గఱుదురీఁగలు
మూఁగిన తెఱంగున నాదారకుం డాపాణిద్వయతలప్రతలంబులు నూటిపడ
నాట సవ్యసాచియై యేసి యీసు నులుకుఁ బుట్టించినం బట్టువదలి కళవ
ళించి నిలువరింపలేక కదలి పఱచుటయు వెనుకనడ నడరి తేరెక్కి వెంట
నంటి కవిసి మనుజపతి ప్రబలం బగుసబళంబు వక్షస్థలంబున గ్రుచ్చినఁ
జచ్చినపోల్కి వెలికిలఁబడి పొలిసెఁ బొలిసెఁ బలాశి యనుతఱి నెపొంలి వడి
సడలక దిటంబున మచ్చెపుటంబు లెగయుచు బెగడునఁ గొన్నియడుగులు
నిగిడి మగంటిమి మిగుల డగరతనంబున లేచి యాచేరువ గండోపలఖండం
బుఁ గేలఁ గైకొనుతఱి సాత్రాజితీపుత్రుండు గోత్రనిభగాత్రుం డగునీసత్రా
శనశత్రుండు శరమాత్రభేద్యుండు గాఁ డని యూహించి యానిశాచర
వీరుపై సౌరాస్త్రంబుం బ్రయోగించుటయును. 64

క. గిరు లొరఁగఁ దరులు విఱుగ, న్నరనిధులు గలంగఁ దరణి చాయదొలంగ౯
హరిదంతంబులు వగులఁగ, నురవడి నఱచుచు నిశాటుఁ డుర్విం గూలె౯.

ఉ. కూలిన దైత్యులం జూచి సురకోటి యనుంగవరాంగనలించెవ్వరల్
బాలుగఁ బ్రోవ్విరు ల్గురిసె జంత్రుబాహాస్తుండరితి జక్కిణుల్
కేళిక చేసి రచ్చరలుఁ గిన్నరకోకనర్క లిన్నతన్ఫ్రుల్
మేళము హూవీ పాడి రెలమిన్ యదునందనుని సన్నుతించుచున్. 66

క. కసుపట్టి సగ్రసరి శిన్, ఘనచనమాన వేత్రాభసితనసన న్వినం
బున విశిఖవర్గవానన, తనుపున నోకయమచనాజినయుం సంతన్. 67

శా. ఆయుత్సాత్రిణి న్నిస్తితాళ్ళుఁ బగునశాస్త్రసంపదా ఖ్యాతున్
డాయన్వచ్చి సతాంగుఁ డై పటువినిర్ప్రోతంబాన్యంగుల
చ్ఛాయను ల్ద్యాని నలంకరింపఁగ నకుంఠ్యంగంబు గావించి తే
జేయుంచు న్వచియింప నాతఁ డనిగారం బెంబు రంజిల్లఁగన్ 68

[1]ఉ. ఎక్కడ నుండు వెచ్చితివి దేనికతంబున నెక్కడుండ నా
యిక్కడ సంచరించితివి యింతయుఁ జెప్పు మటన్నఁ గ్రన్ననన్
మ్రొక్కి యతండు హస్తములు మోడ్చి ఘనాఘనఘోషనిస్వన
న్యక్కరణైకతానవచనస్ఫురణంబు చెలంగ నిట్లనున్. 69

మ. వెలయుం గాంతిమతీపురంబున మనోవేగుండు నా పేర్మిగా
న్విల్సనానుండు తదగ్రసూనుఁడ సురశ్రీకోటిర కాంతుల్యంవ న్నే
జలజాతారిక ళాకిరీటుఁ గొలువ న్నింద్రలీలా నొక్కనాఁ
డుగ్రపుంఖిచు నిందరపురిసీల ఖిన్నే పరాల్ గొల్వఁగన్. 70

సీ. బిందుమాధవుఁ డుండు నెందు దట్టిరితీర్థమై ప్రకటఘనాహి ధనకము లెగయు
వింధ్యఘనాళి వసించు నెందుఁ గైలాసంబు సాక్షి గుహాచ్ఛత్రపటలిఁ జెంద
నిర్వాంధ్ర లోలార్కుఁ డెం దుష్ణకరాన్వ్యప్రభులచుక్కగమిబల్లిపతులపూర
మ్మందాకిని తన్నర్చు నెందు మేరువు గాంచె పచ్చ్యగ్రహ్యంకని నావహించు
నట్టి కాశీపురంబున కరుగుదెంచి, యాగభాగభుజానేకజనస్థాపితంబు
బహుళగీర్వాణవాహినీభ్రమదభ్ర, శకలవట్టిన [2]విధికాసరసిఁ జనుచు. 71

శా. కంజేనాలపవాపవంవములపై క్రైత్రాలి లాలించునకో
ఘంటీశు న్వినుపెంచి భైరవుని పోవ్సింగేలుతో దాసి నై
కుంపిస్వామికిఁ బాఁగి మ్రొక్కి హిమవద్గోత్రాత్మజం జూచి యా
కృపాంతరం దక్కిన వేల్పులం బొగడి యంతస్తంభయానంబునన్. 72

---

1. ఈపద్యము మొదలు 10 పద్యములు ట-లో లేవు. 2. చ - గుంతిగ్లై. 3. చ - వాటికా

సీ. చికిలిచంద్రికపస్నెజీబులేఁగిరికంచువలిపెముప్పటి వల్లెవాటు వైచి
రవసందిసందజీరల దోరవాటినమెడ నింపఁ గస్తూరి మెదిచి మెత్తి
కతినవత్కోజసంఘట్టనాంకితభుజాంతరమునఁ దమ్మెద తాళిఁ జేర్చి
సనవమాలికాప్రసూనకరంభితం బైనశిఖనిండఁ దాయెతుచేరుఁ జుట్టి
వీట నెవ్వరిఁ గనుఁగొన్న వెకలిరీతి, నస్మిసచివుని గనుగీఁటి సవ్వుకొనుచు
నారజము మీాఱఁ వత్పురాభ్యంతరమున, నల్లనల్లన చనుదెంచు ననుసరమున.

క. గంగా హిమగిరితటభా, గంగం బరిపుల్లహల్లకామోదితనా
రంగ స్వీధురుదిరుచిరత, రంగం గనుతమి హ్రాదంతరింబునఁ జెలఁగన్. 74

శా. ప్రేంఖచ్చందనగంధగంధవహనిర్ణిద్రోచ్చలద్వీచికా
ప్రేంఖోల్లీస్మితఫేనఖండములకుం బెన్నద్దులై పద్మభూ
కలఖాణంబులు సంచరింపఁ దగుతద్గంగాస్రవంతీతటిన్
న్యంఖాపర్తకు గాలవాఖ్యమునిఁ గన్గొంటిం బ్రమోదంబునన్. 75

క. కనుఁగొని యువహితమతి నై, వినయంబునఁ జాఁగి మ్రొక్క వీక్షింప కతం
డనుపమమనుపరనిశ్చల, మనస్కుఁ డై యుండ వయ్యమమదమున నేనున్.

చ. తొడిఁబడ మాయచేత నతిధూర్తనిశాచరవేషధారి నై
యడరి ఘనాఘనౌఘనిబిడారవభైరవహుంకృతంబుతో
నుడుపథముం గులాచలము లుర్వరయుం గకుబంతసీమలున్
జడనుపడంగ నార్చుచుఁ బ్రచండగతిం గనుగ్రుస్సు ద్రిప్పుచున్. 77

శా. కుప్పింతుం దటమానికోటి వెఱవేఁకు ల్వాప ఘోరార్భటిన్
నొప్పింతుం దిగధీశకర్ణములు కన్నుం గ్రేవల నిప్పుకల్
రప్పింతు న్వినుఫీధిఁ గ్రాలుకొన శూలం బుద్ధతిం ద్రిప్పుచున్
విప్పింతుం జనధైర్యసంపద పృథూద్వేలాగ్రహగ్రంధి నై. 78

క. ఈగతిఁ [1]దను వెఱపింపం, గా గాలవమౌని యుపుడ కన్నుఁదెఱచి మా
యాగౌరవాధిగతత, న్గోగాత్రుని నను నెఱింగి క్రోధాన్వితుఁ డై. 79

[2]మహాస్రగ్ధర. అథ రం బల్లాడఁగా బిట్టవుడుఃగఱచి సాహంక్రియామర్షభాషా
భధిరాశాభాగుఁ డై భ్రూభ్రమణపటునటద్భాలఘర్మంబు నిండన్
విధురస్వాంతంబుతో దృగ్వితతరుచి నభోవీధి రంజింపఁ జిత్తా
త్యధికాటోపంబుసం బంతము పలుకుచు దుర్ధర్షవేషంబు మీఱన్. 80

1. చ - ట - కడు. 2. ట - లో లేదు.

శా. ఓరీ సంపదఁ గన్నుఁగానక నధూయుక్తుండవై వచ్చి మ
మ్మారా యిట్లడకింపఁ జెల్లునె దురాత్మా యంచుఁ గోపించి నీ
వీరూపంబు వహించి కాన జనతాహింసాదికృత్యంబులన్
నోరారం బొల మేసి త్రుళ్లు మని నన్నుం జూచి శాపించినన్. 81

క. గజగజ వడఁకుచు నే నా, రజనీచరవేష ముడిగి ప్రతిపటిపాదాం
బుజములపై వ్రాలి భయా, ర్తిజనీనాలాపగద్గదిక నిట్లంటిన్. 82

శా. చేతోవీధి భవన్మహామహిమముల్ చింతింపఁగా లేక యీ
రీతి న్నన్ను మిన్నుఁ గానక మదోద్రేకంబునం ద్రుళ్లితిన్
నాత ప్పొక్కటి సైఁచి శాపవచనాంతింబుం గృపం జెప్పవే
యోతండ్రీ నను బ్రోవవే యనిన సంయోగీంద్రచంద్రుం డనున్. 83

శా. వత్సా మామకశాపవాక్యములు దుర్వారంబు లౌనైన నే
తత్సంరంభము మాని నీ [1]వడల నార్తం బయ్యె నాదిష్ట మీ
కుత్సాపాత్రతనూవియోగ మగు నీ కున్మ్యాన్యదివ్యాపగా
భృత్సద్మాంతరసీమ నొక్కనిశరార్చిం గొంత కాలంబునన్. 84

క. అనుమాట లోను వెలి గా, ఘనగర్జాత్తగ్గినాదికస్ఫురణపవ
ధ్వని సెలఁగ రక్కసుఁడ నై, చనుదెంచితి నిటకు సకలజగములు బెగడన్,

ఉ. నాపిశితాశనత్వమును నాబహుపాతకహేతునిత్యహిం
సాపరతంత్రరోషపరుషత్వముఁ బాపితి వీక్షణంబునన్
భూపవతంస నీవలనఁ బూర్వ[2]శుభోన్నతి నొందఁ గాంచితిన్
నీపరమోపకారమహనీయత కేఁ బ్రతిసేయ నెర్తునే. 86

[3]క. ఐన నొకమే లొనర్తు మ, హీనాయక మాటువలుక కియ్యకొనుము ప్ర
జ్ఞానిధులు సత్క్రియాలవ, మేనియును బహూకరింప రే మది నెందున్. 87

చ. అతులితశౌర్య నీతలఁచినప్పుడు వచ్చి సవిఘ్నయంబు ల
ద్భుతముగఁ గూర్తు నీయరదముం దతితోడయి నప్పు నాయుదృ
శ్యతయును గామరూపతయు సంధిలఁ జేయుదుఁ గొమ్మటంచు నా
క్షితిపతి కిచ్చి యొత్తుఁ డరిగెం దదనుజ్ఞ నిధీశుఘటికిన్. 88

శా. ఆసత్యానుతుఁడుం బ్రియాప్తసహితుం డై యాత్మసౌరాష్ట్ర[4]వి
న్యాసోచ్ఛ్వాసితరాత్మసావయవయత్నోపాదితాత్యంతమై

1. ట - వలన. 2. చ - సుఖోన్నతి. 3, ట - ఇూలేదు. 4, ట - విన్యాసోచ్ఛ్వాసిత.

త్రీసంపత్తికి సంతసిల్లుచు సముద్వేలాబలీలాభవా
యాసం బొఱఁగ నొక్కనిర్మలసరఃప్రాంతంబునం బోవుచుక్. 89

క. దరవికచసరసిజాంతర, పరిఖేలచ్చంచరీకపక్షచలితపు
ష్పరజోనితాంతశీతల, మరుత్కిశోరములు మీఁద మల్లడిఁగొనఁగన్. 90

క. తలిరిచి దట్టముగ్రై త, జ్జలజాకరశీతవాతసక్తిఁ బొదలి మొ
గ్గలఁబూవులఁబిందెలఁగా, యలఁబంఘులఁదనరుతరుచయంబునఁ నొకచోన్.

సీ. వాసంతికారసాస్వాదమత్తాంగి యై తెలిసివల్లభుఁ జేరు తేఁటిలేమఁ
బ్రణయకోపంబునఁ బఱచి నాథుఁడు మ్రొక్కఁ గేరడంబులు వల్కుకీరతరుణి
నన్యానుషంగచిహ్నము లెల్లఁ బరికించి వసని దూఁటెడుగోరువంకజోటిఁ
దమి దొలంకఁగ సామ గవిఁచినచిగురాకుఁ జెలువునకిచ్చుకోయిలవెలందిఁ
గనుఁగొనుచు నచ్చి యొకదివ్యకాంతి యుతను
యూరయుగళంబుఁ గని పట్ట నూహసేసి
తదనుసరణపరాయణత్వమున వార
లాత్మవిశ్లేషము గణింప కరిగి రపుడు. 92

క. అందు హరిసుతుఁడు పులుఁగుబ, డిం దప్పక యరిగె యది వడిం బఱవ నిరా
నందుఁ డయి తిరిగి తత్పథ, విం దమ్మునిఁ గానలేక వెదకుచు నార్తిన్. 93

ఉ. అక్కట యున్కిఁ దెల్పు నుసుజా మనుజాగమవర్జితోర్వి నే
నిక్కడ నొంటి నైఁడఁగలనే కలనేనియుఁ బాయలేని నీ
వెక్కడు క్రూరవృత్తిఁ దగవే తగ వేనుఱుఁ బల్కరించు నన్
మక్కువ తొంగలింపఁ గనుమా కనుమాయలు వెట్ట నేటికిన్. 94

గీ. అనుచు విపినవీథి [1]నరిగెడుగంధాంధ, కరులఁ గిరులఁ బేచకములఁ గీచ
కముల జటులఁ గిటుల ఘనదైన్యఘటితితో, ననుజుమార్గమడిగి యడిగియలసి.

చ. యతిపతిప ల్కలంఘ్య మని యాత్మ నెఱింగి నిజాంతరంగసం
గతధృతి యై యదూద్వహుఁడు కానన వాటము దాఁటి యధ్వగ
ప్రతతుల వెంట నేగి పరపట్టనగర్వవిఖండనంబు దృ
క్కౌతుకదసౌధమండనముఁ గుండినముం గనియెం బ్రియంబునన్. 96

మ. కని తత్పట్టనకేళికాననలతాగారైకవాస్తవ్య భో
జనృపాపత్యవిపంచికాభినవశిక్షోకర్ణరుక్ విశ్వరం

1. ట - నడచెడు.

జనగీతామృతతోషితత్రిదశవాట్భ్రాజంబగుం దుంబురుణ్
వినయప్రౌఢిమఁ జేరఁబోయి సతి గావించెం బ్రమోదంబునన్. ౯౭

చ. అపు డమరేంద్రగాయనుఁ డనన్యజనోచితభావసూచనా
నిపుణతనూవిలాసు నతని గని మెచ్చటనుండి వచ్చి తే
నృపతినయుండ వేఱకత మిచ్చటికిం జనుదేర సంచు న
త్కృప నడుగ న్యదూద్వహుఁడు దీపితసూనృతసూక్తి నిట్లనున్. ౯౮

సీ. కంగతచక్రుండు హరిబలాన్వితుఁడు సన్నహితవిక్రముఁడు మానసాశగురుండు
ప్రాణేశకలితనురాగసంస్తుత్యసత్యాఖ్యాతిగోత్ర నాయనుఁగుజనని
నరసధర్మధురీణుఁ గురుసుమనోమార్గణానలంబనుఁడు నాయగ్రజన్ముఁ
డక్రూరసుగుణోద్ధవాధారసూరసంతానశేఖరులు మద్బంధుజనులు
పొదలురాలచ్చి యెపుడు మాయదుకులమున
మాకురత్నాకరంపురోత్తమము నివాస
మట్టినే నీకు నిచట శిష్యత నహించి
వీణ నేర్వంగ వచ్చితి వినుతచరిత. ౯౯

గీ. అనుచుఁ జతురోక్తిఁ దెలిపిన వినితదీయ, నృత్యసుఖిలమునకుఁ గాన నెత్తిఁ గితుంబు
రుం డతని గారవించి యాంగుష్టబాహు, నృపతనూభవుతో వీణ నేర్పుచుండె.

ఉ. అంత దిగంతదంతురలతాంతనితాంతనితాంతకాంతన
న్యాంతికతాంతపాంథజనతాంతరసంతతకృంతనప్రధా
త్యంతసమంతతస్ఫురదుదంతపరంతపకాంతిసంతతి
క్రాంతదురంతకుంతలరతికాంతము పొల్చె వసంత మెంతయున్. 101

[1] క. వనలక్ష్మి మాధవాగతి, కనువుగఁ బూనీట జలకమాడుటకై ము
దనువున నలుఁగిడఁగా నే, ర్లినచిక్కన మనఁగ ధరఁ దొరిఁగెఁ గారాకుల్.

ఉ. పూని వసంతహాళికుఁడు పొంగెడురాగరసంబుచేఁ గడు
న్మానుజనాళిమానసపునట్టులు దున్ని మనోజకందళిం
గానఁగఁ జేసి యంత నెగఁగట్టినయట్టిహాలంబులో యనం
గా నెఱసెం బలాశకళిక ల్మనుమున్న వనాంతరంబులన్. 103

క. ఎలఁదీవెచెలులు వలిగా, డ్పులనైఁ దేనియవసంతములు చల్లఁగఁ జే
తులఁ బూనిన వేత్రపుఁది, త్తులు నాఁ దలిరాకుపొదలఁ దోఁచె న్మొగ్గల్. 104

1. ట - లోలేదు.

ఉ. ఆయమునట్టి దిశ ల్గెలిచి యీశఁగఁ బోవ వియుక్తరక్తముల్
తూళి ననంటిపూఁబొదరులన్ బొలుదోనెల నించి చిక్కఁ దే
జీలకిఁ జూపఁ బోలు ననసింగిశిఖో దిటు గాక యున్నచో
నేల వహింపదుఁ గెంపుబగి నీకదళీసుమకోరకుండముల్. 102

ఉ. మావుల మారు క్రొంజలుకమావుల వేదము దిద్ద గందపుం
దావులగాడ్పుసాహిణి లతాకళి ఘూని మిళిందయుక్త మా
లేవిరిగుత్తిగిల్కఁ గపలించుచు ఛే యని కూఁతవైచె నా
నావిధపల్లవాశసకనత్కలకంఠకుహూనివాళ్యటిన్. 103

సీ. శాకనివృత్తికై చనుదెంచు వెడవేల్పు రాచత్రాఁ చన భృంగరాజి తనర
సంగడి శాస్త్రము ల్చదివెడుశిష్యుల చెలువునఁ గెలయుకో వెలలు సెలఁగ
విన్నందుటకు మనవికిడాయు వింధ్యశృంగములు నాఁ బుప్పొడిగట్టు లెసఁగఁ
గట్టిన కావికోకల చెఱంగులకీలి నెడనెడఁ బలిరాకు లెగసి యాడ
నెలమిఁ దనుఁ గన్నద్విజపంక్తు లెమరుకొనఁగ
సారెఁ బెల్లుబ్బు యువజనశ్రమజలాబ్ధి
నిముడుకొన దక్షిణము వాసి యేగుదెంచెఁ
గొదలునవతోడఁ బవమానకుంభజుండు. 104

[1]ఉ. అంతట దుష్మబాహువసుధాధిపనందనుఁ డొక్కనాఁడు సు
ద్ధాంతగృహంబు వెల్వడి విహార[2]రతింజనుదెంచె నెచ్చెలుల్
చెంతలఁ గొల్వ గుంజదళిశింజితరంజితకుంజమంజుల
ప్రాంతగళత్ఫలాసవరతాంగజఘోటికిఁ బుష్పవాటికిన్. 105

క. ఏతెంచి చంపసాచల, శీతలతనుగంధవహవశీకృతలవలీ
చూతైలావాసంతీ, జాతామోదములఁ దేలి సంతసమందెన్. 106

సీ.[3] కమ్మనిపూనీటికాల్వ ప్రిలినచోటఁ గంబూరమున సంటఁ గట్టికట్టి
వలపుతోఁ బసరువేరు వాడువాఱినచోటఁ బూనీరు కుంపలఁ బోసిపోసి
చలిమావిరసముల జౌకులెత్తినచోటఁ గలువపుప్పొడినించి బలసిబలసి
పరువంపుమువతబు పదను దప్పినచోట వలిమంచు గూడల వైచివైచి
సుమములకు మూఁగు తేఁటులఁ జోపిచోపి
యారముల రాలుతనివండు లేఱియేఱి

1. ఈపద్యము ఆంధ్రకవుల చరిత్రములో ఎలకూచి బాలసరస్వతి గ్రంథములోని దని గణింపఁబడెను. 2 చ - గతిన్. 3. పన్నీటికాలువ ప్రాఁబోర్లినచోట గంబూరమునసన్నకట్టఁగట్టి

గ్రక్కు-పాటున రాజన్యకన్యఁ గాంచి
యనుపమ పసవాలికలు పయిన్యగ్ర లగుచు. 110

క. ఇందాక తె మిాఱి నృపసుత, చంపకము సరించి మట్టపుష్పములు విరిపూ
దండలుఁ గమ్మనిగొజ్జఁగి, చెండులుఁ బ్రకాసకిచ్చి చేరి వ్రాసుక్రిన్. 111

చ. అచట విలాసభూధరము లచ్చటఁ గ్రొన్నెలతలున్న ల
ల్లచటఁ బరాగసైకతము లచ్చటఁ దేనియయేటిసిటిజం
లచటఁ బయోరుహాకరము లచ్చటఁ బుంచిసకి స్నమావు ల
ల్లచట లతాకృతాలయము లంచుఁ గిరంబులఁ జూప వారితోన్. 112

సీ. విందులు గైకొన్న యిందిందిరమ్ములు వాసంతికాప్రసూనాసవముల
దోమటి దొరకునే ప్రేమఁ గోకిలములు పాటలసహకారపల్లవముల
బున్వంబు గుడుచునే ప్రోదిరాచిలుకలు పరిపక్వదాడిమిాఫలరసములఁ
బొత్తొరగించునే మత్తఖంజనములు చంపకప్రసవజసౌరభముల
నామెతలు సేయునే శారికాన్వయములు
గోస్తనీవల్లికా[1] ఫలగుచ్ఛకముల
నలయవలపులు గాంచునే తలిరుఁబోఁడులు
మలయగిరికందరాయాతమారుతముల. 113

చ. అనుచు లతాంగి పూవుఁబోద లారసి పుష్పితిప్ప తెక్కి- కుం
దనవమరందవాహినుల దాఁటి సరిత్తటసీమ మట్టి పూ
చినయెలమావిబోంపములఁ జేరి [2]మెలంగుచు నంతఁ జెంగటం
గనుఁగొనియె న్లవంగలతికాపరికల్పితకాయమానముల్. 114

క. కాంచి యచటం దదీయను, మాంచలసంచరణచంచదళిగానకళా
వంచనచుంచువిపంచీ, పంచమనాదంబు చెవులపండువు సేయన్. 115

[3]మ. ఇది నాయన్నవిపంచినాద మగుఁ జుమ్మీ నెచ్చెలీ యీలతా
సదనంబు ల్ప్రతినాద మూనఁదొడఁగెం జప్పంతిమే యుంచు ను
న్మదకాదంబరవానుకారివిచలన్మంజీరశింజారుతం
బొదవం జేరి సహోదరుం గనియె నత్యుత్కంఠ దీపింపఁగన్. 116

క. సోనలుగాఁ గమ్మనిపూఁ, దేనియతుంపురులు చల్లుతీవలలో న
మ్మానవతి నిలిచి యన్నన్, గానరతుం గాంచి తదుపకంఠక్షోణిన్. 117

---

1. ట - స్వచ్ఛ. 2. చ - తొలంగుచు. 3. ట - లో లేదు.

సీ. మేరుసంగతిఁ గేయుసౌరవాహినిమూఁడు తెగలాయె నసఁగఁ దంత్రికలు మెఱయ
స్వరదేవతాహాసపరహాసమోఁ గట్టు మెట్టికలు నా మెట్టు లమరఁ
గరివె ఫణంబుగా గానలోలత వాయుచిలుపరా జన వెండియొళవ్రు మిాఱ
ప్రతిశంత్రికాబిసాహ్యతికి నేతెంచినకనపక్కవలు నాఁగఁ గాయ లోలయఁ
దనరువీణియఁ జేఁ బూని తంత్రి దీటి
బిరడలు బిగించి శ్రుతిఁ గూర్చి కరివె నివిరి
జాఱుగా మిాటి సారెలు చక్కనొత్తి
సారెఁ బలికించునత్యాకుమారుఁ గనియె. 118

క. కనుఱెప్ప లిడక యాసనిం, గనుఁగొనియుం దనివిచనక కామిని యున్నం
గను నెపమునఁ బొన వెలనడి, [1]చని నిలిచె న్గొగులు వాయుచంద్రకళ యసర్.

శా. ఆవేళం జనఱెప్పల న్నిలిచి [2]నేత్రాంతప్రభాగంబులన్
దావై చెక్కుల జాఱి కర్ణనిచయత్తాటంకహీరప్రభన్
దీవ ల్సాఁగుచు నొయ్య రాకొనుమెపై నిండారె రాజన్యక
న్యావీటాంకురముల్ స్మరప్రసవముక్తాప్రతానం బనన్. 120

గీ. పూపగుబ్బోఁ గన సిగ్గు పొనలుచుండ
రాచకూఁతురు గాన సంకోచ ముడర
నన్నసన్నిధి నున్కి భయంబు నిగుడఁ
గలికి గనుఁగొనఁ దలఁచు లోనులుకు నళుకు. 121

క. వనజాస్యకు మై నిండ, న్మనుపారెం బులక లపుడు నిఖిలాంగముల
గనుఁగవసాటికిఁ దాకం, గనఁగఁ గటాక్షాంకురములు గ్రమ్మించె ననన్.

[3]క. తమినేత్రచకోరకయు, గ్గమ్ము నరపతివదనచంద్రికల నఱు మోహం
గమిచి యెదఁ బట్టుచాలను, సుమిసెనొ యన సత్త్రుబిందులొలికెం జెలికిన్.

ఉ. తత్తఱపాటుతోఁ జఁ గనుఁదమ్ములపాలు దిగంతరంబులం
జొత్తఱ నింప లేఁ జెమటఁ జేల కుచంబులపొంత జాఱ నా
బిత్తరి ద్రుమ్మపాటావఁ బిమ్మిటిఁ దా నొకకొంత గొంకి లోఁ
జిత్తము మట్టుపెట్టికొని చేరి సహోదరువంత నిల్వఁగన్. 124

ఉ. అప్పుడు లేమపాదకటకారవము ల్నిజవల్లకీరుతిం
దప్పులు సూప వింతనిసదం బిది యెక్కడిదంచు నెల్లెడం

---

1. ఛ - చనియె న్జనదంబుఁబాయు శశికళయనఁగన్. 2. ట - నేత్రాంచద్విభాగంబునన్.
3. ట - లోలేదు.

వన్నెక పూంచి కన్గొనియె దానవమానవసిద్ధ[illegible]
కప్పురగంధిఁ గంజముఖిఁ గాంతిమతిం గిలుకించుఁ గానిని. 125

క. అంతటఁ గాంతాపీఠా, త్యాంతాత్ముని [illegible] వనగసదాయాటి [illegible]
బంతెంచనఁ గంతుఁడు వివి, కంఠ[illegible]లు చేసి [illegible] యొరాక్షెన్.

మ. గొబ్బునఁ [illegible] ఘనకేమి యహా, గబ్బులు దేంరంగ [illegible] వసుధ లో
నబ్బురపడి యాచిటిపోటి, గుబ్బలఁ గని [illegible] నిగుడెన్.

[1]సీ. బిరుదలుబిగియించుకరణి సెజ్జుగ మొగ్గ చొక్కున్ గ్రిఁగంటఁజూచిచూచి
శ్రుతివిరాటి. సూలకింపు తెలుంగు[illegible] మవనుగునాటకుఁ జెవిఁ బార్చి, తార్చి
ఖాలు సల్కిన మొమ్మలి[illegible]ముసకు సుబి[illegible]నిఁ యరాఁచిరాఁచి
యలసత చే సూరుపులు పుష్పలీలను బ్రష్టుం ముమేతానిఁ గ్రోలిగ్రోలి
నిలునరించఁగ రానిక్రొంవలిపువాలు
తళుకులకుఁ దెంచముగఁ జాలఁ [illegible] గ్రుచ్చు
నఖముఁడు చెంగట నున్న నిశ్చలుని గిరిఁ
గొంత సైరించి [2]యాయుదుకుంజపుంజు. 128

క. తనవీణఁ బ్రతిఫలించిన, వనజానసఁ జూచి సౌఖ్యవారిధిలోఁ దె
ప్పునఁ దేలి [illegible] గతమున, [illegible] ముచ్చెన్. 129

మ. పొలఁటుకవేని [illegible] నిశ పుష్ప[illegible] క్రీ[illegible]
బలధము [illegible] జందిరపుఁజంచల [illegible]
న్నిలుపుటఁ జేసి చాపరము నిచ్చలు తాన భజించె నన్నియుం
[3]వెలిసియకాదె సారెకు నుతించు [illegible] గ్రహుంక్రియన్. 130

మ. నలినభవుండు తన్నియ [illegible] కల్పించిన [illegible]
బుల నిక్కి పుండరీకదళము [illegible]
చ్ఛాయమున లక్కముద్ర లసితం [illegible]
ఫల మిడుచేసఁ దెల్పు కసువా[illegible] వేరటి యుక్తిని [illegible]. 131

క. శ్రీకన్యశ్రీ లింపలఁదం, గవయుత [illegible] కాంతపని [illegible]
ధవళరుచికరము లెంతయు, నవిరళగతిఁ బ్రాఁపఁగా నసంత[illegible]. 132

మ. జలజదళాక్షి [illegible] సటుగాక యున్నఁ దెం
ఛల నెల[illegible] చారుసయనభ్రమరద్విత[illegible]

1. ట - త్రోకోత్రేను, 2. ఛ - యాపన. 3. ద - [illegible].

గ్గల మగుకాంతిఁ బొల్చుచుఁ బ్రసూనకోశముల నొప్పుపాళికా
కలితవతంసపద్మనవగంధవిశేషము లారసిఁ[1] జొప్పునే. 133

చ. జగములు గెల్వఁగోరి సుమసాయకుఁ డెత్తుపసిండిపెక్కెముల్
మగువకపోలయుగ్మ మనుమానము లేదటుగాక యున్నచో
నగణితకర్ణకుండలసమగ్రమణిప్రతిబింబదర్పణం
బగుచుఁ జెలంగునే మకరికాంకితమై చెలువంబు చూపునే. 134

గీ. కమలసూతి సుధాకరుశకలంబుఁ గనిపి, బింబమున దీనినోముఁ గల్పించనయ్యె
నలికమగ్రంబు పార్శ్వమ్ము లొసగఁ జెక్కు, లంటవింబాధరంబును బింబాధరంబు.

గీ. మంజుభాషిణికంఠనాదమ్ము[2] సహింప, సజ్జ మగుతున్నమునుసుస్వరమ్ము మెప్పెఁగాక
వార్ధిజాతసజాతీయవస్తులుండ, శాపవము గాంచు టెట్లు తదావరంబు. 135

గీ. మధువనంగతవిటపసమాజములును, బల్లవాశ్లిష్టవల్లికాపాళికలును
సవతువచ్చునె యీసతిసకలభువన, స్తవనీయభుజాకల్పవల్లులకును. 137

చ. ముమ పాకకృష్ణమూర్తి ఘనము ల్గిరియుక్ గిరినెత్తి గోవిన
ర్ధన మొనరించ నద్భుతముగు దానది చిత్రమె యందుఁ గొప్పుయా
రనియెడుకృష్ణమూర్తి ఘనసారగవృష్టిఁ దనర్చ గోవిన
ర్ధన మొనరించెఁ దప్పకుచభూధరయుగ్మము నుబ్బ నెత్తుచున్. 138

చ. సరసవయో[3]విభాతమున సారసగంధిగభీరనాభి తా
మరసకుటీరము న్వెస లపుంజులరోమలతాళిరాజి బం
ధురతరమన్మథాయుధపు సూక్ష్మపదీయపరాగమాలికల్
వరుసనె రాలి రేక లగునైఘటిఁ బొల్చు వళీవిభంగముల్. 139

గీ. సుప్రతీకోత్తమాంగ మీసువతిపిఱుఁదు, గాకయున్న రత్నాకరకాంచికాప్ర
యుక్తిఁ గనుఁ నేని తాంత్రస్పృశ్యోగుసుకర, కాంతిసప్రుష్కరస్ఫూర్తిగఁ దలఁకొనునె.

గీ. కలమగర్భంబు లబలజంఘల జయింప; నుల్కెఁ బడిసెక్కె గమకటంబొల్లుపోయి
రాలిపడికాతికంటకాక్రాంతిఁ జెందెసెఁ, బగను సెపిపేకమింక జనప్రకృతులకును.

[4]క. [5]తామేటివెన్నుతివిని, తిమిఁ జెంద్రపదములు నగరె దివ్యోపదిశా
సామజకరోపరికటీ, భూమండలి యందు మీఁదఁ బొలుపగుకతనన్. 142

చ. ప్రమదపదంబులం బోరయఁ బంకజముల్ పసమధ్యసీమఁ జ
క్రములకు నింపుగాఁ దపముఁ గాంచుతఱి న్మధుపాళితోడఁ జా

---

1. స - ఁజొప్పునే. 2. ట - వహించి, యొజ్జ 3. చ - విహారమున, ట - విభాగమున.
4. ట - లోలేదు. 5. తామరల వెన్నునిఁ జిచి.

యని మలినశ్వసనదియుతు హంసకసంగతిచేతఁ బావనా
మ్యముఁ గని మించె నేర కమలాక్షులసంగతి లక్ష్మిఁ బొల్పునే. 143

గీ. అలరె వారిజనేత్రా పదాంగుళీన, ఖాళి యమానసపసేసు నవగసన్న
విద్రుమలతాగ్రకోరకవితతి నాఁగ, నగ్రభాగానసంబు నుమాసనముగ. 144

క. అనుమాన మేల నిజ మిా, సనఁబోఁడికిఁ గుల్ఫభాగయుగళసత యుగళా
వినుకలియు నగనుకలియును, ననముగ [1]దలసోఁకు నైక్యముఁ గాంచెన్.

సు. అనుచో నాలలితాంగి నొక్కచెలి డాయంవచ్చి యోనెచ్చెలీ
వననాసంతికకు వ్రపాలమునకు నైవాహికప్రక్రమం
బొనరించం జనుదెమ్ము వేగ యన సమెహ్యా నైన నిామాటమే
లును సైరింపఁగఁ జాలదంచు నని నాలోలస్వనుం డెందుచున్. 146

క. ఆపడఁతి యుప్పు డజవిరి, తూపులచే డీలుపడుట తోఁబుట్టుగుర్
దీపింపకుండఁ జని పు, ష్పాపచయాసక్తిపై మనోంబుజ మడరన్. 147

సీ. కైలాగు జతన మిాకలునహాచలునరాల్ జేరుకుల్ వాగు [2]రాజీవనయన
పాదాపధాన మిాచనుపంపు సురునంపుఁ గనిముల దాఁటుచోఁ గంబుకంఠి
[3]మేలుప్పరంబుకుమ్మైనవసంవరోవ మంచటిలుపొదల్ దూఱుచోఁ గలునకంటి
చిత్తేశు చూడు మిాచిన్నారిపొన్నాలి కేకినీలాస్యము లీక్కరవాణి [మనుచు
యనుచుఁ వనప్రాణసఖులు నెయ్యంబు మిాఱ, నెచ్చరికఁ దెల్పునిచ్చలో టిచ్చన
నెచ్చనూచ్చు మఁగలఁగు మవిన్న నగుచు, దానువిహరింపఁ బుష్పితారామసీమ.

[4]మ. అరుణాంఘ్రిద్యుతిసాంసికృసుధీహాసృతు హాస్యస్మిదో
ద్ధరణార్ధాకృతితాభృతామరకదంబాధ్యతు బాధ్యతుమా
హారణాప్తోకహృషీకచోరకనిరాసారతు సారతుమా
శరకోటీపరిపాటితాంతరరికంసల్లతు సల్లతుణా. 149

క. సంసారదూరసరణాని, రంసాధిగతప్రశంసరాగవాదీనైన
తంసికసంసన్నాసన, హంస మహాహంస పరమహంసవతంసా. 150

స్రగ్విణి. ధ్యానకృత్సేవధీ దంభవిద్యావధీ, దానలక్ష్మీనిధీ దాంతహృత్సన్నిధీ
మానభూషానిధీ మంజుభాషానిధీ, జ్ఞానసంపూర్ణనిధీ సత్త్వసంమోదధీ. 151

గద్యము.—ఇది శ్రీమద్దత్తాత్రేయ యోగీంద్రచంద్రచరణారవిందవందనసమాసాదిత సరసకవితాయశోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్య ప్రణీతంబైన చంద్రభానుచరిత్రం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1. చ - ట - వివరింప. 2. రాజీవగంధి. 3. ట - మేలుప్పరంభీరసాలరసాలంబు పొదరిండ్లు దూఱుచోఁ. 4. ట-లోత్తేమ.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీధర శుభావతార ద, యాధారాధారవిగ్రహా సతమన
శ్శోధన నయబోధన వి, ద్యాధనలక్ష్మీసహాయ దత్తాత్రేయా. ౧

వ. అవధరింపు మాసమయంబున. ౨

క. ఈరీతిసంచరించుచు, నారామవిహారకేవలాలసమతి నై
యారామ యంతఁ జెంగట, మారుబిడారంబు లైనమావులదండన్. ౩

చ. చలువలు చల్లుగొజ్జఁగులసందులఁ గమ్మదనెక్కఁ బోఁకలన్
వలిపిరివచ్చు తేనె లిరువంకల జోరనుచోట దట్టమై
బలితపుఁదావు లీనువిరిపందిరి క్రిందటఁ గ్రమ్ము తెమ్మెరల్
తోలఁకెడు కప్రపుంజపికెలో వసియించినఁ దోడినెచ్చెలుల్. ౪

క. వినయమున ననునయించుచు, నెనరునఁ జేపట్టికుముదినీకన్యకఁ దో
డ్కొని యేగి కేళికావన, వినుతవిశేషములు [1]విన్నవించుచు వేడ్కన్. ౫

చ. చిలుకలకొల్కి చూచితివె చెంగట మ్రోయుచుఁ దేంట్లు చుట్టిరా
నలపువునీరు గ్రమ్ముజలయంత్రపుఁగంబములందుఁ బైపయిం
బొలయుచు వ్రాలుచు న్లికుచము ల్దగు నీవనలక్ష్మి గాజుచా
లులియఁ జెమర్చు కేలఁ జెలువొందఁగ నమ్మనలాడుకైవడిన్. ౬

చ. కను లవమాత్రనిష్ఫలవికాసతృణాకృతు లిక్షువంశముల్
గనుపుల ముత్తెముల్ గురియఁగాఁ దృణరాజములై ఫలోన్నతిం
దనరిన పూగము ల్దమయుదారతకుం దగఁ బెక్కుముత్తెము
ల్చినికినరీతిఁ బొల్చుఁ గుహాళిసిపతత్కళికాసహస్రముల్. ౭

శా. మదుఁ డనురౌతు రాచిలుకమావులకు న్వెఱ మానునట్లుగా
నురవడిఁ దేఁటిమ్రోఁబాగల హారను కెంజిగురాకు మావుల
న్బిరుసులదిక్కుఁ జూపి నడపించినఁ ద్రొక్కుచు వచ్చి శంకలే
కిరుగడనిల్చె మంజులతహాపలు మీఱ లతాంగి చూచితే. ౮

1. చ - ట - విన్నవించిరి.

ఉ. ఊరుల సోఁకు లేక పరిమూళమాత్ర నవీనతాగుణ
శ్రీయుతమై మనఃప్రియములు సీధుకణంబులు పేరిఁ జిల్కుచుం
బాపుక భృంగగీతిఁ దనధాగ్రిసము మెచ్చఁగ నెంత పాడెడుఁ
స్త్రీయుతనేత్ర చూడు మిది యుష్ట్రసూనాలయసంఘముల్. 9

చ. మునుమె రయొకర్తు లేఁతుకు మూఁగిన నెచ్చెలిఁ [1]గాఢకార్తయై
కుసుమరుమలుంగు నిబ్బరపు పూగుబ్బలనొత్తినఁ దన్నవయంగ్రహా
భ్యుదితరసానుభూతిఁ జెలువొందఁ దనఁ గ్రోవి తిరంపు సేంతుగ
ట్టునతతి కిచ్చు మెచ్చి నిజబంధురగంధరసాతిశయనముల్. 10

ఉ. సామజయాన యొకర్తె కమ్మవిరిచివురు పట్టి యంచుఁ దా
భీమణి యెచ్చరింప నొకతేసు కుముదాంబుజ పుష్ప పూడఁగా
నా మహిజంబు పూనె సుమనో[2]ఘనసార సమృద్ధిఁ గాన నె
చ్చోఁ బ్రమహితాళిసంగ్రహణసౌన్యకి కిట్టిలఁ గల్గు చోద్యమే. 11

చ. రమణి యొకర్తు నవ్వుచు మరందముఁ బుక్కిట నించి బోటిపై
నుమియఁగ నేగి సమ్మగర యొంటరి కచెంతకుఁ బోక కేసర
ద్రుమము మలుంగఁ జేరె నది తేఁ డన తన్ముఖసీధుపిక్తమై
యుమియక మానె నే యభినవోపగతప్రసవానసంబులన్. 12

చ. వనిత యొకర్తు కేళి ననచాటి గతాగతప్రసన్నమై కరం
బునుపఁగ దత్కరగ్రహమహోజ్జ్వలమై ముదితద్విజాళిపై
ఘనవిసరంబు మీఱ సహకారశిరోమణి జేర్చెఁ గంటె నూ
తనకిసలాననలంబున నుదారమరుద్భృతసూనలాజముల్. 13

ఉ. పలకితీవయయ్యలపయిం జెలి[3] యూఁగ నొకర్తు లీలతో
నాలతి సేయఁగా విని ప్రియాళిము పూవులవాన నించి యు
న్మీలిత సీధుబాష్పమయి మెచ్చులఁ దేలె దవప్రసీమ మ
త్తాళియుఁ బాడెడు న్వను మదాంధులచెయ్వులు హాసయోగ్యముల్. 14

చ. అసదృశధీంతాధికమగాప్తి సుదృఙ్ఙ్గణు లిద్ద ఉల్లస
ద్రసకళికోపలబ్ధికయి రాయుచుఁ బల్క సమీరణోన్నమ
[4]త్ప్రసవితశాఖికాంచలకరంబున వాద మాపంచె గోఁగు వె
క్కస మగు జంతుసైఁ తుర[5]యగంధసువర్ణసమగ్రతానిధుల్. 15

1. ట - గాఢకార్త. 2. చ - ఘనసార: 3. ఛ - నూఁచుచునొర్తు: 4. ట - త్ప్రసవిత శాఖికాంచల: 5. ట - సుగంధ:

చ. చలువలుచల్లునీడల నిజశ్రమ మార్చిన మెచ్చి చూచుతో
య్యలి నలరించె వెండియు శుకాలపనాలఘులాలనోక్తిసం
కలనముతో మనోజ్ఞతిలకంబు న్మృదుచ్ఛదవీజనంబులన్
లలితమరందసేచనములన్ ఘనసారపరాగచర్చలన్. 16

ఉ. కేకిసకొట్టి యొత్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ
[1]లాకలకంఠకూజితముల న్నగఁ జెంగట నున్నపొన్న లీ
లాకలకంఠకూజితముల న్నగుచు న్మనోవిజృంభితా
నేకవిలాసము న్దెలిపె నిట్టివివో పురుషానుభావముల్. 17

ఉ. సారెకుఁ బూల కోర్తు తను సన్నలఁ దిట్ట నొకింత వుచ్చుని
ట్టూరుపు ధూపము ల్శుకపికోత్కరనాదము సంభ్రమోక్తయుం
గా రతిరాజు సేర నవగంధవహాకులసిందువారశా
ఖారుచిరాక్షి లోలదళికైశికయై సివమాడెఁ గంటివే. 18

క. అని పలికి కురులు బిగియం, బనుపడఁచి చెఱంగుఁ జెక్కి పయ్యెద లోడిగా
నొనరిచి యొండొరు మీఱన్, వనజాక్షులు కుసుమహరణవాంఛాపర లై.

సీ. కొమ్మ యొక్కతె చేరి కొమ్మ వంచినఁ గోసె నలరుఁ గ్రొన్ననలొక్కయలరుఁబోఁడి
కలికి యొక్కతె తేఁటి కళికి గొందులు దూఱ నతివర్ణ్యగతి నవ్వె నతివ యొర్తు
బాల యొక్కతె పూవుఁబాళకై గీలించి యాన నొక్కతె దాని నానయిడియె
ముదితయై మొగడలుముడితయొక్కతె రాల్పఁ జెలువందఁగాఁ నేఱెఁ జెలువయొర్తు
వెలఁదిగురివెందపొద లొక్కవెలఁదిసూప, రామణీయకనిధి యొక్కరామపఱచె
నిట్లు వనకేళిఁ దేలుచు నిందుముఖులు, సరసవాచావిలాసంబు నెరపువేడ్క.

రగడ. నెలఁత [2]నెమ్మి నెమ్మిఁజూపె నీకు నీకుజాళినీడ
నలయకమ్మ కమ్మఁదావి నలరు నలరుబంతులాడఁ
గలయ నీడ నీడగాదు కదలి కదలికడకు రమ్ము
వెలఁది నన్ను నన్నువిరులు వేఁడి వేఁడిమాటచిమ్ము
వనిత రాదు రా దువాళి వలదు వల దూపవనసీమ
ననలు గోర గోరఁ జీర నాన నానవెట్టె లేమ
తమ్మికంటి కంటిఁ బొదలఁ దారుదారుచుండ ముందు
కొమ్మ మావి మావిననలు గోయకోయటంచు నిందు

1. చ - ట - లలోనీపాదమేలేదు. 2. చ - ట - నెమ్మినెమ్మిఁజూపెనీకునాకుజాళినిండ.

కొలఁది గాదు గా పురాళి కొమ్మ కొమ్మనంచుఁ జోకఁ,
గలఁకఁదిట్ట దిట్టవైతి కన్నె కన్నెఱుంగ లేక
రమణి ననకు ననకుఁ జేర రాఁగ బాఁగుగుపుఁ జేడె
నమపుతావి తావిదా గయాళి యాళి గొల్లలాడి
ముదిత మాలమాలఁ జాల ముసువు ముసువుగల పూలఁ
బదరనేల నే లతాంగి పట్టుపట్టు జేసువాలఁ
గనిరి లలన లలనవ్రామ్రుకలిక కలికచ గ్గెడంగఁ
గనలు కలికి కలికి తేల కావి కావికనఁ గడంగఁ
గొఱలి పీడపీడనేల గుట్టుగుట్టు నలుల మొనల
నెఱయ నింపునింపు నిచట నెలఁత నెలఁత తళుకునసలు
అతివ పట్టి పట్టివేరు నాడనాడ సైచె చేల,
సతులతరమె తరమెఱుంగ సరస సరసముడిగి బాల
సావి నిక్క నిక్కగాదు చాలుఁ జాలు [1]దఱుగుపళులు
తావిదండ దండమాకుఁ దమకతమకమూనుపళులు
క్రోవులేమి లేమిఁ జెలులు గుంద గుందరదనయులుకఁ
ద్రోవగట్టు గట్టుచాయ తోఁపుతోఁపు ముక్కుచిలుక
నంగమలయ మలయపవన మానిమానిని వడదేరెఁ
జెంగునీకు నీకు ముద్దుచిలుకఁ జిలుకఁ బిలువు సారె
కింక మాను మానుషంబు గెంట గెంటసంబులేల
కొంక కేల కేలఁ బూని కొంకె కొంకె పూవుఁ బాల
జగడ మొల్లమొల్లకెట్టు చనవు చనవు బలిమితోన
నగిన మేల మేల యని పెనంగ నంగభవునియాన. 21

జలకేళీవర్ణనము.

క. అని చెలులు సుమాపచయం, బొనరించి మరందకణము లొలికెడులతలో
యనఁ దనువుల నునుజెమరులు, చినుకఁగ జలకేళిసక్తచిత్తాంబుజలై. 22

క. [2]వరసీధుమత్తమధుకర, దరశీర్ణనవీననళినదళమిళనకళా
చిరశీలితశరశీకర, భరశీతలసరసిఁ బజెసి ప్రమదలు తమలో౯. 23

క. గరుపనిలాహతి సుమరజ, మిరుగడ రా నడుమ భృంగ మెసఁగె న్సరసీం
దిర దాల్చు కమ్మబంగరు, సరిపెణఁ దగు తేఁటితాళిచాడ్పున సుదతీ. 24

1. చ-దగిడుపళులు ట-దరుగుడిరులు. 2. ట-లో నీరెండుపద్యములు లేవు.

చ. చిఱునును జెందొవల్ చికిలిచంద్రిక పై పఱపు, ల్పరాగముల్
పఱచిన పైఁడివ్రాఁతన లిపంబులు, పాయని జంటజక్కవల్
కుఱుచతలాఁపబిల్లలుగఁ, గోమలి యిచ్చటఁ గాననయ్యె నె
[1]త్తఱు లలరాజ[2]హంసవనితాతతి దూఁగెడుడోలలో యనన్. 25

క. [3]బలిసద్మద్వారేంద్రో, పలఫలకకవాట మనఁగఁ బరఁగె సరసి యూ
ష్మలు గందపట్టియలుగాఁ, జెలఁగు సరోజములు బిగువుచీలలు గాఁగన్. 26

క. అలిగర్భకుముదముకుళము, వలిజక్కవమేనుసోఁకి వడఁకుచు నంత
ర్వ్యాలసితతద్ద్రుతినలరెన్, గొలంకుసిరిచంట సకినె కులికె ననంగన్. 27

క. సూనయుతనాళమానస, మానం గ్రేంకార మొక్కహంస మొనర్చెన్
మానిను లట రా జలఖగ, సేనల కెఱిఁగింప నభిరిసేసె ననంగన్. 28

చ. అని కొనియాడి కొమ్మలు శయంబులఁ బూని సనర్మవాక్యముల్
పనుపడఁ గోక లూఁడ్చి [4]కరపావడ లంట బిగించి సొమ్ము లొ
య్యన సడలించి యొండొరులయంసము లూఁతలు గొంచుఁ జొచ్చి రిం
పున సరసి న్మరుం డొఱలు పుచ్చిన కత్తులఁబోలి బిత్తరుల్. 29

గీ. చెలువ లప్పుడు నెలకొన్నసిగ్గుచేత, వక్షములఁ జేర్చిరి కరస్వస్తికముల
నెగసి చనుజక్కవలఁ గూడి యేగు ననుచుఁ, బదరి చనుజక్కవల నంటఁబట్టిరనఁగ.

ఉ. కొండొకపాయపుంగొమరుగుబ్బెత యొర్తు కొలంకు డిగ్గుచో
నండకు వచ్చినట్టి చెలియంసము చేతులఁబట్టి వ్రేలె లో
నిండినభీతి నాత్మకళ నేర్పుటకై వలరాచయొజ్జ కో
దండము వైచెనాఁ దఱటుదార్కొనుకైవడి వేణి తూలఁగన్. 31

క. చెలువలు సరసీజలముల, నిలిచిన లోఁ గన్నుఁగవలనీడలు దోఁచెం
డెలిచెక్కుఁ జందురులకై, తలఁకుచు నడుగంటు నచటితమ్ములరీతిన్. 32

గీ. చెలులు కొందఱు తమమీఁద జలముఁ జల్ల
మగువలొకకొంద ఱవి కేల మగుడ నాని
రలఘుజఘనాభిఘాతార్తి నరుగు దెంచు
సలిలముల కిచ్చి రభయహస్తంబు లనఁగ. 33

చ. నెలఁత యొకర్తు నెమ్మొగమునీడ నవాంబుజమంచుఁ గైకొనం
దలఁచి కరంబు సాఁచుటయుఁ దత్కరముం బెఱతమ్మిరీతి నం

---

1. చ-తరగలు. 2. ట-హంసకవితానము. 3. ఇదియుఁ బైదియుఁ ఒ-లో లేవు.
4. క-కసెపావడలు.

దలరిన నొండు రెం డగుట యద్భుత మం చొకప్రౌఢ నెచ్చెలిం
బిలిచి మెఱుంగుఁబల్కె నది మేలమునం దనుఁ గేరి నవ్వఁగన్. 34

సీ. కల్లోలమున నన్నుఁ గదిసి యీఁదుటకు నోయుద్వేలకచజాల యోలయోల
నూటిఁగొ మ్మూని నాసాటి ప్రేయుటకు నోయుల్లోలకరనాళ యోలయోల
చేపట్టి నావెంటఁ జేరి పట్టుటకు నోయుద్దామకటిసీను యోలయోల
దగలేక నాతోడఁ దడవుగ్రుంకుటకు నోయుజ్జృంభకుచకుంభ యోలయోల
యోయువిద యిందు రాకున్న నోలయోల
యోచెలియ యూఱకుండిన నోలయోల
యోసకియ యెందుఁబోయిన నోలయోల
యనుచు నుద్దులు గూడి పోరాడి రపుడు. 35

చ. తరఁగల డాయుచున్ మొగడతమ్ములు గోయుచుఁ గేరి లిట్టుచుం
గరములు వట్టుచు న్మునిఁగి గ్రక్కునఁ దేలుచుఁ జాల సోలుచున్
దరులకుఁ జేరుచుం దఱుముడంటఁ దూఱుచు నీట ఱువ్వుచున్
దొరకొని నవ్వుచుం జెలులు తోయవిహారనితాంతతాంత లై. 36

సీ. కరిహస్తసాదృశ్య మిరవుకొల్పుటఁ జేసి తొడ లార్ద్రభావంబుతోఁ జలింపఁ
గదళీచ్ఛదౌపమ్య మొదవఁ జేయుటఁ జేసి నిలువున నుదరము ల్నిక్కఁ జూప
హైమదర్పణసామ్యమలవరించుటఁ జేసి మఱుఁగుఁ జెక్కులు కెంపుమిసిమిఁ బూన
జలద[1]సాధర్మ్యంబు సవదరించుటఁ జేసి విప్పుగొప్పులు పయోవృష్టి నెఱప
హస్తికుంభోపమానంబు లగుటఁ జేసి
చన్నులు నఖాంకురాంకుశక్షతులఁ దెప్ప
నంబుకేళిక చాలించి యబలగతుల
సరసి వెలువడి తత్తీరధరణి నిలిచి. 37.

చ. చలువలుగట్టి తొంటి సుమసౌరభము ల్నలుచక్కిఁ గ్రమ్మఁగా
నలకలు చిక్కు[2]వుచ్చి తడియార్చి కొప్పులు వెట్టి పువ్వుదం
డలు గయిసేసి చాలమృగనాభి తనూలతలందుఁ బూసి సొ
మ్ములు ధరియించి లత్తుకలు మోవులఁ జేర్చి వయస్య లందఱున్. 38

క. [3]లీలావన[4]జలవిహరణ, కేళీకృత్యంబు లెట్టకేలకుఁ గలఁకం
జాలించి యుచితరచనలఁ, గూలంబున నున్నయట్టికుముదినితోడన్. 39

1. చ-సౌందర్యంబు. 2. చ-దీర్చి. 3. ట-లో నీపద్యము లేదు. 4. చ-విహారణజల.

కుముదిన్యాదులు మన్మథపూజఁ గావించుట.

గీ. ఓలలాతన్వి యావసంతోత్సవమునఁ
గౌరి మదనుని బూజించుకువలయాక్షి
తనకు ననుకూలుఁడైనట్టి ధవునిఁ గూడి
చెలఁగి మనుఁగాన మనము పూజింత మనుచు. 40

సీ. వలగొన్నగొజ్జంగియెలదీవెమగులున కసదుమొగ్గలు[1] పిల్లనులుగాఁగ
గొప్పకప్రనంటిగుమురుటుప్పరిగెకుఁ దెమలునాకులు కేతనములుగాఁగఁ
ప్రబలినసురపొన్నభవనేశ్వరమునకు సుమపాంసువులు వితానములుగాఁగఁ
బొదలినగురివెందపూఁబొదచవికెకు సమదభృంగములు ధూపములుగాఁగఁ
దవరు విరిదోఁటనగరిలోఁ దావిమావి, జగహజారంబునెడ ఘనసారవేది
కర్ణికాసింహపీఠిపైఁ గలువజేకు, పట్టుజముకాళ మనువందఁ బఱచి యందు.

గీ. చిగురుపటమునఁ బూఁదేనె మొగడకణికఁ
గొలువుమెఱసిన మరు వ్రాసి కోపులందు
రతివసంతుల వ్రాసి తత్ప్రాంతసీమ
భ్రమరకీరపికాదుల వ్రాసి నిలిపి. 42

క. ప్రాతఃమధురాధర ల, య్యాతుశరాసుం బ్రసూనహేతిదళితఘా
లాక్షు నుచితోపచారవి, చక్షణలై పూజసల్పి సమధికభక్తిన్. 43

ఉ. దండము నీకు సామిరచిత్రమదేశశరీర మోడ్పుఁగే
లండజరాజగామిహృదయంగమవిక్రమ వందనంబు దో
ర్దండయశస్సమాశ్రయపితామహవక్త్ర జోహారు సూనకో
దండవిలాసవీక్షణవిధానధురీణసహస్రలోచనా. 44

ఉ. సాయుధుఁడై త్రిపుండ్రధరుఁడై నిటలాక్షుఁడు గాడ్పుసోఁకులం
బోయెడు నొండురెండు[2]పురము ల్దగ నేయు టిదేమివింత యే
యేయెడ నేకపుండ్రమువహించి సమస్తజగత్ప్రపంచముల్
మాయఁగఁ జేయు నీయెదుట మన్మథ మానవతీభయంకరా. 45

గీ. చెలువమున నీకుఁ దమ్ముఁడై[3] చెలఁగువాని, ననఘవిక్రమహరిసూతి యైనవాని
గనుఁగవకుఁ జంద్రభానువైతనరువానిఁ, గుముదినికిభర్తఁగాఁ జేయుకుసుమవిశిఖ

క. అని ప్రార్థించుచుఁ గుముదినిఁ, గనుఁగొని మదనునికి వినతి గావింపుమనన్
మనమున లజ్జయు నలఁతయుఁ, బెనఁగొన నొకరీతి మ్రొక్కి బిత్తరికలఁకన్.

1. చ - ట - పిల్లిపసలు. 2. ట - పురముల్దగనేయు. 3. చ - ట - యలఘువాని.

కుముదినీవిరహావర్ణనము.

చ. కలయఁగ మ్రోయుకోయిలల కాకలికాకలనాన నుచ్చుటన్
నిలిచి సహింపలేక బలునెవ్వగ నుల్లము తల్లడిల్లఁగా
నలసకటాక్షపాతముల నాళిజనంబులవంకఁ జూచుచున్
నిలయముఁ జేరి యేమియు[1] మనీషకు నింపమిఁ జింతఁ గుందుచున్. 48

చ. గొడఁగెడుపావురాలరొదఁగూడి ప్రతిధ్వను లిచ్చుకెంపుటా
గొడిగెల వ్రేలుబంగరపుగూఁడులఁ బల్కెడుచిల్కచాలుచే
నడరు పసిండియోవరులయంత్రపుబొమ్మలు మీటు కిన్నెరల్
గడుసుతిఁ గూడి గమ్మనఁగాఁ దగు సౌధముఁ జేరి యచ్చటన్. 49

చ. చికిలిపసిండిచాయవని చిత్తరువన్నియవేల్పురాచటా
నకినెలకోళ్లతోఁ దళుకుఁజాయల గుజ్జరినేఁతపట్టుతో
రకమగు నిండుచంద్రిక ఖురాళముతో హురుమంజిపాన్పుతోఁ
జకచకలీను కప్పురపుఁ[2]జప్పరమంచమున న్వసించుచున్. 50

సీ. పలుమాఱు రాచూలిఁ దలపోసి బెడిదంపునిట్టూర్పుగాడ్పులు నిగుడఁజేయు
నిట్టూర్పుగాడ్పుల నిగుడఁజేసి మెఱుంగుకన్నుల బాష్పముల్ గ్రమ్మఁజేయుఁ
గన్నులబాష్పముల్ గ్రమ్మఁజేసి యనంతకంతురాజ్యంబేలఁ జింత సేయుఁ
గంతురాజ్యంబేలఁ జింత సేసి మనోంబుజమునఁ గోర్కులు కొనసాఁగఁజేయు
నరవిమ్మైఁ గోరుకులు గొనసాఁగఁజేసి, కలయ వలవంతఁ నంతంతఁ గళవళించు
నిట్లు కుముదిని యానంగహేతిహాలహ, లార్చి సైరింపఁగాలేక యాప్తలోన.

ఉ. ఆయెలమావియోవరుల నాననమాధవికాలతాగృహ
చ్ఛాయల నాసితాభ్రకృతశయ్యల నాకమనీయదేవతా
నాయకరత్నకేళిసదనంబుల నా[3]విరిచప్పరంబులం
బాయక యాతనిం గదిసి భావజకేళి సుఖింపఁ గల్గునే. 52

సీ. పాదాబ్జముల తొట్రుపాటు నేమనవచ్చుఁ జెఱిచె గొబ్బునఁ జెంతఁ జేరనీక
నినుపారఁ బాఱుకన్నీటి నేమనవచ్చు నొంచెఁ గన్నార వీక్షించనీక
వడఁకొందు మై పరవశత నేమనవచ్చుఁ గనలించెఁ బలుకులు వినఁగనీక
[4]యుజ్జగింపఁగరాని లజ్జ నేమనవచ్చు నడచెఁ గేలునుగేలు నంటనీక

1. ట - యనునింపులుగామిని. 2. క - మంచముపైమహోన్నతిన్. 3. ట - వలిచప్పరంబులన్. 4. ట - బుజ్జగింపఁగరాని.

మన సెఱుంగని చెలియ నేమనఁగవచ్చుఁ, బిలిచెదఁ జికొంతతడవందునిలువనీక
యని తలంపఁగఁ జింతాలతాధిరూఢ, దర్పకదశాంకురమ్ములు దలముకొనియె.

చ. తనువున నిండి కాలుకొను[1] తాపము సోఁకు సహింపలేక జీ
వన మతిశైత్యకాంక్ష నిజవానము వెఁవ్వడి కర్ణకూపళీ
లనసరసప్రఫుల్లకమలద్వితయంబున విశ్రమింప వే
గనటకువచ్చెనో యనఁగఁ గన్నులఁ బ్రాణము నిల్చె[2] లేమకున్. 54

శా. ఆలజ్జావతి [3]నంత నొక్కచెలి డాయ న్వచ్చి యాశ్చర్యదో
లాలీలాలసచిత్తయై యకట యేలా వచ్చె నీ[4]వంత యీ
నాళీకాయతనేత్ర కంచు మదిఁ జింతం జెంది తద్దీనదీ
నాలాపంబులచే లతాంతశరబాహాప్రౌఢి నూహించుచున్. 55

చ. అలకలు గూడదిద్ది సరు లల్లన చిక్కడలించి జాలుగా
నొలికెడు బాష్పము ల్దుడిచి యొయ్యనఁ బయ్యెదకొంగుఁ జేర్చి సొ
మ్ములు సవరించి ఘర్మజలము ల్దొలఁగం దడియొత్తి యెత్తి తో
య్యలి నెదఁ జేర్చి చేర్చి కరుణాకులగద్గదనిస్వనంబునన్. 56

చ. చెలియ యిదేమి నేఁడు గడుఁజిత్రము నీదు తెఱంగుఁ జూచినం
దలఁపఁగరాని బెట్టిదపుఁదాపము రూపము వింతకోపమున్
నెలకొనినట్లు తోఁచె నిది నిక్కము దక్కులు వల్కనేల నీ
కలఁకకు నొందు కారణముఁ గానముగా మదిఁ జింతసేసినన్. 57

సీ. ధగరతేఁటులకప్పుపగఱనీటులఁ గప్పు వలుదపెన్నెఱికొప్పు వదలెనేల
మెఱపునక్కులఁ జిక్కువఱపు టెక్కులనిక్కు లలఁతినిద్దపుఁజెక్కు లడలెనేల
చలువ[5]చాయలఁ జేర్పు కలువపూవుల నేర్పుఁ దెగడుకమ్మనియూర్పు దెరలెనేల
పసిమి తీవలమించు [6]మిసిమితేవలమించు వలపుమైఁ గ్రొమ్మించు వాడెనేల
మొగడతమ్ముల జిగినేలి పొగడఁజాలి, నిగుడుచన్నులఁ జెమటలు నిండెనేల
తళుకు బేడిసకవచాయఁ దళుకుఁ జేయు, నేర్పుకన్నులఁ గెంజాయ నిలిచెనేల,

ఉ. గో మగునీమొగంబు గనుఁగొన్నను గ్రొన్ననవింటిదంటచే
బాములు నోమినట్లు గనుపట్టెడు నిట్టియెడ న్దఱుంగు లిం
కేమిటికే మిటారి తలఁ ఫిల్లను దెల్లమి గాఁగఁ దెల్పవే
యామకరాంకు నైనను జయంతునినైనను దెత్తు నిత్తఱిన్. 58

1. చ - తాపము సైఁపఁగ లేకయంత. . 2. ట - నొయ్యనన్. 3. ట - నొక్కనాళ్లకు
4. చ - ట - చింత. 5. చ - పూవుల. ట - తావుల. 6. క - ట - నుసిమి.

[1]సీ. పరిణతాశాసమప్రతిపాతిసపరనగంబునఁ బుట్టిన ప్రవాళపుంజ మనఁగ
[3]విరహార్తిఁ జల్లార్ప వేగ రమ్మని యినుఁ బ్రార్థింపఁ జనుచక్రపంక్తి యనఁగఁ
దావలచ్చి విభుఁడు వేడ్క నింపరాఁ బ్రేమోల్లఁ బన్నిన కెంపుచప్పర మనంగ
నలఘుమహారాత్రిపాత్ర్యయమునఁ బొంగుసూర్పు తరుణసౌదామనీధామ మనఁగ
విష్ణుపదసక్తుఁడును దివాద్వేషియు నగు
హంసుఁ డలవారుణీస్వల్పష్టి నైనదోష
మడఁప సంధ్యాగ్నిలోఁ దాన మాడఁ జనుచు
దరిగిడిన [4]ధాతుశాటివాఁ దనరె సంధ్య 67

చ. [5]తమము లినవ్యపాయపటుదర్పములై యులికైతవంబునం
నముఁ గదియంగవచ్చి యుచితధ్వనితో నిజకర్ణికాళిగా
వమునను మాఱఁగఁ బద్మినులు బద్ధదళాంబుజముష్టిఁ బట్టెఁ దే
జములగల మేటిబోటులు చెన వ్యలినాత్ముల నాఁపఁజాలరే. 68

సీ. సామిదష్టాబ్జకేసర మూను మదినిండి వెలిఁ బన్ను తాహాస్నిఁ దెలుపుకరణిఁ
దమ్మిచెంగట బ్రేమ యుండావకాత్మజుఁడిట్టు తూలించె మమునని దూఱుకరణి
నసజాంతిరాళి ముక్కున గ్రుచ్చు మైకాఁక నావఁజాలక విష మానుకరణి
మగనిఁజీకుచుసారె మొగడదామరమొక్క వలరాజునలుఁగుపై వ్రాలుకరణి
నరసనిసీసీపలాశంబు చాటువ్రాని, నిలుచు నానంగనాటుకానీకహాతిక
లోఁగిఫలకాంతిరంగావహాఁగుకరణిఁ, గాంతు నెడఁబాసి యొక్కొక్క వెలంది.

సీ. ఘనఘనపరంపర లివిగాఁబోలుఁ గాకున్న హంసమండల ము మున్నరుగు టెట్టు
గహనమూలిక లివి గాఁబోలుఁ గాకున్న ఋక్షసంఘము సంచరించు టెట్టు
గంధేభఘట లివి గాఁబోలుఁ గాకున్నఁ బేచకంబులు విజృంభించు టెట్టు
గరళకూటము లివి గాఁబోలుఁ గాకున్న నార్తిఁ జక్రములెల్ల [6]నడచు టెట్టు
లనఁగ హరితనుహారతనుహరిహయమణి, హరితహరిగుణహరిహవిరశనసరణి
హరిణధరగళహంసరిపుహాలికవసన, హాసనపటుతుచిఁదిమిరములలముకొనియె

చ. ఘనపదకాయమానమునఁ గ్రమ్మి తలిర్చు విభావరీవిమా
తన[7]తరగోస్తనీలత యుదగ్రతమోమయధూమదోహదం
బున నలరారఁగాఁ బొడము భూరితరస్తబకంబులో యనం
దనరె నతిప్రశస్తరుచిధామములై తగుతార కావళుల్. 71

---

1. ట-లో-లేదు. 2. చ-పరిణతాసమప్రతిపాతనగంబునఁబుట్టినట్టిప్రవాళ పుంజమనఁగ. 3. చ-విరహాగ్ని. 4. చ-కావిశాటి. 5. క-తమముదినవ్యపాయ 6. ట-నడలు 7. క-వరగోస్తనీ,

చ. ఇనకరతాపితప్త యమునానదిరోధసి నీరజాక్షి దీని మో
మున నిడుసూతనామృత సముజ్జ్వల సూనపటీరకంపుగింజ[1]లా
గున నెలదోఁచెఁ దోఁచెఁ బయిఁ గ్రొందొగ రిప్పుడు నెమ్మినోడ[2]నిశా
వనిత మెఱుంగుఁబట్టిన రుమాలిపుఁ జంద్రికహాసతో యనన్. 72

మ. తొలుగొంప న్నలఁ గింపుమై సలఁప తోయద్రోఁ బ్రాగ్దిశాంతస్థ క్రొ
న్నెలయర్కోపల దానపూర్వ మును గన్నీ రుబ్బుచా నూర్పుం
శ్వాలు నించెం బిసప న్విరుద్ధసలిలంబు ల్పర్వినా వెన్నెలల్
నలువొందెం బయి దృష్టిబొ ట్టెసఁగఁ జెహ్నుం బొప్ప నీలద్యుతిన్. 73

సీ. విధుఁడౌట లోకైకవేద్యంబు గావింప శ్రీవత్సచిహ్నంబుఁ జేర్చెననఁగ
సోమాభిధానంబు సువ్యక్తమొనరింప నమృతంబు గప్పుధరించి వఱలెననఁగ
బద్మాసనుం డౌటఁ బ్రకటంబు గావింపఁ [3]కలహంసఁ జెంగట నిలిపెననఁగ
ద్విజరాజవిఖ్యాతి నిజముగా నొనరింప హోమపావకరక్ష నూనెననఁగ
సజ్జనామంబు సార్థమై యతిశయిల్ల, మత్తమధుపంబుఁ జెంత నమర్చెననఁగ
నంకసంయుక్తుఁడై చెలువొందె నపుడు, కమల[4]గర్వవిదారి రాకావిహారి. 74

చ. నెలకొని రాజ తేజములు నిండుమరాఁ గుముద[5]ప్రచానముల్
దళములు విచ్చియుం బొగడుదాల్చె దళంబులు వేయి గూర్చియుక్
విలసనమొంద నయ్యె నరవిందగణంబు లినుండు నిల్వమిం
దలఁప బలప్రభావములు ధారుణి నీశ[6]గుణానురూపముల్. 75

చ. విరహులపైఁ గరాస్త్రముల నేసి గిరీశుఁ గడంగి కంతు చ
క్కని విలుకాఁడు నెక్కసపుఁ గొక్కెదొలంక మృగాంకబింబముల్
విరివిలునొప్పగాఁ బిడిచె వేమఱు రాలు తదీయసీధుశీ
కరములకైవడిం దొఱఁగె గాఢతుషారతుషారవారముల్. 76

సీ. కలువకొప్పుగలజక్కవయాస్పుసెగఁ గ్రాఁగుసులివెచ్చ[7]పూఁదేనెజుంకమూఁగి
తెటి గదుజాబిల్లి తెల్లబొక్కసము గోపలమించువలిమంచు[8]వఱనంబులొప్ప
విరిబొండుమల్లెపూబంతుల నెత్తావి జడియు పుప్పొడిగందవడి యలంది
[9]చిలుకనీసనోలంకెఁ జెలువొందు నెలచట్టుపల్లకంబులప్రమోదబంతి సాఁగి
యొలరుఁ బోదరిండ్లముంగిళ్ల నలఁపుకలన, [10]నలయుజవరాంద్రక్రాల్గన్నుచెపలఁ
పండువెన్నెలచిలువాల పాయసంబు,లారగించెఁ జకోరరాజాన్వయంబు [గూడి

1. చ-ట-బాగున. 2. క-దిశావనిత. 3. చ-నలహంస. 4. చ-గర్వాపహారి. 5 చ-ట-ప్రతానముల్. 6, ట-రణానురూపముల్. 7, చ-ట-పూనీట. 8. చ-చలువలూని. 9. ట-చినుకుసీదు. 10. చ-నలరు.

సీ. బలిధాము మొన్నసినఁ బట్టి బంధింపదే చీఁకటి దళమేది చెదరెఁగాక
యుడుపులు బలసిన నడఁపదే నీడ ప్రకంపనాకులవృత్తిఁ గాంచెఁగాక
రాజు చేరినఁ గావరము మాన్పదే యంక ఋవినిశ్చితాకృతి యయ్యెఁగాక
దుర్గేశుఁ డంటిన ఁ ఘనుమఁ దే యలకప్పు మదమేది కదలక యొదిఁగెఁగాక
గాఁడనీపూర్ణవిధుపాదరోచమాన, విమలధారావిశేషమై వెలయునీవి [చె
మహిమచేఁ ధూళివెయు శేష మలినగుణము, లనఁగ వెన్నెలకగ మెల్ల నాక్రమించె.

— వెన్నెల వచనము —

వ. సౌరభియుం బుండరీకభవాండంబునం దండతండంబుగా నిండు వంసువెన్నెల [2]బిరుదు కస్తూరిశోడఁ జుక్కలను జొక్కపుటరవిరులు వలగొన నునిచి తావి గట్టిన నిశాకాంతుఁ డనుడంతపుబవణి నిర వగు తెల్లగందవడిఁ బగలు గగనమణి విగిడిచిన సెగలఁబొడమిన బడలిక నడలి బిసకుసురసమును జమరి పురగోదసియను చెలువ[3]చలువనెలకొన మైనెల్లఁ జల్లికొనిన మొల్లం బున నుల్లసిల్లి మఱియు వాత్రేయనూతనదశాసముచితంబుగా శీతలతరశీతకర శిలాతలంబులఁ బాఱి జీరుకలాడుచు మందపవమానకందళస్యందమానం దీవరమాతండధారాసందోహంబులం దేలి యొలాడుచు నల్లెన వెల్లివిరియు నుఁగోలతిల్లజంబులఁ '[4]బిల్లదీవు లాడుచు, నుత్పుల్లమల్లికామతల్లికా వేల్లిత పల్లకీయుడుంగంబులఁ గడంగి డాఁగిలిముచ్చు లాడుచుం బిసాళించి మ ఱియు నలుకం గలయికలకుఁ దలపడని చెల్వవ [5]కీలితములు గిలుబందలంచు చెలువున జాలకంబుకన్నెఁబులఁ బ్రవేశించి తలిరుగుమురుల నిరపగు నిరులు పిరియించు సొరవున నీరములసందులు దూఱి గగనావతరణశ్రమంబు నపన యించు నడువునఁ జంద్రశాలావిహారలోలబాలాకపోలఫలకంబుల నధివసించి, కపయొకలి యుసలుజక్కవచెలువలయూన్ప సెగల నొగిలి [6]సెగమాన్ప సొజంగునఁ బుంభావసంభావనాపరిశ్రాంత కాంతాకుచాంత నిర్వాంత స్వే దంబులనని, మఱియు, నింద్రనీలమణిమయసౌధవిటంకంబులకు ధవళపారా వతవ్రజంబై సాదిగల తీవగుంపులకుఁ బూపుజొంపంబై కాసారతీరంబులకు మించుగల యుంచపిండై, బంగరుముంగిళ్లకు రంగవల్లికయై, మఱియుఁ గఱ కుదోర సొంపునందమ్ములనొగిలించుచు, దైష్టికునిపొలిక దెసలుగడచుచు భోగివడువునఁ గడిపోని చేఁబవలు దాల్చుచు చారదుని [7]వడువున జగడాలు

1. టలో నీపద్యము లేదు 2. చ-గుజుతు 3. చలువలలమ్ముకొన.
4. చ-బిల్లదిప్పాడుచు 5 చ-సితములు నిలువుండటంచు 6. చ-జలమాను.
7. చ-రీతిని.

పచరించుచు నెఱుసు తెఱంగున నిర్గ న్నర్గ(దోయుచు నామనిగోముసఁ గొమ్మల నలరించుచు మూసిన [1]యనువున నుడుపుల నాఁగుమఁ [2]గాకములకు నభిసారికానీకములకు నడఁలు నెంచుచుఁ దరంగితతీరంబులకుఁ గురంగేక్షణావారంబులకుఁ గలువసొంపులు [3]సంపుచు, మఱియు నొక్కయెడ లసితమణిమయసౌధతలంబులఁ బ్రసనశరకేళికై మల్లాను నిజవల్లభు లల్లన పాఁకము నిడి [4]కేల సవరించిన చెగడింపడి వెగ్గలంబుగ బెగ్గలి జిగ్గునలేచి వాతాయనామూలశీతకరకరాంకురంబులఁ దారి గనఁబడమికి నసనంబునం బెనఁగొసిన నాన నానతవదనలై కెళవుల గనుఁగొను నవోఢాంగనల మెఱుంగుకన్నులచాయఁ దుఱంగలించుచు, మఱియు నెల్లెడఁ బాలనెల్లి నెల్లి విరిసినచందంబున నందంబు మాపు బయట చిట్టకంబులకుఁ[5] బట్టువడని ముగుదలఁ దదీయాంగంబులు బయలుపఱుపఁబడనీ నితరుచాభ్యుయాలంబులకుఁ దార్చి పేర్చనతిమిఁ గట్టువాదిట్టమగలు వలరాచకయ్యంబులఁ దేలించిన నెలవులఁ జెలువార నెగసిన హారముక్తికంబు లని పౌడ నెన్నల లేఱం బోవుసకియల వికావికనవ్వు నవ్వేటీవిటుల దంతకాంతి ప్రకాండంబుల దండి మాపుచు, మునుపు ననుపుగల మగనియనువున నసమము ననునయించి తొండియు నొండొకతె యుండనుండఁ గని చేరి సొగను దూఱి మగిడి చనునెడ పెను గటసి క్రియంబులు వలికి పదంబుల వ్రాలిన భర్తల నెగనెత్తి మొగంబులు మగిడించి చేఁబట్టి సదలించి కరంబులు విసురుచు జగజంతి ధగజమగునల కంకణంబుల సంకీర్ణంబుగ నైన సీంవంబుల కాంతిపూరంబుల నీనకలెత్తుచు నముంగుఁజెలుల వచనంబులు విని యన్యాంగనాసంగం భావించి క్రింమఁదనంబు గల్పించుకొని పాలయలుకల కలఁకల నుసికి నిజప్రాణనాయకులు మగిడిచసిన నిగిడిన నెవ్వగఁ బశ్చాత్తాపంబునుం బొంది జాఱు కన్నీరు నాలెకు నీటుగ బోమిగాలు సారసాక్షుల గోరుల కాంతితీరు చూపుచు, నొండొరువు లుద్దులుగూడుకొని తుఱుములు విరియఁ జిలుపచెమటలు దొలఁక సలయుకలు దలంపక గోడల నీడల నిజోరోజకుంభపరిమాణంబుఁ దెలుపువిధంబునఁ జెన్నగు వెన్నెనకుప్పలు వోసి యరయుటకుఁ గడువడినడను నీషన్ముక్తశైవలైన కప్పురగంధుల యురఃస్థలంబులఁ బింపిల్లు గుఱియు ముత్తియపుఁ బేసులడాలుతోఁ బొత్తు గలియుచుఁ బ్రకాశించి య

---

1. ట-మెయిడపున. 2. చ-కోరకములకు నభిసారికానికరములకు. 3. చ-సింపుచు విజృంభించి. 4. చ-దొడివి. 5. చ-మెట్టువడని.

వ్రతప్రదుం డగువిధుండు దయార్ద్రహృదయుండై యఖిలభువనంబు సత్త్వప్ర
ధానంబు గావించె నన నించు రోదసీవలయంబు కర్పూరఫలకకల్పితం
బను శంక నంకురింపఁజేయుచు విజృంభించె నట్టిసమయంబున. 79

క. కంతునకుఁ దోడు రాకా, కాంతుఁడు శరకాండముల వెగడుపడఁజేయుం
గాంతాలలామ కంతట, నంతంతకు మేని కాఁక యగ్గలమైనన్ 80

— మన్మథాద్యుపాలంభనము —

క. నచ్చెలి వెచ్చగ నూర్చుచు, విచ్చలవిడిఁ బెచ్చుపెరిఁగి వెగడుపడుచు నా
పచ్చవిలుకాని జైత్రమ, రుచ్చంద్రుల నసియె నత్యరుంతుద ఫణితిన్. 81

సీ. రాజమండల మాత్మవాజిసంభరణపాత్రము చేసె నేజగత్ప్రాణమూర్తి
బహువాహినీభర్తఁ బ్రబలాత్మకేతుచయంబు మోయించె నేయసమశరుఁడు
దుర్గాధిపతిపాళి దొరయించె నాత్మపాదవిజృంభణంబు నే కువలయాప్తుఁ
డతిగంధఫలులచే నాత్మానుగ్రశేణిఁ బూనించె నే సుమనోని[1]ధానుఁ
డట్టిదాక్షిణ్యశాలియు నట్టియతనుఁ, డట్టిసన్మార్గవర్తనుఁ డట్టిసురభి
కీర్తనుండును నీరీతిఁ గెరలిభీరు, హనన మొనరింపఁ గడఁగి రేచునఁగఁగలదు.

సీ. అంధకప్రియసూతి నై విషపంకసంకలితాంకము వహించు ఖలుఁడ వీవ
ఘనవయస్సునె తమ్ములనె మాయుకొని సత్ప్రధానత వెల్గుచు నీసేనమామ
ధరణి నెల్లెడఁ బ్రసూతిప్రసవఖ్యాతి వహియించి తిరుగు నీసహచరుండు
భాసుర ద్రుపదజా పాండుచ్ఛదాపకర్షణచంచలుండు నీసహజమిత్రుఁ
డకట నర్పక యీరు కృష్ణాలకాప, కౌరవైరస్యమున ధర్మదూరులగుట
భీమవిజయాహితగుణాభిజ్ఞవృత్తి, నవని దుష్టచతుష్టయం బగుట యవుదె.

చ. కనుగలవిల్లు నంటకదె [2]ఖంగని మ్రోయుగుణంబు గంటి లే
క నె యిరుమేనఁ గాఁడిచనుకాండములుం గలయట్టిమేటి జో
దున కతనుప్రభావున కెదుర్పడ లక్ష్యముగారు భీరువుల్
మనసిజ దోస మాఁడుకోల మానఁగదయ్య తలంచి మ్రొక్కెదన్. 84

సీ ఒసఁగఁగాఁబోలుఁ గల్పోదగ్రహారమూర్తి పుష్పచాపము పేర భ్రుకుటిలతిక
దయసేయఁగాఁబోలు లయకాలశిఖ యలిస్తోమశింజిని పేర ధూమరేఖ
సంఘటింపఁగఁబోలు సంవర్తసమవర్తి టంకారముల పేర హుంకృతములు
కరుణింపఁగాఁబోలుఁ గల్పాంత రవి హల్లకాస్త్రసంఘము పేర నంశువితతి

---

1. చ-నిధానమట్టి. 2. చ-ఖంగుననారియగంటిలేక గ్రక్కన.

యుచిత వెట్టఁగఁబోలు మహోగ్రకాళి, వాయురీతి మనుపేర నిశ్వాసపంక్తి
కాక యుండిన వాహాలికయ వసింపఁ, నీవిపుడు లోకసంస్తుత భానుజన్మ. 85

సీ. లోకస్తవియటంచుఁ గుందింపఁజూచితే తరుణచకోరాక్షి యనియరాదె
యరవిందపద యంచుఁ గొరఁబొచ్చెమెంచితే కువలయామోదకర యనఁగరాదె
తిమిరకైశిక యంచుఁ దెగువమ్మెఁ జూచితే కౌముదీవరహాస కావరాదె
యహిగామిలత యంచు నలగుంపవచ్చితే తారకానఖ దయఁదలఁపరాదె
యహితగుణశాలినియటంచు ననక యాప్త, నివహాళీలాభిరామమున్నెంపరాదె
చాలఁ జెప్పెడిదేమి యీ చంద్రవదనఁ, బ్రోవఁగారాదె పౌర్ణమాసీనిలాపి.

సీ. జింకపేరిటఁ గందఁజేసె నింతియుకాని హరుఫాలశిఖి బాల నంటదయ్యె
మించు పేరిటఁ గరఁగించె నింతియుకాని బాడబశిఖి క్రిందుపడదయ్యెఁ
గాంతిపేరిట నీఱు గప్పె నింతియుకాని రాహుదంష్ట్రాగ్ని పైఁ బ్రాఁకదయ్యె
ననయరాగము పేరఁ [1]బొదిగెనింతియుకాని ప్రాగద్రిదవమాత్మఁ బట్టపడదయ్యె
నకట నీ వోషధీశుఁడ వగుటఁ జేసి, సంతరించితివో శిఖిస్తంభనంబుఁ
గాకయుండిన నవినిన్నుఁ గ్రాఁచునె, పాంథసంతతిపుణ్యావహా! చంద్ర.

సీ మొదల మహాబిలంబునఁ దేజరిల్లుట కుండలాకృతిని నిందుండవగుట
విషముతోఁ గూడ నావిర్భవమందుట బహుపాదవిస్ఫూర్తిఁ బాఁదుకొనుట
నడలనీక శశంబుఁ గడిమిమ్మైఁ గొంట యాబాల్యకౌటిల్య మందుకొనుట
రాజితవీక్షణశ్రవణాంచితుఁడవౌట తిరుణమరుద్గ్రాసతనువుఁ గొనుట
నీవు పెనుబాఁపఁడవై పలిచితరయఁ, గ్రూరభావంబు నీకసాధారణంబు
భయదవిషధారి తలఁకెందుపలుపఁజాలఁ, డతఁడు సీరిల నీలకంఠావతంస. 88

చ ఎలమి శుకాదికద్విజసమీహితదివ్యఫలప్రదుండవై
యలరుచుఁ గాలకంఠనుతి కర్హుఁడవై సుమనోనురాగివై
యలఘుమ[3]రుత్ప్రమాశ్రయుఁడవై తగుమాధవ నీవు నీసుదృ
క్కులనలయింతువే మధుపకోటులఁ బంచి దయావిహీనతన్. 86

చ. అలులు మధువ్రతంబులు సుమాస్త్రుఁడనంగుఁడు పత్త్రపాతి చు
క్కలదొర కోకిలంబు బలుకాకుల పెంపుడుకున్న ప్రాప్తస
త్ఫలదళనం బొనర్చుశుకపంక్తి యివన్నియుఁ ద్రోఁచి పోవఁగాఁ
దలఁచిన నోసదాగతి సదాగతివీవను మీలతాంగికిన్. 90

సీ. ప్రత్యగ్రవక్రదంష్ట్రాశిఖాచయ మనుపట్టుకాఁటుల నారఁ బెట్టిపట్టి
శ్వాసభాస్త్రికమరుద్వ్యాలమోసవిషము లన్ కెఱకుమంటల నారఁ గాఁచికాఁచి

1. చ-బొదలె. 2. చ-ట-లలో లేదు. 3 చ-మరుత్సఖా. 4. క-దంష్ట్రాశుగ.

యోగాభోలస్ఫుర్త్వాగ్రగలాలాద్రపసం బనునలంఘనీయనవారె నద్దియద్ది
యున్యంతెథయదంశిహ్వాంచలం బనునాకుఆతిచే సారెకు రాచిరాచి [నతనుఁ
(తోఁ మవాకొల్పియుండుఁగంథంపుఁగొండ, యోజనిన్నా శుగముఁజేసియొసఁగె
సీచఁగాఁబోలుఁ బవనకాదేని సకల, జీవనం బగునీపింత సేయు శ్రీముఁ. 91

చ. అని సుమబాణాస్త్రపవనాద్యుల నెచ్చెలి దూఱుచునంతలోఁ
దనుపుర హెచ్చినట్టి పరితాపము సైఁపఁగలేక యుస్సు డ
స్వనరుహపత్రనేత్ర నెఱవా హెచ్చ్రొల్లనుదోయి యెప్ప నా
మన్ననఁ గదించి సంస్వరిథ రాలసమై హొరలాడుచుంతటన్. 92

ఉ. చెలి కలఁకం దలోదరికిఁ జెందినతాపముఁ [1]బాపునెవ్వరం
బులువలు నింపఁగాఁ దలఁచి సారెఁ బటీరతుషారనీరముల్
తెలిసులఁ గ్రసము లుయుదతామరసంబులు నించి మైందవో
పలకృతవేదికాతలముపై మృగలోచన నుంచి గొబ్బునన్. 93

క. విలువ యిడరాని చలువలు, చెలువకు నొనరించి [2]పయినుశీరవ్యజనో
చ్చలనజనితమందానిల, వలనంబునఁ గొంతకొంత వారెడలింపన్. 94

క. తనుపొందిద యొయ్యనొయ్యన, కనుదమ్ములు విచ్చిచూచి క్రమ్మఱకన్నీ
రనయము ఱెప్పలఁ గ్రుక్కుచు, సపయొఁ జెలితోడ ధైర్య మవలంబముగాన్

సీ. చెలియ నేఁబంచిన యెలమావిమోకకు సేవంతికకుఁ బెండ్లి సేయవమ్మ
సుదతి నేసాఁకిన సుకసారికల దేవతామందిరములకుఁ దార్పవమ్మ
సుగుణ నేఁబెంచిన మగనాఫుమడికట్లు లెప్పటప్పటికిఁ బెంపరయవమ్మ
[3]వనితి నేఁజపిన బాలసారంగంబు ఋషినివాసముల కర్పింపవమ్మ
యుబల నాకోడఁ గెడఁగూడి యారునట్టి, నెచ్చెలుల నెల్లనీవు మన్నింపవమ్మ
భావిజపసైన నాతఁడె భర్తయగుట, కింతి మనుమ మే నప్పగింతుఁ గాన.

చ. అనుచు నశిం గడంగి కాముదాప్తపికై యెదు రేగునంతలో
ఘననిభవేణి ప్రీఁబలయు గ్రక్కునఁ బువ్వులు రాలెఁ దో నురం
బునఁ జోరఁబాఱినట్టి యలపూర్ణశశాంకమయూఖపంక్తి వె
న్నున వెనమున్ని పాఱె నన నూత్నసరోరుహపత్రనేత్రకున్. 97

క. అత్తఱి సఖ దగ్గఱి యా, బిత్తిఁ దనబాహులతల బిగియించి కడున్
మెత్తని నేచెమటలు వడి, నొత్తుచు విధుమణివితర్ది నునిచినయంతన్. 98

చ. కలఁక తలంక నేత్రములకాఁకఁ దెరల్పఁగఁ జేరవచ్చెనో
పలుమఱు నేత్రరాజ మనఁ బయ్యెదకొంగు మెఱుంగుఁగన్నులన్.

---

1. చ-మాపు. 2. క-చెలులుశీర. 3. చ-వనిత.

సిలిపి లతాంగి యొప్పె మది నెవ్వగతోఁ గుంరిపరంపరా
కలితనవీనదీనతర కాకలికాకలనిస్వనంబునన్. 99

క. ఈరీతి నెమ్మనమ్మునఁ, గూరిన వగ నేప్చునట్టి కుముదిని నెదపైఁ
జేరిచి చెక్కుల డిగుక, న్నీరు కరాబ్జమునఁ దుడిచి నెచ్చెలి పలికెన్. 100

చ. వదలుదురమ్మ యాత్మకులవర్తన మీలువు మాలి సారెకున్
బనుపుదురమ్మ లేఁదలికుఁ బ్రాయపు మేని వలంతురమ్మ యి
ట్లనుదురమ్మ యందుశశికైనఁ దలంకక పండువెన్నెలన్
గదియుదురమ్మ యిత్తెఱఁగు కన్నెకుఁ జెల్లునటమ్మ నెచ్చెలీ 101

మ. మెలఁతా నీవిఁకఁ జింత సేసెదవు సుమ్మీ మీగ నేనుందు నీ
లలితోద్యానముఁ బాసి వచ్చి నిజలీలాగేహముం జేరినా
చెలువుం డచ్చట నుండఁబోలు నిఁక నీచేకంకణం బిమ్మ నే
నలకేళీవని కేఁగి యీక్షణమె నీప్రాణేశుతోఁ దెల్పెదన్. 102

—♦ తరళిక చంద్రభానుకడ కేగుట ♦—

క. అని తెలిపి చెలికి యప్పుడా, వనితకుఁ గ్రమ్మఱఁగ శిశిరవస్తువు లెల్లం
బనుపడఁజేచి యాకెవలయము, తనచేఁ గొని కూర్మిబోటి తరళిక యంతన్

ఉ. చెంతఁ దనర్చు కేళివనిఁ జేరి నికుంజము లెల్లఁ గాంచి యు
త్యాంతసుగంధబంధురలతాంతని తాంతవిలోలషట్పదా
క్రాంతసరన్మరందరసనంగతభృంగతతాంతరాన్వితా
శాంతలతావితానకలికాలయ మొక్కటి డాయవచ్చెనన్. 104

క. మును తావిని సుమాయుచుఁ, గనుఁగొన్న లతాంగి రూపుకన్నుల మొనటన్
గనుపట్టఁ జంద్రభానుఁడు, మనసిజశరధూతమానమానసుఁ డగుచున్.

ఉ. నీరసనీరమనీకపలినీమకరందమిళిస్ఫురిందగ
ఝ్ఘాసఝుర్ఝంకృతుల్ సయుఁపఁజాలక నీలకచాకుచాంతరా
రోపిత మైన చెందము మది ల్మగిడింపఁగ లేక చిక్కలి
లాసరితల్పమైనదనశీలాతలశీతల వేదిఁ కాస్థలిన్. 106

క. పవళించి చందనాచల, పవమానకిశోర [1]చలితఫలగళితరసా
సవమత్త [2]కీరశారీ, రవములు బెట్టుగ హృదంతరం బెరియింపన్ 107

క. తలపోయుఁ దలఁకు నలుకుం, దలవంచుం, దత్తఱించుఁ దహతహపడు లోఁ
దిలకించుం బులకించుం, బలికించు న్బట్టబయల భామా యనుచున్. 108

1. చ-జనితఫల. 2. క-కీరశారికారవములు.

చంద్రభానుని పరితాపము.

సీ. హృదయవాసిని యైనమదిరాక్షి లేనవ్వు లభినవపాండిమం బలవరింప
నత్యంతసంగత యైన కాంత లేఁజూపులు తనువునఁ జాంచల్య మనువుపఱుపఁ
జిత్తచారిణి యైనమత్తకాశిని మోవి కన్నులనెఱసంజ గడలుకొలుప
సంకల్పగత యైనపంకజాసనకొను కానవం బంతకంతకు నిగుడ్ప
మానసావాసయైనభూజానిపుత్రి, పిఱుఁదు కోర్కులకెంతయుఁ బెంపునెఱపఁ
బలవరించుచు నాచంద్రభానుఁడపుడు, నిలువరింపఁగ లేక కన్నియఁదలంచి.

చ. చుఱుకుచుఱుక్కునం దనువు సోఁకెడు వెన్నెల కాలుకొల్పుచుం
జఱవఁగఁజొచ్చెఁ దెమ్మెరలు చక్కనిజోదు శరమ్ము లేయఁగాఁ
గఱకరియయ్యె నిట్టియెడఁ గౌఁగిట నద్దయఁజూడ కక్కటా
తెఱవ యెఱింగితే నగులు దీర్పఁగదే [1]తగవే కలంపఁగన్. 110

ఉ. కన్నుల దోరచాయ లలికంబున లేఁజెమ రుబ్బుగుబ్బలన్
గ్రొన్నెలవంకసొమ్ము లఱగ్రొమ్ముడిజాఱినపూలు వాతెఱం
జిన్నిమెఱుంగుకెంపు లెదఁజిట్టిన గంధము గల్గునట్లుగాఁ
గన్నియ 111

ఉ. రాణమెఱుంగువెన్నెలఁ గరంగిన క్రొన్నెలబాలమేడలం
బ్రాణసమా ....
వీణయమర్చి పంచశరవిక్రమము ల్పచరించుగీతముల్
గాణతనంబుమీఱఁ బలుకం గలభాగ్యము నాకుఁగల్గునే. 112

చ. పలుచనిమేను లేఁగొనరు [2]పల్కులు ముద్దులమోము చిన్నిగు
బ్బలు జడగూడు వెండ్రుకలు బంగరుచెక్కులు చేరెఁడేసిక
న్నులు నునుమృత్తియుల్ మినుమినుక్కనుకొను మెఱుంగువెన్నెలల్
కులికెడు నవ్వునుం [3]గులుకుకోమలి ని న్మదిఁ [4]జర్చ చేసెదన్. 113

క. కలువా కనుఁగవ గొఱనెల, చెలువా నెన్నొసలు కప్పుఁజిలువా జడ యో
చెలువా పదివేలైనను, విలువా నినుఁజూచి గారవిలువారలకున్. 114

క. తుహినకరవదన నీగతి, బహుభంగులఁ బలికి చంద్రభానుండు ముహు
ర్ముహురుపహితవిరహార్తిం, దహతిహాపడి యాత్మఁ జర్యఁ దలఁచి కలంకన్. 115

1. ట - తగదే. 2. చ - పల్కులముద్దులమోము. 3. చ - ట - గుఁసకోమలి.
4. చ - ట - చింతసేసెదన్.

సీ. ఉన్నట్టి యుండఁ బ్రసన్నమ్ము లోఁ గలహించి విద్యార్థినై యేల వెడలవలసె
వలసెఁబో త్రోవ నుర్వీసుభాషణంబున నిజగురులోలుం జేల విడిచిపోయెఁ
బోయెఁబో నేను నీ[1]పురిసొచ్చినటి మొద లీ[2]కుముదినిరూపమేలవింటి
వింటిఁబో వనములో వీణవాయించునో సేతెంచునాకన్నె నేలకంటిఁ
గంటిఁబో యంతలోనె కన్నువింట
గొనయ మెక్కించి మరుఁ డేఁకూఁతఁ జేసె
నకట శౌరికి సత్యకు నపకరించి
నట్టినాకును దైవమీ[3]యుపలు దెచ్చె. 116

సీ. తరియింతు నెటువలెఁ బరవాది విరవాది సెఱవాదితావులఁ[4] మెఱయుగాడ్పు
భరియింతు నెటువలెఁ బరువంపు సురుసంఘాగరువంపువిలునింపుశరచయంబు
మలఁగింతు నెటువలె నెలదీవియలఁటీవి నలటివియలమీఱుతలిరుడాలుఁ[దలు
దొలఁగింతు నెటువలెఁ బలుమాఱుఁ బొలిమీఱు బలుమారుబాబాలకలికిరొ
సారిది నేత్రాబ్జములు విచ్చి చూతు నెట్లు
సాంద్రమోహాతపంబులోఁ జైతు నెట్లు
ప్రౌఢశశిమాంత్రికవికీర్ణసధికహానన
భసితసితసాంద్రచంద్రికాపాటపంబు. 117

మ. అనిపల్కన్నిని యంత నాతరళికాజ్ఞామోద యత్యంతపం
జనితాశ్చర్యముతోడ నాత్మ నతని స్సత్యాసుతుం జంద్రభా
నునిగా నెన్నుచు నాకుమారికుపయి న్నాలోకన్న యాత్మీయన
ఖ్యనురాగం బుచితోపయుక్త మని యత్యాసందముం జెందుచుణ్. 118

సీ. చంద్రభానుఁడు కాన సమధికంబై మించు నెల్లఁదనంబున వెలయువాని
గృష్ణపక్షంబున నెసఁగినరాజౌట నంతకంతకుఁ గార్శ్య మడరువాని
బ్రద్యుమ్నరుచిగాన భరియింపఁగారాని గాటంపుఁగాఁకచేఁ గరఁగువాని
నిత్యానిరుద్ధసుస్నేహదీపకుఁడౌట మలయానిలమునకుఁ దలఁకువాని
నరయ సత్యాత్మసంభవుఁ డైనకతన
నతనుశరవర్ధితాంగుఁడై యలరువాని
నాకుమారవరేణ్యు డాయంగ నరిగి
వినయవినమితవదనయై వనజగంధి. 119

1. ఘ-ట - పురిఁజేరినది. 2. క - కుముదినిరూపంబు గనుఁగొనుతు వింటి. 3. చ - యెడరు.
4. చ - నొరయుగాడ్పు.

—— తరళిక చంద్రభానునకుఁ గంకణము నిచ్చుట. ——

గీ. దేవ [1]చిత్తేశు సాత్రాజితీతనూజ, కాంతకుసుమిని నిజకరకంకణంబు
ననిపె దేవర కిటె దీని నంధరింపు, మనుమఁ బ్రాంజలియైన నయ్యవనిభర్త.

క. వితతాశ్చర్యతరంగిణి, మతిఁ గ్రమ్మ యాలేమచేత మణిమయవలయం
బతిమోదంబునఁ గైకొని, స్మితమంజులవాక్యసరణిచే నిట్లనియెన్. 121

శా. రాగాంకూరలతాలవాలమవో దౌర్భాగ్యాఘరాక్షేపణో
ద్యోగాధిష్ఠితకుండలాకృతివో [2]హృద్యక్తాంగనాధైర్యసం
ఘాగాధాంగజదత్తవాగురవో లేదా మత్తమో [3]రాహువుం
బ్రాగల్భ్యంబునఁ [4]ద్రుంచుచక్రమవో భామాకంకణగ్రామణీ. 122

క. మణిబంధబంధురస్థితి, మణిబంధనబాధవాసనుహిమ మెఱయు నిం
బ్రణుతించెద ననుఁ గన్యా, మణిబంధుం జేయవే సమంచితకరుణన్. 123

క. చెలువ మతి తెఱఁగు నాతోఁ, బలికి కలఁక నడఁతు ననుచుఁ బఱతెంచితివో
వలయ ప్రకోష్ఠవాసికి, [5]నలవడు నీమదికిఁ దెలియు నంతర్వార్తల్. 124

చ. అగణితమన్మథాశుగమహోజ్జ్వలితానలమామకీనహృ
ద్ద్విగుణితతాప మెంచదో మది న్మహిభృద్వరజాత యాసమ
గ్రగుణకలాప సింధుమణి గానియెడన్ ఘనసారయుక్తిఁ జె
న్నగు విమలోర్మికం బనుప కంపునె నిన్నొకకంకణాకృతిన్. 125

చ. తొలువల జాచకయ్యమునఁ దొయ్యలి నీవికి నెగ్గు వేఁ దమిం
దలఁచిన నడ్డగించు కరతామరసంబునఁ గూడునిన్ను నే
నలఁకువబెట్టఁ గంకణమ నమ్ము భవద్రుచిం గాంతయంగముం
దెలియఁగఁ జేయుమేలు మదినిల్పెదఁ గీలెసలింప నొక్కెడన్. 126

మ. చెలిసంతోషముఁ గాంచునే సఖులకు స్నేహంబు సంధిల్లునే
లలనాపోషితశారికాశుకమరాళంబు ల్సుఖం బుండునే
సిలుగు ల్సాఁపునె పంచసాయకుఁడు రాజీవాక్షిపై రత్నభా
నిలయం బావలయంబ తెల్పు మని కన్నీరొడిక ల్గట్టఁగన్. 127

గీ. వివశుఁ డైయున్న యమ్మహీవిభుని జేరి, శిశిరవస్తులచేఁ గొంత సేదఁదేర్చి
తలిరుకెంజాయసురటిచేనలవరించి, యొయ్యవిసరుచుఁదరళికాయువతిపలికె.

---

1. చ - ట - చిత్తేశ. 2. చ - హృద్యోపాదృఢీభావముద్రా గాఢోద్యదనంగపాశమవో. ట. హృద్వేషాదృఢీభాగముద్రా గాఢోద్యమనంగపాశమవో. 3. చ - ట - వైఖరిన్. 4. చ - బాపుచక్రమవో. 5. చ-ట-నలవడు నేనీకుఁ దెలియునంతర్వార్తల్.

క. జననాథచంద్ర యేసుని, నిరసించెద మున్ను నిన్ను నీశారదమునిం
గనుఁగొని కుముదినియట వో, యిన మొదలుం బ్రాల్కి దూలి సొచ్చినకూర్మిన్.

సీ. మలయానిలంబు పైఁబొలసిననీభుజాపన్నగంబుల మది నెన్నునయ్య
కమలకాండములు పైఁగ్రమ్మిన నీయాననేందుమండలము నూహించునయ్య
మదరుతుమ్మెదలు పైఁబ్రాల నీనాసికావికచచంపకము భావించునయ్య
రాయంచపదువు లాటుకవెట్ట నీకుంతలఘనాఘనములఁ దలంచునయ్య
భ్రమసి యూరక పనిలేనిపనికిఁ గూర్మి, చెలియఁజీరెదనని నిన్నుఁ జీరునయ్య
చిత్రఫలకంబుపై నలచిత్తజాతు, వ్రాయఁదలపోసి నీరూపు వ్రాయునయ్య.

ఉ. చక్కెరబొమ్మ కొమ్మ తొలుజవ్వని యచ్చట నిట్లు గుంద నీ
విక్కడ నుండుటయ్య చెలి యిట్టులుపుదూలి మనోజుగాసిచేఁ
జిక్కఁగఁ జెయ్య యింతపని సేయుదు రయ్య యిఁకేమి సేయునో
చుక్కలరాజు వేఁడిగాలసూపను బాగదనయ్య ప్రొక్కెదన్. 131

[1]మ.అని పల్కు న్విని చంద్రభానువసుధాధ్యక్షుండు సంతోషనీ
రనిధిం దేలుచు నోలతాంగి యిపుడే ప్రచ్ఛన్నవేషంబుతో
నునికిం జేసి యథేచ్ఛఁ [2]జేర నది నీవూహించి యేవేళ నీ
కనుకూలం బగు నట్టివేళ నను డాయ న్వచ్చి పల్కించినన్. 132

క. హరి రుక్మిణిఁ బలె నేనుం, దరుణీమణిఁ గొంచు శత్రుసంనుతుఁడనై మా
పురికేఁగెద మది నీవొం, డరయక పరికింపు మట్టియవకాశంబున్. 133

చ. అని పతి వెండియుం బలుకు నంగన నాతెఱఁ గానుపూర్విగా
వనితకుఁ దెల్పు మేను దనవాఁడ సుమీ యనిపల్కు నాపయిం
దనదయ యుంచనిమ్మనుము దైవికమై యితరేతరంబు పే
ర్చినతమి నెట్టులైన దరిఁజేర్చునదృష్ట మటంచుఁ జెప్పుమీ. 134

చ. తరళిక నీవు వచ్చి కడుఁ దామసమయ్యెను నన్నికంటి లో
విరహదవానలంబు కడువెగ్గలమైన సహింప కేగతిం
బొరయుచునున్నదో మగిడిపొమ్మనియూర్మికఁ జేతికిచ్చినన్
దరుణి జొహారు దేవ యని తన్మణిముద్రికఁ గొంచు గొబ్బునన్. 135

శా.ఆలీలావనవాటిఁ బాసి తరుణీహర్మ్యంబు సొత్తెంచి యా
నాళీకాక్షికి లేమ తాఁ జనినచందం బంతయుం దన్మహీ

1. క.ప్ర. లో నీపద్యమునకు మాఱుగ "అనినవిని" యని వచనముగలదు. 2. చ - రాఁజనదు.

పాలోదంతముఁ బంచసాయకునిపోఃపాండిత్యముం జెల్పి కెం
గేల వ్రంజిలు ముద్దుటుంగర మొసంగె న్నందహాసంబునన్. 136

చ. ఒసఁగిసఁ బొంగి యచ్చెలువ యొయ్యన నేత్రయుగంబుఁ జేర్చి సం
తసమునఁ గేలఁదాల్చియుఁ బునఃపునరుక్తసఖీసనర్మ వా
గ్విసరరసంబు చిప్పిలుచు వీనులవిందులు సేయఁ గొంతచిం
తసడలి యున్నయంతటఁ గనం దగియె న్నశి ధూసరచ్ఛవిన్. 137

గీ. భార్గవుఁడు గానఁ బరుసంపుఁ బస వలిర్ప
రాజజృంభణ మాత్మ నోర్వంగ లేక
తనపకర్షంబుకొఱకు నభ్యుదయమందు
చొప్పుతోఁ దూరుపున వేగుఁజుక్కతోఁచె. 138

మ. కమలాప్తుం డిట బ్రహ్మయై యఖిలముం గల్పింపఁగా నిష్టు హా
ర్తము బ్రాహ్మంబనఁ బొల్చు నేతదనుసంధానంబు నించు న్నితా
ర్థములం చున్ జనకోటికిం దెలుపుచందంబొప్ప ఘోషించెఁ ద
త్సమయారాధనజాతవాఙ్మహిమమించం దామ్రచూడౌఘముల్. 139

చ. చెలియలి యిల్లు మందటిలఁ జేసిన దోషము సద్వసూత్కరం
బులు గిలుబాడనైనయఘముక్ బహుచక్రవిమర్దనంబునం
గలిగినదుష్కృతంబుఁ దొలఁగన్ భృగుపాతమొనర్చెనో యనన్
గలువలతేఁడు వ్రాలెఁ దుదిగట్టుననుండి కళావిహీనతన్. 140

క. అర్కుఁ డపరాద్రికేగుచో నతనికాంతిఁ
గొల్లగొని యాతఁ డేతేరఁ గొఱలుభీతి
నప్పగింపఁగ నెదురుగా నరిగికాచి
యున్న శిఖియనఁ బ్రాచిఁ జెన్నొందెసంధ్య. 141

[1] ఉ. కాలపయోదమూర్తి పయిఁ గ్రమ్మి మహాబిలమండలంబు త
త్పాలకుఁడైన ఋక్షవరుబంధుయుతంబుగఁ గూల్చి తత్ప్రభు
త్వాలఘుకాంతిలక్ష్మిఁగొని యయ్యరుణద్యుతిరత్నరాజముం
జాలనమ్ముద్ధరించె హితచక్రముఖాబ్జము లుల్లసిల్లఁగన్. 142

[2] మ. మునుదానేగెడువేళఁ జీఁకటులఁ బైముక్కుఁకగాఁబంచి వే
చనుదేరం దము [3] గామినింబలె గుహాసద్మంబుల న్నావిలోఁ

1. ట-లో లేదు. 2. ట-లో లేదు. 3. చ.- కానివింబలె.

గాని ఝుంపంగని తచ్ఛిఖాగ్రహాట పుష్కలం పుల్కఁ గావించెనో
యనఁ జైప నిగిడెం గిరంబు లగకూటాభోగభాగంబులన్. 143

మ. సరవిం దాపురబానవ్మాగువ భాస్వద్రామపాదాప్తి భా
గ్యరమోత్కర్షము గల్గిఁ గర్కశమహాగ్రావస్థితు లౌ్వ ముఖ
స్ఫురణల్ప్రాల్చి సముజ్జ్వలావయవయై సొంపూనఁ నెత్తాప్రస్తదు
స్తరశాపాక్షరపంక్తినా వెడలె నంతర్మగ్నరోలంబముల్. 144

గీ. అట్టియెడఁ గాల్యకృత్యంబు లలనగతులఁ
గడపి నెవ్వగఁ గుముదినీకాంతయాత్మ
నెలకొనిన తాప మొరులకుఁ దెలియనీక
విభుని వరియింప సమయంబు వెదకుచుండె. 145

మ. అలఘుజ్ఞానతరంగరంగదళికస్యందిప్రవేందుస్పృహా
చల[1]షట్కంజభుజంగ జంగమగుణాంచత్కాంచనోర్వీధరో
జ్జ్వలలక్ష్మీ[2]వశగాంగ గాంగఘుం[3]వైశద్యాస్పదాభంగని
ర్మలచిత్తోజ్ఝితసంగ సంగరజయప్రాప్తిప్రహృష్టాగ్రునా. 146

క. అత్రిమునిపూర్వపర్వత, మిత్ర జగన్మిత్రబల[4]సమిత్రస్తగుహా
చ్ఛాత్రోత్కృష్టవితిహోత్రధ, విత్ర యస్తృణలవిత్ర వినయపవిత్రా. 147

[5]మాలిని. ఉదరదహరసద్మాభ్యర్గతోన్నిద్రపద్మా
పదయుగచిదమోఘాపాతిదివ్యాప్యతౌఘా
విదితశయనయోగావిష్కృతోద్బోధనాగా
హృదయ[6]నిటలసీమాహిండితాఘూర్ధధామా. 148

గద్య. ఇది శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవిందవందనసమాసాదిత సరసకవితారసోదాత్తదత్తనామాత్యసోదర్యమల్లనమంత్రివర్యప్రణీతంబైన చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

---

1. చ - షట్కాబ్జ. 2. చ - శుభ. 3. చ - వైషద్యాస్పదా. 4. చ - సన్మిత్రస్తగుహచ్ఛాత్రోత్కృష్ట. 5. ఈపద్యము ట - లో లేదు. 6. చ - నికటసీమా.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీరోగ [1]స్త్రీయోగప, ణాయితరోమాంచభావణనిరీక్షణ యా
మ్నాయమయభాషణ కృతా, ధ్యాయస్మృతనామధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

సీ. పరవాహినీనిజృంభణము మానుచుమేటి నిర్ణిద్రశరసమున్మేష వేది
చనుదెంచురాజహంసముల నేలెడుఱేఁడు కువలయామోదానుకూలవృత్తి
కమలాధివాసమై కనుపట్టుగుణశాలి మిత్రనిత్యావ్యాజలక్ష్మివిధాయి
సత్పరంపరకుఁ దేజంబు గూర్చుచు పెద్ద యతులవిధుప్రసాదైకపాత్ర
మఖిలభువనంబుపంకంబు లడఁచుసుకృతి, సకలఫలవైభవంబు లొసంగుదాత
చంచలారంభములు లేనిచారుమూర్తి, జగతి మించె శరత్కాలచక్రవర్తి. 3

చ. సరసవనాంతరాళవికసద్విషమచ్ఛదధూళికాపరం
పరలు మరుత్ప్రచారములఁ బైపయి నంబరవీథిఁ బర్వె పాం
డరజలదప్రకాండము లసంగఁ గనుంగొనవయ్యెఁ గానిచో
గరిమ వహించునే యవి జగజ్జనమూఢసితాభ్రసంజ్ఞలన్. 4

చ. సరసిజపాంసుసంవలితసైకతము ల్విలసిల్లునేఱులన్
శరదృతుభర్త నీరమయశాటిఁ దెరల్చినఁ జంద్రకావియ
స్తరులమఱుంగులం దగునితంబములో యనఁ బ్రాంతసీమఁ ద
త్కరనఖరాంకరేఖ లసఁగాఁ దెరతాఁకుడుజాడ లింపగున్. 5

మ. అకరు ల్విప్పులు తావిపుప్పొడి సముద్యద్ధూపచూర్ణంబు కే
ళికరాళీప్రకరంబు ధూమము మరాళీపక్షము ల్తాలవృం
తకము ల్గాఁ దగు రాజహంసతతిచెంతం బద్మిను ల్పూనుధూ
పకరండంబులువోలె సామిదళితాబ్జంబుల్ సరోవీథులన్. 6

క. శరములు గావున మీఁద, న్నురువులు నెలకొల్పె ననఁగ నుతిఁగని హరిదం
తరములఁ బూచినకనుములు, వరఁగె న్వలరాజు జల్లిబల్లెము లనఁగన్. 7

---

1. చ-టు-శ్రీయోగ.

గీ. దళులవిచ్చినకర్పూరంపుఁదరులఁబోలె, నురలుగంబూరములఁగాలికుప్పరంబు
తెగఁబాఱఁదగునేన్లతనునీటికగుకలంక, లడఁచుమానికి నుడుగరలని పెనఁగ.

చ. అలయుతిమాత్రనృష్టిసమయంబున నెప్పటియట్ల ధాత్రిపైఁ
గలయఁగఁ బర్వ లేక శశికాంతి నభస్థ్సలియందె పేరి యా
జలదపువేళ గూపడిన స్వచ్ఛతనుచ్ఛట గానవయ్యె నా
నలరె శరద్ఘనంబులు సితాంబుజపాండురచ్ఛవిన్. 9

ఉ. బాహుల మీఁగతిన్ ధరణిభాగమున న్నిలఁ జూపుచుండె వై
వాహికలగ్నయోగ్యశుభవాసరము ల్గనుదెంచిన న్మహో
త్సాహముతోడఁ జైద్యవసుధాపతి యాత్మకుమారమాళి కు
ద్వాహముసేయఁ బూనిక ముదంబు హృదంబుజసీమఁ దోఁపఁగన్. 10

[1]గీ. ఆప్తవర్గంబుతో రహస్యంబుగాఁగఁ, గొంతసేపు విచారించి కుండినమున
రుక్మబాహుప్రభునిపుత్రి రుక్మగాత్రి, కుముదినీకన్య యునికి భావమునఁ దెలిసి.

చ. తమకుఁ బురోహితుం డగుపితామహసన్నిభు గాలవాఖ్యసం
యమిఁ గదియంగఁ బిల్చి విమలాత్మ విదర్భధరిత్రి కేఁగి సం
భ్రమమున రుక్మబాహునరపాలశిఖామణిపుత్రి యైనయా
కుముదిని ధృష్టకేతువునకుం దగ వేఁడుము పొమ్ము గొబ్బునన్. 12

చ. అనవుడు నట్లకాక యని యమ్ముని కుండినరాజధానికిం
జని తనరాకఁ భీమనృపచంద్రతనూభవుఁ డైనరుక్మబా
హునకు దెలిఁగింప నాతఁడు సముత్సుకుఁడై యెదురేగి యగ్రపూ
జన మొనరించి తెచ్చి మణిసాంద్రహిరణ్మయపీఠి నుంచినన్. 13

గీ. కుశల మడిగించి యమ్మునికుంజరుండు, కువలయాధీశ నీపుత్రిఁ గుముదినీల
తాంగి శిశుపాలనృపతినిజాత్మజునకు, నడిగి రమ్మని ననుబంచె నాదరమున.

[2]మ. జననాథాగ్రణి యేమిచెప్పుదు భుజాస్తంభోరుకుంభీనసా
భినవత్ఖేళశిఖాయితాసిముఖనిర్భిన్నారియా నాకుమా
రుని[3] యౌదార్యము రూపురేఖయును నోర్పు న్నేర్పుఁ గారుణ్యవ
ర్తనముం గీర్తనము న్బలంబు చలము న్రాదెట్టిరాచూలికిన్. 15

---

1. టలో 11–12–13 పద్యములకుబదులుగా; వ. విచారించి రుక్మబాహునిపుత్రి యునికిఁ దెలిసి నిజపురోహితుం డగుగాలవాఖ్యునిం బంచిన నతండును జని భీమనృపతనూభవుం డైనరుక్మ బాహునిం గని. అనువచనము గలదు. 2. ట-లో నీపద్యము లేదు. 3. చ-యౌదార్యమవార్య ధైర్యమును.

క. కావున నీపుత్రికి వసు, ధావలయమునందు వాఁడె తగు వరుఁ డీఁక నీ
వేవిధమును దలఁపక పృ, థ్వీవల్లభ యతని కిమ్ము వే యేమిటికిన్. 16

చ. అనుటయు రుక్మబాహువసుధాధిపుఁ డాప్తసుహృజ్జనంబుతోఁ
దనయవివాహకృత్య ముచితస్థితి నెంతయుఁ దెల్పి వారిచే
ననుమతుఁడై ప్రమోదమున నమ్మునినాథుని వెంటఁ జేదిరా
జునకు నిజాప్తమండలికి శోభనలేఖలు పన్ప నచ్చటన్. 17

[1]క. చేదిధరాధవుఁడును స, మ్మోదము రెట్టింప బంధుముఖ్యుల మగధా
శాదివసుధాధినాథుల, నాదరమునఁ బిలువనంపి [2]యతివేగమునన్. 18

గీ. శుభముహూర్తంబునం దాత్మసుతయుతముగ
ధారిణీసురమంత్రము ల్పేరఁటాండ్ర
ధవళములు నాదములును వాద్యములరవళి
బోరు మని మ్రోయ నాత్మీయపురము వెడలి. 19

[3]సీ. పాదాతకరకుంతపటలఘూర్ణనధూతరథకేతుపత్రాక్తికవ్రాతరజము
కూబరఘూర్ణనక్షుణ్ణవారణఘంటికావద్ధరాగనికాయధూళి
నవ్యకటౌఘఘూర్ణనప్రోత్థహయగళార్పితధామమరకతరేణువితతి
వల్యాణఘూర్ణనప్రస్ఖలద్భటవరాళిరత్నగోమేధికవ్రజపరాగ
[4]మలమఁ జిత్రాకృతిఁ దనర్చు నంబరంబు, తనకు దిక్పద్మనయన లెత్తిన మెఱుంగు
లడరు మంజిటి వన్నె యుల్లడయనంగఁ, దనరనొయ్యనఁ గుండినమునకుఁ జనిరొ.

ఉ. అంతకు మున్న భీమవసుధాధిపసూతి చమూసమేతుఁడై
యెంతయు వేడ్కతోడ నెదురేగి రయంబునఁ దోడి తెచ్చి గే
హాంతికకేళికావనమునందుఁ దగ న్విడియించి వారికిన్
సంతస ముప్పతిల్ల నుపచారవిధు ల్నవరించుచుండఁగన్. 21

ఉ. ఆవిధ మెల్లఁ బ్రాణసఖు లారసి వచ్చి యెఱుంగఁ బల్కఁ జిం
తావిలచిత్త యై కువలయాధిపునందను కూర్మిబోటిచే
నావనజాక్షసూతికిఁ దదన్యకరగ్రహణానపేక్షయుం
గేవలసాహసైకనిజకృత్యముఁ దేటగఁ దెల్పి పంచినన్. 22

గీ. జనవరేణ్యునియత్నంబు వినినితాంత, దుఃఖితుండయ్యు సతేఁడు వధూవయస్య
వచనముల చేతఁ గొంతయాశ్వాసమంది, చైద్యబలసంకులారామసరణి వెడలి.

1. ట - లోనీపద్యము లేదు. 2. న - యతిమోదమునన్. 3. ఈపద్యము ట - లో లేదు. 4. ప - మునులచిత్రాకృతి.

క. ఆపృథ్వీరమణుండు పు, రోపాంతంబునకు వచ్చి యొకచక్కటి ల
క్ష్మీపద్మముఖీసద్మము, లోపల నున్నట్టివిజయులోలుని గనియెన్. 24

చ. కనుఁగొని బాష్పపూరకలిక ల్కనుఁదమ్ముల నిండ దాయఁగాఁ
జనుటయు నాతఁడుం గదిసి చాఁగిలి మ్రొక్కిన గ్రుచ్చి యెత్తి నె
మ్మనమున హర్షచిత్రములు [1]మల్లడిగొట్టుచునుండ నొక్కచో
ననితరవాస మైనవిమలావనియందు వసిం[2]చె నత్తఱిన్. 25

శా. శైనేయాత్మజుఁ డామురారిసుతు సాశంకంబుగాఁ జూచి యో
యీ నిట్టూరుపు లేల పెల్లడరె మే నేలా కృశంబయ్యెఁ గన్
గోనల్ కెంజిగిఁ బూనె నేమిటికి నాకుం జూడ నీతీరు విం
తై నేఁడిచ్చటఁ దోఁచె నీదువిధ మాద్యంతం బెఱింగింపుమా. 26

సీ. అనఁ జంద్రభానుఁ డిట్లనియె నాఁడు మయూరములఁ బట్టుటకు మనము చనియుఁ దనిఁ
గనవాసి యొండొరుఁ గానంగ లేక పోయిన నంతఁ జింత నే నిచటఁ జేరి
వీణారహస్యంబు వీరసేనునిఁ గూడి తుంబురుచే విరితోఁటలోన
నభ్యసించుచునుండ నచటికిఁ గుముదిని యే తేరఁ గంటి నాయిందుముఖియు
ననువరించెద ననుచునుండఁగఁ దదీయ, జనకుఁ డాచైద్యసూతికి సంభ్రమింప
వారు నే తెంచి యావనవాటి విడియ, నేనచటువాసి వచ్చితి నిటవయస్య.

గీ. అనుచు నాద్యంత మేర్పడఁ దన తెఱంగు, దెలుప నాశ్చర్యవారిధిఁ దెప్పఁ దేలి
యామురాంతకసుతునితో నాత్మచర్య, విజయులోలుండు పలుకు సవిస్తరముగ.

మ. అటు లాబర్హిణము ల్వనం దదనుయాత్రారంభము ల్మాని య
చ్చట నిన్నుం గన లేక ఖేదదళితస్వాంతంబుతోఁ గుంది యు
ద్భటహర్యక్షమృగాదనంబు లగు కాంతారంబుల న్దైవసం
ఘటనం బాంధులఁ గూడి యొయ్యనఁ జనంగాఁ గొంతకాలంబునన్. 29

వర్షాకాలవర్ణనము.

శా. హంసోచ్చాటనమంత్ర మంగభవసాహాయ్యంబు కాదంబినీ
సంసద్వైశసనంబు భాస్కరతిరస్కారంబు ఘర్మచ్ఛటా
సంసారాపగమంబు పంకజతమిస్రా వేళ విశ్వంభరా
సాంసిద్ధ్యంసన మంబుదాగమము దీప్తంబయ్యె నుర్వీస్థలిన్. 30

---

౧. మల్లడిఁ బెట్టుము. ౨. చ - వసింపు.

చ. సముదసుమాయుధారి కాగణము శంబరవైరిసినంబు లాడఁగా
సుమయపుజక్కులీఁడు హరిచాపపుగోణముఁదాల్చి మబ్బుజొం
పముగాను బెట్టిదంపుటురుమల్లొఱయించుచు మ్రోలనిల్వఁ బ్రా
ధనికపయఃకణార్ద్రనసుధాతలవిస్ఫురదూష్మధూపముల్. 31

[1] మ. అలజీమూతకిశోరకుండు నవవర్షాత్రుల్దిగంబాఱగ
ద్దిలుదంభంబునఁ బోరువెట్ట గగనశ్రీధాత్రి క్రొమ్మించుచే
ములచే నుగ్గిడ నొల్కి తచ్ఛకలసందోహంబు వర్షోపల
చ్ఛలన వ్రాలెనొ కానిచోఁ గరఁగునే సంతప్తభూసంగతిన్. 32

మ. స్తనితంబు ల్విని భీతినభ్రతటినీచక్రాంగము ల్టెంకికిం
జనుచోఁ దద్రయవాతజాతహతపర్జన్యావలీసంధులం
గనుఁగొన్నైన తదీయహేమమయపక్షచ్ఛాయలో నాఁగఁ బై
కొనియె స్తట్టముగాఁగ నెల్లకడలం గ్రొమ్మించు లక్కారునన్. 33

చ. తొలుకరి నంబుదాళి శరధోరణి నింపుచు రాజహంసమం
డలముల నాక్రమించిన నడంకి ధరంగలరాజహంసమం
డలములు [2] క్రౌంచగహ్వరముసఁ డాఁగె ఘనార్తి జనించె నేని నీ
చులకడకేగరే నిజవిశుద్ధతఁ జూడక యెట్టివారలున్. 34

చ. హరిహయుఁ డభ్రవీథిఁ జెలువారెడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగ నెత్తి తానసమకాండమహోన్నతిఁ జూప ధాత్రిపై
హరిహయరూఢిఁబూనిన యనంగుఁడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగ నెత్తి తానసమకాండమహోన్నతిఁ జూపె నీసునన్. 35

క. ఎచ్చటఁ జూచినఁ దఱచై, పచ్చిక కన్పట్టె ధాత్రి బహుళాంబుదని
ర్యచ్చటులజలమయంబున, సచ్చగు శైవాలరేఖ లడరె ననంగన్. 36

[3] చ. సమధికవక్రలీలల దిశాతటిపైముఖఫేనకందళం
బుమియుచు [4] సింధుపుప్పుటురవోద్ధతి మీఱి నవాగమాలికా
దమన మొనర్పఁగా నపుడు ధాత్రి వహించెఁ గదంబసూతనో
ద్గమకమనీయసూనకళికానికురుంబకశాప్రకాండముల్. 37

చ. విడువని వేల్మై ఘటముల వ్రేలఁగఁగట్టినరీతి వర్షముల్
జడిగొననాసుచుం గుతికిలంబడి తెక్కలునిచ్చి పజ్జలన్

1. ఇదియుఁ బైమూఁడుపద్యములును "ట" లో లేవు. 2. క - క్రౌంచభాగమున
3. ట - లో నీపద్యము లేదు. 4. చ - సింధుబాలలురవోద్ధతి.

నడఁకెడు పిల్లలం బొదివి [1]పస్తులుగట్టినదుష్టక్రమీనఁ బు
ష్పడుగరుపాలఁ గోటరిపుఁబొంతల డాఁగెఁ బతంగసంఘముల్. 38

[2]సీ. అసటిలో దిగఁబడి విసికి వెల్వడలేక పొలుఁగప్పి పాలమగ్గఁ బిలుచువారుఁ
గతియ చేపడిఁ బదాగ్రములుజిడ్డునబాఱఁ ద్రాంతభూజము లూఁతపట్టువారు
నెదురుపానకుఁ దలనొత్తక యేగుచో ముందఱగానక మ్రొగ్గువారు
గొబ్బున జల్లు పైకొన్నఁ జెట్లనుజేరి సంగుళ్లు ఘనమైన సడఁకువారు
నయి ముదురుజంబుగూడలఁ బయి ధరించి
యొక మొకించుక గానరా ముసుఁగు వెట్టి
కేలనొరచ్చు [3]పుడత్రాళ్లు ప్రేలుచుండ
నత్రుగతి నధ్వగులు త్రోవ నడచిరపుడు. 39

తిరుమలయాత్రావర్ణనము.

గీ. వార్షికదినంబు లిట్లు దుర్వార లీల, ధర విజృంభించు వేళఁ బాంథవ్రతాన
సహితముగ నేను పెక్కు దేశములుగడచి, యంతఁ జొపంగ మార్గమధ్యంబునందు.

[4]సీ. అనశనవ్రతముచే నతుల కార్శ్యంబునఁ గనుపట్టునోరిబీగములవారు
మ్రొక్కుఁదీర్చుటకునై మూఁకమూఁకలుగూడి యేతెంచుతలమోపుటింట్లవారుఁ
బ్రాణముల్ వీడికిటఁబట్టుకయిట్టట్టు దెమలని [5]శిరసుకోడములవారు
దైహికాయాసంబు దలఁపక నొర్లుచు నడతెంచుపొరలుదండములవారు
నామటామటమ్రొక్కువారపసుగునడుగు, దండములవారుమిగులసందడిఁయొనర్ప
నడరి పన్నగసార్వభౌమాచలేంద్రుఁ, గొలువఁగోటానకోట్లు పెన్గూటమరుగ.

గీ. ఏను వారలతోఁ గూడి యెలమి దిగున, తిరుపతికి నేగి యాత్వాతితీర్థవారిఁ
దానములునల్పియుచితకృత్యములుదీర్చి, సంతసంబునసప్పురాభ్యంతరమున.

సీ. పైఁ బొల్చుతోలుద్రాఁచుపడఁగయూరుపుఁ బొగల్నాభిపంకజమిళిందములు
ఘనతటగ్రావభాగంబున కాజానుఘటితహస్తం బజగరముగాఁగ [గాఁగ
మలఁచి తలాడగా నిలిపినవలకేలినఖరుచు ల్తాళికుంభములుగాఁగ
నోరగాఁ గుడివంక కొఱగుకాన్తుభరుచి శ్రీనత్సఘనతటిప్రేంఖగాఁగ
రాత్రిఁ బవలును జారునేత్రద్వయంబు, పాదసంవాహనక్రియాపరవశకమ
[6]లోరుతలకుముదాబ్జధీశారిగాఁగ, పవ్వఁ బవళించియున్న గోవిందుఁగొలిచి.

---

1. చ - పత్తులుపొట్టులఁగట్టిచేన. 2. ట - లో సీసపద్యము లేదు. 3. చ-పెదవాళ్లు.
4. ట - లో నిదిమొదలు 45 - వ పద్యమువఱకు లేవు. 5. చ - సింసుకొండెములవారు.
6. ట - . . . [illegible] గాఁగ.

క. చకచకలు గలుగు నలిమే, చకకచ లిరుగడలఁ గలుగు సౌధశిఖావీ
థికలు గనుఁగొనుచుఁ దత్పుర, నికటోర్వికి వచ్చి యుపవనీభాగమునన్.

సీ. చేమాకుతాళముల్పెలఁగరొండులఁ జేతులుంచియందఱ వెక్కిరించికొనుచుఁ
బజ్జఘూపమున దీపపుఁగోల రాఁజ హస్తముసాఁచి జేగంట చఱచికొనుచుఁ
దల యోరగిలఁగ్రుంగి తప్పెట గతికి వాయించి గంగెద్ల నాడించుకొనుచుఁ
దిరువడిసానుల బెరసి గంటలు మ్రోయ బోడచప్పరముల నాడికొనుచుఁ
ద్రోవఁ గూర్చుండి [1]బొంతలు మ్రోలఁబఱచి
ముదురుబెండల కోరగా మునుఁగుఁజేర్చి
పట్టెదండలు మొఱయించి పాడుకొనుచు
నలరు దాసళ్ల వీక్షించి యాక్షణమున. 45

గీ. పంకజేక్షణు మురవైరి భక్తసులభు, వేంకటస్వామి వీక్షించు వేడ్క హృదయ
పద్మమునఁ దొంగలింప సంభ్రమము మెఱసి, యామహీధరమెక్కితినట్టివేళ.

[2]సీ. చెక్కుల మకరికాచిత్రము ల్గరఁగంగఁ గలయనూర్చుచు సారె నిలిచినిలిచి
కటులభారమున వెస్కకువీఁగి యందంద [3]పతులయంసము లూఁతపట్టిపట్టి
తరులనీడలు చేరనరిగి నెచ్చెలివీచు సురటితెమ్మెరలకుఁ జొక్కిచొక్కి
పాదాబ్జములుతొట్రుపడఁగ జానువులూఁదియెక్కుడుదగ మెట్టు లెక్కియెక్కి
వలుదగుబ్బలఁ జెమటలు వడియఁబయట
లుబ్బనొత్తుచు నున్నని యూర్చియూర్చి
యలఁతఁ దూలుచు వ్రాలుచు నలఘుహర్ష
జలధిఁ దేలుచు సోలుచు జలజముఖులు. 47

ఉ. మందలుగూడి యెక్కి రతిమంజులవంజులకుంజమంజరీ
బృందమరందబిందులహరీబహురీతిసగీతినందదిం
దిందిరవందితుందిలనుతిప్రతికూజదళిందకందరా
మందసరజ్ఝరీఘుమఘుమధ్వనిజాలము శేషశైలమున్. 48

క. తళతళన వెలుఁగు నిందూ, పలఫలకననీపతత్ప్రబలబహుళహారి
సాంయఝురీవలయదరీ, నిలయసరీసృపఫణామణిద్యుతు లచటన్ 49

గీ. శబరకాంతాకుచాగ్రసంసక్తగైరి, కాంకనంబులు జనుల నద్దాఁచు నచట
ధాతుకృత్యంబులౌట చిత్రంబె వాని, కతనుభావార్తకర్శక్యప్రవృత్తి. 50

---

1. చ - బట్టలు. 2. ట - లో లేదు. 3. చ - పరులయంసము.

సీ. నాళీకకాసారకేళీకలితసారనాళీకసత్తీరనాళికేర
మాలీనమకరందధూళీనతమిళింద కేళీనవాసంవశాలిఝంప
మేలాలతాలోలదోలాలసమరాళబాలాలసుము దాలవాలసాల
మాలాపయుగసంగఖేలాపరనశాంగలీలానవవిహంగజాలగంగ
మసురవరతనుకరతనునమితనుమిత, ము దితకలరవకలరసముఖరశిఖర
తిలకసురుచిరతరుచరగళితలలిత, సుధురసుధుసపాళి యొంకుధరమూళి. 51

చ. ఉరుతరకందరానిపతితోత్పతదంబుఝరీలవంబులం
బరఁగు సుదగ్రఘోషమయి పాపవినాశన మానగంబు సొం
పరయఁగఁగోరి యేపతితులైన జవాకృపు లేగుదెంచినఁ
దరనత నూర్ధ్వలోకము లొసంగుదు నేనని తెల్పుకైవడిన్ 52

సీ. కమలాకరతఁ దాను యనురు నింతియు కాని క్రుంకువారికి సిరు ల్గూర్పఁగలదె
కువలయోద్ధతిఁ దాను కొఱలు నింతియుకాని చేరువారికి ధరఁ జేర్పఁగలదె
యుత్కలికలఁ దాను యొప్పు నింతియుకాని కనువారికిముదంబు లునుపఁగలదె
యమృతసంగతిఁదానుయలరునింతియుకాని [illegible]చువారికిముక్తిఁదార్పఁగలదె
యితరతీర్థంబు లెందైన నీసరంబు
పగిది నని విశ్వభూజను ల్పొగడ నన్న
గమునఁ [1] జెన్నొందు స్వామిపుష్కరిణియుచట
దానమొనరించి యుచితకృత్యములఁ దీర్చి. 53

క. [2] వారాహమూర్తికి నమ, స్కారం బొసరించి సంతస[illegible] దత్కా
సారంబు వెడలి మురహరు, నారాధింపంగఁ దలఁచి [illegible] జన నెదుటన్.

సీ. ప్రాకారఖచితహీరప్రభాచయదేవతాధునీబుద్బుదత్కారక[illegible]
గోపురేంద్రోపలాంకూరవిభాజాలయమునారథాంగదహస్కు[illegible]
కేతుగోమేధికద్యోతసరస్వతీప్రోదినీశైవలదభ్రమలము
శిఖరాబ్జరాగరోచిః ప్రతానహిరణ్యవాహోత్పలస్నీలవారిదంబు
భక్తలోకైకభరణంబు పరమపావని, కలుషసంతానహరణంబు ఘటితనుజన
నిచయసంస్కృతితరణంబు నిర్జరశర, ణంబు వేంకటపతిశరణంబు దనరె. 55

సీ. అట్టిమురవైరినగరికి నరుగుదెంచి, వితతభక్తిఁ బ్రదక్షిణవిధు లొనర్చి
యావరణదేవతలనెల్ల ననుసరించి, గర్భగృహమున కేగి యుత్కంఠ మెఱయ

[1] [illegible] - నెలవొందు. 2. ట - లోనిటియుఁ బైపద్యమును లేవు.

సీ. ఇలఁ జూపువల చేయి వెలిదమ్మికనుదోయిఁ జెలఁగువానిఁ బయోధిమెలఁగువాని
దట్టిఁ జేర్చిన వంకి గట్టుమీఁదటి కెంకిఁ దనరువానిఁ బురారి నెనరువాని
నెమ్మెపెంపొదవఁగేలు నెడఁ జేరిచిన యాలు నెసఁగువాని శుభంబులొసఁగువాని
నిండుబంగరుపట్టు కొండవంచిన మెట్టు వెలయువాని శుకాత్మ నోలయువాని
చికిలిజిగిచుట్టుకత్తి జేజేలుబత్తి, నెఱపువాని సురారులఁ బఱపువాని [గి.
వేంకటస్వామిఁ గనుఁగొని వినయవినమి, తాంగవైఖరి మెఱయ సాష్టాంగ మెఱఁ

శా. కాల న్మత్తగజాలు వేఁడిచలువల్ గ్రమ్మించుకన్దాలు కెం
గేలం బట్టినచుట్టువాలు నెడచక్కిం గల్మిప్రాయాలు నే
వేళన్ భక్తులఁ బ్రోచుమేలు తెలిదీవిం బొల్చు పెన్బ్రోలు ని
న్నేలం బాయనివేల్పుచాలు గలసామిన్ వెన్నునిం గొల్చెదన్. 58

శా. ఆర్తత్రాణపరాయణాయ భువనైకాధారభూతాయ సం
వర్తాంభోనిధిమగ్నభూభరణకృద్వారాహరూపాయ దో
ర్వార్తాభీతమహీసుతాయ శిశుతావ్యాపారనశ్యత్ఖ్రణా
వస్తక్రూరనిశాచరాయ దివిషద్వంద్యాయ తుభ్యం నమః. 59

చ. అని కొనియాడి తత్పదయుగాబ్జపవిత్రితతీర్థవారి లోఁ
గొని గతకల్మషుండనయి కోవెల వెల్వడి [1]బిల్వపాండవా
దినిఖిలతీర్థపంక్తుల క్షితిత్రిదశోదితరీతి భక్తి మ
జ్జనమొనరించి యర్థవిధి నల్పి క్రమంబున నేగి చెంగటన్. 60

సీ. కేరిక్కరాజాల నూరిననీ రేఱులై తూఱ నీరికలైనచోటఁ
గ్రేళ్లుబ్బి సెలలు దాఁకిననుర్లు నెత్తాల నలరుకానలఁ దారు తలిరుఁగత్తి
త్తేని [2]బాబాలేఁతతెక్కసోఁకులసారెఁ దలఁకునీరంబుల నొలుకు తెలిసి
రంబుతోఁ దనరనొరలుక న్నెక్రొన్నన తేనెసోనల నసలైన నేలఁ
దొలఁకుకొలఁకులకెలఁకులఁ దళుకుగులుకు, నున్నతి న్నెలఁ దరలకనూలుకొనిన
[3]కిన్నెరకలకలంబుల కేకికరుతు, లూనుచుండెడు తుంబురుకోనడాసి. 61

లయగ్రాహి.
రేవగలు తీవిగల తీవననదీవిలయ కైవెఱచి పోవుటిరు లేవలనఁ బ్రోవం
[4]గేవలముకీవిఁగను కావియొలమావితలి రోవరుల సావిఁదగు లేవిరులలోనం

1. చ - ట - భిల్లపాండవాది. 2. చ - బాబాచాలు. 3. చ - ట - కిన్నరీకలకలమూలకేకి
కుక, కోకరతులూను తుంబురు కోనలోన. 4. చ - ట - గేవలముకీవిగను.

దావలముగా వదరుప్రావిలుతుమావుఁ విరావముల[1] తావులగుక్రోవులకుఁగ్రేవం
దావితావబావిచలి రేవులసమీపమధుపావళివళావళులచే వెలయుత్రోవన్.

క. [2]కంజరజఃపింజరతరు, కుంజరటదళిస్వనానుకూలనిగుంజ
న్మంజీరపుంజరంజిత, మంజులసింజారవంబు మల్లడిగొనఁగన్. 63

శా. రావే యౌవనమాలికా పొనలు చేగంబోకువే మల్లికా
యేవే బంతులు పద్మినీ యిచట లేదే తేనె వాసంతికా
తీవల్దాఁటకు చంద్రికా యటవిరుల్దెమ్మిందిరా యంచువ
న్యావీథి న్విహరించు తొయ్యలుల వాక్యంబుల్విన న్వచ్చినన్ 64

శా. ఆనాదంబు హృదంబుజాతమున కాహ్లాదంబుఁగల్పింప నే
నానాసూననికుంజపుంజములలోనం దూఱి యచ్చోటన
మ్లానామందమరందబిందురతిలీలాడోలబాలాళినీ
గానాధీననవీనసూనలతికాగారాంతరాళంబునన్. 65

శా. కర్ణాంతాయతనేత్రకోణరుచు లగ్రక్షోఁణిరా[3]ణింప సౌ
వర్ణాంభోజముఁ గేలఁ ద్రిప్పుచు నటద్వక్షోజయై బాలికా
తూర్ణాందోళితడోలికాంతరమునం దూఁగాడు చొక్కింత సౌ
ఖ్యార్ణోరాశిఁ జెలంగఁ గంటి నని యత్యానందముం జెందుచున్. 66

క. ఏలాయుతడోలాయుత, లీలాయతనంబుకడ నళిభ్రమకరళో
భాలాలసఖేలాలస, బాలాలసమాన దృష్టిపథమున నిలువన్. 67

క. వనితాజనతావినుతా, ననతామరసంబు మలఁచి నను నాచెలి భా
వినితాంతావనితాంతా, వనతాంతాపాంగకోణవైఖరిఁ గనుచున్. 68

సీ. పలుచనిచెమటగుబ్బలనంటిమూఁపునఁ [4]దొలఁకుపయ్యెదఁజక్కఁద్రోచిత్రోచి
పిఱుఁదునూఁగెలలూఁచుతెఱవలకై మోముమలఁచినిల్వుమటంచుఁబలికిపలికి
చేరులంటఁగఁ బట్టిచికిలిమట్టెలు మ్రోయనుర్వరమునివ్రేళ్ల నూఁదియూఁది
కౌను నిక్కఁగ నొండుకరమున వేనలిసవరించుచును దిగజాఱిజాఱి [లు
తత్తఱంబునఁబదములుతడఁబడంగఁ, బిఱుఁదుప్రేఁగునఁజిఱుదొడల్బైలుకదిశ
చెదరిచూచుచునూర్పులుచెదరడిగ్గి, యలరుజెలమావిపొదదండకరిగినిలిచి.

చ. అలరులతేనెఁ[5]గ్రోలి తమి నాడెడు తేఁటుల ఱెక్కసోఁకుచే
నలఁతిగఁ బాయకైన తలిరాకులసందులఁ జిత్తజల్లుగాఁ

1. చ-తావులను. 2. కంజరజఃపింజరతర. 3. చ-రాజింప. 4. ట-దొలఁగు పయ్యెద. 5. వా-గ్రోలుతమి.

పోలయుఁగ నాపయిం జిగురుఁబోఁడి కటాక్షచయంబు నించెఁ బూ
విలు గొని పంచసాయకుఁడు వెంటనె క్రొవ్విరితూపులేయఁగన్. 70

క. మఱువెట్టి చూచు నేత్ర, మ్మఱఁజూచినడాఁగుఁ జెంత[1]మగువలఁ గని నా
తెఱఁ గడుగు మగుడఁ గనున, త్తఱి నాకలకంఠి మన్మథవశాకృతి యై. 71

ఉ.[2]ఆయలివేణికిఁ లెఱిఁగి యంతట నెచ్చెలి చేరి యక్కటా
యోయెలనాఁగ యింతతడ వొంటిమెయిం దరుణు ల్వనంబులో
నూయెలలూఁగు వేడుకల నుందురటే మనవారలెల్ల న
ల్లాయెడ నున్నవారు పదవే యని పల్కెఁగ నాక్షణంబునన్ 72

గీ. సామిసందష్టశశియైన సైంహికేయు, నగ్రమునఁ బూనితనరుమహాబ్దమనఁగఁ
గ్రాంతదంతనితాంతోగ్రకరముతోడఁ, గరముభీకరముగ[3]నొక్కగంధకరటి.

[4]సీ.కటనిస్సృతమదాపగావీచికణములకరణిఁ బైపైభృంగగణము లడర
గాఢపూత్కారవే[5]గవిశీర్ణకుంభముక్తారీతి హస్తశీకరము లొలుక
సౌరధునీమధ్యసంభిన్నయమునానుకారియై రదయుక్తకరము దనర
సకలజంతుక్షోభసంధాయిధూమకేతుస్ఫూర్తితో నత్తుతోఁక యనుర
న్నోరమై శైలములఁ జెక్కలొరసి కొనుచుఁ
జేఁగ[illegible] సాఁకె నలుగుచు వేగ నరిగి
తరువు లగలించి యెత్తుచు దరిమొడుచుచుఁ
గ్రూరగతిఁ దద్వనక్షోణిఁ జేరుటయును. 74

సీ. తద్ఘనాఘనఘనోద్ధత్యవిస్ఫూర్తికి హంసకప్రచయ మందంద తూల
నామహోదారసారంగంబురవళికిఁ గర్ణికాజాలంబు కంపమొందఁ
దద్దుష్టకుంభినీధవమాళిదుర్మదోగ్రతకు రత్నాకరరశన దలఁక
నామత్తమాతంగభీమవృత్తికి నగ్రహారనాయకమణు లవిసి చెదరఁ
గొను లసియాడ జఘనము ల్గదలఁ బాద
పద్మములు దొట్రువడఁ [6]గచభరము లులియ
నూరువులు సందడింపంగ నుత్పలాక్షు
[7]లెడనెడన పాఱి పఱవ నయ్యిందుముఖియు. 75

1. చ - ట - మగువఁబిలిచి. 2. చ - ఆయెలనాఁగ. 3. ట - వచ్చెగంధకరటి.
4. ట - లో సీపద్యము లేదు. 5. చ - వేగక్షరత్కుంభ. 6. చ - గచభరములొరుల.
7. చ - ఎడనెడఁబఱవనంత.

చ. ననుఁగని మున్ను కొంత వనినాటఁగఁ జూచుటఁ జేసి లాఁగునాఁ
డనక మృణాలనాళమృదుహస్తము లెంతయుఁ జాఁచి కౌఁగిటన్
న్నిసిచి యొకింతయుం బెలుపసేరనిసొగ్గఱపోయియొ గిఁగొ
వనమదహస్తి హస్తి యని పల్కుఁ బలంకుదొలంకుపల్కుగన్. 76

ఉ. ఆపువుఁబోఁడి యీగతి భయంబునఁ గౌఁగిటఁబొచ్చి పల్కు నే
నేపరిపాటినైనవగ నెంచక కేవలత్వ్వయాసునెూ
దోపచయంబుఁ గంటి మఱి యున్నదె ధాత్రి హాలాదనాస్పదో
పావరిరంభసంభ్రమజసౌఖ్యముకంటెఁ బ్రమోద మేగికిన్. 77

క. అడ తెడలఁబలికి యప్పుడు, జవి నుకు మని సారె వెన్నుఁదట్టిచి యోయిమి న
ప్పడఁతుక నెత్తికొని రయం, బడరఁగ నేనొక్కకడకు నరుగుచు నెడుటన్.

ఉ. వామనతీర్థతీర మనివారణవారణవారణఘనో
చ్ఛామహితప్రచార మురుసారసపారసపారసంభ్రమో
ద్దామతరంగవారము సదానవదానవదానవర్తిత
శ్యామలమూర్త్యుదారము శుభావసభావనభావనారమున్. 79

క. కని యుత్కలికోజ్జ్వలమై, ఘనరససంభరితమై ప్రకంపనయుతమై
వనితామణిచిత్తముగతిఁ, దనరెడు నాసరసిఁ దఱిసి తత్తీరమునన్. 80

సీ. పయినాడు తుమ్మెదపదువు క్రొంబొగలతోఁ బాటలకుసుమనీపములు వెలుఁగ
నానందనిభృతకీరాదిచిత్రంములతోఁ బొలుపుచిగురుంటాకుపటము లెసఁగ
వ్రాలెడు గెలబోదకీలుడాంబురలతో స్థూలరంభాతరుస్థూణ లలర
సకృదాగతార్కభాస్వర్ణశృంఖలలతో నలకలిదీపముల్ యొప్పులునవర
నరుణకాంతాగ్నిపతితసితాభ్రధూమములు[1] వచునొప్పుపొదరింటలలరఁబొల్చి
కురులెనయదువ్వి చెమటార్చినరులదీర్చి, బుజ్జగించిమురిపంబునఁ బొదలునప్పుడు.

ఉ.[2] అగజరాజ మధ్యవిపినాంతవశావశవిశ్రమైన నిజే
చ్ఛాగతి నేగఁ దత్సఖులు చంద్రముఖి న్వెదకంగ నచ్చి త
ద్భాగమునందుఁ గన్గొని మునంబునఁ దోడ్కొనిపోన నావనా
భోగమునందు నిల్వ కెడఁబొక్కుచు నంగజుబారిఁ జిక్కుచున్. 82

సీ. తలిరుటాకులమీఁద నొలుకు తేనెలఁజూచి పల్లవాధరి లేతపలుకుఁదలఁచి
మెట్టుతమ్ములమీఁద మెలఁగు తేఁటులఁజూచి సరసిజవదన ముంగురులుదలఁచి

1. చ - నవరు. 2. చ - అగజరాజమధ్యవిపినాంతవశావశవిశ్రమై.

యొసఁగఁ జూపుమిూఁద నలరుక్రొమ్మెఱుఁగుఁ జూచి నతలతామధ్యమనాభిఁ దలఁచి
పుష్పగుచ్ఛములమిూఁదఁ బొలయుపుప్పొడిఁ జూచి గుచ్ఛనద్యోజపైకొంగుఁ దలఁచి
తగులు నెగులును దిగులునునుత్తలంబు, సలుకునులుకునుదలఁకును నాదరంబు
నునయమునజనింపఁ దస్వేదమధ్యసీము, సంగనామణి వెదకి కానంగలేక.   83

ఉ. వేసరి పాటుతో సఖుఁడు నెవ్వడి యొయ్యన శేషభూమిభృ
ద్భాగము జేరి యాకులత దార్కొనుచిత్తముతోడఁ గుందునన్
దోఁగెఁ గూడి యసమ్మగులు దోడ్కొనివచ్చిననప్పుడేను ని
న్నిగుడిలోనఁ గాంచితిఁ జెలీ యని యంతయుఁ జెప్పి వెండియున్   84

సీ. గాజుకుప్పెలనంటి గబ్బిగుబ్బలుగోర నంటిన ప్రీలుఁగా యనుచుఁ గొంకి
దిరిసెనపూవంటి తేనెసిగ్గు కేలనలమిన వాడుఁగా యనుచుఁ గొంకి
కంబుచక్కరనంటి కప్పుసూతెఱ నానిసఁగరఁగుఁగా యనుచుఁ గొంకి
చికిలియద్దమునంటి చిన్ని నెమ్మోముమూర్పు లడరినఁ గందుఁగా యనుచుఁ గొంకి
తళుకు నెలకూన లునుపక తనివితీఱఁ, గౌఁగిలింపక కెంపులు గలుగ నిడక
నలరుపఱపులు గ్రొత్త కంపింపకనుచు, నూరకే మోసపోయితి నోవయస్య.

క. అని యావృత్తాంతం బెప్పుడు, దనవృత్తాంతంబుఁ దెలుపఁ దమ్ముఁడుఁ దానున్
జననాథవరాళి యెుంతొరు, పనునయమునఁ గలఁకఁ దేఱునంతటిలోనన్.

సాయంకాలవర్ణనము.

మ. కలయ న్నీడలు తూర్పుసాఁగె నళినవ్యూహజాతముల్వాడెఁ గొం
దలమందెన్, కవజక్కవ ల్తరణికాంతశ్రేణి చల్లారె మి
న్నులనేగం బులుఁగు ల్బకోరికల యంతు ల్గాంత దీపించె ను
త్పలము ల్విచ్చె నినుండు పశ్చిమకుభృద్భాగంబున న్నిల్వఁగన్.   87

క. జలరాశి యనెడుబోయుడు, తలవారి చరమాద్రి పేరి తడికమఱువునన్
నిలిచి కిరణంపుటురి గో, లలఁ దిగిచెఁ బతంగమండలం బవ్వేళన్.   88

సీ. తోలుదోల్పవినవచ్చె నలఘుకోలాహలం బామిూఁదఁ దోఁచె వాద్యములరవళి
తెరువాటసెుత్తెఁ జూపఁ డంభీకారంబు నంతటఁ దులకించె నశ్వహేష
పిమ్మటఁ దలయెత్తెఁ బృథుకంచుకధ్వను లావెన్కఁ దనరెఁ దొయ్యలులపాట
పెద్ద మ్రోసెను వారభీరుసూపురరుతు లాపైనెగడె వయస్యానులాప
మప్పు డామోదవాస్వమ లారవంబు, సారె నాలించి లగ్నమానసన్ను డైన
ధరణినాథుండు తనయనిందిరకు మ్రొక్కి, నని చెనో యనిభావింపనాక్షణమున.

కుముదిని లక్ష్మీమందిరమునకు వచ్చుట.

ఉ. ధరణీతలేంద్రనందనవిధంబు గనుంగొనఁగోరి మున్ను కి
న్నరవరుఁ డిచ్చినట్టిభువనస్తుత మైనయదృశ్యవిద్య న
య్యిరువురు గుప్తమూర్తు లయి యుందుసహోదరిమందిరంబునం
దరలక యుండి రట్టియెడఁ దన్వియుఁ జేరఁగవచ్చె నచ్చటన్. 90

సీ. జనులఁ గంచుకినిచయంబు జడియ వేత్ర
ధరలతాంగులు కొంద ఱెచ్చరికఁ దెలుప
[1]బాల లిరువంకఁ గరములఁ బంజు లూనఁ
బోలఁతుకలు మ్రోలరాఁగ గోపురము సొచ్చి. 91

చ. జిలిబిలికమ్మఁదేనియలు చిల్కఁగఁ బల్కెడుపంచవన్నెరా
చిలుకలపంజరాలఁ గమిచే నలరారెడు రంగమంటపం
బలసత నెక్కి కూర్మిసఖు లందఱు వెంటనెరాఁ గరంబునన్
నిలుఁడని యడ్డగించి తరుణీమణి గర్భగృహంబులోనికిన్. 92

సీ. సారెనియమరహస్యపూజాచ్ఛలమున, నొంటినే తెంచివిజనమైయునికిఁ దెలిసి
రత్నమయ మగుతద్గృహాంతరముఁ జేర్చి, నళినగేహకు సాష్టాంగనతియొనర్చి.

క. ఈనళినగేహతనయుఁడు, నా నను వలవంతఁ గుందఁగాఁ జేసెఁ గటా
యోనీసతి కిందులకై, ప్రాణము లర్పింతు ననుచు బద్ధోద్యమయై. 94

సీ. భవదాత్మజశిలీముఖవిదీర్ణం బని తలఁపక కర్ణికోత్పలముగాఁగఁ
దన్నేత్రరూపభవత్పుత్రమలీమస మనియరయక లీలాముకురమ్ముగాఁగ
భవదపత్యశరవృష్టివిదారితం బని కనక కెంగేలిపంకజముగాఁగఁ
ద్వత్కుమారాశుగధారావ్యాకులం బని తెలియక పెంచినతీవగాఁగ
నవధరింపఁగదమ్మలోకైకజనని, కనుఁగవయుగండతలమునాననముఁదనువు
[2]పార్థివావయవములపాల్పడక యుండఁ, బ్రీతి నసువులు నీకు నర్పింతుఁగాన.

తే. అని యురిగాఁగఁ బయ్యెద నతానన యై నిజకంఠసీమఁ జే
ర్చినఁ గరుణార్ద్రచిత్త యయి చెందొవరాసయిదోడు చెల్లఁబో
నను నపకీర్తిఁ బాల్పడ నొనర్పఁగఁ జూచితి వంచుఁ గేలు కే
లునఁ గదియంగఁ బట్టి మదిలోని తలం కెడలంగ నిట్లనున్. 96

---

1. ప. - బాలకీయుడిగ్గి జతజానిపంజులూని. ట. - పాలకీదిగ్గిజతగాలిపంజావూని.
2. క. - పార్థివావయవదయమ్ములపడకయుండ.

శా. నాళీకాంబక నారి దూఱుకొనుచు న్నాత్రోలఁ గేతెంచి [1]నీ
వీలాగేల వహింప నేఁటి కకటా యేఁ జెల్ల నీసాహసం
బేలా పూనెద వమ్మ లాఁతి[2]వలె నీయిష్టంబుఁ జేకూర్చెదం
జాలుం జాలుఁ గలంక మాను మని యాశాచక్ర మీక్షించినన్. 97

క. క్రమ్మన నగ్రధరిత్రిని, దమ్మునితోఁ గూడివచ్చు తననాయకునిన్
సమ్మోదజలధిఁ దేలుచు, [3]నమ్ముద్దియ చూచి యవనతాననయైనన్. 98

ఉ. కోమలి నీదు నెమ్మనము కోర్కి ఘటిల్లెఁ గదమ్మ భూవర
గ్రామణి నీమనోంబుజము కాంక్షిత మబ్బెఁ గదయ్య యంచు ల
క్ష్మీమృగనేత్ర యొండొరులచిత్తము రంజిలఁ బల్కి భక్తర
క్షామహనీయదృష్టి నలసాత్యకిపుత్త్రుని జూచి నెమ్మితోన్. 99

క. ఓవిజయలోల యిప్పుడ, తావకహృదయాబ్జవాంఛితము సేకుఱుఁ జిం
తావిలత వలవదని పూ, ర్వావనస్థితి నుండె నంబుజాలయ యంతన్. 100

చ. చతురతరాంతరంగుఁ డయి సాత్యకిసూనుఁడు వల్కె సన్న యీ
యతివయు నీవుఁ గిన్నరవరాత్తమనోజ్ఞరథంబుచేత ను
[4]ద్ధృతగతి నేగి పేరడవి రుద్రగృహంబున నుండు మేఁ దద
ర్పితనవకామరూపకళ పెంపున బిత్తరినై శుభోన్నతిన్. 101

ఉ. పాలకి నెక్కి యేగెద నృపాలనిశాంతముఁ జేరఁ బోవుచోఁ
జాల నదృశ్యవిద్య మెయి జాటెదఁ గ్రమ్మఱ మిమ్ముఁ జేరెదన్
శ్రీలలనాప్రసాదమునఁ జింతిలు కార్యము సంఘటించె నిం
కేల విలంబ మంచు నలయిర్వుర వీడ్కొని సంభ్రమంబునన్. 102

క. కాంతాకారముఁ గైకొని, యంతర్గేహంబు వెడలి యల్లన చెలువల్
ప్రాంతమునఁ గొల్వఁ బాలకి, నెంతయు ముద మొప్ప నెక్కి యేగెడు వేళన్.

విజయలోలుఁడు పద్మినితోఁ భాషించుట.

ఉ. అంత నవంతిదేశపతి యానమవిందునిపుత్త్రి పద్మినీ
కాంత తదంబుజాననకుఁ గాదిలినెచ్చెలి గానఁ జెంగటన్
సంతస మొప్ప నేగుచుఁ బ్రసంగవశంబునఁ బల్కరించి యే
కాంతమున న్నృపాలసుత యంచు నె [5]సాత్యకిపట్టి కిట్లనున్. 104

---

1. చ - ట - నీలాగార్తివహింపనేటికకటా యేఁగల్గ. 2. చ - వటె. 3. చ - నమ్ముదితయు. 4. ఋషులకువడి. 5. చ - సాత్యకిసూను కిట్లనున్.

[1]చ. చెలియ సృగాలిచాలిముసఁ గస్తూరి నొంపఁగ నేల యిట్లు లా
విఁగతి నున్కి మేలె శుభవేళ పయిం గలనంత యేరికిన్
[2]వెలియక యుండ దొప్పెడ సతీమణికి న్నలినాయుధ్వ లేని యం
గాకల నన్వయుందురటె కాముని నీచరితంబుఁ గాంచినన్. 105

చ. సరసిజపత్త్రనేత్త్ర, వెడచందము మానుము నీవిచారికల్
తరళిక తెల్పు వింటి నిది స్వప్నము కూరిమి తప్పినంత్రులే
వరున కొనంగిన [3]సుస్తితలు వాఁడె విభుం డని [4]భక్తియుక్తతో
పరిణయ మాటగాక తపుభానుమునం గలవాఁడు గల్గునే. 106

ఉ. ఇన్నియుఁ బల్కనేల వినవే నిను నొక్కతె దూరిపేటికిన్
మున్ను మదీయచిత్త మొక మోహపసారవిలాసపుష్పనై
గన్నవిరాజిఁ జిక్కి నతికాంతుని బోరికి సగ్గమయ్యె నా
కిన్నరకంఠి నీకు నెఱిఁగించెద నక్కటఁ గాలకింపుమీ. 107

సీ. ఒక్కనాఁ డే వార్షికోత్సవంబునఁ బోల్పు హరిఁగొల్చుటకు శేషగిరికి నేగి
యచటివినోదంబు లరయుచు నెచ్చెలుల్ గొలువఁగాఁ దుంబురుకోనఁ జేరి
[5]యొరపైన యాచెంత గురివెందపొదరింట్ల లీల డోలాకేళిఁ దేలుచుండి
గ్రక్కున నత్తఱిఁ గన్నువిల్తునిగెల్వఁ జాలిన యొక్కరాచూలిఁ గాంచి
పరమసమ్మోదమును జెంది మరలి యేగు
వేళ మనహస్తిఁ గనుఁగొని వెఱచి యతని
నలమికొని యుండఁగా బోటు [6]లంతవచ్చి
పిలుచుటయుఁ బాసి వచ్చితి నలరుఁబోఁడి. 108

గీ. నాఁటనుండియు నతని గాసంగలేక
చింతఁ గుందెద నన మహీకాంతసుతుఁడు
బాపురే యగు నిదియ యా [7]పద్మనయన
యనుచుఁ గృతనిశ్చయుం డయి యటుల కనిరెను. 109

క. ఆకాంతుఁ డిపుడు వచ్చినఁ, గైకొందువె యనినఁ దరుణి కనుఁగవసత్త్రుల్
వ్యాకీర్ణముగా గద్గది, తాకులనిశ్వాసము తొడ నలసాలసగ్తను. 110

ఉ. అక్కట చాలు నన్ను నిఁక నాఱడిపెట్టకు వన్ను యాతనిం
జిక్కని కౌఁగిటన్ బిగియఁ జేర్పఁ బురాకృతపుణ్యవాసనం

1. ట-లో నీపద్యము లేదు. 2. చ - దెలుపక. 3. చ - ట - సతులు. 4. చ-ట-భక్తియుక్తిమై. 5. చ - ట - గుబురైన. 6. చ - ట - లరయవచ్చి. 7. చ - పద్మగంధి.

దిక్కు నుఱికి నేల్చి వనిస న్వని జాయుఁగఁ బిల్చి మక్కువన్
గ్రక్కున భీసు వేషముఁ జెంల్చి నిజాకృతిఁ[1] బూని యుల్లనన్. 111

గీ. పల్లకీగాలి చెఱఁగు లోపలకుఁ దిగిచి, నెలఁత నీకనుఁగొన్నట్టి నృపసుతుండు
నేసను ప్సని గుఱుతు లెన్నేని నొడివి, తన తెఱంగుఁ గుముదినివిధమ్ముఁ దెలిపి.

క. ఆపనితయు నచ్చటకుం, దానచ్చినవిధము దెల్పినఁ బ్రమోదమునన్
భూవల్లభుఁ డీక మనముం, బోనలయు నటంచుఁ బల్కుఁ బొదలినలజ్జన్.

[2]ఉ. లేనగ పాప్సఁ జేయునది లేక నతాననయైన నామహీ
జానియు నోలతాంగి మొగసాలను వెల్వడి నీవునిల్వ మే
లోనికి నేగి యెట్లయిన లోఁగక వెల్వడినత్తు నంచు డెం
దానఁ దొలంకు సంతసమునం జెలరేఁగుచుఁ బోయి యచ్చటన్. 114

[3]చ. మగఁటిమిమీఱు సాత్యకికుమారుఁ డదృశ్యతఁ బూని పాలకిం
డిగి మొగసాల వెల్వడి నడిం బ్రియఁ దోడ్కొని నర్మదాతటిన్
నగతనయాధినాథభవనంబునకుం జని కాంచె నందుము
న్నగ రథమెక్కి తద్వరతనూమణిఁ దెచ్చిన యన్న నయ్యెడన్. 115

మ. తరుణు ల్వెల్వడి యిట్లు పోవుటఁయు సంతాపంబున న్భీమభూ
వరపుత్త్రుం డరయించి కానక కృధావ్యగ్రాత్ముఁడై యుండఁ ద
త్పరణిం గన్గొనియాంశు ణంబ దమఘోషక్షోణిభృత్పుత్త్రుఁడున్
మరలెఁ బుత్త్రునితోడ సైన్యములతో మాహిష్మతిం జేరఁగన్. 116

ఉ. అప్పుడు కిన్నరాప్తిశశితాంగలలామమునం గుతూహలం
బొప్పఁగ నెక్కి యయ్యువతియుగ్మముతో యదువంశవల్లభుల్
చప్పుడుసేయ కేగి రతిసాంద్రవనీనిచయంబు లేర్లు బల్
తిప్పలు పక్కణంబు లవలీలల దాఁటి మనోరయంబునన్. 117

క. అత్తఱి వారల మనములఁ, దత్తఱము శమించురీతిఁ దమ మడఁగె మదిం
గ్రొత్తగ ననురాగము చిగు, రొత్తుగతిఁ బురోనురాగ ముజ్జ్వల మయ్యెన్

చ. సకలజగన్నివాసుఁ డగుశౌరికుమారుని పెండ్లి యంచుఁ బ
క్షికులరవంబు చే నెఱుఁగఁ జేసి కరస్ఫురణన్[4] ధరేశపం
క్తికి నరుణాంకురాక్షతతతిం దగ నీఁదొలుగట్టుటొజ్జ నై
రికమయపాత్ర మెత్తె నన చిక్కలగొంగ తనర్చెఁ దూర్పునన్. 119

---

1. చ - దెల్పియుల్లనన్. ట - బూనియిట్లనున్. 2. చ - ట - లో నీపద్యము లేదు.
3. చ - లో నీపద్యమును దీనితరువాతి పద్యమును లేవు. 4. చ - దిగీశపంక్తికి.

గీ. అట్టియెడఁ గాల్యకృత్యంబు లన్నగతినొ, నర్చి యాయదువీరనందను లమరిన
రథరయంబున నలసినరాజముఖుల, నూఱడించుచు నేగుచో నొక్కచోట.

[1]సీ. మును గుఱంగమువలఁ గోసి యెరచ్చు చల్లారఁ జెరిన పచ్చికస్తూరివలపుఁ
బలితోర్లపై నారఁబోసిన రక్తార్ద్రరశిరోముక్తాళిఁ గనుపకంవు
పరునతో ముంగిళ్ల గుఱుబెట్టువెన్నెలు గరఁగింపఁబోడమెుపుకస్తూఁదావి
కలిపన్ననెఱిజల్లికప్పుపందిళ్లపై నెంపెడు నిప్పపూనింపుగబ్బు
[2]సమదశబరప్రణీతసంకుసుదసార, చిక్కణంబై యసరు నొక్కపక్కణంబుఁ
జేరి తదధీశుఁ డొసఁగు సత్కారములకు, నలరి తగుమందిరంబున సధివసించి.

ద్వారవతికిఁ జంద్రభానుఁడు శబరుని బంపుట.

ఉ. మంతనమాడి యాదవకుమారకు లచ్చట సుంషువాని న
త్యాంతగతిప్రసిద్ధు నొక[3]శాబరునిం బిలిపించి యాత్మవృ
త్తాంతము తేటతెల్లముగ నంతయు వ్రాసిన విన్నపత్రముల్
సంతసమొప్పఁ జేతికి నొసంగి హరిం గనఁబొమ్ము నావుడున్. 123

[4]సీ. హృదయప్రమోదవారిధిబుద్బుదంబుల గతి మేనఘర్మాంబు[5]కణిక లొల్క
నతితీవ్రగతి కేన యని టెక్కెమెత్తుకెలంగున దట్టిచెఱంగు నిగుడ
దృఢతరస్వీతకు ధాత్రియొసంగు కావునా నడుగునఁ బాంసువు లతిశయిల్లఁ
దనుఁగూడనచ్చు గంధవహంబు బంధించి గెలఁకునన్నతి ముష్టికేలు దనరఁ
బార్శ్వముల సారెనల్లాడు పంచకట్టు, కోకకాంగులు వేగానుకూలఘటిత
విపుల[6]పక్షద్వయస్ఫూర్తి వెలయు మంచ, రయసముద్ధతి నీఱ్ఱఁటి ద్వారవతిఁ జేరి.

మ. నడువీథి న్విడిగాలఁ బానరుగుచుండ న్విస్మయంబంది య
య్యెడఁ బౌరు లని యాదనాడఁ గుముదై యేవార్త యేవార్త యం
చడుగం బల్కుటు మేలునుద్ది యని [7]యత్యంతంబుగాఁ బల్కుచున్
వడిఁ బద్మాక్షుహజారముం గదియ నానందంబుతోఁ బోవుచున్. 124

సీ. కూచి నేయింపఁగాఁ జూచె నందమె యేల చైద్యుఁ డెఱుంగఁడే శార్ఙ్గలతిక
వెలిగుడారంబుల నిలిపె నందమె యేల బాణుఁ డెఱుంగఁడే బంధురగద
దాడి వెట్టుటకునై తలఁచె నందమె యేల నరకుఁ డెఱుంగఁడే నందకంబు
గడిదుర్గములమీఁద విడిసె నందమె యేల సాళ్వుఁ డెఱుంగఁడే చక్రధార

1. ట - ఈపద్యము లేదు. 2. చ - సమదశబరీప్రణీత. 3. చ - శైబరునిం. 4. ఇది మొదలుగ మూఁడుపద్యములకు ట లో "వాఁడునుంజని" యనువచనము గలదు. 5. చ - కణిక లమర. 6. చ - పక్షద్వయంబున. 7. చ - నున్యక్తంబుగా.

యుం డొకటిగ్గయినఁ గానరాదేమొ కాని
పూనుకొని మేలుచెప్పెడు వీని తెలుఁగు
ననుచుఁ దనుఁజూచి ముదిమంత్రు లాడుకొనఁగఁ
దనరుకక్ష్యాంతరంబుల దాఁటి యేగి. 126

కృష్ణుఁడు చంద్రభానున కెదురుచనుట.

ఉ. కమలదళాయతాక్షుసముఖంబునకుం జని మ్రోల విన్నప
త్రము లిడఁ దత్కుమారలిఖితస్వశుభోత్తరవాచికంబులం
బ్రమదముగాంచి వానికి నపారధనంబు లొసంగి యారమా
రమణుఁడు పుత్త్రదర్శనపరత్వర నప్పుడ తేజి నెక్కినన్. 127
సీ. విడిగాల శౌరితత్తడి నెక్కి నేతెంచె నగతులఁ జేఁబూని చారుచంద్రుఁ
డందంబుగాఁగ నైదాఱుగుఱ్ఱములతోఁ గదలె వేగమున సంకర్షణుండు
వడిఁ దెమ్ము తెమ్మని యడిదమ్ముఁ గైకొని పరువున నరిగె జాంబవతిపట్టి
పడివాగె హరిమ్రోలఁ బట్టి కీరపతాణి నెక్కి ముంగల నేగెఁ జక్కనయ్య
వెలుపటిహజారమున నుండి వెలిన వెలిన, చేత బెత్తంబుఁ గైకొని సేసనెల్ల
వెడలుమని చెప్పి పంపుచు వెన్ను నెదుట, హరిగెనీడల నడచె [1]గదానుజుండు.
మ. హరి యిట్లేగినమాట వింట తడ వాత్మావాసము ల్వెల్వడం
ద్వరసామ్రాణుల సాదు లడ్డముగఁ ద్రోవం బట్టి రా నెక్కి రొయ్యం
దొరుల స్త్రీజ హుటాహుటిం గదలి రత్యుత్కంఠ నల్లుండ్రు సో
దరులుం బుత్త్రులు చేర నచ్యుతుని గోత్రాపాంసువుల్గమ్మఁగన్. 128
[2]సీ. ఎదురైనవారల నేత్రోవ హరియేగె నని సారె కడుగుచు నరుగువారు
గ్రక్కునవీథులఁగన్గొనికొలువుమ్రొక్కులుమ్రొక్కి వెనువెంట[3] వెలలువారుఁ
దమవారిఁ బొడఁగన్న దట్టికైదువులు గైకొని తెమ్మనుచుఁ గూడఁ [4]జనెడువారు
రాజేగనేమొ రారా నీవు రమ్మని యొండొరుఁ బిలుచుచు నుఱుకువారుఁ
ద్రాళ్లువైవక దంతులఁ దఱుమువారు, సిడెము లెత్తక రథముల నడపువారుఁ
బల్లణింపక హయములఁబఱుపువారు, సైనబలములు తోఁకచాలగుచుఁ గదలి.
క. చనఁ జన నటఁ దోడ్తో వెను, కొని [5]కోట్లుం గొండలగుచుఁ గూడుచు నడచెన్
వనమాలి వెంట వాద్య. ధ్వనిఁ గులశైలములు వడఁక ధర యూటాడన్

1. చ.- బలానుజుండు. 2. ట - లో నీపద్యమును దీని క్రిందిపద్యమును లేవు
3. చ - కూడువారు. 4. చ - గునుకువారు. 5. చ - కోటులు కొండలగుచున్

శా. శ్రీకాంతుం డిటు లేగుదెంచె నని సంప్రీతిన్ [illegible] ప్రేల్వ ను
ల్లోకానందముతోడ నావిజయులోలిం గూడి [illegible] ప్రసూనుం
డాకంజాక్షు నెదుర్కొనన్ [1] స్వాపలి నాయున్సాత్వెంట దో శాంబరా
నీకంబు ల్లులువంకలన్ బలసి యున్నిత్రస్ఫురం గొల్వఁగన్. 131

ఉ. వచ్చి వినీతితో దనుజవైరికిఁ గ్రొంగిలి మ్రొక్కి సీరికిం
బచ్చనివింటివానికి నమస్కరణం బొనరించి భక్తితో
నచ్చట నున్న పెద్దలపదాంబురుహంబుల మ్రాల నంపలున్
గ్రుచ్చియుఁ గౌఁగిలించికొని కూరిమి దీపన లిచ్చి రయ్యెడన్. 132

మ. నతరత్నానిధిశౌరి పక్కణము చెంత న్వేలమున్ డించి యు
న్నతదివ్యాంబరమంటపాంతరమున న్సద్బాంధవశ్రేణితో
నతులస్ఫూర్తి వసింపఁ దత్సకలవృత్తాంతంబు చారుప్రయో
ద్ధతులై తెల్పిన రుక్మబాహుఁ డనువిందాస్వితుఁడై చెచ్చెరన్. 133

క. ప్రియబాంధవవర్గముతోఁ, బయనంబై వచ్చి దనుజభంజను బాబే
వయుతుం బొడఁగని మ్రొక్కుచు, నయమంజులభణితి నాజనార్దనుతోడన్.

ఉ. ఏమఖిలంబునుం దెలిసి యిచ్చటికిం జనుదెంచినార మిం
కేమియు నానతీవలవ దిప్పుడు మామన వాలకించి దే
వా మముఁ బ్రోవు పుత్త్రులవివాహ మొనర్పఁగ నేగుదెమ్ము గా
రామడర న్మదీయనగరంబున కేమిట లాఁతివారమే. 135

[2]క. అని [3]నయము నెనరు దొరలం, దనకును విన్నప మొనర్చు ధరణీశుల ము
న్ననఁ జూచియపుడు సాత్యకిఁ, [4]గనుఁగొని యాతండునట్లు కాఁ బలుపుటయున్.

గీ. సకలసేనలు గొలువ నా శార్ఙ్గపాణి, రాజసంబునఁ గుండినరాజధాని
డాయవచ్చినమును మున్న పోయి రుక్మ, బాహుఁడు బిడారములు నులుపాలమర్చి.

[5]సీ. అపరంజివాకిళ్ల నసఁటులో యిడుపుల నెనఁగు పచ్చలడాలొ యెఱుఁగరాదు
బంగారుటిండ్ల దీపంబులో గోడల వెలుఁగు కెంపులడాలొ తెలియరాదు
జాళువాలోవలజల్లులో కొణిగెల నలరువజ్రపుడాలొ యరయరాదు
పసిఁడిమోవరుల ధూపంబులో తోరణగంప్లనీలపుడాలొ కానరాదు
మేలిమిహజారముల వన్నెమేలుకట్లొ, చిత్రమణికాంతులో విభజింపరాదు
అనఁగఁ జనునొక్క నగరున [6]నపుడులీల, వనజనాభుని విడియించె మనుజభర్త.

---

1. చ-ధళంచి. 2. ట-లో నీపద్యమునకుమాఱుగ "అనిన" అను వచనము గలదు. 3. చ-ప్రియము. 4. [illegible]గనుఁగొని నాతండునట్లు కానిమ్మని యొన్. 5. ట-లో లేదు. 6. చ-నధిపురీల.

చా కళాగంజిచరాత్నములు గంబప్రవాళములు పంచవన్నచి
ర్కాలల పచ్చనోపవిస్తారి కళాచి పునుంగు జవాది చాదుస
క్ట్రలు పలుచన్నకోకలు పటీరము నింప మెఱుంగుజాళువా
పలకల నిందియున్న యులుపా పొలుపారఁగ నాదరించుచున్. 139

[1]క. ననమాలి యాస్నపులు వెను, కొనిరా మోదమునఁ గొలువుకూటంబునకుం
జని కూరుచుండి వారల, కనియె న్నందస్తిళంబు లంకూరింపన్. 140

క. వైవాహికలగ్న మొకటి, యీవేళం గలుగు నేమొ యిప్పుడ తెలియం
గావలయు ముహూర్తజ్ఞుల, రావింపుఁ డటన్న వారు రప్పించుటయున్. 141

క. బ్రాహ్మణులు కొంద అపుడా, జిహ్మగపర్యంకుని గదిసిరి "యోవైతాం
బ్రహ్మణ" యనుమంత్రమున న, జిహ్మతమంత్రాక్షతములు శిరమున నిడుచున్.

క. వారలకున్ భక్తి నమ, స్కారం బొనరించి గరుడగమనుఁడు మీరే
చేసిన లగ్నమ్మొకటి వి, చారింపుఁ డటన్న వారు సంతసమొనఁగన్. 143

క. విని కొంతతడవు తమనె, మ్మనముల నూహించి నేఁడు మా పొకలగ్నం
బను వైనని గల దది యో, వన జేక్షణ దంపతులకు వాంఛిత మొసఁగున్.

క. అని తనకుఁ దెలుప విప్రులఁ, బనిచిన ననువిందరుక్మబాహులు హరిచే
ననుమతులై వేగమ తమ, తనయలఁ దోడ్కొనుచుఁ జనిరి తత్సమయమునన్.

వైవాహికయత్నము.

సీ. ఈడాపునీలాంలగోడలమృగనాభికోడారచర్చ సహోక్తిఁ దెలుపఁ
గలువడాల్గలకెంపుమళిగెల మాల్యరక్తోత్పలంబులు విశేషోక్తిఁ దెలుప
* వరుస సూత్రపురాల[2]వలలెత్తుసౌధవీథుల కేతుపటము లత్యుక్తిఁ దెలుపఁ
బుష్యరాగపుహర్మ్యములమీఁదికలశంపుఁటుదిరిచాయలు స్వభావోక్తిఁ దెలుప
నధికృతులు రుక్మబాహుని యాజ్ఞరాజ, ధానిఁ గైసేసి రప్పు డెంతయుఁ దదీయ
లక్ష్మి మేనఁ జతుర్విధాలంకృతులను, దానుహరిఁ గాంచు వేడుకఁ బూనెననఁగ.

ఉ. కంసవిరోధి యాసతిని గర్గముని ప్రముఖు "లృదేవల
గ్నం సుదినం తదేవ" యనఁగా శుభకాంచనపీఠినుంచి యు
త్తంసముఖాచ్ఛభూషణకదంబ మొసల్చి మృదంగకాహళీ
సంసదుదారనాదము లెసంగ సతు ల్కవగూడి పాడఁగన్. 14-

---

1. ట-తో ౯ ... గౌరవాత్తు.

సీ. పలుచనిపన్నీటను బైపైఁ దోఁచి పసపు లొప్పటంబుగా నూనె తో
జలుపంబ బసవ్యసరోజనిఁ జెక్కడఁ దానికంఁజేసూత్పుడు స్నానముస్తం
బుఱుసఁగఁగొను గుదు ల్పలింపఁగ సముల్పింపిల్లికాయం పసిం
పలువుఱెంఁ జెలి దోస్తు వేక్కవఱగంటం బోక్కనాసికిన్. 148

ఉ. కొలన నొకర్తు బంగరపు గిన్నియఁ బంపన పూని నీళ్ళఁ గాఁ
గలయఁగఁ బోస్సెఱు ల్పలిమి గంపము స్వాఁజలికించి నోరుము
క్కులు దిగదువ్వి చేఁ బిడిచి కోమలి యొక్కతె కరాంబుజద్వయా
లలితసువర్ణకంకణకలధ్వని వీనులవిందు సేయఁగన్. 149

మ. తళుకున్నద్దమ్యాద జాఱఁ జన్నుఁగనచెంత స్నానమడాలీను కొ
ప్పులు కొంగు బ్బదియించి తేంబుగఁ జేచేఁ గొంచ అంది నొకతె
కలయస్పాదముపూస మూస్పు లసరంగా వేక్కతో నొక్కనె
చ్చెలి కంసాంతకసూతికిన్ జలకమార్చెన్ గాంగతోయంబులన్. 150

క. కడకొంగు ముడిచి తలపా, పడ దొక చెలి చుట్టె నొక్కసరికె తనువ్రసం
పడి మొత్తఁ జలువదువ్వటి, పడఁ లియొక తె రొమ్ముఁ గొంగు నావృపాల గ్రాసకన్.

ఉ. ఒక్కలతాంగి కైదొసఁగె నొక్కవధూటి కిరీటివచ్చు వా
ముక్కలిపీట వెట్టె నొకముద్దియ కుంచియ వైచె పెంద్రుకల్
చిక్కడలించె నొక్కకలశీకుచ తోయ్యలి యొక్తు బాగువా
చక్కని బెట్టుపుఱ్ఱ బరణినంటుఁ ధూపము కొల్పె మెల్పునన్. 152

సీ. కుఱుచకంచంబులు గూడఁగూడఁగదుస్విఱెముఱుపుగా సిగవైచె నొకవధూటి
పలువెటింగులకదంబపుఁబూప్పుబెత్తులు చుట్టెఁ జట్టుగ నొక్కసూనగంధి
శివరత్నంబులు చెక్కినసంపెంగ మొగ్గ తాయెతు లొక్కముదిత చేర్చెఁ
బన్నిటఁ బదనైనపైగోవకస్తూరితిలక మొయ్యన నొక్కతొఱవ దీర్చెఁ
చెలఁది యొక్కతె కుంకుమకలప మలఁదెఁ
దరుణి యొక్కతె గొజ్జంగినురటి విసరె
మగువ యొక్కతె జిలుఁగుదూమ్రంబుఁ జలికె
పొలఁతి యొక్కతె సుమసౌరభము లిడె నా. 153

క. జాళిమొక తె పచ్చపట్టల్, బలసిన విదు హెకొసెసరి గొసబ్బ తానీ
చలువయుఱచట్టఁ దొడిఁగెన్, సలలితగతి నొక తె కడక కలఁముడిసై చెన్. 154

---

1. క - పెట్టించున్. 2. చ - గంధతోయంబు. 3. చ - తాయెత మొక తెవింతగనవర్చె.

గీ. రమణి యొక్కతె పీతాంబరపుఁగుళాయిఁ
బెట్టి దంతంబుదబ్బ చేఁబట్టి యొక్క
చెలి నెఱుల్ చక్కఁగాఁ ద్రోఁచె గలన యొక్క
కేల నవరంజిగోఱుసులు గీలుకొలిపె. 155

కం. నీలంపుమేను సూత్రపు, రాలకనులఁగనయుఁ బుష్యరాగపుఁ జేతుల్
గ్రోలెడి చొక్కపుఁదుమ్మెద, తాళియ యొకతె మెఱిన న్నలకొలిపెన్. 156

గీ. కట్టికమ్మగేదఁగ ప్రముఖా యనంగ
నొకతె గొబ్బునఁ గైదండ యొసఁగ లేచి
నిలుచుటయుఁ బైఁటచెఱఁగుల జిలుఁగుచంద్ర
కావిపచ్చడ మతనికిఁ గట్టె నొకతె. 157

కం. క్షితినాథుని ముంగల నొక, యతివయుఁ దా మంచినిలువుటద్దము నిలిపెన్
ఱెక్కగాన యొకతె యూదన, పతిసుతునకుఁ గప్పురంపు బాగా లొసఁగెన్.

గీ. ఈవిధమున నుచితశృంగారములు దాల్చి
యలరుసుతుని బిలువ మనుచు నపుడు
దానవారి వేడ్క నాసతీ సంతంత
చెలులు సంభ్రమమునఁ బిలువఁ బిలువ. 159

చ. కులుకుమెఱుంగు క్రొంబికిలికుచ్చుల దంతపుఁ బావ లొక్కతొ
య్యలితొడిగింప మెట్టి మణిహంసకనాదము మించ నొక్కపై
దలి కయిదండఁ బూని వనిత ప్రముఖంబొనరింప నిండుచు
క్కలదొరలీలఁ బెండ్లిచవికం గదియం జని కూర్చుండె నాతఁడున్. 160

కం. ఆరాజన్యకుమారుని, [1] కారాదభిలోలకంకణాంకితరుచి
స్వైర్యరాజ్యరాజితంబుగ, నీరాజనమెత్తి రసితనీరజనయనల్. 161

ఉ. లోలవిలోచన ల్విజయలోలుని నట్టుల కాంతమానసం
బాల నలంకరించి రతిసాంద్రశుభోన్నతి నంతి నచ్చటన్
బాలికలం జదీయనరపాలు రలంకృతిసేయఁ బంచినన్
నీలకచాముడు ల్కుముదినీసఖిఁ గొంపఱుచేరి రింపుగన్. 162

సీ. చెలువ మున్నేఁచిన యలులసంపెఁగ తేనె నానుచుగతి నోస్తునా నె[illegible]
గలికి యొక్కతె మరుకైదువు జల్లికూఁకటిగింజ లిడుగతి నటకలి[illegible]

1. చ - కాంతాఘనకుండలాంకకాంతా.

గనపఙ్గంగియశేలాకను జాజాస్త్రంను పగిది నొక్క- తె మీనాంకుసుపుంబూసె
నెలదీవెఁ బాఁదము నిలిపి నీరాస్ప్రలాగున నొక్క- తెను సల్లున మొనర్చె
[1] నెలమిఁ గుముదిని నూరాస్ప్ర పూసి ఱెక్కఁగేఁ
జంద్రికలఁ జేర్చుగతినొక్క- చలువ లొసఁగెఁ
గలికిపురినెమ్మినిమిషాంగ గళులనిప్పు
చెలువున నొకర్తుపెన్నెఱు ల్విక్క-పుచ్చె. 163

క. తెలిగను నెఱపులుఁగుంబిలు, కలుపొందలఁ జేమెఁ బూనిగుంగా సుసుమంబ్రా
న్నెల మొలకనిలిపినో యసఁ, తిలకము నొసలను నొకతె దీర్చెం జెలికిన్.

క. లీలావతి యొకతె ప్రస్రసి, శ్రీల సుముఖవిధుని కొప్పఁ జేఁగొనునుసుము
త్యాలారతులో యనఁగా, బాలికకు మెఱుఁగులుఁగసుగంజులు చేర్చెన్. 165

క. మెలపుప నిశ్వాసనాసు, కృ-ల సుధగాఁ బ్రాసుముఁ జేఁదనాసుటకు బాళ్వ
నొలుసులఁ బెట్టిన పటికపుఁ, గలశంబన నొక్క-తె నాసికాగ్రము నిడెన్.

గీ. మెఱుఁగుఁ జేఁగె తశస్త్రంబు నందుఁ గంపు
లాంచలంబున నుంచి ప్రియగ్రాస్పునున్న
జాఱు నాణెములు వానిసాలు కడలు
నునిచయాభ్యాఁ గుచంబుల నొరయ నొప్పు. 167

క. చెలిమోము సునుకలు తలచెలి, యుగాసాతశిసేరి పజని సలమిక్కొనఁ గరం
బులు సాఁచెనో యనంగాఁ, గలికి యొకతె యునిచె బాసికపుఁబూవంపల్.

గీ. ముదితయొక్క-తె విధుసుశిమకురమెడుట, నిలుపసచ్చటఁదొయ్యలినీడయుడరి
విమలదుగ్ధపయోనిధి వెడలునట్టి, లచ్చిమాసంగు నచటఁ దలంపఁజేసె.

క. ఈరీతిని సనువిందుకు, మారినఁ గై సేయఁబనిచి మాహల్యోత్రికవా
క్పైరితుఁడై సైదర్భను, హారసుఁడు వచ్చి లగ్నమొకేఁగించుట యున్. 170

ఉ. అంనజరాజవాహనసుతాగ్రణి పొంసువస్తగగ్రణే
నందము నెక్కి- కంబుకల తాంతసరగ్రణిశాతసత్రముల్
నిండిన [2] తారకేందుతతి [3] నింగి ఘటింప మృదంగభేరికా
చండఘణంఘణాధ్వని దిశాకుహరంబుల నాక్రమింపఁగన్. 171

సీ. గంధతైలాపూర్ణకరదీపకోటితో నరనాథమకుటరత్నములు వెలుఁగ
హైమరథోత్కీర్ణ యంత్రపుత్రికలతో వైమానికాంగనావళి నటింపఁ

---

1. చ - కుముదినీకాంతనలరింపఁగోరి. 2. చ - శోభ్నఁగా. 3. చ - తారకేందుపచి.

ప్రసవతోరణవస్త్రమునగేషములతోఁ బుణ్యసాధ్వీగానములు సెలంగ
సంప్రవైగాళికప్రాతసన్నుతులతోఁ బఠిక్రతాశీర్వాదరుతు లెలర్ప
ననఘ శుభవస్తుపూరితకనకపాత్రి, వాలికలతో సువాసిను లోలి నపుడు
నుష్ఠవాక్రూరబలముఖ్యయుక్తుఁడగుచు, యదుకులాధీశ్వరుఁడు వెంటనరుగు దేర.

క. అలఘుతరశ్రీఁ గదిసిన, సెలమి సెదుర్కొని విదర్భనృపుఁ డతని పదం
బులు గడిగి భక్తిమయుని, గ్గాపీఠిక నునిచి యొసఁగె మధుపర్కంబుల్. 173

చ. గవిసెనఁ బూనినట్టిరతికాంతయుసిక్కాస్యకనల్లియా యసం
బవిరిమునుంగు పెట్టి నలుపజ్జఁ జెలంగులు కూడఁబట్టుచుం
గువలయలోచన ల్బ్బనికకుం గొని తెచ్చిరి వెంట నైదువల్
ధవళముఁ బాడ భోజనసుధానిధిరాజతనూజ నప్పుడున్. 174

[illegible] బాంధవచకోర
[illegible], ఉదితంబైన [illegible] లెల యొసంగె.

ఉ. సంవిదపారగౌరవవిచక్షణు లైనధరాసు రేంద్రులే
సంవిధభద్రవేళ శుభవస్తులఁ బేర్కొనుచు "స్వధూవరా
భ్యాంవరదాభవం" తనుచు హర్షమునం బులకాంకురావళీ
సంవృతగాత్రుఁ డైననృపచంద్రున కెంతయు నెచ్చరించుచున్. 176

శా. శ్రీరామారమణాత్మజన్మునకు లక్ష్మీనందనాకారశే
ఖారమోహ్యజ్జ్వలనామధేయునకుఁ దత్కన్యాశిరోరత్నముల్
ధారాపూర్వముగా నొసంగె నలవైదర్భుండు కంసారి కం
భోరాశీంద్రుఁడు లచ్చినిచ్చువగిదిం బూర్ణానుమోదంబునన్. 177

శా. నారీరత్నము చారుహస్తకమలాంతఃకర్ణికా కేసరా
కారంబు ల్గుడజీరకంబు లిడియంగాఁబట్టి మంజీరముల్
గేరన్ గ్రక్కున నిక్కి భర్తతలపైఁ గేల్సాఁచి నిల్పెన్ "ధ్రువం
తేరాజావరుణోధ్రువ" మ్మనుచు ధాత్రీనిర్జరు ల్పల్కఁగన్. 178

క. గాంగేయగాత్రిగళమున, మంగళసూత్రంబుఁ గట్టె మాధవసుతుఁ డా
నంగాధిరాజ్యమున కెనఁ, గంగట్టిన తోరణంబు క్రమము దలిర్పన్. 179

మ. చరణంబు ల్ధరసత్త్వమిల్లఁగ నుదంచన్మధ్యసీమపరి
స్ఫురణ న్నాభి యొకింతదోఁపఁ గుచము ల్పొంగార దోర్మూలభ
ర్తరుచు ల్మించులమించ నించెఁదలఁబ్రాల్రాజాస్య తత్తన్మనో
హరతాదర్శన నమ్రుఁడైన పతిపై యత్నానపేక్షంబుగన్ 180

శా. ప్రఖ్యాతాగమ¹ మంత్రనాదములు దిక్ప్రాంతముల్ గుంభినిం జేయఁగా
ముఖ్యుల్ విప్రవరుల్ వరించు తన్మూర్తిభోజాత్మజాపాణిపద్మము
సౌఖ్యశ్రీ నటియించు సప్తపదము ల్పొందించి తాఁ జేకొనెన్
'మాంగల్యం తంతునానేన' మన్నాలుకతో నుచ్చారించుచున్. 181

ఉ. రాజతనూజయుక్త యయిఁ రంజిలి వేలిమి వేఁడి వేల్పులో
లాజలు వేల్చె భోజసుత లాలితసాంద్రగభస్తిఁ జూడఁగా
రాజిలుటింప బొందినరాజసమేలసభాతలస్థకిం
దాజతమై ప్రస్ఫుటముఖాంబురసంస్ఫురణంబు మించఁగన్. 182

సీ. దివ్యసేవ్యాగంధితీవసిక్తాదిపంచకములు పొసఁగ లిచ్చి నతులఁ జేసి
శ్రౌతస్థితాంగవేదాగమస్మృతిసుభోగ్యములు లక్షితముగాఁ గావించి రమితగరిమ
యదువిదర్భాన్వవాయవిభయబంధుసహ్యులు పిల్చిచదివించి యుచితవృత్తి
మహితోత్సవాయాతసకలదేశరాజచంద్రులు విందులు భుజించి రలఘులీలఁ
బ్రబలగాయకనర్తకపాఠకావ్య, నేకవిద్యాధురీణు లీహితముఁ బడసి
రధిప లక్ష్మీశ్వరుఁడు సేయునుత్సవంబు, సకలభువనాద్భుతోన్నతిశాలి గాదె. 183

క. ఈమాడ్కి నయనవింద, ప్రేమంబుల నాగునింట సత్యకీతనయ
గ్రామణిపాణిగ్రహణమ, హామహితోత్సవము సాంగమై విలసిల్లెన్. 184

ఉ. ఆతతి రుక్మబాహునిధిఁ బ్రాగ్నుతాకరపీడనోత్సవా
యాతసమస్తదేశవసుధాధిపచంద్రుల నంచె సత్క్రియా
జాతవినూతనప్రమదసాంద్రులఁ జేసి యనూనబాహవి
ద్యోతితపంచశాఖ విజయోత్సవతేజితపంచశాఖులై. 185

సీ. మణిరాజధరవంశ్యమంటపనంబున కుసీమణులు యోగ్యములం చుఁబ్రణుతి సేయఁ
గరివరావనవిచక్షణసత్కులేంద్రున కర్హంబులీకరు లనిగణింపఁ
బారిమహోదయనూతనాసమహారికి నీహారు లుచితంబులం చభినుతింప
నగణితకాంతాప్రియకుమారమదనున కనుకాపలీకాంత లని తలంప
ననదృశామూల్యరత్నగంధాంధహస్తి
మల్లసాహస్రిణీకాశ్వరంభానిభాభి
[illegible]రామామాతతుల నిచ్చె మామ యహిమ
[illegible]ఘభానునకుఁ జంద్రభానునకును. 186

1. చ - మంత్రనాదములు.

సీ. [illegible] విధిఁ బుత్త్రసంపద లొసంగి
యుష్మదీయ నిజకన్యఁ బ్రియము నింటి కనుపఁ దలఁచి
రాజమణి జన్మదినమునఁ జేయంగఁ బిలిచి
యోగివరో దాక్షిణ్యమున వాక్యములఁ బలికె. 187

క. శ్రీభర్త మామ యౌలన, త్యాభినుతి సమాఖ్యుఁ డత్తయౌట తత్సేవా
వైభవ మొప్పగనుఁ గలదట, నీభాగ్యం బేమిసెప్ప నీరజనయనా. 188

ఉ. చిన్నతనాఁట నీ కనక శైశవముం గని పెద్దతల్లు లో
కోన్నత విద్యజాతిమహిమోజ్జ్వల గూ వని పల్కుపల్కు నేఁ
డన్నిక రెక్క సర్వభువనేశ్వరుఁడైన యుపేంద్రు[1] కోడలై
కన్నెఁడు పారిజాతకలికానహనాస్యత నీవు గాంచుటన్. 189

సీ. ఇవవిముఖవృత్తి కలదైన నేయకమ్మ. యెందుదోషాభిముఖ్యంబుఁ జెందకమ్మ
కన్నవారికి నతిచిత్రగరిమ గలుగఁ, గుసుమదిని హితాళులకు విందుఁ గూర్పవమ్మ 190

క. అని పలికి నృపతి కన్నియ. ననుపమతర వైభవమున ననుపఁ బ్రియసుహృ
న్మానుతహృదయానందం, బొనరించుగ నట్లయనిచె నాత్మనంతన్. 191

మ. ప్రమదాయుక్తకుమారి రత్నములతోఁ బ్రత్యగ్రగంధేభవా
హానుమహాశ్వానసంపదలతో నానందసందీప్తిగం
ఘుమఘుమారభృస్నిసహాంబులతోఁ గిలిపయాదిరప్రయాణంబులం
గవాలనా [illegible] వచ్చె ద్వారవతికిం గౌతూహలాన్వితుఁడై. 192

క. ఆవేళఁ జంద్రభానుని, దేవేరిం జూచువేడ్క దీపింపఁ బురీ
కేవలమధ్యలు మణిసం, భావితసౌధంబు లెక్కి పలికిరి తమలోన్. 193

చ. పొలఁతుకఁ జూడరమ్మ గడివోవని చక్కఁదనంబు తెమ్మ చెం
గలుపల కోరికావి కయి కానిక ముద్దులగుమ్మ నిండు చు
క్కలనోరనిగ్గుతోఁ గరువుగట్టినవుత్తడిబొమ్మ వాసనల్
గలవిరికొమ్మ యిట్టి నవలా నవలా యొక బాల పోలునే. 194

చ. తలవలచుట్టువచ్చుఁ గనుఁదమ్ములు తుమ్మెలు గండుమీలకుం
దళతళమెల్చు వంగముల తావులు తావులు కమ్మపూలకుం
గళ తులకించు పెందుటముకప్పులు కప్పులు మబ్బు రేలకుఁ
మెఱుఁగులు గుబ్బచన్నుఁగవమించులు మించులు బొమ్మరాలకున్, 195

---

1. క - కోళ్ళనై.

చ. కలువల నేలవే నెడఁదకన్నులు చన్నులు పసిఁడిగుండలం
బొలువఁగఁ జాలవే చిగురుకెంజిగి గ్రొమ్మోవి రాజు నేసతిం
బలుకులఁ దోలవే మృదుపదమ్ములు [1]బిసమ్ములు సంచుఁ దె కృష్ణ పున్
వలపులఁబోలవే వదనవాసన యీ సుదయప్రచారకన్. 196

సీ. కోకముల్ తత్స్తనోద్గతిఁ గూడలేవను బ్రహ్మ తత్స్తనాల నిడ సంయుక్తఁ గుగాము
వీకటు లవిదీప్తిఁ జేసితే వనుభ్రూను గవిదీప్తి నిడ చేసెఁ బ్రబలతిమము
లళులు సంపెఁగలచెంతలఁ జేర వనుభ్రూను సంపెంగ నిడ చేరె షట్పదములు
కదళులు మ్రాకులై కేలఁ గడునొప్ప వనుభ్రూను కరికేల నిడ గడునొప్పె సరసిజములఁ
నానసము చన్నుగవయు సీమంతిమఁ జేయుఁ
గంజాము నాసయుఁ గనుదోయు గ్రీవలు వగరా
పల్లవంబులు వను పసిఁ బరిఘమిత్రిఁ
జూడ నీ యింతు లిదియెంత చోద్య మరయ. 197

చ. అని పొగడి వ్యధుప్రసనకుఁ డాత్మసహాయులు నా సహస్రగో
చనల గృహప్రవేశశుభసంపదఁ జెంపునిపొంపఁ జేయ వా
రును కనుచేసి తాభజనగోపమునరిచరణం బానర్చి గ
ద్వనతరభద్రసూక్తుల సుఖస్థితిఁ గైకొని రంత నొక్కెడన్. 198

సీ. [2]వనుల నెంతెయుఁ జెన్కువలఁ దేఱు ప్రతిమలకు కువిదూర జనుచుల్ సోలుగాఁగ
జిలువలుప్రమోల దేశినటించు ప్రతిమాల [3]కనుచాళ్ళదీప్తి దీపార్చిగాఁగ
రిమణులతో ననంతములాడు ప్రతిమల తలపులు ప్రవాలకాంతులుగాఁగ
గాంతులు నవ్వుసంగతిమరల్ ప్రతిమల కింద్రనీలచ్ఛాయ లిరులుగాఁగ
సథిపుల నటించు ప్రతిమల కమిసహరిత
మణిగభస్తులు దూర్వాంకమాల్యములుగ
నొసఁగు కేళిగృహంబున నున్న యయ్య
దూద్వహానుమారకాని యుల్లసిల్లె. 199

క. కనుఁ బ్రాప్తి సరఁ దగు జను, లడుగడుగున కెత్తు లిడఁగ నలఁతిదివిడుఁగా
వెడవిల్లుతేఁ నడచిన, వదువున సభినచ్చెఁ గనకపనవామృతస్ము. 200

చ. నతలచాటునన్ శుభనివాసము చొచ్చి మఱుంగు చేరి ని
ల్చినయది గావునం దరలలేమి యద్దీశునిప్రమోల సిగ్గునం

1. క- దేహమునిండుకాంతితో, 2. క- పరులచెక్కులకళల్వలదెల్పు. 3. క. కనుకాళ్ళరింభోళికళలుగాఁగ.

ననుబోండ్లనెడి నా నగుడుఁజాలమిఁ గన్యక కన్నుసన్నలం
జనఁగనఁ గార్యగౌరవము పీనుస నేగిరి బోటు లయ్యెడన్ 201

సీ. రాజమందిరవయస్యాఘోషఁ బెంపొందు నీ వదనాబ్జ మున్నతిఁ బొదలఁదగదె
యతనుకళారూఢి నడరు నీ కనుదోయి నవద్యుతిశ్రీ లొనర్పఁదగదె
నానసారసరాగసంప్రాప్తి వలచు నీ నునుమోవి మినుకుల నునుపఁదగదె
మేరుగిరిశిఖరాప్తిఁ బొంగు నీ కుచయుగ్మ మసగతాంబరవృత్తి నమరఁదగదె
మ్పృదుల తాలిమ్న నెసఁగు నీ[1] మేన్మందియు
వాంఛితఫలప్రాప్తి సాగఁదగదె
మనుమను మణిమంజులోక్తుల సమనయించి
సమాధకౌశ్క-లికాంచితస్వాంతయఁ దగుమ 202

చ. అనుపమరాగసంభ్రమ పరాకృతిఁ జెందకయుండ శోభనాం
కసముకమ్రవాళిసుచిఁ గాసిలకుంభ గ్రహించి యొయ్యనో
య్యఁగ భామినిం దిగిచి యంకము సేర్చి ప్రవీణుఁడాతఁడిం
పుల సడలింపఁ గంచుకము బోనుల మించె నలంక్రియాకుచుల్ 203

శా. భావోద్యద్రతిభోగమున్ రసోదయపరీపాకంబు నవ్యోన్నతి
శ్రీవిభ్రాజితముల మించె నాతిధృతసంశ్లేషైకబంధాప్తి శో
భాయత్తప్రసన్నవృత్తి మృదుశయ్యం గూర్చి సాహిత్యము
ర్వ్యావిర్భావనురీతిఁ జైయలరె సత్యానందనుం డెంతయున్ 204

సీ. రత్నహర్మ్యములజంత్రపుబొమ్మలనుఁగుచెయ్యులొనర్పఁగాఁబుట్టునొక్కకినుక
వనవసంతములఁ దీవలిప్పుడు కేల్సాఁచి శుకోక్తిఁ బిల్వఁగఁబుట్టు నొక్కకినుక
కేళీసరుల నభ్రపాళితటిద్రేఖ లొఅప్పుచూపఁగ బుట్టునొక్కకినుక
దీపకాంతములఁ బగ్గనులు తుమ్మెదచూపు లొనరింపగాఁ బుట్టునొక్కకినుక
యొక్కఁ దక్కినకినుకలఁ జిక్కువడక
మామతలఁ దలంపు లీడేర్చుకుముదినీవి
భోలలో వసఁతాఁ గూడి చంద్రభానుఁ
డనుపమానంగసామ్రాజ్య మనుభవించె. 205

శా. ఈమార్కం గుముటన్యరాశిగమనాహేలామహోల్లాసిమై
భామానందనుఁ డొక్కనాఁడు హరియుం బ్రద్యుమ్నుఁడు న్మెచ్చవి

1. చ - కుసుమదళి

నాహితానం బచరించి తుంబురునిఁ బల్కెం గన్న గాంధర్వవి
ద్యామాహాత్మ్యముఁ జూపి శౌరినుతిఁ దద్దాల్చెం గృతార్థత్వమున్ 206

మ. వినతధ్యానమదాలసాత్మయసిద్ధ్రావాయువిస్ఫారవన
శ్రుతిశంకాకరభక్తశోభనవిరాజన్మాయజన్మా యుషి
ద్యుతికామప్రతిసంఘటితయోగోపాయ గోపాయనో
ద్ధతమార్తాగ్రసఖండభాగ్యసముదాయచ్ఛాయ యచ్ఛాయదా 207

క. విశ్వనుతశశ్వదణిమా, ద్యైశ్వర్యవిశేషఘన్య యఘపాదపపా
రశ్వధికవర్య సాక్షా, ద్విశ్వంభర తార్క్ష్యకేతు పిస్కృయుచర్యా. 208

భుజంగప్రయాతము. భవాద్యాభిగద్యాత్మసద్యానవద్యా
నవాధ్యాత్మవిద్యానిషద్యాస్తవేద్యా
యవిద్యారిపైశ్యాయుతద్యాయుపాద్యా
భవోద్యానసద్యోభవద్యోంబుపద్యా.

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్ర చంద్ర వరప్రసాదలబ్ధ సంపదసమానో
దిత సరసకవితారసోదాత్త దత్తనార్యసోదర్య మల్లనమంత్రిసర్వప్రణీతం బైన
చంద్రభానుచరిత్రం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమా
శ్వాసము

---

1. చ- తద్వినుతిఁ దద్దై.